# విద్యా విషయక - పరిపాలన - విద్యా సంస్కరణలు

# ప్రధానోపాధ్యాయుల కరదీపిక

రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు.

రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు.

## రూపొందించిన వారు

శ్రీ **సువర్ణ వినాయక్,** కోఆర్డినేటర్ (తెలుగు),
పాఠ్యపుస్తక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు.

శ్రీ **కాకుళవరం రాజేందర్ రెడ్డి,** కోఆర్డినేటర్ (గణితం),
పాఠ్యపుస్తక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు.

డా॥ **పి. జానిరెడ్డి,** కోఆర్డినేటర్ (ఇంగ్లీష్),
పాఠ్యపుస్తక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు.

శ్రీ **మల్యాల పాపయ్య,** కోఆర్డినేటర్ (సాంఘికశాస్త్రం),
పాఠ్యపుస్తక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు.

డా॥ **టి.వి.ఎస్. రమేశ్,** కోఆర్డినేటర్ (సైన్స్),
పాఠ్యపుస్తక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు.

శ్రీ **పి. రాజాభాను చంద్ర ప్రకాశ్,** ప్రధానోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా, రామంచ, కరీంనగర్.

శ్రీ **ఎ. దశరథరెడ్డి,** ప్రధానోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా, వెలిమినేడు, నల్లగొండ.

శ్రీ **జి. మల్లిఖార్జున శర్మ,** ప్రధానోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా, పాండురంగాపురం, ఖమ్మం.

శ్రీ **టి. రాధాకృష్ణ,** ప్రధానోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పా, చాదర్‌ఘాట్, హైదరాబాదు.

శ్రీ **సి.హెచ్. నర్సింగరావు,** ప్రధానోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా, సంస్థాన్ నారాయణపురం, నల్లగొండ.

శ్రీ **బి.వి. రాంరెడ్డి,** ప్రధానోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా (బాలికలు), భిక్నూర్, నిజామాబాద్.

శ్రీ **బి. బాల కుమార్,** ప్రధానోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా, వర్ధకొండ, వరంగల్.

శ్రీ **కె. నాగభూషణం,** ప్రధానోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా, కొర్వోల్, మెదక్.

శ్రీ **వి. రవిందర్,** ప్రధానోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా, వణిపాకల, నల్లగొండ.

డా॥ **హెచ్. శిరీష,** ప్రధానోపాధ్యాయురాలు,
జి.ప.ఉ.పా, బట్టుగూడ, నల్లగొండ.

**ముఖచిత్రం – డిజైనింగ్**
**శ్రీ కె. సుధాకరాచారి,** SGT,
UPS నీలకుర్తి, వరంగల్

**డిజైనింగ్ & డిటిపి**
**శ్రీ దార కన్నయ్య,**
SCERT, హైదరాబాదు

## ఎడిటింగ్ - సమన్వయం

డా॥ **నన్నూరు ఉపేందర్ రెడ్డి,** ప్రొఫెసర్,
విద్యాప్రణాళిక మరియు పాఠ్యపుస్తక విభాగం,
ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు

**శ్రీ కె. కృష్ణ మోహన్‌రావు,** ప్రొఫెసర్,
విద్యాప్రణాళిక మరియు పాఠ్యపుస్తక విభాగం,
ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు

## సలహాదారులు

**శ్రీ ఎ. సత్యనారాయణరెడ్డి,** సంచాలకులు,
రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్
తెలంగాణ, హైదరాబాదు

**శ్రీ ఎస్. జగన్నాథరెడ్డి,** సంచాలకులు,
రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ,
తెలంగాణ, హైదరాబాదు

## ప్రధాన సలహాదారులు

**శ్రీ ఎం. జగదీశ్వర్,** ఐ.ఏ.ఎస్
కమీషనర్ మరియు సంచాలకులు, పాఠశాల విద్య
తెలంగాణ, హైదరాబాదు

# ముందుమాట

పాఠశాల పిల్లల ప్రపంచం. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి ఉద్దేశించిన కేంద్రం. సమాజానికి ప్రతిరూపం. భావి భాతర పౌరులను రూపొందించే నిర్మాణ సంస్థ. జాతి భవిష్యత్తును నిర్మిస్తున్న అద్భుత శిల్పకళా క్షేత్రం. తల్లిదండ్రుల ఆకాంక్షలకు రూపునిచ్చే సాకార సంస్థ. నిత్యం విద్యా పరిమళాలను వెదజల్లుతూ వివిధ వర్గాలను సమీకరించి అభివృద్ధి ఫలాలను అందిస్తున్న పూదోట. బాలలందరినీ తమ కార్యకలాపాలతో నిత్యం నిమగ్నం చేసే ఉపాధ్యాయుల కార్యక్షేత్రం. వీరందరికీ దిశానిర్దేశం చేస్తూ విద్యా నాయకత్వం అందించి, బాధ్యత వహించే ధీశాలి ప్రధానోపాధ్యాయుడు.

'యథారాజ తథా ప్రజాః' అన్న నానుడి మనందరికీ తెల్సిందే! అంటే ప్రధానోపాధ్యాయుడు పైననే ఆ పాఠశాల పనితీరు కాని లేదా ఫలితాలు కాని అధారపడి ఉన్నాయనేది వాస్తవం. సమాజం మారుతున్నది. దానికనుగుణంగా విద్యారంగంలో కూడా మార్పులు అనివార్యమైనవి. నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం, 2009 అమలు జరుగుతున్న సందర్భంలో పాఠశాల విద్యలో కూడా అనేక మార్పులు చోటు చేసుకుంటున్న సమయం ఇది. బాధ్యతంటే అర్థం మారింది. చదువు చెప్పే తీరులో మార్పులు అనివార్యమైనవి. పాఠ్యపుస్తకాలు మారినయి. మూల్యాంకన విధానాలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. పాఠశాల పనివేళలు మారినయి. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల పాత్ర కూడా మారాల్సిన అవసరం అనివార్యమైంది.

సాధారణ పనితీరుకు భిన్నంగా నూతన దృక్పథంతో, అవగాహనతో తాను చైతన్యవంతుడై తన ఉపాధ్యాయులలో స్ఫూర్తి నింపుతూ సానుకూల వాతావరణంలో సత్ఫలితాలు సాధించే దిశగా తన బడిని సిద్ధం చేసి నాయకత్వం వహించాల్సిన వ్యక్తి ప్రధానోపాధ్యాయుడు. ఎన్నో పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. 'బంగారు తెలంగాణ' నిర్మాణం 'విద్య' ద్వారానే జరగాలి. ఇందుకోసం ప్రధానోపాధ్యాయులందరికీ నూతన పోకడలు, నాయకత్వ అంశాలు, విద్యా విషయక అంశాలు అంటే.. నూతన పాఠ్యపుస్తకాలు, బోధనాభ్యసన ప్రక్రియలు, పరీక్షల సంస్కరణలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, వనరుల వినియోగం, పాఠశాల కాలనిర్ణయ పట్టిక పనివేళలకనుగుణంగా ప్రణాళిక చేయడం, ఆర్థిక నిర్వహణ, ప్రధానోపాధ్యాయుడి విధులు-బాధ్యతలు మొదలగు విషయాలన్నింటి గురించి శిక్షణ ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ నిర్ణయించింది.

వీటి గురించి సంపూర్ణ అవగాహన కలిగించడానికి ప్రతి డివిజన్ నుండి నలుగురు ప్రధానోపాధ్యాయులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ ఇప్పించి వీరి ద్వారా ఆయా డివిజన్లలోని ప్రధానోపాధ్యాయులందరికీ శిక్షణ నిర్వహించడానికి ప్రణాళిక చేశారు. ఇందుకనుగుణంగా ఎస్.సి.ఇ.ఆర్.టి ప్రధానోపాధ్యాయుల కరదీపికను రూపొందించింది. దీంట్లో పరిపాలనపరమైన అంశాలను కూడా చేర్చారు. దీంతోపాటు ఆర్.టి.ఇ-2009 కరదీపికను కూడా అందిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ఎస్.సి.ఇ.ఆర్.టిలోని విషయనిపుణులతోపాటు రాష్ట్రంలోని విద్యావేత్తలు, విషయనిపుణులతో శిక్షణ నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రధానోపాధ్యాయులకు నిర్వహిస్తున్న ప్రథమ శిక్షణ ఇది. దీన్ని విజయవంతంగా క్షేత్ర స్థాయిలో నిర్వహించి, తద్వారా ప్రధానోపాధ్యాయులందరూ విద్యా నాయకులుగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తుంది. తద్వారా తెలంగాణ సమాజం జ్ఞానాత్మక సమాజంగా మారాలని, దేశానికి ఆదర్శంగా నిలవాలని సంకల్పించింది. కాబట్టి ప్రధానోపాధ్యాయులందరూ నేటి సందర్భంలో రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంస్కరణలను ఆకళింపు చేసుకొని, ఉపాధ్యాయులకు స్ఫూర్తినిచ్చి, ప్రణాళికాబద్ధంగా తమ పాఠశాలలను నిర్వహించి సత్ఫలితాల సుక్షేత్రంగా మారుస్తారని ఆశిస్తున్నాం...

**శ్రీ ఎస్. జగన్నాథరెడ్డి**
సంచాలకులు
రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

# విషయసూచిక


| వ.సం. | అధ్యాయం | పేజీలు |
|---|---|---|
| 1. | పాఠశాల వ్యవస్థ - మన దృక్పథం - ప్రధానోపాధ్యాయుడి పాత్ర | 1 - 13 |
| 2. | పాఠశాల విద్యలో సంస్కరణలు - నూతన పాఠ్య పుస్తకాల ప్రత్యేకతలు | 14 - 21 |
| 3. | విద్యా ప్రమాణాలు/ సాధించాల్సిన సామర్థ్యాలు - పాఠ్యపుస్తకాల వినియోగం | 22 - 71 |
| 4. | ఉపాధ్యాయుల తయారీ - వార్షిక, యూనిట్/ పాఠ్య ప్రణాళికలు | 72 - 142 |
| 5. | బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ - ప్రధానోపాధ్యాయుడి బాధ్యతలు | 143 - 159 |
| 6. | ఆర్.టి.ఇ-2009 ప్రకారం పాఠశాల సమయం, పనివేళలు, కాలాంశాలు, సబ్జక్టు వారీ భారత్వం | 160 - 168 |
| 7. | వనరుల ఆవశ్యకత - వినియోగం - ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు | 169 - 194 |
| 8. | ప్రధానోపాధ్యాయుల అకడమిక్ మానిటరింగ్ | 195 - 204 |
| 9. | పదవ తరగతి పరీక్షలు - సంస్కరణలు | 205 - 220 |
| 10. | నిర్మాణాత్మక మూల్యాంకనం, నిర్వహణ విధానం | 221 - 231 |
| 11. | సంగ్రహణాత్మక మూల్యాంకనం (పబ్లిక్ పరీక్షల నిర్వహణ) | 232 - 279 |
| 12. | పాఠశాల నిర్వహణ - విధులు, బాధ్యతలు - నియమాలు | 280 - 305 |
| 13. | సమ్మిళిత విద్య - ఆవశ్యకత - బలోపేతం | 306 - 320 |
| 14. | పాఠశాల నిర్వహణ - పాఠశాల అభివృద్ధి | 321 - 329 |
| 15. | సమయ సద్వినియోగం | 330 - 334 |
| 16. | వ్యక్తిత్వ నిర్మాణం | 335 - 345 |
| 17. | కొన్ని మానవ సంబంధాల నైపుణ్యాలు | 346 - 349 |
| 18. | 'ఆడపిల్లంటే ఇంకా అలుసేనా? | 350 - 352 |
| 19. | ప్రపంచ "చేతులు కడుక్కునే దినం" అక్టోబర్ 15న | 353 - 355 |
| 20. | విలువైనవి! వెలలేనివి!! (కొన్ని మానవ విలువలు) | 356 - 363 |
|  | అనుబంధం | 364 - 376 |



# 1. పాఠశాల వ్యవస్థ - మన దృక్పథం - ప్రధానోపాధ్యాయుడి పాత్ర

**ఉపోద్ఘాతం**

భారతదేశం సంక్లిష్ట సాంస్కృతిక వైవిధ్యతలకు నిలయం. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి సర్వజన సంక్షేమాన్ని కాంక్షించే దేశం మనది. సంక్షేమం, అభివృద్ధిని సాధించడంలో విద్యను ఒక ముఖ్యమైన సాధనంగా భావిస్తున్నాం. స్వాతంత్ర్యానంతర విద్యావ్యవస్థను పరిశీలిస్తే విద్యనందించడానికి లక్ష్యలాదిగ పాఠశాలలను ఏర్పరచడం, ఉపాధ్యాయులను నియమించడం, పిల్లలందరినీ బళ్ళలో చేర్చడం, వారంతా పాఠశాల విద్యను కొనసాగించేలా చేయడం, వీరందరు నాణ్యమైన విద్యను పొందేలా చేయడానికి జాతీయ స్థాయిలో అనేక కమిషన్లు, కమిటీల ద్వారా విద్యావ్యవస్థకు దిశానిర్దేశం చేసే ప్రయత్నాలు కొనసాగినవి. సెకండరి విద్యాకమిషన్ (1954-56), కొఠారి కమిషన్ వంటివి పలు సూచనలు చేసినవి.

1976 వరకు విద్యావిషయక బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉండేవి. కేంద్ర ప్రభుత్వం కేవలం సలహాదారుగానే వ్యవహరించేది. 1976 లో దేశంలో విద్యాకార్యక్రమాలకు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఉమ్మడి జాబితాలో చేర్చడం జరిగింది. తద్వారా కేంద్ర ప్రభుత్వానికి కూడా దేశవ్యాప్తంగా విద్యావిషయక చట్టాలను అమలుచేసే బాధ్యత సంక్రమించింది. ఈ క్రమంలోనే 1986లో మొదటిసారిగా 9వ సమగ్ర జాతీయ విద్యావిధానం ప్రతిపాదించబడింది. దీని ఫలితంగా 1988లో జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం రూపొందింది. "ఇది పాఠశాల విద్యకోసం జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం" అని పిలువబడింది. దీని ఆధారంగా జాతీయస్థాయిలో, అట్లే రాష్ట్రాల్లోకూడా పాఠశాల విద్యావ్యవస్థలో పలుమార్పులు, సంస్కరణలు చేపట్టారు.

పాఠశాల విద్యలో పరిమాణాత్మక, గుణాత్మక (Quantitative, Qualitative) అభివృద్ధికోసం అనేక చర్యలు చేపట్టారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయ నియామకాలు, వృత్యంతరఉపాధ్యాయ శిక్షణలు, ఉపాధ్యాయ విద్యకు చెందిన సంస్థలను బలోపేతం చేయడం, బోధనాభ్యసన సామగ్రి, క్రీడాసామగ్రి, గ్రంథాలయ పుస్తకాలవంటివి అందించడం, కనీస సామర్థ్యాల రూపకల్పన వంటివి చోటుచేసుకున్నాయి.

ఆ తర్వాత జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం (DPEP) సర్వశిక్షా అభియాన్ వంటివి బడిఈడు పిల్లలందరు బడిలోచేరి నాణ్యమైన విద్యను పొందేలా సార్వత్రిక విద్యా లక్ష్యంతో కార్యక్రమాలు అమలులోకి వచ్చాయి. వీటివల్ల విద్య అందుబాటులోకి రాగలిగింది.

2000 సంవత్సరంలో NDA ప్రభుత్వం జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం రూపొందించింది. ఆ తర్వాత 2005లో UPA ప్రభుత్వం జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం NCF-2005 ను రూపొందించింది. జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం 2005 ప్రధానంగా విద్యలోని అపసవ్య ధోరణిలపైన మరియు సమాచారంతో, తీవ్ర ఒత్తిడికి గురిచేసే పాఠ్యపుస్తకాలు, వాటి బరువు తగ్గడం, పాఠశాల సంచి బరువు తగ్గడం, భారరహిత అభ్యసనం (Learning without burden) రూపొందించబడింది.

ఇందుకనుగుణంగా వివిధ రాష్ట్రాలలో ఆయారాష్ట్ర విద్యాప్రణాళిక చట్రాన్ని రూపొందించుకొని పాఠశాల విద్యను సంస్కరించే ప్రయత్నాలు చేపట్టారు. బీహార్, ఛత్తీస్‌గఢ్, కేరళ వంటి రాష్ట్రాలు రాష్ట్రవిద్యా ప్రణాళిక చట్రాన్ని తయారుచేసుకొని ఇందుకనుగుణంగా తమ రాష్ట్ర విద్యాలక్ష్యాలు, సిలబసు, పాఠ్యపుస్తకాల రూపకల్పనకు శ్రీకారం చుట్టాయి.

## NCF-2005 మౌలిక సూత్రాలు

- బట్టీ విధానాల స్థానంలో అర్థవంతంగా నేర్చుకోవడం, జ్ఞాననిర్మాణం జరగడం.
- పాఠశాల జ్ఞానాన్ని నిత్యజీవిత సన్నివేశాలలో అన్వయించడం.
- అభ్యసనం అనేది పాఠ్యపుస్తకానికే పరిమితం కారాదు. బాహ్యప్రపంచం, పరిసరాల ఆధారంగా అన్వేషణ, పరిశీలన అభ్యసనంలో కీలకం కావడం.
- ఒత్తిడి, ఆందోళనలను పెంచే పరీక్షల విధానాలను సంస్కరించడం.

విద్య అనేది పాఠ్యపుస్తకాలలో మాత్రమే లేదని, బోధనాభ్యసన ప్రక్రియలంటే బట్టీ పట్టించడం కాదని, పరీక్షల పరమార్థం పిల్లలను ఒత్తిడి, ఆందోళనకు గురిచేయడం కాదని ఆహ్లాదంగా, అర్థవంతంగా పిల్లలు నేర్చుకోవాలని, NCF-2005 ప్రతిపాదించింది.

ఒకవైపు సంస్కరణలు చేపట్టి అమలు జరుగుతున్నా, మరోవైపు ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రైవేటీకరణ వేగంగా విస్తరిస్తున్నది. ఇది పాఠశాల విద్యలోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తున్నది. విద్యను వ్యాపార వస్తువుగా మార్చివేసింది. ఉన్నత వర్గాల పిల్లలకొక రకమైన చదవు, మధ్యతరగతి వర్గాల పిల్లలకు మరో రకమైన చదువు, అట్టడుగు వర్గాల వారికి ఇంకొక రకంగా చదువులు లభిస్తున్నాయి. సామాజికంగా, ఆర్థికంగా ఉన్నతస్థాయి వారు కార్పోరేటు పాఠశాలల ద్వారా విద్యను పొందుతుంటే, మధ్యతరగతి వర్గాలు పట్టణ ప్రాంత ఆంగ్లమాధ్యమ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. దళిత, బలహీన వర్గాల పిల్లలకే ప్రభుత్వ పాఠశాలలు అనే భావన స్థిరీకరించబడింది.

ఆంగ్ల మాధ్యమం మోజు తల్లిదండ్రులను ప్రేరేపిస్తుంటే, అరకొర వసతులు, శిక్షణపొందని వారి బోధన, తడిసిమోపెడయ్యే పుస్తకాలు, మార్కులు, ర్యాంకులమయమైన పరీక్షలు మొత్తం పాఠశాలల విద్యావ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చాయి.

## RTE -2009

ఈ సందర్భంలో విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించి RTE -2009 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చింది. నిర్బంధ విద్య హక్కు చట్టం 2009 అమలు జరగడం ద్వారా పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించాలనేది దీని ప్రధానలక్ష్యం. RTE -2009 పాఠశాలల ఏర్పాటు, పాఠశాల నిర్వహణ, పాఠ్యప్రణాళిక రూపకల్పన, పాఠ్యపుస్తకాలు, బోధనాభ్యసన ప్రక్రియలు, మూల్యాంకనా విధానాలు, ఉపాధ్యాయుల విధులు, బాధ్యతలు, ప్రభుత్వాల బాధ్యతలు మొదలగువాటిగురించి పేర్కొన్నది. RTE -2009 మార్గదర్శకాల ప్రకారం పున:సమీక్షించి సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

## ప్రస్తుత పరిస్థితి - విద్యాప్రణాళిక దృక్పథాలు

మనరాష్ట్రంలో సుమారు 60 లక్షల మంది పిల్లలు పాఠశాల విద్యలో వివిధ యాజమాన్యాలలో విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో సుమారు 35 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతుంటే, 25 లక్షల మంది పిల్లలు ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో చదువుకుంటున్నారు. గత 10 సంవత్సరాలతో పోలిస్తే ప్రతి సంవత్సరం సుమారు 3% చొప్పున ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గుతూ వస్తుంది. 10 సంవత్సరాల క్రితం ప్రభుత్వ పాఠశాలల్లో 87% మంది పిల్లలు ఉంటే ప్రైవేటు యాజమాన్యంలో 13% మంది పిల్లలు ఉన్నారు. నేడు సుమారు 55% మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో ఉంటే, ప్రైవేటు పాఠశాలల్లో 45% మంది పిల్లలు ఉన్నారు. గత 10 సంవత్సరాలతో పోలిస్తే ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాలల సంఖ్య ప్రభుత్వ రంగంలో పెరిగాయి. ప్రాథమిక పాఠశాలల్లో సుమారు 30% పాఠశాలల్లో పిల్లల సంఖ్య 40లోపే ఉంది. TPR సుమారు 1:29 ఉంది. ఐతే ఉన్నత పాఠశాలల్లో వనరులు, వసతులు వంటి కొరత ఉంది.

ఈ పరిస్థితులలో పాఠశాలలు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే సంస్థలుగా మార్చాల్సిన అవసరం ఉంది. అతి తక్కువ సంఖ్యతో నడుస్తున్న పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెరిగేలా పరిపాలనాపరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పాఠశాలలు కేవలం విద్యావిషయక అంశాలకే పరిమితం కాకుండా బాలల హక్కులను పరిరక్షించే సంస్థగా, సమాజంలోని అన్ని వర్గాలను సమీకరించి చైతన్యపరిచే వేదికగా, రాజ్యాంగ విలువలను, మానవతా విలువలను పెంపొందించబడే సంస్థగా ఎదగాలి.

## పిల్లల స్థాయి

ప్రాథమికస్థాయి పూర్తిచేసిన పిల్లల్లో కనీసం చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయలేని పిల్లల సంఖ్య 40% ఉంది. వీరంతా పై తరగతులలోకి వెళ్లుతున్నారు. ప్రాథమిక సామర్థ్యాలు లేకుండా పై తరగతుల్లోకి వెళ్లడం వల్ల విషయావగాహన కొరవడి చదువుకోవడం కష్టం అనే భావన పిల్లలను బడివదిలి వెళ్ళేలా చేస్తున్నది. బహుళస్థాయి పిల్లలకు బోధించడం ఒక సవాలుగా మారింది. విద్యాశాఖ మొత్తంలో 10వ తరగతి ఫలితాలే వ్యవస్థ పనితీరుకు గీటురాయిగా భావిస్తున్నారు. పిల్లల స్థాయిని పెంచడానికి ప్రాథమిక స్థాయిలో వివిధ గుణాత్మక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల స్థాయిని కొంత మెరుగుపరచగలిగాం! ఐతే ఇది పూర్తిస్థాయిలో సాధించబడేలా విద్యాప్రణాళిక రూపొందించబడాలి.

## నాణ్యత - జ్ఞానం - అభ్యసనం

జ్ఞానమంటే సమాచారం కాదు. జ్ఞాపకం ఉంచుకొని అప్పగించేదాన్ని జ్ఞానంగా భావిస్తున్నారు. ఐతే ఎన్.సి.ఎఫ్ - 2005 ప్రకారం జ్ఞానం అంటే గతానుభవాల ఆధారంగా తమ ఆలోచనల్లోంచి ఉత్పత్తిచేసుకునే ఒక నూతన భావన లేదా అవగాహన లేదా ఒక సూత్రం/ నియమం/ సాధారణీకరణ/ భాషా వ్యవహారరూపం. జ్ఞానం పాఠ్యపుస్తకాలు లేదా ఉపాధ్యాయుల ద్వారా సంక్రమిస్తుందని భావిస్తుంటారు. వాస్తవానికి జ్ఞానమనేది ఒకరు ఇస్తే ఇంకొకరు పుచ్చుకునేది కాదని, ఇది మదిలో జరిగే ప్రక్రియల ద్వారా ఉద్భవించేదని ప్రొఫెసర్ యశ్‌పాల్ ఎన్.సి.ఎఫ్ - 2005 రూపొందించే సందర్భంలో తెలిపారు. జ్ఞానమనేది సమాజంలోని విభిన్న వర్గాల శ్రమద్వారా, సేవలద్వారా, ఉత్పత్తులద్వారా నిర్మితమైతున్నది. సమాజంలోని విభిన్న కళారూపాలు, సాహితీ ప్రక్రియలు, హస్తకళలు వంటివి వివిధ రకాలైన జ్ఞాన రూపాలే. ఇవి పిల్లల్లో జ్ఞాననిర్మాణం జరిగేలా చేయడంలో మూలాధారాలుగా మారాలి. పిల్లల జ్ఞాన నిర్మాణంలో సమాజం, పాఠశాల పరస్పరాధారంగా కలిసి పనిచేయాల్సి ఉంటుంది.

అభ్యసనం అంటే పాఠ్యపుస్తకంలోనున్న అంశాలను నేర్చుకోవడం లేదా పరీక్షల్లో సమాధానాలు రాసి మార్కులు సంపాదించడమనే సంకుచితార్థానికి పడిపోయింది. అభ్యసనం అంటే జ్ఞాన నిర్మాణం జరగడం. పిల్లలు తాము పొందిన జ్ఞానాన్ని వివిధ సందర్భాలలో, నిత్యజీవితంలో అన్వయించడం. అట్లే అర్థంచేసుకోవడం, వ్యక్తపరచడం, ప్రశ్నించడం వంటివి అభ్యసనంలో కీలకంగా మారాలి. పిల్లలకు నేర్పాలనే ఆదుర్దతో అవసరానికి మించి హోంవర్కులు ఇవ్వడం, పలుమార్లు పదే పదే రాయించడం, బట్టీపట్టించడం వంటివి అభ్యానానికి సంబంధించినవి కావని గుర్తించాలి. ఇలాంటి యాంత్రిక విధానాలు తొలగించాల్సిన అవసరం ఉంది.

నాణ్యత అంటే పిల్లలు తమ స్థాయి/ తరగతికి చెందిన జ్ఞానాన్ని, సామర్థ్యాలను, నైపుణ్యాలను కలిగి ఉండడం. వీటిపట్ల సరైన దృక్పథం పెంపొందించడానికి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలలొ తరగతివారీ సామర్థ్యాలు రూపొందించబడి, పిల్లల ప్రగతి సూచికల ద్వారా నాణ్యతా సాధనకోసం ప్రయత్నం జరుగుతున్నది. ఐతే ఇది ఇంకా పూర్తిస్థయిలో పాఠశాల విద్యలోని అన్ని స్థాయిలకు మరియు అన్ని యాజమాన్యాలలో అమలులోకి తీసుకురావల్సిన అవసరంఉంది. ఒకవైపు ఈ ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ నాణ్యత అంటే పెద్దపెద్ద భవనాలు, టైలు, యూనిఫారాలు, బూట్లు, బండెడు పుస్తకాలు మోయలేనంత హోంవర్కు, నోటుబుక్కులు, వేలాది / లక్షలాది ఫీజులు, స్కూల్‌బస్సులు, 10వ తరగతి ఫలితాల్లో సాధించే మార్కులు, ర్యాంకులు అనే భావననుండి దూరం కాలేకపోతున్నారు. ఎంత ఎక్కువ సమాచారాన్ని పిల్లల మెదళ్ళలో కుక్కితే అంతగొప్ప. ఎన్ని గంటలు ఎక్కువ పిల్లలను బళ్ళలో ఉంచుకుంటే అంత మంచి పాఠశాల కిందలెక్క. ఆటలు ఆడడం, పాటలు పాడడం, తోటివారితో కలిసి గడపడం, చర్చించడం వంటివి క్రమేణా కనుమరుగైతున్నవి. ఉన్నత ప్రమాణాల పేరుతో పై స్థాయికి చెందిన విషయాలను కిందిస్థాయిలో బలవంతాన నేర్పించడం జరుగుతున్నది. మార్కులు, పరీక్షలకోసం డిసెంబర్ నాటికే సిలబస్‌ను పూర్తిచేయడం, (అది పిల్లలకు వచ్చిందా? లేదా? అనే అంశంతో సంబంధంలేకుండా) వారాంతపు, బలవంతపు బట్టీ పరీక్షలు నిర్వహించడం వల్ల పిల్లలు యాంత్రికంగా, స్తబ్ధంగా తయారవుతున్నారు. ఈ క్రమంలో పిల్లలబాల్యం, హక్కులు, ఆహ్లాదంగా నేర్చుకోవడం, బడిలో ఆనందించడం వంటివి క్రమేణా కనుమరుగైతున్నాయి. ఈ పరిస్థితి మారాల్సిన అవసరం ఉంది.

రాష్ట్రంలో ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులు చదవడమే చదువుగా భావించే స్థితి నెలకొంది. వాస్తవానికి పాఠశాలలో చేరిన ప్రతిఒక్కరు ఇంజనీరింగ్/ మెడిసిన్‌లో చేరరు. ఇలా చేరాలనుకొనే వారుగానీ, చేరుతున్న వారి సంఖ్యగాని సుమారు 5% ఉంటుందేమో! కాని ఈ 5% మంది పిల్లల కోసం పాఠశాల వ్యవస్థలోని మొత్తం పిల్లలపై విషయ భారాన్ని (content load) మోపడం సరికాదు. గత రెండు దశాబ్దాలుగా వివిధ గుణాత్మక కార్యక్రమాల ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు, నైపుణ్యాలపై అవగాహన కల్పించే కరదీపికలు రూపొందించి ఉపాధ్యాయ శిక్షణలు నిర్వహిస్తున్నా ఇంకా ఇది సార్వత్రికంగా అమలు కావడం లేదు. కొంతమేరకు ఇవి ప్రభుత్వ పాఠశాలలకే పరిమితమైనవి.

## బోధనాభ్యసన ప్రక్రియలు

మన చదవులు చెప్పేతీరు పూర్తిగా ఏకపక్షంగా ఉపాధ్యాయ కేంద్రంగా ఉండరాదు. కాని ఇప్పటికి ఉపాధ్యాయ కేంద్రంగా, పాఠ్యపుస్తక కేంద్రంగా బోధనాభ్యసన ప్రక్రియలు ఉంటున్నాయి. ఏ సబ్జెక్టులనైనా ఒకేరీతిలో బోధించడం అంటే చదవడం/ చదివించడం, వివరించడం, ప్రశ్నలబ్యాంకులు/ గైడ్లు చూసి రాసుకోమనడం, బట్టీపట్టించడం వంటి వాటికి బోధనాభ్యసన ప్రకియలు పరిమితమవుతున్నాయి. దీనికి ప్రభుత్వ, ప్రైవేటు అనే భేదం లేదు. గత దశాబ్దకాలంగా నిర్వహిస్తున్న శిక్షణలు, కార్యక్రమాల వల్ల ఉపాధ్యాయుల కొంత వైఖరి మారినా, ఇంకా పూర్తిగా మారాల్సి ఉంది.

ప్రాథమికస్థాయిలో స్వయం అభ్యసనాకార్డులు, బాలసాహిత్య వినియోగం, వినూత్న కార్యక్రమాల నిర్వహణ (పిల్లల డైరీ, పోస్టుబాక్స్, గోడపత్రిక, తరగతి గది గ్రంథాలయాలు మొదలగునవి) వల్ల బోధనాభ్యసన ప్రక్రియల్లో నూతనత్వం చోటుచేసుకున్నప్పటికీ ఇది మిగతా స్థాయిల్లోకి మరియు అన్ని యాజమాన్యాల్లోకి విస్తరించాల్సిన అవసరం ఉంది. పరిశీలించడం, పరిశోధించడం, అన్వేషించడం, పనిచేయడం, ప్రయోగాలు చేయడం, ప్రాజెక్టు పనులవంటివి బోధనాభ్యసన ప్రక్రియల్లో ప్రధానమైన వ్యూహాలుగా రావలసిన అవసరం ఉంది. బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లల అనుభవాలు, నేపథ్యం ఆధారంగా నిర్వహించబడాలి. అర్థం చేసుకోవడం, వ్యక్తపరచడం, ప్రశ్నించడం వంటివి బోధనాభ్యసన ప్రక్రియల్లో కీలమై పిల్లల్లో తులనాత్మకంగా ఆలోచింపచేసే శక్తిని (Critical Thinking) పెంపొందింపజేయాలి. బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లల అభ్యసనా సమయం సద్వినియోగం అయ్యేలా పరస్పర ప్రతిచర్యలకు (Interactions) అవకాశం కల్పించాలి.

వృత్తిపూర్వక ఉపాధ్యాయ శిక్షణల్లోని బోధనాభ్యసన ప్రక్రియలు కూడా పాఠశాల వాస్తవ పరిస్థితుల నేపథ్యంలో ఛాత్రోపాధ్యాయులకు అర్థవంతంగా జ్ఞాన నిర్మాణ కేంద్రంగా అభ్యాసం కల్పించే దిశగా మారాల్సి ఉంది.

బహుళస్థాయి, విభిన్న నేపథ్యాలకు చెందిన పిల్లలు, పిల్లల స్వభావం, పిల్లల అభ్యసనారీతులు, సబ్జక్టులు స్వభావం, సబ్జక్టులు బోధనా లక్ష్యాలు అనేవి బోధనాభ్యసన ప్రక్రియలకు మూలాధారాలు కావాలి. పిల్లల అభ్యసనం 100% సద్వినియోగం కావాలి. అభ్యసన సమయం సద్వినియోగం అయ్యేలా, జ్ఞాన నిర్మాణం జరిగేలా పిల్లల అనుభవాలు, నేపథ్యం ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించబడాలి.

### మూల్యాంకన విధానాలు

మూల్యాంకనం అనేది విస్తృతార్థంకలిగిన అంశం. ఇది పరీక్షలకే పరిమితమై కుంచించుకుపోతుంది. వివిధ సబ్జక్టులకు చెందిన పరీక్షల వరకే మూల్యాంకనం పరిమితమైంది. పిల్లలయొక్క వైఖరులు, విలువలు, కళలు, అలవాట్లు, వాస్తవ సామర్థ్యాలు వంటి వాటిని మూల్యంకనం చేయడంలేదు. అట్లే మూల్యాంకనం అనేది ఎక్కువగా రాతపరీక్షల రూపంలో నిర్వహిస్తున్నారు. ఆర్.టి.ఇ.-2009 మూల్యాంకనం గురించి సూచనలు చేసింది. దీని ప్రకారం మూల్యాంకనం నిరంతరం, సమగ్రంగా జరగాలి. పిల్లలు తాము జ్ఞానాన్ని అర్థంచేసుకునే తీరును మరియు ఆ జ్ఞానాన్ని నిత్యజీవితంలో అన్వయించే సామర్థ్యాన్ని అంచనా వేయాలని తెలిపింది. పిల్లల ప్రగతిని తల్లిదండ్రులకు సమావేశాలు ఏర్పాటుచేసి తెలియజేయాలని సూచించింది. ఆర్.టి.ఇ.-2009 ప్రకారం మూల్యంకన ప్రక్రియలు సంస్కరించబడాలి. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి మూల్యాంకనం దోహదపడాలి. పరీక్షల్లోని ప్రశ్నలు కూడా పిల్లలను ఆలోచింప చేయడానికి అనుభవాలను వ్యక్తపరచడానికి, నిత్యజీవితంలో అన్వయించేశక్తిని అంచనావేయటానికి ఉపయోగపడేలా ఉండాలి. పరీక్షల్లోని ప్రశ్నల స్వభావం మారాలి. పిల్లల స్థాయిని మార్కుల రూపంలో కాకుండా గుణాత్మకమైన వివరణలతో అంచనా వేసే దిశగా మార్పులు చేర్పులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

ఆర్.టి.ఇ-2009 ప్రకారం మన రాష్ట్రంలో నిరంతరం సమగ్ర మూల్యాంకనాన్ని 1 నుండి 8వ తరగతి వరకు అమలుపరుస్తున్నారు. దీనివల్ల ఎలిమెంటరీ స్థాయిలో రాత పరీక్షలతోపాటు మౌఖిక పరీక్షలు, ప్రదర్శనలు, పోర్ట్‌ఫోలియోలు, ప్రాజెక్టు పనులు, లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్)లు, పిల్లల భాగస్వామ్యం-ప్రతిస్పందనల వివరాలు నమోదు వంటివి అమలులోకి వచ్చాయి. అట్లే సామర్థ్యాధారంగా ఉపాధ్యాయులే ప్రశ్నాపత్రాలను రూపొందించుకొని పరీక్షలను నిర్వహించడంపై శిక్షణ ఇవ్వడం వల్ల కొంత మేరకు మంచి ఫలితాలు చోటుచేసుకున్నాయి. దీని వల్ల ఈ పరీక్షల సంస్కరణలను ఉన్నత పాఠశాలల్లోని 9, 10 తరగతులకు కూడా విస్తరించారు.

## ఎస్.సి./ ఎస్.టి./ మైనార్టీలు/ ఆడపిల్లలు/ ప్రత్యేక అవసరాలుగల పిల్లలు చదువుల పరిస్థితి

విద్య సామాజికాభివృద్ధికి, వ్యక్తిగతాభివృద్ధికి దోహదపడే సాధనం, ఐతే విద్య అన్ని వర్గాలకు సమానంగా అందుతున్నదా? అనేది నేటికీ శేషప్రశ్ననే! నమోదుతో మొదలుకొని, నాణ్యత వరకు ఉన్నత వర్గాలతో పోలిస్తే ఎస్.సి./ ఎస్.టి./మైనార్టీ పిల్లల పరిస్థితి దయనీయంగానే ఉంది. అందరు పిల్లలు నేర్చుకోలేరనే మనోవైఖరి వీరి అభివృద్ధికి నిరోధకంగా మారింది. వీరు బడికి రాకున్నా, చదువులో వెనుకబడి ఉన్నా నిర్లిప్తతనే చోటుచేసుకుంటుంది. ఈ వైఖరి మారాలి. వీరి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది. ఆడపిల్లల పరిస్థితికివస్తే నమోదులో మగపిల్లలతో సుమారు సమాన స్థాయికి చేరుకున్నారు. కానీ ఆడపిల్లల సాధికారతను పెంచడం, వారిలో ఆత్మవిశ్వాసం నింపడం, వారిని చైతన్యశీలురుగా తయారుచేయాల్సిన అవసరం ఉంది. ఆడపిల్లలకు సరిపడే మూత్రశాలలు, త్రాగునీటి సౌకర్యాలు కల్పించడం అవసరం. చదువుకోవడం అందరిపిల్లలహక్కు. వైకల్యం ఉన్నంత మాత్రాన, అనారోగ్యంతో ఉన్నంత మాత్రాన, అనాథలైనంతమాత్రాన వీరు చదువుకు దూరంకారాదు. ఈ విధంగా ప్రత్యేక అవసరాలుగల పిల్లల్ని అక్కునచేర్చుకునేలా, వీరు అందరితోపాటు కలిసి చదువుకొనేలా విద్యాప్రణాళిక రూపకల్పన జరగాలి. ఈ మధ్యకాలంలో వీటిపట్ల స్పృహ పెరిగింది. అయితే వీటి గురించి శాశ్వత చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

## ఉపాధ్యాయ విద్య

ఉపాధ్యాయులను నిర్మాణంచేసే ఉపాధ్యాయవిద్య పరిస్థితి కూడా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నది. ప్రభుత్వ ఉపాధ్యాయవిద్య కళాశాలల్లో ఖాళీలు, వనరులకొరత, ఒక వైపు ఉంటే, మరోవైపు ఉపాధ్యాయ విద్య, ప్రైవేటీకరణ, ఉపాధ్యాయ విద్యను నాసిరకంగా మారుస్తున్నది. మూసపోసిన కార్యక్రమాలు,ఉపన్యాస పద్ధతుల్లో బోధన, వాస్తవ పరిస్థితుల్లో ఉపయోగపడని బోధనా పద్ధతులపై శిక్షణలు, ఉపాధ్యాయ విద్యలోని సంస్కరణల ఆవశ్యకతను తెల్పుతున్నాయి. అన్వేషణ, అధ్యయనం, పరిశోధన, విశ్లేషణ దృక్పథం ఉపాధ్యాయ విద్యలో చోటుచేసుకోవాలి. కారణాలు ఏవైనా ఈ సంస్థల్లో ఛాత్రోపాధ్యాయుల వృత్తిపర సామర్థ్యాలు, నైపుణ్యాలు, వైఖరులను పెంపొందించడం సమగ్రంగా జరగడం లేదు. ప్రైవేటు రంగంలోని ఉపాధ్యాయ శిక్షణ సంస్థల పనితీరు ప్రశ్నార్థకంగా మారింది. అరకొర వసతులు, నిపుణులైన బోధకులకొరత, సంస్థాగత ప్రణాళిక లేకపోవడం వీటిలోని ప్రధానసమస్యలు. ప్రభుత్వ లేదా ప్రైవేటు శిక్షణా సంస్థలపై పర్యవేక్షణ తగ్గింది. సంస్థాగత ప్రణాళికతో నిర్దిష్ట లక్ష్యంతో సమర్థులైన ఉపాధ్యాయ నిర్మాణం చేయడమనే ఒక ఉన్నత లక్ష్యం ఉపాధ్యాయ విద్యలో ప్రధానంకావాలి.

వృత్యంతర శిక్షణలు 1986 నుండి ప్రారంభమైనవి. APPEP, DPEP, SSA/ RVM పథకాల వల్ల ఉపాధ్యాయ శిక్షణలు నిర్వహించబడుతున్నాయి. ఐతే గత రెండు దశాబ్దాల కాలంలోని శిక్షణలు, వృత్యంతర ఉపాధ్యాయ శిక్షణలు కొన్ని ఆధునిక పోకడలను వెలుగులోకి తెచ్చింది. పిల్లల స్వభావం, పిల్లల అభ్యసనశైలిలు, సబ్జెక్టు స్వభావాలు, ఉపగమాలు వంటి వాటి పట్ల ఉపాధ్యాయుల్లో స్పృహను పెంచింది. ఉపాధ్యాయులలో అవగాహన పెరిగింది. ఐతే పూర్తిస్థాయిలో ఇవి అమలులోకి రావాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయ శిక్షణలవల్ల ప్రాథమిక స్థాయిలో పిల్లల పట్ల దృక్పథం మారింది. పిల్లల అంతర్గత శక్తులను వినియోగించేలా సామర్థ్యాల సాధన జరిగేలా ఉపాధ్యాయ శిక్షణలు కొంతమేరకు దోహదపడ్డాయి. ఐతే వీటిలో ప్రధాన కొరత విషయనిపుణులది. ఉపాధ్యాయ శిక్షణా స్థలాల్లోని వసతులు కూడా అరకొరగానే ఉంటాయి. సెలవుల్లో నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణలు చేదు అనుభవాలనే మిగిల్చాయి. పనిదినాల్లో నిర్వహిస్తే పాఠశాలలకు ఇబ్బంది. ఇతర రాష్ట్రాల్లో సెలవుల్లోనే నిర్వహిస్తున్నారు. ఇందుకనుగుణంగా ప్రత్యామ్నాయ సెలవులు ఇస్తారు. తమిళనాడు, కేరళవంటి రాష్ట్రాల్లో శిక్షణ కాలంలో పాఠశాలలకు సెలవులను ప్రకటిస్తారు. మన రాష్ట్రంలో కూడా ఉపాధ్యాయ శిక్షణలగురించి ఒక స్పష్టమైన విధానాన్ని నిర్ధారించాలి.

వృత్త్యంతర, వృత్తిపూర్వక శిక్షణాంశాల మధ్య వ్యత్యాసం తగ్గి వృత్త్యంతర శిక్షణలకు చెందిన ఆధునికాంశాలు పాఠ్య పుస్తకాలలోచోటు చేసుకోవడం, ఆధునిక విధానాలకు అనుగుణంగా మూల్యాంకన విధానాలు మారడం అవసరం.

ఉపాధ్యాయవిద్యను బలోపేతం చేసి విధి విధానాలను నిర్ధారించి మార్గదర్శకత్వం చేసే రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ "పరిశీలన, పరిశోధన, అధ్యయనం ద్వారా ఉపాధ్యాయ విద్యను బలోపేతం చేయాలి. రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయ శిక్షణల రూపకల్పనలో వీరి భాగస్వామ్యం ఉండాలి. వృత్త్యంతర శిక్షణలు SSA/ RVM లద్వారా నిర్వహించబడుతుంటే, వృత్తిపూర్వక శిక్షణ పాఠ్యప్రణాళికలు ఎస్.సి.ఇ.ఆర్.టి. ద్వారా రూపొందించబడుతున్నాయి. ఈ రెండు సమాంతరంగా కాకుండా పరస్పరాధారితంగా మారాలి. బహుళస్థాయి, పిల్లల విభిన్న నేపథ్యం, మొదటితరం అభ్యాసకులు వారి అభ్యసనా రీతులు మొదలగునవి ఉపాధ్యాయ విద్యలో కీలకం కావాలి. ఉపాధ్యాయులను రిఫ్లెక్టివ్ ప్రాక్టీషనర్‌గా, కొలాబరేటివ్ లెర్నర్‌గా తయారుచేయడంలో ఉపాధ్యాయ విద్య దోహదపడాలి.

## ఉపాధ్యాయుల పనితీరు

నేటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల పనితీరు మారాల్సిన అవసరం ఉంది. వృత్తిపర దృక్పథంతో అధ్యయన సంస్కృతి/ పఠన సంస్కృతితో, జవాబుదారీతనంతో విధి నిర్వహించవలసిన అవసరం ఉంది. సామాజిక నిర్మాణ ప్రక్రియలో ముఖ్యమైన వ్యక్తిగా తమను తాము భావించుకోవాలి. ప్రణాళికారహితమైన బోధన, సంసిద్ధత లేకుండా విధులను నిర్వహించడం, సుమారు 25% మంది సక్రమంగా హాజరుకాకపోవడం లేదా గైర్హాజరు కావడం, ఇతర వ్యాపకాలలో భాగస్వాములు కావడం, దండించడం, హింసించడం, పిల్లల్ని వేధనకు గురిచేయడం, పిల్లల నేపథ్యంపై అవగాహన లేకపోవడం, లక్ష్యరహిత బోధన వంటివి ఆందోళన కలిగించే అంశాలు. up and down culture పెరగడం, పట్టణ ప్రాంతాలలోనే పనిచేయడానికి సుముఖులుగా ఉండడం అదనపు సమస్యలను తెచ్చిపెడుతున్నది. ఎంతమంచి విద్యాప్రణాళిక రూపొందినా, ఎంత మంచి పాఠ్యపుస్తకాలు ఉన్నా ఇవేవీ ఉపాధ్యాయుడికి ధీటుకావు. విద్యావ్యవస్థ పక్షాన అందరికి అందుబాటులో ఉండేది, విద్యా కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలుచేసేది ఉపాధ్యాయులే! వీరిని పునఃప్రేరేపితులను చేసేలా ఆత్మవిశ్వాసం పెంచేలా విద్యాప్రణాళిక ఉండాలి.

## మానిటరింగ్ వ్యవస్థ

రాష్ట్రంలోని విద్యాధికారుల పోస్టులు, మండల విద్యాధికారుల పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. మానిటరింగ్ చేసేవారు కరువైతే, ఉన్నవారి మానిటరింగ్ ద్వారా పాఠశాలలకు అనుకున్నంత మేలు జరగడమనేది అరుదు అనే చెప్పాలి. ఎక్కువగా గణాంకాల సేకరణకే నేటి మానిటరింగ్ పరిమితమైనది. మానిటరింగ్ ద్వారా పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులకు విద్యాపరమైన మార్గదర్శకత్వం లభించాలి. అభినందన, ప్రశంసపూర్వకమైన రీతిలో, సహకార రూపంలో మానిటరింగ్ మారాల్సిన అవసరం ఉంది.

## సమాజ భాగస్వామ్యం

గతంలో పాఠశాలలు బాగా నడిచేవంటే ఒక గ్రామంలోని అన్ని వర్గాల పిల్లలు అక్కడి ప్రభుత్వ పాఠశాలలోనే చదివేవారు. బడిపట్ల అందరి దృష్టిఉండేది. సమాజ సభ్యుల భాగస్వామ్యం ఉండేది. ఉపాధ్యాయుల నియామకం, పోస్టింగ్, బదిలీలలో స్థానిక సంస్థల ప్రతినిధులకు భాగస్వామ్యం/ అధికారాలు ఉండేవి. మనరాష్ట్రంలో కౌన్సిలింగ్ వ్యవస్థ ప్రారంభమైననాటినుండి ప్రభుత్వపాఠశాలలు క్రమేణా సమాజానికి దూరమైనవి. సమాజంలోని ధనిక/ ఉన్నతవర్గాల వారు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపడంతో వీటిని పట్టించుకునే వారి సంఖ్య తగ్గింది. SEC, SMC, AMC లని ఎన్ని కమిటీలను ఏర్పరచినా ఇవి వాస్తవ భాగస్వామ్యాన్ని పెంచలేకపోయాయి. ఐతే స్వచ్ఛంద సంస్థల ప్రభావంవల్ల

కొంతమేరకు సమాజ భాగస్వామ్యం చోటుచేసుకొంటున్నది. సమాజ భాగస్వామ్యం బాగా ఉన్నచోట పాఠశాల పనితీరు బాగుంది. ఫలితాలు బాగున్నాయి. ఆ పాఠశాలలపట్ల సమాజం నమ్మకం కలిగిఉన్నది. పాఠశాల సమాజ సంబంధాలు బాగున్నచోట పాఠశాలల్లో నమోదు పెరిగింది. పిల్లలు, ఉపాధ్యాయుల హాజరు బాగుంది. పాఠశాలలు కూడా నాణ్యత సాధిస్తున్నాయి.

73వ, 74వ రాజ్యాంగ సవరణల ప్రకారం పంచాయతీరాజ్ సంస్థలు నేతృత్వంలోకి విద్యాశాఖ రావలసిన అవసరం ఉంది. 2009 ఆర్.టి.ఇ. ప్రకారం పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా పాఠశాలల్లో సమాజ భాగస్వామ్యం పెరగాలి. సమాజ భాగస్వామ్యాన్ని పెంచడానికి దోహదపడే రీతిలో వ్యవస్థాపర సంస్కరణలు చోటుచేసుకోవాలి.

## ICT/ET

గత దశాబ్దకాలంగా సాంకేతిక పరిజ్ఞానం, కంప్యూటర్ల వినియోగం అన్ని రంగాలతోపాటు విద్యావ్యవస్థలో కూడా పెరిగింది. ఐతే వీటి వినియోగం క్షేత్రస్థాయిలో ఇంకా పూర్తిగా చోటుచేసుకోలేదు. మండల రిసోర్స్ కేంద్రాలను కంప్యూటర్లు, ప్రింటర్లు ఇచ్చి డి.టి.పి. ఆపరేటర్లు నియమించి ఇంటర్నెట్ సౌకర్యం ఉన్నా ఉపాధ్యాయ వృత్తిపర అభివృద్ధికి, సామర్థ్యాల వృద్ధికి ICT/ ET వినియోగించబడే స్థాయికి ఎదగాల్సిన అవసరం ఉంది. ఐతే దూరవిద్య విధానాలను (Teleconference, All India Radio Phone in programme, IRI Programmes, Video Conferences etc.,) ఉపాధ్యాయ శిక్షణల్లో వినియోగించడం, పాఠ్యాంశాలను రేడియో/ టి.వి. ల ద్వారా ప్రసారం చేయడం ముందడుగుగానే చెప్పవచ్చు.

CAL (Computer Aided Learing) కార్యక్రమం ద్వారా కంప్యూటర్ ఆధారిత బోధనకోసం పాఠ్యాంశ సి.డి. లు సరఫరాచేయగలిగారు. కాని వీటిని వినియోగించి ఫలితాలు సాధించేదశకు చేరాలి. ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పరచి పిల్లలకు శిక్షణనిస్తున్నారు. ఇది పాఠశాల విద్యలో అంతర్భాగంగా మారి పిల్లల సామర్థ్యాల అభివృద్ధికి దోహదపడాలి.

ICT/ ET వినియోగం అనేది పరిపాలన, బోధన, సామర్థ్యాభివృద్ధితోపాటు అన్వేషణ, పరిశోధనా దృక్పథాన్ని పెంచడంలో తోడ్పడాలి.

## మాధ్యమం సమస్య

గ్లోబలైజేషన్ వల్ల ఆంగ్లం ప్రాధాన్యత పెరిగిందనేది వాస్తవం. దీన్ని దృష్టిలో పెట్టుకొని 2011-12 విద్యా సంవత్సరం నుండి 1వ తరగతి నుండే ఇంగ్లీష్‌ను ప్రారంభించారు. అట్లే తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు వేర్వేరు పాఠ్యపుస్తకాలు కాకుండా ఒకే పాఠ్య పుస్తకాన్ని రూపొందించి అమలులోకి తెచ్చారు. 6వ తరగతి నుండి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధించడానికి పదోన్నతుల ద్వారా ఉపాధ్యాయుల నియామకం కూడా చేపట్టారు. అయితే, ఆంగ్ల బోధనకు అవసరమైన ప్రాథమిక భాషా నైపుణ్యాలను పిల్లల్లో బోధనా సమర్థతను పెంచడానికి ఉపాధ్యాయులకు ఆంగ్ల భాషపైన పట్టు సాధించేలా చూడడానికి తగిన చర్యలు చేపట్టాలి.

## విద్యా ప్రణాళిక

వాస్తవానికి విద్యాప్రణాళిక (కరికులం) అంటే సిలబస్, పాఠ్యపుస్తకాలనే సంకుచితార్థానికి పరిమితమైనది. 10 సంవత్సరాలకొకసారి లేదా 15 సంవత్సరాలకొకసారి పాత పాఠ్యపుస్తకాలకు బదులు, కొత్త పాఠ్యపుస్తకాలను రూపొందిస్తున్నారు. పాత పాఠాలస్థానంలో కొత్తపాఠాలు చేరతాయి. ప్రామాణికత పేరుతో అదనపు సమాచారాన్ని పై స్థాయికి చెందిన సమాచారాన్ని చేర్చి బరువును పెంచారే తప్ప ఆలోచించే శక్తిని పెంచలేకపోయాయి. వాస్తవానికి విద్యాప్రణాళిక అంటే

విద్యాలక్ష్యాలు, పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాలు, బోధనాభ్యసన ప్రక్రియలు, మూల్యాంకనా విధానాలు, ఉపాధ్యాయ విద్య, వీటి అమలుకు వ్యవస్థాపక సంస్కరణలు అన్ని ఉంటాయి. కేవలం పాఠ్యపుస్తకాలు మార్చినంత మాత్రాన సరిపోదు. ప్రస్తుత పరిస్థితిని విశ్లేషించి, అపసవ్య ధోరణులకు తెరదించి సమాజానికి అవసరమయ్యే వ్యక్తినిర్మాణం జరగడానికి విద్యాప్రణాళిక దోహదపడాలి. దీని పరిధి విస్తృతం వర్తమానాన్ని విశ్లేషించి భవిష్యత్తుకు మార్గం చూపాలి. ఇందుకు బృహత్తర ఆశయం, పకడ్బందీ ప్రణాళిక, వివిధ వర్గాల భాగస్వామ్యం, నిపుణుల సహాయసహకారాలు, అధ్యయనం అవసరం.

జాతీయస్థాయిలో 2005లో జాతీయ పాఠ్యప్రణాళిక చట్రాన్ని రూపొందించారు. ఇది కీలకమైన మౌళిక సూత్రాలను సూచించింది. 2009 లో విద్యాహక్కు బిల్లు వచ్చింది. ఇది కూడా విస్పష్టంగా పలు మార్గదర్శకాలను చేసింది. వీటి నేపథ్యంలో మన రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులలోని అపసవ్య ధోరణులు, విధానాలు అధిగమించేలా విద్యాప్రణాళికను రూపొందించాల్సిఉంది. భారత రాజ్యాంగం సూచించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సహకారం వంటివి విద్యా ప్రణాళికకు మూలాధారాలు కావాలి. వీటి పునాదులపై రాష్ట్ర విద్యా ప్రణాళిక రూపొందించబడింది.

ఇందుకోసం రాష్ట్రంలో రాష్ట్ర విద్యా ప్రణాళికా చట్రం (ఎస్.సి.ఎఫ్) రూపొందించడానికి రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ చర్యలు చేపట్టింది. ఇందుకోసం విద్యావేత్తలు, జాతీయస్థాయి విషయనిపుణులు, రాష్ట్రస్థాయి విషయనిపుణులు, విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, ఉపన్యాసకులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు, స్వచ్ఛంద సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు మొదలగువారితో 18 కమిటీలను ఏర్పరిచారు. ఒక్కొక్క కమిటీకి చెందినవారు ఆయా అంశానికి చెందిన ఆధార పత్రాలను రూపొందించారు.

**వివిధ కమిటీల వివరాలు**

| (I) విషయాధార కమిటీలు<br>**Curricular Areas** | (II) వ్యవస్థాపర సంస్కరణలు<br>**Systemic Reforms** | రాష్ట్రీయ అంశాలు<br>**State Concerns** |
|---|---|---|
| 1.1 రాష్ట్ర భాషల బోధన కమిటి - తెలుగు, సంస్కృతం | 2.1 విద్యాలక్ష్యాలు - కమిటి | 3.1 విభిన్న వర్గాల విద్య - ఎస్.సి., ఎస్.టి., మైనార్టీ, బాలికలు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్య కమిటి |
| 1.2 ఆంగ్ల భాష కమిటి | 2.2 వ్యవస్థాపర సంస్కరణలు | |
| 1.3 హిందీ భాషబోధన కమిటి | 2.3 పాఠ్యప్రణాళిక పాఠ్యపుస్తకాలు కమిటి | |
| 1.4 గణిత శాస్త్రం బోధన కమిటి | 2.4 ఉపాధ్యాయ విద్య కమిటి | 3.2 విలువలు, శాంతి విద్య |
| 1.5 విజ్ఞాన శాస్త్రం బోధన కమిటి | 2.5 మూల్యాంకన విధానాలు సంస్కరణలు కమిటి | |
| 1.6 సాఘికశాస్త్రం బోధన కమిటి | 2.6 పని విద్య - కమిటి | |
| 1.7 ఆరోగ్య - వ్యాయామవిద్య కమిటి | 2.7 విద్య సాంకేతికత కమిటి | |
| 1.8 కళలు, సంగీతం, నృత్యం హస్తకళలు కమిటి | 2.8 పూర్వప్రాథమిక విద్య కమిటి | |

ఇంతకుముందు తెలిపిన వాటి ఆధారంగా విద్యా సంస్కరణలను కింది రూపాల్లో చేపట్టారు. అవి

## విద్యా సంస్కరణలు - చేపట్టిన చర్యలు

- విద్యా వ్యవస్థ ద్వారా పాఠశాల విద్య పూర్తయ్యేసరికి పిల్లల గురించి, ఉపాధ్యాయుల గురించి స్పష్టమైన అవగాహనతో ఆచరించడానికి వీలుగా రాష్ట్ర దృక్పథాన్ని రూపొందించుకున్నారు.

### రాష్ట్ర దృక్పథం (స్టేట్ విజన్)

*రాష్ట్రంలోని పిల్లలందరూ ఉన్నతస్థాయి గుణాత్మక విద్య పొందాలనేది రాష్ట్ర ప్రభుత్వ దృక్పథం. ఇతరుల పట్ల స్పందించే వైఖరులను కలిగి ఉండే బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులు రూపొందాలి. తమ పరిసరాల పట్ల పరిజ్ఞానం కలిగి ఉండి విమర్శనాత్మకంగా పరిసరాల పట్ల ఆలోచించగలగాలి. జాగ్రత్తగా విని నిర్భయంగా మాట్లాడగలగాలి. విన్నదాన్ని, చదివినదాన్ని అవగాహన చేసుకోగలగాలి. ప్రశ్నించే మనస్తత్వం కలిగి ఉండాలి. ఈ నైపుణ్యాలను ఉపాధ్యాయుడు పెంపొందించాలి. పిల్లలు స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తీకరించగలిగి సందేహ నివృత్తి చేసుకునేందుకు వీలుగా స్నేహపూరిత అభ్యసన వాతావరణంలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వర్తించాలి. సమాజం నుండి నేర్చుకుని, నేర్చుకున్నదాన్ని తరగతిగదిలో ఉపాధ్యాయులు ఆచరణలో పెట్టాలి. పాఠశాలను సమాజం తనదిగా భావించి, పాఠశాల దైనందిన కార్యకలాపాల్లో పాల్గొనాలి. యాంత్రికత, భౌతికత, పోటీతత్వం పెరుగుతోన్న ప్రస్తుత తరుణంలో ప్రతిస్పందన, సహకార గుణాలకు పాఠశాల చోటు కల్పించాలి. మానవీయ, నైతిక విలువలను పెంపొందింపజేయాలి.*

- పాఠశాల విద్యలో అశాస్త్రీయ విధానాలకు తెరదించి అర్థవంతంగా చదువులను మార్చడానికి పిల్లల అభ్యసనాన్ని మెరుగుపర్చడానికి విద్యా ప్రణాళికలో కొన్ని మౌలిక సూత్రాలను ప్రతిపాదించారు. అవి:

### SCF-2011 మౌలిక సూత్రాలు (Key principles)

- పిల్లలు తమకున్న సహజమైన శక్తిసామర్థ్యాల ఆధారంగా నేర్చుకునేలా దృష్టిపెట్టడం.
- పిల్లలభాష మరియు సమాజంలోని వివిధ రకాలైన జ్ఞాన వ్యవస్థలను గౌరవించడం, వాటిని అభ్యసనంలో వినియోగించడం.
- జ్ఞానాన్ని పాఠశాల వెలుపలి జీవితంతో అనుసంధానం చేయడం.
- బట్టీ విధానాలకు స్వస్తిపలకడం. వాటికి బదులుగా పరస్పర ప్రతిచర్యలు (Interactions), ప్రాజెక్టుపనులు, అన్వేషణలు (Explorations), ప్రయోగాలు, విశ్లేషణలు వంటి పద్ధతులద్వారా పిల్లలు అర్థవంతంగా నేర్చుకోవడం.
- నేర్చుకోవడాన్ని పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా, పిల్లల సమగ్ర అభివృద్ధికోసం విద్యాప్రణాళిక తగిన అవకాశాలు కల్పించడం. ఇందుకనుగుణంగా పాఠ్యపుస్తకాలలో మార్పులు చేర్పులు చేపట్టడం.
- నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని (Continuous Comprehensive Evaluation) అమలు చేయడం ద్వారా పరీక్షలను సరళీకరించి, బోధనాభ్యసన ప్రక్రియల్లో అంతర్భాగం చేయడం. పిల్లలు ఎంత నేర్చుకున్నారని తెలుసుకోవడానికి

మూల్యాంకనం చేయడానికి బదులు పిల్లలు నేర్చుకోవడానికి దోహదపడేలా మూల్యాంకన విధానాలను సంస్కరించడం (Assessment for Learning).

- విషయప్రణాళికల్లోని విభిన్న అంశాలను సమ్మిళితంచేస్తూ, అర్థవంతంగా నేర్చుకోవడానికి వీలుగా సామాజిక నిర్మాణాత్మక (Social constructivism), విధానాలను తులనాత్మక/ విమర్శనాత్మక (Critical pedagogy) బోధన విధానాల ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించడం.
- పిల్లల సంస్కృతి, అనుభవాలు, స్థానిక అంశాలకు తరగతి గదిలో ప్రాధాన్యత కల్పించడం.
- సబ్జక్టు వారీగా విద్యా ప్రమాణాలను అనగా సాధించాల్సిన సామర్థ్యాలను, వాటి సూచికలను రూపొందించారు.
- వీటిని సాధించడానికి వీలుగా పాఠ్య ప్రణాళికలు (సిలబస్) తరగతి వారీగా రూపొందించారు.
- వీటి ప్రాతిపదికగా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠ్య పుస్తకాలను రూపొందించారు. 2011-12 విద్యా సంవత్సరం నుండి 1, 2 తరగతులు; 2012-13 విద్యా సంవత్సరం నుండి 3, 6, 7 తరగతులు; 2013-14 విద్యా సంవత్సరం నుండి 4, 5, 8, 9 తరగతులు; 2014-15 విద్యా సంవత్సరం నుండి 10వ తరగతి నూతన పాఠ్యపుస్తకాలు అమలులోకి వచ్చాయి. ఐతే 02.06.2014 నాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినందున 1 నుండి 10వ తరగతి వరకు తెలుగు పాఠ్యపుస్తకాలను తెలంగాణ సంస్కృతి, సాహిత్యం ఉండేలా మళ్ళీ రూపొందిస్తున్నారు. ఇవి 2015-16 విద్యా సంవత్సరం నుండి అమలులోకి వస్తాయి.
- 2012-13 విద్యా సంవత్సరం నుండి పరీక్షల సంస్కరణలను అమలుపర్చడంలో భాగంగా నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని 1 నుండి 8 తరగతులకు అమలుపరుస్తున్నారు.
- సి.సి.ఇ సంస్కరణలను 9, 10 తరగతులకు కూడా విస్తరిస్తూ 2014-15 సంవత్సరం నుండి అమలయ్యేలా చర్యలు చేపట్టారు.

## పాఠశాల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్ళు

ప్రస్తుత పరిస్థితులలో పాఠశాల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు అనేక సవాళ్ళను ఎదుర్కొని పాఠశాల సక్రమ నిర్వహణ చేయాలంటే నాయకత్వపు లక్షణాలు అవసరం. ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులకు ఎదురవుతున్న సవాళ్ళు చూద్దాం.

**విద్యా సంబంధ సవాళ్ళు:**

- సమయపాలన పాటించకపోవడం
- విద్యార్థి పరీక్షా పత్రాలను సరైన సమయానికి మూల్యాంకనం చేయకపోవడం
- ప్రాజెక్టు పనులు పర్యవేక్షించకపోవడం
- నోటుపుస్తకాలు పరిశీలించకపోవడం, సరిదిద్దకపోవడం
- నూతన పాఠ్యపుస్తకాలు, మార్పుల పట్ల విముఖతను కలిగి ఉండడం
- ప్రధానోపాధ్యాయుని సూచనలు పాటించకపోవడం
- ముందస్తు అనుమతి లేకుండా పాఠశాలకు గైర్హాజరు కావడం
- కేటాయించబడిన బాధ్యతలను మొక్కుబడిగా నిర్వహించడం

- వృత్తి పట్ల నిబద్ధత లోపించడం
- కాలనిర్ణయ పట్టికలో అసంతృప్తి

**పరిపాలనా సంబంధ సవాళ్ళు:**

- పాఠశాలలో తరగతులకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడం
- ఉన్న ఉపాధ్యాయులు దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్ళినపుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అవకాశం లేకపోవడం
- ఉపాధ్యాయేతర సిబ్బంది లేకపోవడం
- వివిధ కారణాల వల్ల అనుమతించబడిన సి.సి.ఎల్. ల వినియోగం వలన సాధారణ పనిదినాలలో ఇబ్బందులు
- మౌలిక వసతులు, సదుపాయాలు లేకపోవడం, నిర్వహణ ఇబ్బందిగా ఉండడం
- వివిధ రకాల నివేదికల సమర్పణ- వివిధ కార్యాలయాల వారు పదే పదే కోరడం, తమ వద్ద ఉన్న సమాచారాన్ని వినియోగించుకోకుండా పాఠశాలలను ప్రతి సందర్భంలోను కోరడం వల్ల పని భారం.
- మధ్యాహ్న భోజన నిర్వహణ
- ఆర్థిక వనరుల సమీకరణ, వినియోగం

**విద్యార్థులవైపు నుండి ఎదుర్కొనే సవాళ్ళు:**

- పాఠశాలకు అసలు హాజరు కాకపోవడం/ తరచుగా గైర్హాజరవడం
- సమయపాలన పాటించకపోవడం
- రాతపని, ప్రాజెక్టులు, అసైన్‌మెంట్లు రాయకపోవడం
- అభ్యసన, సహపాఠ్య కార్యక్రమాలలో పాల్గొనకపోవడం
- పోషకాహార లోపం
- తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం

**సమాజపరమైన సవాళ్ళు:**

- పాఠశాల తమదిగా భావించకపోవడం
- పాఠశాలలో జరిగే సమావేశాలకు (SMC/ SMDC/ PTA) సమావేశాలకు హాజరు కాకపోవడం. తక్కువగా హాజరవడం.
- పాఠశాలకు సమాజంతో సంబంధం లేకపోవడం.
- పాఠశాల అభివృద్ధికి కనీస సహకారం అందించకపోవడం.

ఇవి కాక ఇంకా ఎన్నో సవాళ్ళు ఎదుర్కొంటున్నారు.

**ఇతర సవాళ్ళు:**

- ప్రధానోపాధ్యాయుల పని విధానానికి సామర్థ్య సూచికలు లేకపోవడం
- ఉపాధ్యాయులు కేవలం తమ విషయ బోధనకే పరిమితమవుతున్నారు. కాని తమను తాము సామాజిక మార్పును తేగల బాధ్యులుగా గుర్తించడం లేదు. విద్యా లక్ష్యాలను చేరుకోవడానికి పనిచేసే బృంద సభ్యులుగా తమను తాము గుర్తించడం లేదు.
- ఉపాధ్యాయులు పిల్లల యొక్క అభ్యసనా శైలులను గుర్తించకుండా మూస విధానాల్లో బోధించడం.

- ప్రజాస్వామిక, పౌర సంబంధ విలువలపై దృష్టి సారించలేకపోవడం.
- పాఠశాల యందు సమ్మిళిత సంస్కృతి లోపింపజేయడం. (ఉదా: వర్ణ, లింగ, ప్రత్యేక అవసరాలు మొదలైన వివక్షత)
- ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన తరవాత వారిని నూతన బాధ్యతల పట్ల సంసిద్ధులను చేయగల శిక్షణా కార్యక్రమాలు లేకపోవడం.
- పాఠశాల యందు వ్యక్తిగత, సైద్ధాంతిక విభేదాలను నియంత్రించ లేకపోవడం.
- పాఠశాల యందు విలువలు, సచ్ఛీలత, వృత్తిపర నైతికత, పారదర్శకతకు ప్రాముఖ్యతనివ్వకపోవడం.
- లక్ష్య సాధనకు అవసరమైన సమిష్టి పని సంస్కృతి లోపించడం.
- ఉపాధ్యాయులలో నిరంతర వృత్తిపర అభివృద్ధి జరగకపోవడం.
- పాఠశాల స్థాయిలో యాక్షన్ రీసెర్చ్, పరిశోధనాత్మక అధ్యయనాలు జరగకపోవడం.
- పాఠశాలలో సమిష్టి దార్శనికత పెంపొందించ లేకపోవడం.
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ సూచనాత్మకంగా, మార్గదర్శకంగా కాకుండా లోపాలను ఎత్తిచూపే విధంగా మాత్రమే ఉండడం.
- ప్రతి స్థాయిలోనూ జవాబుదారీతనం లోపించడం.
- సి.సి.ఇ., ఆర్.టి.ఇ., ఆర్.టి.ఐ., శిశు కేంద్రిత బోధనలు మొదలైన భావనల పట్ల స్పష్టత లేకపోవడం.
- ఉత్తమంగా పనిచేసిన వారికి ప్రోత్సాహకరమైన గుర్తింపు లేకపోవడం.
- సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో వెనుకబాటు.

## ప్రధానోపాధ్యాయుల పాత్ర

రాష్ట్రంలోని పాఠశాల విద్యలో ఆమూలాగ్రంగా మార్పులకు శ్రీకారం చుట్టారు. వీటిని సాధించడమనేది పాఠశాలల ద్వారానే జరగాలి. ఇందులో కీలక భూమిక పోషించేది ప్రధానోపాధ్యాయులే. రాష్ట్ర దృక్పథంలోని అంశాలు ఆచరణలోకి రావడానికి అనువుగా పాఠశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి. ఉపాధ్యాయులకు విద్యా నాయకత్వాన్ని అందించాలి. రాష్ట్ర విద్యా ప్రణాళికలోని కీలక సూత్రాల ఆధారంగా తరగతి వాతావరణం, బోధనాభ్యసన ప్రక్రియల్లో మార్పులు చోటచేసుకోవాలి.

ఇందుకోసం రూపొందించిన నూతన పాఠ్య పుస్తకాలపైన అవగాహన పెంచుకొని ఉపాధ్యాయులు వాటిని సక్రమంగా వినియోగించేలా, తద్వారా ఆశించిన ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి.

> It is true that every child does not prove to be an Einstein; nor is every child a Tendulkar. But can either Einstein or Tendulkar make as good a chapati as say a twelve year old rustic girl? All normal human children are born with enormous potential for learning and given suitable opportunities and motivation, they will learn just about anything.



# 2. పాఠశాల విద్యలో సంస్కరణలు - నూతన పాఠ్య పుస్తకాల ప్రత్యేకతలు

**నేపథ్యం**

చదువుకోవడం అనేది ఒకప్పుడు గౌరవప్రదమైన కార్యక్రమం. కానీ ప్రస్తుతం అది ఒక ప్రాథమిక హక్కు. ఎలిమెంటరీ స్థాయివరకు బడిఈడు పిల్లందరు నాణ్యమైన విద్యను పొందడం "ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 **(RTE-2009)**" ప్రకారం ప్రాథమిక హక్కుగా మారింది. విభిన్న సంస్కృతులు, భాషావైవిధ్యత కల్గిన మనదేశంలో అందరికీ విద్యను అందించడం గురించి భారతరాజ్యాంగం స్పష్టంగా పేర్కొంది. గత ఆరు దశాబ్దాలుగా అందరికీ విద్యను అందించడానికి మనదేశంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు అమలుజరిగాయి. జరుగుతున్నాయి కూడా! అయినప్పటికీ ఇంకను సవాళ్లు తెరముందుకు వస్తూనే ఉన్నాయి. బాలకార్మికత, బడిబయట పిల్లలుండడం; నాణ్యతాలోపం; జవాబుదారీతనం లోపించడం; యాంత్రికమైన బోధనాభ్యసన ప్రక్రియలు, ప్రమాణాల పేరుతో అధిక సమాచార భారంతో బరువెక్కిన పాఠ్యపుస్తకాలు; ఒత్తిడి, ఆందోళన, మార్కులు, ర్యాంకులకు పరిమితమైతున్న మూల్యాంకన విధానాలు; అడుగంటుతున్న విలువలు, రోజురోజుకు వ్యాపార ధోరణి పెరుగుతూ క్రమేణా ఉన్నవారు ఒకరకమైన చదువులు, లేనివారు ఇంకోరకమైన చదువులు పొందుతున్న విద్యావాతావరణం, మౌళిక వసతుల కొరత మొదలగు సవాళ్ళను మనం గమనించవచ్చు. ***మన రాష్ట్రంలోని పరిస్థితి కూడా ఇందుకు విభిన్నంగా ఏమీ లేదు. వీటికితోడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గుముఖం పట్టడం, సమాచారాన్ని జ్ఞాపకముంచుకోవడాన్నే జ్ఞానంగా భావించడం, గిరిజనులు, అల్పసంఖ్యాకవర్గాలు, బాలికలు మొదలగు వర్గాలు ఇతర వర్గాలతో సమానంగా విద్య పొందలేక పోవడమనే అదనపుసమస్యలు కూడా ఉన్నాయి.***

ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో జాతీయ విద్యాప్రణాళిక చట్రం -2005 (NCF-2005) ను **"భారంలేని విద్య"** (Learning without burden) అనే నివేదిక ఆధారంగా రూపొందించింది. పిల్లల చదువులు బట్టీ విధానాలకు పరిమితం కాకుండా, అర్థవంతంగా మారాలని, నేర్చుకొన్న జ్ఞానాన్ని నిత్యజీవితంలో వినియోగించాలని, నేర్చుకోవడమనేది పాఠ్యపుస్తకాలకే పరిమితం కారాదని, ఆందోళన, పోటీతత్వం అధిగమించేలా పరీక్షల విధానాలను సంస్కరించాలని **జాతీయ విద్యా ప్రణాళిక చట్రం 2005** సూచించింది.

ఈ అంశాలతోపాటు పిల్లలందరు నాణ్యమైన విద్యను పొందడాన్ని చట్టబద్ధం చేస్తూ ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009 (Right to Education Act-2009) అమలులోకి వచ్చింది. **పాఠశాల విద్యలో కీలకమైన వ్యక్తులు ఉపాధ్యాయులు.** ఉపాధ్యాయ నిర్మాణం పైననే నాణ్యమైన విద్య ఆధారపడి ఉంటుందని **ఉపాధ్యాయ విద్య జాతీయ విద్యా ప్రణాళిక చట్రం 2010** ని (NCFTE-2010) జాతీయ ఉపాధ్యాయ విద్యా సంస్థ (NCTE) రూపొందించింది.

భారంలేని విద్య నివేదిక, జాతీయ విద్యాప్రణాళిక చట్రం (NCF-2005), విద్యాహక్కు చట్టం (RTE - 2009), జాతీయ ఉపాధ్యాయ విద్య ప్రణాళిక చట్రం (NCFTE)-2010 ప్రతిపాదనలు, మార్గదర్శకాలను పరిశీలించినపుడు మన రాష్ట్రంలోని పాఠశాల విద్యలో సంస్కరణలు చేపట్టడం అత్యవసరమని భావించారు. ఇందుకోసం మనరాష్ట్రంలో కూడా **రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం 2011** (State Curriculum Frame Work - 2011) ను రూపొందించడానికి జాతీయస్థాయి విషయనిపుణులు ఉపన్యాసకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘాల సభ్యులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు మొదలగు వారితో సలహా సంఘాన్ని, స్టీరింగ్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అట్లే వివిధ సబ్జక్టులు, సహపాఠ్యఅంశాలకు చెందిన 18 అంశాలలో ప్రస్తుత పరిస్థితిని విశ్లేషించి ప్రతిపాదనలతో **ఆధారపత్రాలను రూపొందించారు.**

రాష్ట్ర విద్యాప్రణాళిక చట్రం 2011ని మరియు 18 ఆధారపత్రాలను రూపొందించడానికి ఈ కింది నివేదికలను పరిగణనలోకి తీసుకున్నారు. అవి.

- **భారత రాజ్యాంగ ప్రవేశిక మరియు 73, 74 వ రాజ్యాంగ సవరణలు.**
- **జాతీయ విద్యా ప్రణాళిక చట్రం 2005 (NCF - 2005)**
- **భారత ప్రభుత్వ నివేదిక - భారంలేని విద్య (GOI - Report on Learning without burden)**
- **ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్రం 2009 (RTE-2009)**
- **ఉపాధ్యాయవిద్య జాతీయ విద్యా ప్రణాళిక చట్రం 2010 (NCFTE-2010).**
- **జాతీయ విజ్ఞాన కమీషన్ ప్రతిపాదనలు (National Knowledge Commission Recomendations)**

పై నివేదికలకు చెందిన, ప్రతిపాదనల ఆధారంగా రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం 2011 కింది సూత్రాలను ప్రతిపాదించింది. వీటి ఆధారంగానే వివిధ సబ్జక్టులు, సహపాఠ్య అంశాలకు చెందిన ఆధారపత్రాలను, సిలబస్‌ను, విద్యాప్రమాణాలను రూపొందించారు. అట్లే పాఠ్యపుస్తకాలను ఆధునీకరించి, మూల్యాంకనం మరియు పరీక్షల్లో సంస్కరణలు చేపడతారు. ఈ క్రమంలో APSCF-2011 ప్రతిపాదించిన రాష్ట్ర దృక్పథాన్ని (Perspectives of the State) మరియు SCF-2011 కీలక సూత్రాలను (Key Principles) ను పరిశీలిద్దాం.

## కీలక భావనలు

- విద్యయొక్క ప్రాథమిక ఉద్దేశ్యం పిల్లలందరినీ బాధ్యతాయుతమైన హేతుబద్ధమైన, పౌరులుగా (Responsible and Rational Citizens) తయారుచేయడం. విద్యాలక్ష్యాలు దీనిపై ప్రధానంగా దృష్టిసారించడం. అట్లే పిల్లలు తమ సంస్కృతి, సాంప్రదాయాలు, వారసత్వాన్ని ప్రశంసిస్తూ, సామాజిక మార్పుకు దోహదపడే వ్యక్తులుగా పిల్లలను తీర్చిదిద్దడం.
- విద్యాప్రణాళిక రూపకల్పనలో పిల్లలయొక్క అవసరాలు, కోరికలు కేంద్రబిందువులుగా ఉండడం.
- పిల్లలు నేర్చుకోవడంలో ఒక జ్ఞానాత్మక క్రమం (Cognitive sequence in learning) ఉంటుంది. విద్యాప్రణాళికను ఈ క్రమం మరియు పిల్లల మానసికస్థాయిల ఆధారంగా రూపొందించడం. ఫలితాలకంటే కూడా వాటిని పొందే ప్రక్రియలను పరిపుష్టి చేయడానికి అధిక ప్రాధాన్యతనివ్వడం. దీనివల్ల పిల్లలు కేవలం సమాచారాన్ని జ్ఞాపకముంచుకోవడంకంటే వాటిని అర్థవంతంగా పొందడం, విశ్లేషించడం వంటి నైపుణ్యాలను పొందుతారు.
- జ్ఞానమనేది (knowledge) సమగ్రమైంది. దీన్ని వివిధ సబ్జక్టుల పేరుతో విడదీసి ముక్కలు ముక్కలుగా అందించడమనేది కృత్రిమమైనది. జ్ఞానమనేది జ్ఞానాత్మక సామర్థ్యాలతో (Cognitive abilities) కూడినదనేది నిర్వివాదాంశం. ఒకే అంశాన్ని వివిధ లక్ష్యాల సాధనకోసం అనగా భాషా సామర్థ్యాల సాధనలో, గణిత సామర్థ్యాల సాధనలో, సామాజిక

స్పృహను పెంపొందించడానికి, తార్కిక ఆలోచనలను వృద్ధిపరచడానికి, విశ్లేషణలు మరియు నిర్ధారణలు చేయడానికి వినియోగించవచ్చు.

- విద్యాప్రణాళిక అనేది గతిశీలమైనది (Dynamic). ఇది పాఠ్యపుస్తకాలకే పరిమితం కారాదు. ఇది పరిసరాలు, బాహ్యప్రపంచంతో అనుసంధానమై పిల్లలు, ఉపాధ్యాయుల సృజనాత్మకతను పెంచడానికి దోహదపడాలి.
- విద్యా ప్రణాళికతోపాటు, విద్యాపరిపాలన, పాఠశాలకు చెందిన అన్ని కార్యకలాపాలలో వికేంద్రీకరణను (Decentralisation) అమలుచేయడం.

రాష్ట్ర దృక్పథం మరియు కీలక సూత్రాల ఆధారంగా రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం 2011 ను రూపొందించారు. ఇది కింది అంశాలలో మార్పులను చేర్పులను ప్రతిపాదించింది.

## పాఠ్యపుస్తకాలు

ఇప్పటి వరకు రూపొందిన పాఠ్యపుస్తకాలు సుమారు 10 సంవత్సరాలకొకసారి మార్పులు చేర్పులకులోనైనవి. ఐతే మౌళికమైన మార్పులు నామమాత్రంగానే చోటుచేసుకున్నాయని చెప్పవచ్చు. అట్లే పాఠ్యపుస్తకాల రూపకల్పనకు ఆధారమైన విద్యాప్రణాళిక చట్రం లేదా సబ్జెక్టుల వారీగా ఆధారపత్రాలుగానీ గతంలో రూపొందించలేదు. దీని వల్ల పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశాలు మారినవేగాని, విషయఅమరికలో, అభ్యాసాలలో వైవిధ్యత చోటుచేసుకోలేదు. అట్లే పాఠశాల విద్యకు చెందిన సబ్జెక్టుల ద్వారా అశించే లక్ష్యాలు లేదా సబ్జెక్టుల స్వభావం, పిల్లల స్వభావం వంటివి పాఠ్యపుస్తకాల రూపకల్పనలో పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదు. అట్లే పాఠ్యపుస్తకాలు ప్రమాణాల పేరుతో అధిక సమాచారంతో నిండి బరువెక్కినాయి. గణితం, విజ్ఞానశాస్త్రం వంటి సబ్జెక్టులలో పై తరగతులలోని అంశాలు కింది తరగతులలో చేరాయి. ఇది మానసికంగా కూడా పిల్లలకు భారమైంది. ఐతే రాష్ట్రంలో అమలుజరిగిన APPEP, DPEP వంటి కార్యక్రమాలవల్ల ప్రాథమిక తరగతుల పాఠ్యపుస్తకాలలో కొంతవరకు మార్పులు చోటుచేసుకున్నా, ఇది NCF-2005, RTE-2009, APSCF-2011 ప్రకారం మరింత సమగ్రంగా మారాల్సిన అవసరం ఉంది.

**రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం-2011 వీటిని అధిగమించి అర్థవంతమైన పాఠ్యపుస్తకాలను రూపొందించడానికి కింది ప్రతిపాదనలు చేసింది.**

## పాఠ్యపుస్తకాల ప్రత్యేకతలు

- భాష, గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘికశాస్త్రం వంటి సబ్జెక్టులలో పాఠ్యపుస్తకాలు రూపొందించడానికి సబ్జెక్టువారీగా ఆధారపత్రాలు ఉండాలి.
- పాఠ్యపుస్తకాలు పిల్లల్ని ఆలోచింపచేసేలా, పిల్లలు తమకున్న సహజమైన శక్తి సామర్థ్యాలు వినియోగించి నేర్చుకోడానికి దోహదపడాలి.
- పాఠ్యపుస్తకాలు సమాచారంతో బరువెక్కకుండా, పిల్లలే సమాచారాన్ని సేకరించేలా, ఆ సమాచారాన్ని విశ్లేషించేలా, నిర్ధారణలుచేసేలా అవకాశం ఉండాలి.
- పిల్లలు జ్ఞానాన్ని నిర్మించుకోడానికి పాఠ్యపుస్తకాలు తోడ్పడాలి. ఆజ్ఞానాన్ని నిత్యజీవితంలో వినియోగించడానికి అవకాశం ఉండాలి.
- పిల్లలు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, అదనపు అభ్యసనం కోసం సంప్రదింపుగ్రంథాలు, మ్యాగజైన్లు, పత్రికలు, సామగ్రి, సమాజ సభ్యులతో పరస్పర ప్రతిచర్యలు జరిగేలా పాఠ్యపుస్తకాలు అవకాశం కల్పించాలి.
- పాఠ్య పుస్తకాలలోని భాష సరళంగా మారాలి. నేర్చుకోడానికి భాష ఒక అవరోధంగా ఉండరాదు. బహు భాషత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలి (Multilinguality).

- పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలు లింగ వివక్షతకు తావివ్వరాదు. పిల్లల ఆత్మవిశ్వాసం పెంచేలా, ఆలోచింపజేసేలా, మానవ హక్కుల పట్ల స్పృహ పెంచేవిగా ఉండాలి. ఇందుకోసం ఆలోచనానైపుణ్యాలు అనగా ప్రతిస్పందించడం (Reflection), విమర్శనాత్మకంగా ఆలోచించడం (Critical thinking), బహుకోణాల్లో ఆలోచించడం (Dialectical thinking), సృజనాత్మకంగా ఆలోచించడం (Creative thinking), భావప్రసార నైపుణ్యాలు (Communication Skills) వంటివి పెంపొందించాలి.
- స్థానిక కళలు, సంస్కృతి, ఉత్పాదక కార్యకలాపాలు, స్థానిక అంశాలు మొదలగునవి పాఠ్యాంశాలుగా ఉండాలి.
- ఆయా సబ్జక్టులకు నిర్ధారించిన విద్యాప్రమాణాలు (Academic Standards), ఆశించిన అభ్యసన ఫలితాలు (Expected learning outcomes) సాధించడానికి వీలుగా అభ్యాసాలు ఉండాలి.
- కృత్యాలు, ప్రాజెక్టు పనులు, అన్వేషణలు, ప్రయోగాలు, బహువిధాలైన సమాధానాలు వచ్చే ప్రశ్నలు (Open ended questions), క్రీడలు, ఫజిల్స్ మొదలగు వాటి రూపంలో ఆలోచింపజేసే అభ్యాసాలు ఉండాలి.
- పిల్లలు వ్యక్తిగతంగా నేర్చుకునేలా, జట్టుపనుల్లో పాల్గొనేలా, పూర్తితరగతి ద్వారా నేర్చుకునేలా అభ్యాసాలు ఉండాలి (Individual, group, whole class activities).
- పిల్లలు సహపాఠ్యాంశాలైన మానవతావిలువలు, నైతికత, కళలు, ఆరోగ్యం, పని మొదలగు అంశాలను కూడా గ్రహించడానికి వీలుగా పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలు మరియు అభ్యాసాలు ఉండాలి.
- పాఠ్యపుస్తకాలు కింది తరగతులకు చెందిన కనీస సామర్థ్యాల పునశ్చరణకు అవకాశం కల్పిస్తూనే, తరగతి సామర్థ్యాలు సాధించడానికి మరియు పై తరగతులకు చెందిన అంశాలకు అనుసంధానించేలా ఉండాలి.
- పాఠ్యపుస్తకాలు ఆకర్షణీయంగా, అందంగా ఉండాలి. నాణ్యమైన పేపరు, ముద్రణ, చిత్రాలతోకూడి ఉండాలి.

**నూతన పాఠ్య పుస్తకాల లక్షణాలు**

- ఎ.పి.ఎ.స్‌సి.ఎఫ్ మౌలిక సూత్రాలు, ప్రతిపాదనల ప్రకారం నూతన పాఠ్యపుస్తకాలను రూపొందించారు.
- పాఠ్యపుస్తకాలను విద్యాప్రమాణాలు సాధించడానికి అనుగుణంగా తయారుచేశారు.
- సమాచారం అందించడానికి ప్రాధాన్యమివ్వకుండా పిల్లలే సమాచారాన్ని సేకరించుకొనేలా, జ్ఞానాన్ని నిర్మించుకునేలా రూపొందించారు.
- పాఠ్యపుస్తకాలను అందమైన చిత్రాలు, ఆకర్షణ కలిగించేలా బహుళ రంగుల్లో ముద్రించారు.
- నాణ్యమైన కాగితం, ముద్రణకు ప్రాధాన్యమిచ్చారు.
- నిరంతర సమగ్ర మూల్యాంకనానికి అనుగుణంగా అభ్యాసాలను, ప్రాజెక్టు పనులను, కృత్యాలను చేర్చారు.
- పాఠ్యపుస్తకాలలోని ముందుమాటలో పాఠ్యపుస్తకాలయొక్క తాత్త్విక నేపథ్యాన్ని, ఆవశ్యకతను, వివరాలను పొందుపర్చారు.
- పాఠ్యపుస్తకాలలో సిలబస్ వివరాలను, సాధించాల్సిన సామర్థ్యాల జాబితాను చేర్చారు.
- పాఠ్యపుస్తకాలను ఆశించిన రీతిలో ఉపయోగించుకోవడానికి వీలుగా ఉపాధ్యాయులకు సూచనలను పొందుపర్చారు.
- ఆలోచింపజేసే నైపుణ్యాలను, రాజ్యాంగ, మానవతా విలువలను ప్రధానమైన అంశాలుగా భావించి పాఠ్యాంశాల ఎంపిక, అభ్యాసాల రూపకల్పన జరిగింది.

## భాషా పాఠ్యపుస్తకాలు

భాషా పాఠ్యపుస్తకాలను కింది సామర్థ్యాలు సాధించడానికి రూపొందించారు. అవి:

- వినడం, ఆలోచించి మాట్లాడడం
- ధారాళంగా చదవడం, అర్థంచేసుకోవడం, వ్యక్తీకరించడం
- స్వీయ రచన
- పదజాల వినియోగం
- సృజనాత్మక వ్యక్తీకరణ
- భాషాంశాలు
- ప్రశంస

- భాషా పాఠ్యపుస్తకాల్లో పిల్లలను పాఠ్యోన్ముఖులను చేయడానికి ఉన్ముఖీకరణ చిత్రాన్ని పాఠం ముందు చేర్చారు.
- ప్రతి పాఠంలో పాఠం చివర సామర్థ్యాలకు అనుగుణంగా అభ్యాసాలు ఉన్నాయి.
- కవుల చిత్రాలను, వారి వివరాలను పొందుపరిచారు.
- పుస్తకం చివర పిల్లలు అర్థాలను సొంతంగా తెలుసుకోవడానికి వీలుగా పాఠాలలోని పదజాలంతో నిఘంటువును చేర్చారు.
- ప్రతి పాఠంలో చివరకు పిల్లలు తమను తాము అంచనావేసుకోవడానికి వీలుగా 'నేనివి చేయగలనా?' అని అభ్యాసాన్ని చేర్చారు.

## గణిత పాఠ్యపుస్తకాలు

గణితం పాఠ్యపుస్తకాలను కింది సామర్థ్యాలు సాధించడానికి రూపొందించారు. అవి:

- గణిత భావనల అవగాహన (Conceptual Understanding)
- సమస్యలను సాధించడం (Problem Solving)
- గణిత భాషలో వ్యక్తీకరణ (Communication)
- సంబంధాలు (Connections)
- ప్రాతినిధ్యం (Representations)
- నిరూపణ – కారణాలు చెప్పడం (Proof and Reasoning)

- గణితంలో నిత్యజీవిత సన్నివేశాల ఆధారంగా గణిత భావనలను పరిచయం చేశారు.
- పిల్లలు చదివి అర్థంచేసుకోవడానికి వీలుగా గణిత పాఠ్యపుస్తకంలోని భాషపై ప్రత్యేక దృష్టి పెట్టారు.
- అభ్యాసంకోసం వివిధ రకాలైన కృత్యాలను, ఆలోచింపజేసే సమస్యలను చేర్చారు.

## విజ్ఞానశాస్త్రం పాఠ్యపుస్తకాలు

విజ్ఞానశాస్త్రం పాఠ్యపుస్తకాలను కింది సామర్థ్యాలు సాధించడానికి రూపొందించారు. అవి:

- విజ్ఞానశాస్త్రం భావనల అవగాహన
- ప్రయోగనైపుణ్యాలు
- సమాచార నైపుణ్యాలు
- బొమ్మలు గీయడం, నమూనాల ద్వారా విషయాన్ని వివరించగలగడం
- పరికల్పనలు చేయడం, ప్రశ్నించడం
- ప్రశంస

- దైనందిన జీవితంలోని వివిధ అంశాల ఆధారంగా విజ్ఞానశాస్త్ర భావనలను అర్థంచేసుకునేలా పాఠ్యాంశాలున్నాయి.
- సమాచారాన్ని అందించకుండా పిల్లలే సమాచారాన్ని గ్రహించేలా కృత్యాలను, ప్రాజెక్టు పనులను చేర్చారు.
- పిల్లల్లో సహజంగా ఉండే తెలుసుకోవాలన్న తపనకు పదును పెట్టేలా ప్రయోగాలు, పరిశీలనలు, సమాచార సేకరణలు, విశ్లేషణలను చేర్చారు.
- నిరతంతర సమగ్ర మూల్యాంకనాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠ్యాంశం మధ్యలో కూడా ఆలోచింపజేసే ప్రశ్నలు చేర్చారు.
- నిర్వచనాలు, భావనలను నేరుగా పరిచయం చేయకుండా పిల్లలే గ్రహించేలా విషయాన్ని అమర్చారు.

## సాంఘికశాస్త్రం పాఠ్యపుస్తకాలు

సాంఘికశాస్త్రం పాఠ్యపుస్తకాలను కింది సామర్థ్యాలు సాధించడానికి రూపొందించారు. అవి:

- సాంఘికశాస్త్రం భావనల అవగాహన
- సమకాలీన, సాంఘిక అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం.
- సమాచార నైపుణ్యాలు
- ఇచ్చిన అంశాన్ని/ పాఠాన్ని చదివి అర్థంచేసుకోవడం, వ్యాఖ్యానించడం.
- పటనైపుణ్యాలు
- ప్రశంస

- సాంఘికశాస్త్రం పాఠాలను భూగోళం, చరిత్ర, పౌరనీతి, అర్థశాస్త్రమని వేరువేరుగా అమర్చలేదు.
- సమ్మిళిత విధానంలో పాఠ్యాంశాలను రూపొందించారు.
- ఏ అంశంగురించైనా మూలాలనుండి అర్థంచేసుకోవడానికి ప్రాధాన్యమిచ్చారు.
- ప్రతి అంశాన్ని సాంఘిక, ఆర్థిక, రాజకీయ కోణాల్లో అర్థం చేసుకోడానికి, అన్వయించుకోవడానికి అవకాశం ఉండేలా పాఠ్యాంశాలను, అభ్యాసాలను పొందుపర్చారు.

## సహపాఠ్య కార్యక్రమాలు

పాఠశాల విద్య ద్వారా పిల్లలందరూ సమగ్ర అభివృద్ధిని సాధించడానికి పాఠ్య విషయాలతోపాటు సహపాఠ్య విషయాల్లో కూడా పాఠ్య ప్రణాళికను (సిలబస్), ఉపాధ్యాయ కరదీపికలను ఎస్.సి.ఇ.ఆర్.టి రూపొందించింది. వీటిని

నిర్వహించడానికి రోజువారీ కాలనిర్ణయ పట్టికల్లో పీరియళ్ళను కూడా కేటాయించారు. 1, 2 తరగతులను మొదటి దశగా; 3, 4, 5 తరగతులను రెండవ దశగా; 6, 7, 8 తరగతులను మూడవ దశగా భావించి ఉపాధ్యాయులు వీటికి సంబంధించిన బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించడానికి వీలుగా కరదీపికలను రూపొందించారు. సహపాఠ్య విషయాల వివరాలు కింద ఉన్నాయి.

1. విలువల విద్య, జీవన నైపుణ్యాలు
2. వ్యాయామ ఆరోగ్య విద్య
3. కళలు, సాంస్కృతిక విద్య
4. పని, కంప్యూటర్ విద్య

**1. విలువల విద్య, జీవన నైపుణ్యాలు ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు:**

1. మంచి చెడు విచక్షణా జ్ఞానం, సత్ప్రవర్తన
2. రాజ్యాంగ విలువలు పాటించడం
3. సహనం, దయ, తదానుభూతి, వ్యక్తిగత విలువలు
4. జీవన నైపుణ్యాలు – భావ ప్రసార, సామాజిక, ఉద్వేగ నైపుణ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు
5. ఉపాధ్యాయులు, సహాధ్యాయులు, సమాజం, పాఠశాల, ప్రభుత్వ ఆస్తుల పట్ల సరైన వైఖరులు కలిగి ఉండడం

**2. వ్యాయామ ఆరోగ్య విద్య ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు:**

1. ఆటలలో పాల్గొనడం, క్రీడాస్ఫూర్తి
2. యోగా, మెడిటేషన్, స్కౌట్స్, గైడ్స్, ఎన్.సి.సి.
3. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత – ఆరోగ్య అలవాట్లు
4. భద్రత – ప్రథమ చికిత్స
5. ఆరోగ్యం, పోషకాహారం, మంచి ఆహార అలవాట్లు

**3. కళలు, సాంస్కృతిక విద్య ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు:**

1. బొమ్మలు గీయడం, నమూనాలు చేయడం, రంగులు వేయడం, అలంకరణలు చేయడం
2. ఒరిగామి, టాన్‌గ్రామి, కుట్లు, అల్లికలు
3. నాటికలు, ఏకాంకికలలో అభినయించడం, కొరియోగ్రఫీ
4. పాటలు పాడడం, వాద్య పరికరాల వినియోగం
5. నృత్యం, స్థానిక కళారూపాలు ప్రదర్శించడం

**4. పని, కంప్యూటర్ విద్య ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు:**

1. పనిముట్ల వినియోగం, వస్తువుల తయారీ
2. కార్యక్రమాల్లో పాల్గొనడం, బాధ్యతలు నిర్వర్తించడం, అంతర్ కర్రికులం కార్యక్రమాలు
3. కంప్యూటర్ ఆధారంగా నేర్చుకోవడం
4. కంప్యూటర్‌ను వినియోగించడం
5. సామాజిక కార్యక్రమాలు – శ్రమదానం

## ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు

రాష్ట్ర విద్యా ప్రణాళికలోని మౌలిక సూత్రాల ప్రకారం పాఠ్య పుస్తకాలు రూపొందించారు. వీటిని ఆశించిన విధంగా ఉపాధ్యాయులు వినియోగించాలి. భాషేతర విషయాలను కూడా ఉపాధ్యాయులు తరగతిలో పిల్లలతో చదివించడం, చర్చ నిర్వహించడం, భావనలపట్ల అవగాహన కలిగేలా చూడడం, పాఠ్య పుస్తకాల్లోని పనులు, ప్రయోగాలు, అన్వేషణలు, చర్చలు, ప్రాజెక్టు పనులు మొదలగునవి పిల్లలతో చేయించేలా చూడాలి. ఇందుకోసం ఈ కింది పనులు చేపట్టాలి.

- పాఠ్య పుస్తకాల్లోని ముందుమాటను చదవాలి, అవగాహన చేసుకోవాలి.
- విద్యార్థులకు సూచనలు పిల్లలతో చదివించాలి. అవగాహన కల్పించాలి.
- ఉపాధ్యాయులకు సూచనలు ఉపాధ్యాయులు చదవాలి, వాటి ప్రకారం బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- బోధనకు అవసరమైన వార్షిక, పాఠ్య ప్రణాళికలను రూపొందించుకొని బోధించేలా చూడాలి.
- అవసరమైన సామాగ్రిని సిద్ధపర్చుకొని బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను సాధించేలా చూడాలి.
- పాఠ్య పుస్తకం పూర్తయ్యేసరికి సాధించవలసినవి ఏ మేరకు సాధించారో ఎప్పటికప్పుడు పరిశీలించాలి.
- గైళ్ళు, స్టడీ మెటీరియళ్ళు వాడకుండా పిల్లలే సొంతంగా ఆలోచించి పాఠ్యపుస్తకాల్లోని ప్రశ్నలకు జవాబులు రాసేలా చూడాలి.

ఎంత మంచి పాఠ్యపుస్తకమైనా ఉపాధ్యాయులకు సరికాదు. వాటిని సరిగా ఉపయోగించుకునేలా చూడాల్సింది ప్రధానోపాధ్యాయులే. వీటికి అవసరమైన ప్రయోగశాలలను, గ్రంథాలయాలను, సామగ్రిని అందించి ప్రోత్సహించాలి. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజం ద్వారా, పరిసరాల ద్వారా నేర్చుకోవడానికి ఉద్దేశించిన పనులను నెరవేరేలా చూడాలి. తద్వారా, పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందడానికి ప్రధానోపాధ్యాయుడు బాధ్యత వహించాలి.

జాతీయ విద్యా వ్యవస్థ జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రంపై ఆధారపడి ఉంటుంది. ఈ ప్రణాళికలో అందరికి సాధారణమైన ముఖ్యాంశాలతోపాటు ఎవరికి వారు మార్చుకోగల అంశాలు కూడా ఉంటాయి. భారత స్వతంత్రోద్యమ చరిత్ర, రాజ్యాంగ విధులు, జాతీయ సమగ్రత ఆధారంగా ఈ ముఖ్యాంశాలు ఉంటాయి. ఈ అంశాలు ఏవో కొన్ని సబ్జెక్టులకు పరిమితమై ఉండవు. మన సాంస్కృతిక వైభవం, సమానత్వం, స్వాతంత్ర్యం, లౌకికత్వం, స్త్రీ పురుష సమానత్వం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక అవసరాల తొలగింపు, చిన్న కుటుంబం, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రబోధించడం లాంటి విలువల్ని పెంచేలా ఈ అంశాలుంటాయి. అన్ని విద్యారంగ కార్యక్రమాలు లౌకికత్వ విలువల్ని ప్రతిబింబిస్తాయి. భారతదేశం ఎల్లప్పుడు ప్రపంచాన్ని ఒక కుటుంబంగా చూసింది. జాతుల మధ్య అవగాహన కోసం, శాంతి కోసం ప్రయత్నించింది. ఈ ప్రాచీన సంప్రదాయాలకనుగుణమైన ఈ ప్రాపంచిక దృక్పథాన్ని 'విద్య' మన యవతరంలో కలిగించాలి. అంతర్జాతీయ సహకారాన్ని శాంతియుత సహజీవనాన్ని వారిలో పెంచాలి. దీన్ని మనం ఏమాత్రం ఉపేక్షించకూడదు. సమానత్వాన్ని సాధించాలంటే అందరికి సమాన అవకాశాలుండాలి. అవకాశాలు అందుబాటులో ఉంటే చాలదు. వాటిని పొందేందుకు కూడా సమాన పరిస్థితులుండాలి. పాఠ్యాంశంలోని ఈ ముఖ్యాంశాల ద్వారా సమానత్వం పట్ల మన యువతరానికి స్పష్టత కలిగించాలి. ఎందుకంటే.. సామాజిక వాతావరణం వల్ల, పుట్టుక వల్ల వచ్చిన సంక్లిష్టతల్ని ప్రతికూలతల్ని నిర్మూలించడం మన లక్ష్యం.

*-జాతీయ విద్యా విధానం, 1986*




# 3. విద్యా ప్రమాణాలు/ సాధించాల్సిన సామర్థ్యాలు - పాఠ్యపుస్తకాల వినియోగం

రాష్ట్రంలో నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం–2009 అమలులోకి వచ్చినందున పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందే హక్కును కలిగి ఉన్నారు. ఇందుకోసం చట్టంలోని సెక్షన్ 29లో పేర్కొన్నట్లుగా జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలు, వైఖరులు ప్రతి ఒక్కరూ పొందాలి. పాఠశాల విద్యలోని వివిధ సబ్జక్టులలో వీటి ఆధారంగా సాధించాల్సిన సామర్థ్యాలను అనగా, ఆశించే అభ్యసనా ఫలితాలను నిర్ధారించారు. వీటి ఆధారంగానే ఒకటి నుండి పదవ తరగతి వరకు పాఠ్య పుస్తకాలు రూపొందించారు. ఒక్కొక్క సబ్జక్టు వారీగా నిర్ధారించిన సామర్థ్యాలను, వాటి వివరాలను తెలుసుకుందాం.

**భాషలు - ఆశించే ఫలితాలు/ సాధించాల్సిన సామర్థ్యాలు (విద్యా ప్రమాణాలు)**

భాషాభ్యసనం వల్ల పిల్లల్లో ఆలోచనాశక్తి, వ్యక్తీకరణశక్తి, అభివృద్ధి జరగాలి. పిల్లల్లో ఉన్నతమైన వైఖరులు పెంపొందాలి. కానీ భాషాభ్యసన ఫలితాలను కేవలం శ్రవణ, భాషణ, పఠన, లేఖన సామర్థ్యాలకే పరిమితం చేస్తున్నాం. భాషాభ్యసనం వీటితోబాటు పిల్లల్లో కల్పనాశక్తిని, సృజనాత్మకతనూ, భాషను వినియోగించే సమర్థతను పెంపొందించడానికి దోహదపడాలి. ప్రతిస్పందించడం (Reflection), హేతుబద్ధంగా/ విమర్శనాత్మకంగా ఆలోచించడం (Rational / critical thinking), బహుకోణాల్లో ఆలోచించడం (Dialectical thinking), సృజనాత్మకంగా ఆలోచించడం (Creative thinking) వంటి ఆలోచనా నైపుణ్యాలు (Thinking skills) పెంపొందించాలి. పిల్లల్లో జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలు, వైఖరులు పెంపొందింపజేయడాన్ని దృష్టిలో పెట్టకుని పాఠశాల విద్యలో భాషాభ్యసనంద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలను నిర్ధారించారు. అవి :

1. **వినడం, అర్థంచేసుకోవడం, ప్రతిస్పందించడం:** పిల్లలు తాము విన్నదాన్ని గురించి అర్థంచేసుకోగలగాలి. ఆలోచించగలగాలి. విన్నవాటి గురించి తమ ప్రతిస్పందనలు తెలియజేయాలి. విన్న అంశంలోని వాస్తవాలను, కారణాలను అంతరార్థాలను విశ్లేషించి గ్రహించగలగాలి.
2. **తగు విధంగా మాట్లాడడం:** పిల్లలు బడికి వచ్చేనాటికే ధారాళంగా మాట్లాడతారు. ఐతే పాఠశాలలో చేరిన పిల్లలు సందర్భోచితంగా సరైన భాషను ఉపయోగించి మాట్లాడే సామర్థ్యాన్ని పొందాలి. తమకు తెలిసిన వాటి గురించి, చూసినవాటి గురించి, విన్నవాటి గురించి క్రమపద్ధతిలో ఎదుటివారికి అర్థమయ్యేలా మాట్లాడగలగాలి. చర్చల్లో పాల్గొనడం, ఉపన్యాసాలివ్వడం, వాదించడం, వ్యాఖ్యానించడం, వర్ణించడం, వివరించడం వంటివి చేయగలగాలి. ఆత్మవిశ్వాసంతో, ఆలోచించి మాట్లాడగలగాలి. సందర్భోచితంగా, సరైన భాషను ఉపయోగించగలగాలి.

3. **చదవడం, అర్థంచేసుకుని వ్యక్తీకరించడం:** పిల్లలు పాఠ్యపుస్తకాలను, మ్యాగజైన్‌లను, వార్తాపత్రికలను... ఇలా దేనినైనా ధారాళంగా చదవగలగాలి. చదివిన విషయాన్ని అర్థంచేసుకోవాలి. చదివిన విషయం గురించి విశ్లేషించగలగాలి, వ్యక్తీకరించగలగాలి. చదివిన అంశం ఆధారంగా వివరించడం, వ్యాఖ్యానించడం, కీలకాంశాలను గుర్తించడం, సమాచారాన్ని పట్టికల రూపంలో రాయడం, పాత్రల స్వభావాన్ని గుర్తించడం వంటివి చేయగలగాలి.

4. **రాయడం:** పిల్లలు తమకు తెలిసిన, చదివిన, విన్న, చూసిన వాటిగురించి సొంతమాటల్లో విషయాన్ని క్రమపద్ధతిలో, దోషరహితంగా రాయగలగాలి. ఆలోచనలు, అనుభూతులు, అనుభవాల గురించి రాయగల్గాలి. తమ అభిప్రాయాలను, ప్రతిస్పందనల గురించి రాయగల్గాలి. వివరించి రాయడం, కారణాలు రాయడం వంటివి చేయగల్గాలి.

5. **పదజాలం:** పాఠ్యపుస్తకాలలోని పాఠాలకు సంబంధించిన, తాము గ్రహించిన నూతన పదజాలాన్ని సందర్భోచితంగా ఉపయోగించగలగాలి. వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, బాలసాహిత్యం వంటి వాటిలోని అంశాలను చదివినపుడు తెలియని పదాల అర్థాలను సందర్భాన్నిబట్టి ఊహించగలగాలి. అవసరమైనప్పుడు నిఘంటువును ఉపయోగించడం అలవాటుకావాలి.

6. **సృజనాత్మక వ్యక్తీకరణ:** పిల్లలందరిలో అంతర్లీనంగా సృజనాత్మకత ఉంటుంది. భాషాభ్యసనం వల్ల పిల్లల్లో సృజనాత్మకంగా వ్యక్తీకరించే సామర్థ్యం వృద్ధిచెందాలి. పిల్లలు కథలు, కవితలు, గేయాలు, పాటలు, సంభాషణలు వంటివి రాయగలగాలి.

7. **ప్రశంస:** పిల్లల్లో ఇతరులు, ఇతర భాషలు, సంస్కృతులు, వర్గాలలోని మంచితనాన్ని, గొప్పతనాన్ని ప్రశంసించే వైఖరి పెంపొందాలి. తద్వారా పిల్లల్లో విలువలతో కూడిన వ్యక్తిత్వ నిర్మాణం జరగాలి.

8. **భాషను గురించి తెలుసుకుందాం:** భాషకు సంబంధించిన సూత్రాలను, నియమాలను, వాక్య నిర్మాణ పద్ధతులు, శైలి, పదజాలం వంటి వాటి గురించి తెలుసుకోవాలి. ఇతర భాషలతో వాటిని పోల్చడం ద్వారా మాతృభాష ఆధారంగా ఇతర భాషలపై పట్టుసాధించగలగాలి.

## భాషా బోధనాలక్ష్యాలు / అభ్యసనాఫలితాలు

పైన తెలిపిన భాషా సామర్థ్యాలను సాధించేలా చూడడం మన బాధ్యత. వీటిని తరగతి వారీగా నిర్ధారించినప్పటికీ ప్రాథమిక స్థాయి పూర్తయ్యేసరికి అట్లే ఉన్నత స్థాయి పూర్తయ్యేసరికి పిల్లలు భాషాపరంగా ఏమి సాధించాలో స్పష్టత ఉండాల్సిన అవసరం ఉంది. భాషా బోధన యొక్క లక్ష్యాలు కూడా ఇవే. కాబట్టి, వీటి గురించి అవగాహన పొందుదాం.

### A. ప్రాథమికస్థాయి – బోధనా లక్ష్యాలు (1 నుండి 5 వరకు)

పాఠశాల విద్యలో ప్రాథమిక స్థాయి పునాది వంటిది. ప్రాథమిక విద్య అంటేనే భాషాభ్యసనం, గణితాభ్యసనమని జాతీయ విద్యా ప్రణాళిక చట్టం 2005 (National Curriculum Framework 2005) పేర్కొన్నది. పిల్లల భాషాస్థాయి/ సామర్థ్యం పటిష్ఠంగా ఉంటేనే, దీని ఆధారంగా పిల్లల అభ్యసనం ఇతర విషయాల్లో కూడా మెరుగ్గా ఉంటుంది.

ప్రాథమికస్థాయిలోనే పిల్లలు పాఠశాలలోకి ప్రవేశిస్తారు. పాఠశాలలో చేరేసరికే పిల్లలందరిలో భాషాసామర్థ్యం ఉంటుంది. అత్యంత సంక్లిష్టమైన భాషను/ భాషలను అలవోకగా పొంది దాన్ని వినియోగించే శక్తితోనే పాఠశాలలో ప్రవేశిస్తున్నారు. పిల్లలు విని అర్థంచేసుకోవడం, మాట్లాడడం, సంకేతాలు/ చిత్రాల ద్వారా భావాన్ని గ్రహించడం, చిత్రపరనం

చేయగల్గడం, ప్రశ్నించడం వంటి భాషాసామర్థ్యాలు కలిగి ఉన్న పిల్లలకు పాఠశాలల్లో చేరిన తర్వాత చదవడం, రాయడం వంటి సామర్థ్యాలలో పట్టుసాధించేలా చూడాల్సిన బాధ్యత పాఠశాలలకు ఉంటుంది.

ఐతే భాషాభ్యసనం అంటే కేవలం ధారాళంగా చదవడం, తప్పుల్లేకుండా రాయడం/ ఉక్తలేఖనం రాయడం, అందంగా రాయడం వంటి అంశాలకే ప్రాధాన్యతనివ్వడం, భాషాబోధనను దీనికే పరిమితం చేయడం అనేవి దశాబ్దాల తరబడి కొనసాగుతున్నదే!

భాష అంటే భావాత్మకమైనదని, ఆలోచనాత్మకమైనదని, సృజనాత్మకతమైనదనే కోణంలో ఆలోచించినప్పుడు భాషాబోధన లక్ష్యాలలో స్పష్టమైన వ్యత్యాసం గోచరిస్తుంది. ఇందుకనుగుణంగా భాషా బోధనా లక్ష్యాలను నిర్ధారించాల్సి ఉంటుంది. పిల్లల్లో సహజంగా ఉండే సృజనాత్మకత భాషాభ్యసనం వల్ల మరింత ఇనుమడించాలి. ధారాళంగా చదవడంతోపాటు చదివిన దాన్ని అర్థంచేసుకోవడం, దాని గురించి చెప్పగలగడం, ప్రతిస్పందించడం వంటివాటిపై పిల్లలు పట్టుసాధించాలి. అట్లే తప్పులు లేకుండా రాయడంతో పాటు తెల్సినదాని గురించి, చూసిన, విన్న, చదివిన అంశాలగురించి పిల్లలు సొంత మాటల్లో రాయగలగాలి. పిల్లలు తమ అనుభవాలు, అనుభూతులు, ఆలోచనలను, అభిప్రాయాలను లిఖితరూపంలో/ రాయడం ద్వారా వ్యక్తీకరించడంలో నైపుణ్యం సాధించాలి.

పిల్లలకు బడికిరాకముందే భాషవచ్చినప్పటికీ భాషకు సంబంధించిన ప్రాథమిక నియమాలు, వాక్య నిర్మాణం వంటి వాటిపై అవగాహన చేసుకోవడం ప్రారంభంకావాలి. భాషలోని వివిధ ప్రక్రియలతో పరిచయం ఏర్పడి వాటిని విన్నా, చదివినా భావాన్ని గ్రహించ గలగడం ప్రాథమిక స్థాయిలోనే ప్రారంభం కావాలి. మాట్లాడే భాషకు, రాసే భాషకు మధ్యగల వ్యత్యాసాన్ని గ్రహించి లిఖితరూపంలో వ్యక్తీకరించదల్చుకున్న విషయాన్ని పూర్తి వాక్యాలుగా, వాక్యనిర్మాణ సూత్రాలకనుగుణంగా రాయడం అలవర్చుకోవాలి.

ప్రాథమిక స్థాయి పూర్తయ్యేసరికి పిల్లలకు బాలసాహిత్యం, కథల పుస్తకాలు, వార్తాపత్రికలు, మ్యాగజైన్ల వంటివి చదవడం అలవాటుగా మారాలి. అనగా స్వతంత్ర పాఠకులుగా ఎదగడానికి అవసరమైన వైఖరులు ఏర్పడాలి. 'చదవడం' అనేది కేవలం పరీక్షలకోసమో, మార్కులకోసమో అనే భావన కోసం కాకుండా తమకోసం, జ్ఞానాన్ని పెంచుకోవడం కోసం, వివిధ విషయాల గురించి ఇతరులపై ఆధారపడకుండా స్వయం అధ్యయనం ద్వారా అవగాహనను ఏర్పరచుకోవడం అనేది అలవడాలి. పాఠశాలలోని గ్రంథాలయం ప్రాధాన్యతను గుర్తెరిగి, క్రమం తప్పకుండా వెళ్ళడం, ప్రతిరోజు తప్పని సరిగా కొంత సమయం గ్రంథాలయంలో గడపడం, అవసరమైన పుస్తకాలను తీసుకొని చదవడం వంటి ప్రాథమికమైన వైఖరులు ప్రాథమిక దశలోనే బలపడాలి. ఇందుకు అవసరమైన అభ్యాసం పాఠశాల దశలో భాషాబోధన ద్వారా జరగాలి. పఠన సంస్కృతి అలవడేలా పిల్లలను తయారుచేయడం భాషాబోధనాలక్ష్యాలలో అతికీలకమైనది.

**B. ఉన్నతస్థాయి – బోధనా లక్ష్యాలు (6 నుండి 10 వరకు)**

ప్రాథమిక దశను పూర్తి చేసిన పిల్లలు 6వ తరగతిలో ప్రవేశిస్తారు. ప్రాథమిక దశలో భాషపైన ప్రాథమిక పట్టుకలిగి చదవడం, రాయడం వంటి మౌలిక సామర్థ్యాలతో ప్రాథమికోన్నత దశలో ప్రవేశిస్తారు. భాషా బోధన భాషా సామర్థ్యాల సాధనకే పరిమితం కాకుండా ఇతర సబ్జక్టుల అభ్యసనానికి, అవగాహనను పెంపొందించడానికి, వ్యక్తీకరించడానికి ప్రాథమికోన్నత స్థాయి దోహదపడాలి. ఉన్నత స్థాయికి చేరేసరికి పిల్లల్లో భాషపట్ల అభిరుచి, ఆసక్తి పెరిగి స్వతంత్ర పాఠకులుగా ఎదగాలి. విమర్శనాత్మక దృక్పథంతో ఆలోచించి హేతుబద్ధమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి అవసరమైన శిక్షణ పొందాలి.

విద్యార్థి విద్యాభ్యాసంలో భాషపట్ల సమగ్రమైన దృక్పథం, అవగాహన పొంది తద్వారా భాషను సమర్థంగా దైనందిన జీవితంలో ఉపయోగించే సామర్థ్యాన్ని అట్లే తన అభివృద్ధి కోసం భాషను ఉపయోగించుకునే సమర్థత పిల్లలు ఉన్నతస్థాయిలోనే పొందాలి. ఇందుకనుగుణంగా భాషా బోధన లక్ష్యాలు ఉండాలి. ఉన్నత స్థాయి పూర్తిచేసిన పిల్లలు తమకున్న సామర్థ్యంతో ఉపాధి అవకాశాలను కూడా పొందడానికి అవసరమైన శిక్షణ భాషా బోధన ద్వారా లభించాలి. భాషా బోధన అంటే పాఠంలోని విషయాలను వివరించడం, వ్యాకరణాంశాలను బోధించడం, పరీక్షలకు సిద్ధం చేయడమనే సాంప్రదాయక భావజాలం నుండి బయటపడి నూతన దృక్పథంతో ఆలోచించాలి.

దైనందిన జీవితంలోని భాషా వ్యవహార రూపాలను అర్థం చేసుకోవడం, వాటిని సందర్భోచితంగా వినియోగించగలగడం, వాటిని ఉత్పత్తి చేయగలగడం వంటి సామర్థ్యాలను పిల్లలు పొందాలి. ఇందుకనుగుణంగా భాషా లక్ష్యాలను నిర్ధారించాలి. స్వయం అధ్యయనం అలవాటు కావడం, పరామర్శ గ్రంథాలను ఎప్పటికప్పుడు సంప్రదించడం, పఠన సంస్కృతి అలవడడం ఈ దశలోనే జరగాలి. వీటిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు కింది అంశాలను ఉన్నతస్థాయిలో భాషా బోధనా లక్ష్యాలుగా నిర్ధారించవచ్చు.

- వినడం, విన్నదాన్ని అర్థం చేసుకోవడం చేయగలిగిన పిల్లలు వాటి గురించి ప్రతిస్పందించడం, విమర్శనాత్మకంగా ఆలోచించడం చేయగలగాలి. ప్రసంగాలు, వ్యాఖ్యానాలు, గోష్ఠులు, చర్చలు, ఇంటర్వ్యూలు మొదలగునవి విని వాటి గురించి బహుకోణాల్లో ప్రతిస్పందించగలగాలి.
- స్వేచ్ఛగా మాట్లాడగలిగిన పిల్లలు సందర్భోచితంగా, అర్థవంతంగా, ఆత్మవిశ్వాసంతో మాట్లాడాలి. మాట్లాడేటప్పుడు జాతీయాలను, సామెతలను ఉపయోగించడం, వినేవారికి ఆసక్తి కలిగేలా మాట్లాడగలగాలి. చర్చల్లో పాల్గొనడం, ప్రసంగాలు ఇవ్వగలగడం, సద్యోభాషణం చేయగలగాలి. క్రమపద్ధతిలో తార్కికంగా, వివరించగలగాలి. ప్రశ్నలకు సూటిగా, సమర్థంగా స్పందించగలగాలి.
- ధారాళంగా చదివి అర్థం చేసుకోగలిగిన పిల్లలు ఉన్నత స్థాయిలో విమర్శనాత్మకంగా ప్రతిస్పందించడం, చదివిన దాని గురించి అభిప్రాయాలు చెప్పడం, భాషా శైలిని గుర్తించడం, వాటి గురించి వ్యాఖ్యానించడం, కీలకాంశాలు గుర్తించడం చేయగలగాలి. చదివిన విషయాన్ని దైనందిన జీవితంతో, సమకాలీన అంశాలకు అన్వయించి విశ్లేషించగలగాలి. కవులు/ రచయితలు/ వ్యాసకర్తల ఉద్దేశాలను, ఆంతర్యాలను గ్రహించగలగాలి. చదువుతున్న విషయంలో కీలకాంశాలను గుర్తించాలి. చదవడం ఒక సంస్కృతిగా మారాలి. గ్రంథాలయాలను, అంతర్జాలాన్ని సమర్థంగా ఉపయోగించుకుని జ్ఞాన పరిధిని విస్తృతపరచుకోవాలి. పరిశోధనా దృక్పథం పెరగాలి.
- సొంతమాటల్లో రాయగలిగిన పిల్లలు ఏ విషయం గురించైనా సమర్థిస్తూ లేదా విభేదిస్తూ రాయడం, తార్కిక క్రమంలో రాయడం, వివరించి రాయడం, కారణాలు రాయడం, విశ్లేషణలు రాయడం, అభిప్రాయాలు రాయడం చేయగలగాలి. సంక్షిప్తంగా లేదా వివరణాత్మకంగా, సందర్భోచితంగా రాసే శక్తి అలవడాలి. చదువరులకు ఆసక్తిగొలిపేలా పదబంధాలు, జాతీయాలు, సామెతలు వంటివి రాయడంలో వినియోగించాలి. రాయడం ద్వారా ఆలోచనలు క్రమబద్ధీకరించబడతాయి కాబట్టి పిల్లల్లో రాయడమనే సంస్కృతి కొనసాగేలా అవసరమైన శిక్షణ ఈ స్థాయిలో పొందాలి. విమర్శనాత్మకంగా, బహుకోణాల్లో విశ్లేషిస్తూ రాసే శక్తి ఇనుమడించాలి.

- పిల్లల్లో సహజమైన సృజన ఉంటుంది. కథలు చెప్పడం, వాటిని పొడిగించడం, అభినయించడం వంటివి చేయగలిగిన పిల్లల సృజనాత్మక శక్తి ఉన్నత స్థాయిలో మరింత వృద్ధి చెందాలి. భాషలోని విభిన్న వ్యవహార రూపాలను ఉత్పత్తి చేయగలగాలి. సందర్భోచితంగా ఇతివృత్తానికి అనుగుణంగా సంభాషణలు రాయగలగడం, కవితలు రాయడం, కథనాలు రాయడం, వార్తాంశాలు రాయడం, కరపత్రాలు తయారు చేయడం, పోస్టర్లు తయారు చేయడం, ప్రాతినిధ్య లేఖలు రాయగలగడం, పుస్తక సమీక్షలు రాయడం, ఆత్మకథలు మొదలగునవి రాయగలగాలి. నాటకీకరణ, ఏకపాత్రాభినయం, మూకాభినయం వంటివి చేయగలగాలి. వీటిలో నిపుణత సాధించేలా ఉన్నత స్థాయిలో పిల్లలకు తగిన అభ్యాసం లభించాలి. ఇవి భవిష్యత్తులో పిల్లలకు విరామకాలాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఉపయోగపడడంతోపాటు ఉపాధి మార్గాలుగా కూడా దోహదపడతాయి.
- భాష గురించి ప్రాథమిక అవగాహన కలిగిన పిల్లలు భాషలోని వాక్య నిర్మాణాలను, అలంకారిక శైలిలను, నియమాలను అవగాహన చేసుకోవాలి. పద్యాలు, ద్విపదలు, గేయాలు వంటివి చంధోబద్ధంగా రాయడంలోని విశిష్టతను అర్థం చేసుకొని ప్రశంసించగలగాలి. మాతృభాషలోని వ్యాకరణ నియమాల ఆధారంగా ఇతర భాషలను, వాటి వాక్య నిర్మాణాలను అవగాహన చేసుకొని వాటిపైన పట్టు సాధించగలగాలి.
- భాషాభ్యసన ద్వారా పిల్లలు సంస్కృతి సాంప్రదాయాలను అర్థం చేసుకొని ప్రశంసించగలగాలి. వీటిని కాపాడడానికి తదుపరి తరాలకు అందించడానికి తమ వంతు పాత్రను పోషించాలి. ప్రాచీన, ఆధునిక సాహిత్యాలలోని వివిధ ప్రక్రియలను ప్రశంసించగలగాలి. కవులు, రచయితలు, కళాకారుల కృషిని అభినందించగలగాలి. సమాజానికి, సాహిత్యానికి ఉన్న అవినాభావ సంబంధాన్ని గుర్తించగలగాలి.

పాఠశాల విద్య పూర్తయ్యేసరికి పిల్లల్లో విచక్షణా శక్తి, విమర్శనాత్మక దృక్పథం పెంపొందాలి. సందర్భోచితంగా ప్రతిస్పందించడం, సమకాలీన అంశాల గురించి ప్రశ్నించడం చేయగలగాలి. ఇందుకనుగుణంగా పిల్లల్లో జ్ఞానాత్మక/ఆలోచనాత్మక నైపుణ్యాలు భాషాభ్యసనం ద్వారా జరగాలి. ప్రతిస్పందించడం, హేతుబద్ధంగా ఆలోచించడం, బహుకోణాల్లో విశ్లేషించడం, సృజనాత్మకంగా ఆలోచించడం వంటివి భాషాభ్యసనంలో కీలక అంశాలుగా మారాలి. ఆలోచించడం, వ్యక్తీకరించడం, విలువలు, వైఖరులు పెంపొందడం భాషా బోధనలో కీలక లక్ష్యాలుగా మారాలి.

పాఠశాల విద్యలో మాతృ భాషను ప్రథమ భాషగా 1వ తరగతి నుండే నేర్చుకుంటారు. ద్వితీయ భాషగా, ప్రాంతీయ భాష తెలుగుగానీ లేదా హిందీనిగానీ మన రాష్ట్రంలో అభ్యసిస్తున్నారు. ద్వితీయ భాషను 6వ తరగతి నుండి ప్రారంభిస్తారు. ద్వితీయ భాషలో కూడా సాధించాల్సిన సామర్థ్యాలు ఇవే ఉంటాయి. ప్రారంభ తరగతి అయిన 6వ తరగతిలో భాషాభ్యసనం ప్రారంభమైనప్పుడు ఆ తరగతి పూర్తయ్యేసరికి వినడం మాట్లాడడంతో పాటు ధారాళంగా చదివి అర్థం చేసుకోవడం, సొంతంగా రాయడం, సృజనాత్మక వ్యక్తీకరణ వంటివి చేయగలగాలి. 7వ తరగతి నుండి 10వ తరగతికి చేరే సరికి భాషకు సంబంధించిన మిగతా సామర్థ్యాలపై కూడా పూర్తి పట్టు సాధించాల్సి ఉంటుంది.

## Nature and aspects of English Language Acquisition

### Language faculty

*All children learn not only the basic systems and subsystems of their language but also how to use them appropriately (i.e. they acquire not only linguistic but also communicative competence) before they are three years old. It is eminently possible to engage in a meaningful conversation with a three year old on any subject that falls within her cognitive domain. It therefore seems obvious that in addition to the rich and caring exposure that they receive, normal children may be born with an innate language faculty as Chomsky has argued. The awareness that there is an innate Language Faculty has two important pedagogical consequences: given adequate exposure, children will acquire new languages with ease; the focus in teaching should be more on content than grammar.* (Syllabus for Language Teaching, NCF – 2005).

### Second Language Teaching/ Learning

As we have seen above, children (with the help of the language faculty) learn one or more languages when they are exposed to them and when they have opportunities to work with them. This is an unconscious process called 'acquisition'. But when it comes to learning a second language like English, they fail miserably. In fact, it is not their failure; it is our failure. The reason for our failure can be found by a careful analysis of the classroom procedures we use to teach English and the belief system behind adopting those procedures. For example, teaching the alphabet, words, phrases, sentences in that order presumes that the language acquisition is a process of linear growth, which is not true. *Though learning a second language is different from acquiring the mother tongue, if we can mimic the process of acquisition, along with explicit teaching, the teaching/learning of English will be very effective. According to Brown, second language learning is a process in which varying degrees of learning and acquisition can both be beneficial, depending upon the learner's own styles and strategies.*

### Important guiding principles of language acquisition

- The human child is genetically endowed with a language system namely Universal Grammar [cf. Chomsky]; what we conceive as language acquisition is the unfolding of this innate system.
- Language acquisition progresses in a spiral or cyclic mode and not in a linear and additive mode.
- Imitation has very little to do with Language Acquisition; what apparently looks like imitation is the reflection of intuitive construction of linguistic knowledge by the learner.
- Language is acquired not through repetition but through recurrence of linguistic facts in need based and meaningful discourses.

- Language is acquired not through isolated words and structures but through clusters of linguistic expressions involved in the reception and production of discourses.
- Language is not just the totality of the four skills [LSRW] but the inner competence manifested in the performance of these skills.
- Language acquisition always progresses from whole to part and not from parts to whole. This necessitates a holistic treatment of language which has to be ensured by giving discourse level inputs to the children and helping them produce appropriate discourses as output.
- Language acquisition can take place only in a collaborative environment [cf Vygotsky, Bruner] where the child gets ample opportunities to get involved in interpersonal and intrapersonal communication.
- There is always a period of silence in the process of acquisition. Once the child is cognitively and physiologically ready, output is always greater than input.
- There is no fixed order like simple to complex or complex to simple in language acquisition. Parents, relatives and friends do not check their speech for simple and complex sentences before they talk to children.
- Children internalize the meanings of the words through contexts in which they are embedded, participating in meaning making process.
- Grammar is not a route for developing primary or usable knowledge of language, but it can serve as a tool for increasing the language repertoire and for understanding the construction of text "rhetoric" and argumentation.
- Children can produce an infinite number of sentences with limited and known vocabulary as the situation demands.
- Children need a comprehensible and challenging input. Comprehension is essentially a mental process. There may be several things that help an individual while she is listening to other languages (things like the context, the communicational expectancy, familiar words, gestures and so on)

**Learning outcomes**

SCF defines class-wise learning outcomes in terms of discourses both in oral and written forms. Each discourse has its own hierarchy of indicators which cut across areas like listening and responding, reading and understanding, conventions of writing, vocabulary, grammar and creative expressions (oral and written).

The following are the targeted oral and written discourses, through these it is possible to address the others aspects of academic standards ie listening and responding, reading and understanding, conventions of writing, vocabulary and grammar.

## Academic Standards

We are familiar with performance indicators stated under the ideal domains of grammar vocabulary and the domains of skills, and discourses. In a holistic approach to language none of these can be given undue prominence without putting the others at stake the others. Since assessment is inseparable from learning it is something that has to take place at every stage of transaction. Grammar, vocabulary and language skills can be assessed only by embedding them in discourses targeted at a certain level of transaction. We can put the language competencies in six broad categories;

**The six broad categories of the Academic Standards**

1. Listening and Speaking
2. Reading comprehension
3. Conventions of writing
4. Vocabulary
5. Grammatical awareness
6. Creative expression (Oral and Written discourses)

The class-wise indicators for these academic standards are:

## The Details of Academic Standards and Indicators

In English there are six academic standards : 1. Listening and Speaking, 2. Reading Comprehension, 3. Conventions of Writing, 4. Vocabulary, 5. Grammatical Awareness and 6. Creative Expression (a) oral and (b) written.

**The details of Academic Standard wise Indicators/ features for classes I to X**

**Table 1: Listening and Speaking**

| | | I | II | III | IV | V | VI | VII | VIII | I X | X |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Listens to simple instructions, directions and interactions and responds accordingly | | | | | | | | | | |
| 2 | Listens to a variety of discourses and responds accordingly in the classroom situations | | | | | | | | | | |
| 3 | *Recites rhymes/ songs and poems | | | | | | | | | | |
| 4 | *Tells stories, narrates experience and produces a variety of level-specific oral discourses | | | | | | | | | | |
| 5 | *Role-plays, enact drama /skit, | | | | | | | | | | |
| 6 | Pause | | | | | | | | | | |
| 7 | Stress | | | | | | | | | | |
| 8 | Pitch | | | | | | | | | | |
| 9 | Tone | | | | | | | | | | |
| 10 | Rhythm | | | | | | | | | | |
| 11 | Reflections of emotions (wherever relevant) | | | | | | | | | | |
| 12 | Tempo | | | | | | | | | | |

*Note: There are level-specific indicators for each of these discourses (songs, rhymes, stories, etc.) which have been stated under Table5. This table is meant for the aspects of spoken language.

**Table 2: Indicators for Reading Comprehension**

| | | I | II | III | IV | V | VI | VII | VIII | IX | X |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Reads level specific pictures, cartoons, graphs, tables, etc. and decodes the ideas | | | | | | | | | | |
| 2 | Reads a variety of discourses with comprehension | | | | | | | | | | |
| 3 | Reads discourses analytically and identifies the themes and sub themes | | | | | | | | | | |
| 4 | Reads and develops one's own perceptions | | | | | | | | | | |
| 5 | Reads critically by agreeing or disagreeing with the author | | | | | | | | | | |
| 6 | Reads a text from multiple perspectives | | | | | | | | | | |
| 7 | Refers dictionary, thesaurus, and other reference materials | | | | | | | | | | |

*Note: The level of reading material will be decided considering the discourse features.

## Table 3: Indicators for conventions of writing

| | Indicators | I | II | III | IV | V | VI | VII | VIII | IX | X |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **I** | **Capitalization** | | | | | | | | | | |
| 1 | Approximation of use with beginning of the names and sentences | | | | | | | | | | |
| 2 | Uses wherever it is applicable | | | | | | | | | | |
| **II** | **Punctuation Marks** | | | | | | | | | | |
| 3 | Full stop | | | | | | | | | | |
| 4 | Comma | | | | | | | | | | |
| 5 | Question mark | | | | | | | | | | |
| 6 | Quotation marks | | | | | | | | | | |
| 7 | Exclamatory | | | | | | | | | | |
| 8 | Apostrophe | | | | | | | | | | |
| 9 | Hyphen | | | | | | | | | | |
| 10 | Colon | | | | | | | | | | |
| 11 | Semi-colon | | | | | | | | | | |
| 12 | Parenthesis | | | | | | | | | | |
| 13 | Space between words and sentences | | | | | | | | | | |
| 14 | Spelling | | | | | | | | | | |
| 15 | Abbreviations, acronyms | | | | | | | | | | |
| 16 | Ellipsis | | | | | | | | | | |
| 17 | *Write a variety of discourses maintaining the conventions of writing and layout | | | | | | | | | | |

*Note: There are level-specific indicators for each of these discourses (songs, rhymes, stories, etc.) which have been stated under Table 5.

### Table 4: Indicators for Vocabulary and Grammatical awareness

| | Indicators | I | II | III | IV | V | VI | VII | VIII | IX | X |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **1** | **Vocabulary and Word level structure (Morphology)** | | | | | | | | | | |
| 1 | Prefixes | | | | | | | | | | |
| 2 | Suffixes | | | | | | | | | | |
| 3 | Tense forms | | | | | | | | | | |
| 4 | Auxiliaries and modals (be, have, do, will, shall, etc. | | | | | | | | | | |
| 5 | Aspects-progressive ,perfective and passive | | | | | | | | | | |
| 6 | Agreement (Person, number, gender) | | | | | | | | | | |
| 7 | Reflexives and reciprocals (myself, each other ...) | | | | | | | | | | |
| 8 | Gerunds (verbal nouns) | | | | | | | | | | |
| 9 | Compounding | | | | | | | | | | |
| 10 | Phrasal verbs | | | | | | | | | | |
| 11 | Collocations | | | | | | | | | | |

| | Indicators | I | II | III | IV | V | VI | VII | VIII | IX | X |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **II** | **Syntax and word level grammar** | | | | | | | | | | |
| 12 | The structure of simple sentences | | | | | | | | | | |
| 13 | Subordination (adverbial connectives with when, if, as, because, since etc.) | | | | | | | | | | |
| 14 | Complementation (I think that ...) | | | | | | | | | | |
| 15 | Conjunctions (and , or) | | | | | | | | | | |
| 16 | Elliptical constructions (leaving out some parts) | | | | | | | | | | |
| 17 | Clefts (It is true that ... | | | | | | | | | | |
| 18 | Relativization (the book that I bought) | | | | | | | | | | |
| 19 | Embedding (the book on the table ...; the dog that chased the cat that ... | | | | | | | | | | |
| 20 | Passivization | | | | | | | | | | |
| 21 | Parenthesis (Inserting units of language into a structure) | | | | | | | | | | |
| **III** | **Awareness of the structure of Phrasal** | | | | | | | | | | |
| | **categories** | | | | | | | | | | |
| 22 | Noun phrase | | | | | | | | | | |
| 23 | Prepositional phrase | | | | | | | | | | |
| 24 | Adverbial phrase | | | | | | | | | | |
| 25 | Verb phrase | | | | | | | | | | |

***Note:** The competencies related to grammar and vocabulary can be assessed only in the context of oral and written discourses for which the indicators related to discourse features are also to be taken care of.

## Table 5: Creative Expressions - Class wise Targeted Oral and Written Discourses

| S.No. | Discourses | Classes | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | I | II | III | IV | V | VI | VII | VIII | IX | X |
| 1. | Conversations | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 2. | Descriptions | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 3. | Rhymes /Songs /Poems | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 4. | Narrative/ Story | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 5. | Diary | | | | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 6. | Letter | | | | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 7. | Message/e-mail/SMS | | | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 8. | Notice/Poster/Invitation/Ads | | | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 9. | Slogans/Placards | | | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 10. | Skit/ Drama/Play | | | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 11. | Compeering | | | | | | ■ | ■ | ■ | ■ | ■ |
| 12. | Choreography | | | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 13. | Essay (All types) | | | | | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 14. | News Report/Report | | | | | | ■ | ■ | ■ | ■ | ■ |
| 15. | Speech | | | | | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| 16. | Review | | | | | | | | ■ | ■ | ■ |
| 17. | Debate /Discussion | | | | | | ■ | ■ | ■ | ■ | ■ |
| 18. | Biographical sketches/Profile/Autobiography | | | | | | ■ | ■ | ■ | ■ | ■ |
| 19. | Interview | | | | | | | | ■ | ■ | ■ |

## Targeted discourses with indicators/ features

**Conversations:** contains dialogues with five to ten exchanges - proper sequence of exchanges- sustaining the conversation with social norms - discourse markers (well, precisely, etc.) - dialogues apt to the context - appropriate cohesive devises - voice modulation

**Descriptions:** description of objects/ things/ persons creating vivid images - variety of sentence forms - proper sequence of the ideas - personal reflections on the event or person- appropriate cohesive devices.

**Poems/ Songs:** suitable structural patterns – rhyme scheme – specific patterns (rhythm/ structure/ metre/ music/ theme etc.) - expressing emotions and reflections – use of images, thoughts and feelings - use of figures of speech - assonance and alliteration -point of view.

**Narrative/ Story**: sequence of events and dialogues – evoking of sensory perceptions and emotions - images, setting and other details - use characterization – coherence - point of view

**Diary:** expression of personal reflections, thoughts and feelings – use of variety of sentences- use of language appropriate to the mood - self criticism and future plans - point of view- coherence

**Letter:** appropriate language to the context - appropriate format, layout and conventions – expressing ideas sequentially - use of persuasive language - maintaining coherence

**Messages/ e-mail/ SMS**: relevant ideas to the context – maintaining brevity – use of conventions, layout and format – appropriate language to the content and context.

**Notice/ Poster/ Ads/ Invitation:** occasions and purposes showing the context details of venue, date, time, salutation, invitation, programme - persuasive language - organisation, layout and design – maintaining brevity – design and graphics – rhythm in language (for ads).

**Slogans/ Placards:** appropriate to the context - maintaining brevity and rhythm.

**Play/ Skit:** dialogues relevant to the context with emotions and feelings - stage directions, movements and settings - dramatic conflict: beginning, rising actions and ending – reference to costumes and props – dramatisation - theatrical performance like dialogue delivery, actions, stage sense, costumes, etc..

**Compering**: arrangement of the programme sequentially as required by the context – presenting the background - highlighting the persons and the events - reviews and reflections relevant to the context – use of polite and entertaining expressions - following the conventions of the stage - use of spontaneous language in a lively manner – modulation of voice in an appealing way.

**Choreography:** identification of the main theme and stanza wise themes - bringing out a single and multiple themes - identification and sequences of actions of the protagonists (main characters) – identification and sequence of actions of the chorus – maintaining proper layout of script – performance of the actions of the protagonist and the chorus.

**Essay (All types):** title, introduction, thesis statement, body and conclusion – appropriate paragraphing with main ideas - supporting details and examples –organization of ideas and use of cohesive devices - maintaining coherence - point of view.

**News report/ Report:** appropriate headline - lead sentence (five W's) - body of the news - organisation and use of cohesive devices – coherence - reporting style (reported speech, passivization, appropriate tense) - point of view

**Speech:** making speeches/ talks contextually - organisation of ideas – use of argumentative / persuasive/ interactive language to substantiate views and ideas – use of discourse markers – citation of examples, quotations, etc - coherence, voice modulation and body language.

**Review:** stating the context of the review (story/ novel/ drama/ essay/ film) – highlighting and commenting on certain features of the item reviewed (e.g. characters/ theme/ setting/ events/ turning points etc.) – brevity - citation from the text to substantiate the point. (authenticity) - making personal impressions – maintaining coherence.

**Debates and Discussions:** expression of ideas as main points and sub points – presentation of arguments in a sequential order - citing suitable examples, quotations, and evidences – defending one's own point of view and rebutting opponent's point of view – use of discourse markers for agreeing, disagreeing, substantiating, enumerating, etc.. – use of polite expressions respecting other's views – use of logical and emotional appeals.

**Biographical sketch/Profile/Autobiography:** Details of the person - presentation of relevant ideas and information - organization of the data – interpretation of data and drawing inference - reflections, thoughts and feelings - anecdotes, events, achievements - point of view - organisation and the use of cohesive devices – maintaining coherence and flow.

**Interview:** Initial interaction – purpose – maintaining boundaries – length of the interview – closed, open and hypothetical questions – questions apt to the context – maintaining social norms – discourse markers – appropriate cohesive devices – voice modulation – closing of interview.

# గణితం - పాఠ్యపుస్తకాలు - అవగాహన

- గణితం ఎందుకు బోధించాలి?
- గణిత బోధన ద్వారా ఏమి సాధించాలి?
- పిల్లల్ని ఎలా గణితపరంగా ఆలోచింపచేయాలి - ఎందుకు?
- గణిత భావనలు ఎలా ఏర్పడతాయి?

'గణితశాస్త్రం నాగరికతకు అద్దం లాంటిది" గణితం లేని జీవితాన్ని ఊహించలేం. శిశువుకు ప్రకృతి సిద్ధంగానే (సహజంగా) పరిశీలన చేయడం, పోల్చడం, అంచనావేయడం, ఫలితాలను ఊహించడం, సాధారణీకరించడం వంటి లక్షణాలు ఉంటాయి. సహజాత గుణాలు లేదా సామర్థ్యాలు పిల్లల గణితీకరణకు దోహదపడతాయి. గణితం అంటే కేవలం సమస్యా సాధన మాత్రమే కాదు. భావనలు, అంశాలపై లోతైన అవగాహన పెంపొందించుకొని గణిత సౌందర్య సాధనాభిలాషలను పెంపొందించడం. నిత్యజీవితంలో వినియోగించడం, ఇతర విషయాలను అభ్యసించడం, ఉన్నత స్థాయి గణిత అభ్యసనానికి దోహదపడడంగా భావించాలి. ఐతే ఇంత ఆవశ్యకతను కూడిన గణితాభ్యసనాన్ని సాధారణ అభ్యసనాంశంగా భావించకుండా గణితం యొక్క స్వభావాన్ని విస్తృతంగా అవగాహన చేసుకొని బోధించాల్సిన అవసరం ఉంది.

## గణితం స్వభావం

### a) అమూర్త స్వభావం

గణితం అమూర్తమైనది. ఇది అనేక అమూర్త భావనల కలయిక అని మనం చాలా సంవత్సరాలుగా చర్చిస్తూ ఉన్నదే. కాని ఇక్కడ ఒక విషయాన్ని అవగాహన చేసుకోవాలి. ప్రతి అమూర్త భావన గణితమేనా? ఉదాహరణకు "ఎరుపు" అనేది. ఒక అమూర్త భావన. కాని ఈ భావన ఏ ఇతర భావనలను అభివృద్ధిపరచడానికి ఉపయోగపడుతుంది.

కాని ఇక్కడ 'సంఖ్యాభావన" లోని సంఖ్యలు వాటిపై "కూడిక" "తీసివేత" "గుణకారం" మరియు "భాగహారం" అనే ప్రక్రియలు అమూర్త భావనలు.తద్వారా సరి, బేసి, ప్రధాన మొ॥ సంఖ్యలు అనే భావనలు ఏర్పడతాయి. ఈ విధంగా ఒక అమూర్త భావన మరొక అమూర్త భావన ఆధారంగా ఏర్పడి వాటి ఆధారంగా మరికొన్ని అమూర్త భావనలు ఏర్పడినాయి.

### b) గణితంలో తర్కం ఉంది

మరి గణితం కేవలం అమూర్త స్వభావాన్ని మాత్రమే కలిగి ఉందా? ఒక ఉదాహరణను గమనిద్దాం $4 \times 3 = 12$. ఈ వాక్యం చదవగానే మీ మదిలో ఏదో ఒక అమూర్త భావన స్ఫురణకు వచ్చి ఉంటుంది. కాని ఈ వాక్యం కేవలం అమూర్తమైన స్వభావాన్ని మాత్రమే కలిగి ఉందా? 4, ×, 3, =, 12 అనేది గణిత భాషలోని 'సంజ్ఞలు' (గుర్తులు). గణితానికి ఒక ప్రత్యేకమైన భాష ఉంది. ఆ భాష కేవలం ఆంగ్లంలోని అక్షరమాల (A, B, C....) లలాగ అమూర్తంగా నిర్మించబడినా తర్కరహితంగా నిర్మించబడలేదు. గణితంలో ఉపయోగించబడిన ప్రతి భావనకు 'తర్కం' (logic) ఉంది. ఇక మనం ఉదాహరణను గమనిస్తే 4, 3, 12 లు గణిత భాషలోని అక్షరమాల (అంకెల) నుండి తీసుకోబడ్డాయి. $4 \times 3$ అనగానే మీకు $3 + 3 + 3 + 3$ అని స్ఫురణకు వచ్చి ఉంటుంది.

$4 \times 3 = 12$ అనేది ఒక గణిత వాక్యం. కాని అది ఒక తర్కం ఆధారంగా ఏర్పడిన వాక్యం. గణితంలోని ప్రతి "అమూర్త భావన" తర్కంలేనిదే ఏర్పడలేదు.

కాని గణితం అంటే కేవలం "సంఖ్యల" భావనయేనా? చతురస్రం, వృత్తం, దీర్ఘచతురస్రం వంటి జ్యామితీయ భావనల సమాహారం. మీటర్, సెంటీమీటర్, లీటర్, కిలోగ్రామ్, సెకన్, గంట మొదలైన కొలతల భావనలు కూడా గణితంలో అంతర్భాగమే. ఈ అమూర్తభావనలు కూడా గణిత భాషలో 'తర్కం' తో ఏర్పడిన భావనలే.

**గణితానికి వినియోగిత స్వభావం ఉందా?**

గణిత భాషకు మరియొక స్వభావం ఉంది. నిత్యజీవితంలో ఎదురయ్యే రకరకాల 'సమస్యలను' గణితం సాధించగలుగుతుంది. కాని ఈ మధ్య కాలంలో ప్రపంచం అంతా 'తరగతి గది గణితం' మరియు 'నిజజీవిత గణితానికి' మధ్య అంతరం పెరుగుతూ వస్తుంది. నిజ జీవితంలో పాలు అమ్మే అబ్బాయితో మొదలై రాత్రి పడుకోనేంతవరకు మన జీవితం గణితంతో ముడిపడి ఉంది. అందులో గణిత సమస్యల సాధన అంతర్భాగమై ఉంది.

**గణితం వినోదాన్నిస్తుందా?**

గణితం "వినోదాన్ని" కూడా పంచుతుంది. సాధారణ పాఠ్యపుస్తకంలోని సమస్యల కంటే విద్యార్థులుగాని, మనంగానీ పజిల్స్, ఆటలు మొదలయిన వాటిని ఆహ్లాదిస్తాం. దీనికి గల కారణం ఏమిటి? గణితంలో ఆ ఆహ్లాదం ఉంది. ఆ అమూర్త భావనలలోని తర్కాన్ని గుర్తించి ఒక సమస్యను సాధించినప్పుడు వచ్చే ఆనందం అంతా ఇంతా కాదు.

పై విషయాలను గమనించినప్పుడు మనం గణితస్వభావాన్ని కింది విధంగా క్రోఢీకరించుకోవచ్చు.

- గణితం అమూర్తమైనది. నిజజీవితంలో నుండి అనుభవాల ద్వారా అమూర్త భావనలను రాబట్టడం గణితం యొక్క ముఖ్య స్వభావం.

  ఉదా।। మూర్తమయిన వస్తువులను లెక్కించే క్రమంలో అమూర్తమైన సంఖ్యాభావనలు ఏర్పడడం.
- గణితం కేవలం ఇటువంటి అమూర్తభావనలకే పరిమితమైనవి కాదు. అది ఈ అమూర్త భావనలనుపయోగించి మరికొన్ని అమూర్త భావనలను రూపొందిస్తుంది.
- గణితం మూర్త వస్తువుల ఆకారాల నిర్మాణం, అమరికల భావనల నుండి అంతరాళం అనే అమూర్తభావనలను అవగాహన పరచుకొనే వీలుకల్పిస్తుంది.
- గణితం ముఖ్యంగా ఆగమన చింతనను (Inductive Reasoning) తద్వారా ఒక అంశాన్ని సాధారణీకరించడం ఒక గణిత వాక్యాన్ని ఇవ్వగలిగే / చెప్పగలిగే సామర్థ్యాన్ని పిల్లల్లో కల్గిస్తుంది.
- గణితం ఆగమన చింతనను కల్గించడమే గాక తద్వారా ఏర్పడిన గణిత వాక్యాలను సత్యమని నిరూపించుటకు, ఫలితాలను నిర్ధారించుటకు నిగమన చింతన (Deductive Reasoning) ద్వారా సూత్రాలు, సిద్ధాంతాలు, స్వీకృతాల ద్వారా నిరూపించే వీలు కల్గిస్తుంది.
- గణితం ఒక సమస్యను అనేక పద్ధతులలో సాధించే సామర్థ్యాన్ని పెంపొందింపజేస్తుంది.

## గణిత భావనలు ఎలా ఏర్పడతాయి?

**మూర్తం నుండి అమూర్తం వైపు**

ప్రతి మనిషికి ఏర్పడే గణితం జ్ఞానం "మూర్త అనుభవాల" ఆధారంగానే ఏర్పడుతుంది. ఒక "త్రిమితీయ ఆకారాల" ఉదాహరణను గమనిద్దాం. "గుండ్రని" అనే భావన మీకు ఏ విధంగా ఏర్పడిందో ఆలోచించండి. 'గుండ్రని' అనే భావన మరియు 'గోళం' భావన ఏ విధంగా అవగాహన చేసుకొన్నారో ఆలోచించండి. మీకు మొదట్లో ఈ విధంగా అవగాహన జరిగి ఉంటుందా?

మన చుట్టూ ఉన్న అన్ని రకాల వస్తువులను మనం చూస్తూ ఉంటాం. వాటిని ఉపయోగిస్తున్నప్పుడు వాటిలో కొన్ని బంతి, నారింజ, తర్బూజ (పుచ్చకాయ), లడ్డు లాంటి వస్తువులలో ఒక సాధారణ గుణం 'గుండ్రని' ఉంటుందని గమనిస్తాం. ఈ వస్తువులన్నిటి ఆధారంగా 'గుండ్రని' అనే భావన క్రమంగా ఏర్పడుతుంది. మనం ఈ భావన ఆధారంగా 'గుండ్రంగా' ఉన్న మరియు 'గుండ్రంగాలేని" వస్తువులను వేరుచేయగలుగుతాం. ఈ వస్తువులలో ఉన్న 'గుండ్రని' అనే ధర్మానికి ఆ వస్తువులలోని ఇతర గుణాలు, ధర్మాలతో సంబంధం ఉండదు. అవి ఏ పదార్థంతో చేయబడ్డాయి. వాటి పరిమాణమెంత? అవి ఏ రంగులో ఉన్నాయి? అవి తినగల్గేవి అవుతాయా? వాటి రుచి ఏమి? మొదలగు ధర్మాలతో సంబంధం లేకుండా వాటిలోని "గుండ్రని" స్వభావాన్ని మన గుర్తిస్తాం మరియు 'గుండ్రని' వస్తువుల భావనను ఏర్పరచుకొంటాం. ఈ అత్యవసరమైన 'గుండ్రని' అనే ధర్మం ఆధారంగా మనం క్రమంగా 'గోళం' అనే భావనను ఏర్పరచుకొంటాం. ఎప్పుడైతే 'గోళం' గురించి భావన ఏర్పడిందో మనం 'గుండ్రని' ధర్మం గురించి తక్కువగా ప్రస్తావిస్తాం. ఈ విధంగా మనం క్రమంగా మూర్త వస్తువుల ధర్మాల ఆధారంగా అమూర్త భావనలనేర్పరచుకొంటాం.

ఈ 'గోళం' భావన అనేది గోళం యొక్క 'వ్యాసం', 'వ్యాసార్థం' ఉపరితలం, వైశాల్యం, ఘనపరిమాణం మొదలైన భావనల నిర్మాణానికి ఉపయోగపడుతుంది. ఈ విధంగా గణితంలో ఒక అమూర్త భావన మరికొన్ని అమూర్త భావనల నిర్మాణానికి ఉపయోగపడుతుంది.

అంతేకాకుండా ఈ అమూర్త భావనల మధ్య సంబంధాలు కూడా మనం తర్వాత ఏర్పరచుకొంటాం. గోళం యొక్క వ్యాసార్థం పెరిగితే, దాని పరిమాణం పెరుగుతుంది. దాని వ్యాసార్థం తగ్గితే దాని పరిమాణం తగ్గుతుంది. ఈ విధంగా వ్యాసార్థానికి, ఘనపరిమాణానికి మధ్యసంబంధాన్ని క్రమంగా ఏర్పరచుకోగలుగుతాం.

పై విషయాలను గమనించినప్పుడు ఈ కింది వాటిని చర్చించండి.

- ***పాఠ్యపుస్తకంలో ఏయే భావనలు ఏయే మూర్త వస్తువుల ఆధారంగా వివరించబడినాయి?***
- ***పాఠ్య పుస్తకంలో పిల్లలకు చాలా వినోదం పంచే అంశాలు ఏమిటి?***
- ***పాఠ్యపుస్తకంలో గణిత స్వభావం పరిగణలోకి తీసుకోబడిందని మీరు ఎలా చెప్పగలరు?***

## పిల్లలు గణితంలోని భావనలను ఎలా నిర్వచించుకొంటారు?

మన అనుభవంలో వివిధ వయసులలో ఉన్న పిల్లలతో వివిధ సందర్భాలలో రకరకాల అనుభవాలు ఎదురవుతూ ఉంటాయి.

**పిల్లలు బాల్య దశ నుండే రకరకాలైన విషయాలను నేర్చుకోవడం మొదలుపెడతారు. మరియు కొత్త విషయాలను నేర్చుకొంటూ ఉంటారని ఎప్పుడైనా అనిపించిందా? లేదా "రూసో ప్రస్తావించినట్లు పిల్లల మెదడు "ఖాళీ పలక" (తబులరసా)", దానిపై ప్రతి విషయాన్ని పాఠశాలలోనే జ్ఞానాన్ని రాసి, ప్రతీ విషయాన్ని నేర్పించాలి" అని భావిస్తున్నారా?**

నిజానికి పిల్లలు వారు చేసేప్రతిపని, handle చేసే ప్రతి వస్తువు నుండి ప్రతి విషయాన్ని, ఏదైనా విషయాన్ని నేర్చుకొంటారు. వారు పాఠశాలలో చేరే ముందు చాలా నేర్చుకొంటారు. పాఠశాలలో చేరిన తర్వాత కూడా పాఠశాల బయట కూడా చాలా నేర్చుకొంటారు. మనం "ఒకవేళ పిల్లలు బడిలోనే నేర్చుకొంటారు" అని అనుకొంటే 'నేర్చుకోవడం' పట్ల మన భావన తప్పు. పిల్లలు "వైకుంఠపాళి" (snakes & ladders) ఆటను ఆడుకొంటూ ఉంటే వారి తల్లిదండ్రులుగాని, ఇతర పెద్దలుగాని వారు చదువుకొనే సమయాన్ని వృథా చేస్తున్నారనే అనుకొంటాము తప్ప. వారిలో సంఖ్యాభావనలు ఏర్పడుతున్నాయి, పరిపుష్టి అవుతున్నాయని గ్రహించలేము.

మనం ఇంకో ఉదాహరణ గమనిద్దాం. పిల్లలు పాఠశాలకు రాకమునుపే (వయసు 2-3 సంవత్సరాల) లేదా పూర్వ ప్రాథమిక విద్య సమయంలో (3-5 సంవత్సరాలు) 1 నుండి 100 వరకు వల్లెవేసి చెపితే లేదా ఆంగ్ల అక్షరమాలను వల్లెవేసి చెప్పినా చాలా సంతోషించి, ఉబ్బితబ్బిబ్బయిపోతూ ఉంటారు. అది సహజం... తప్పేమి కాదు. కాని ఆ అమ్మాయి/ అబ్బాయి నిజంగా "సంఖ్యలు" నేర్చుకొన్నట్లేనా? 100 వస్తువులను ఆ పిల్లలు లెక్కించగలరా? లేదా 50 వస్తువులు మరియు 100 వస్తువుల మధ్య తేడాను అభినందించగలడా? కేవలం సంఖ్యల పేర్లను నేర్చుకొన్నంత మాత్రాన సంఖ్యలను నేర్చుకొన్నట్లేనా? ఈ విధంగా ఆ అమ్మాయి నేర్చుకొన్న తర్వాత జ్ఞప్తికి తెచ్చుకోలేకపోతే వారిపై కోపంగా అరుస్తూ అన్ని నేర్చుకొన్నావు కదా! మర్చిపోయావా?" అని వారిపై బరువును పెంచుతూ ఉంటాం. మూర్త వస్తువులతో రకరకాల అనుభవాల ద్వారా పిల్లలు నేర్చుకొంటూ ఉంటారు. వారు ఆడుకొనే ఆటలు, పెద్దలతో జరిపే ప్రతిస్పందనల ఆధారంగా వారు రకరకాల భావనలు ఏర్పరచుకొంటూ ఉంటారు. మీరు ఎప్పుడైనా పిల్లలకు 'సగం' భావనను అవగాహన చేయాల్సిన అవసరం ఏర్పడిందా? లేదా పిల్లలు 'సగం' యొక్క భావనను ముందే నేర్చుకొంటారా?

**పిల్లలు తమ అనుభవాలు, వారి సహజ సామర్థ్యాల ఆధారంగా సహజ లక్షణాల మూలంగా క్రమంగా 'సగం' భావనను నిర్మించుకొంటారు.**

పిల్లలు వారు ఏర్పరచుకొన్న భావనలు లేదా నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యల సాధనలో వారు వారి సొంత నిర్వచనాలు చేసుకొంటారు.

ఉదాహరణకు 8 + 6 మొత్తం కనుక్కోమంటే ఈ కింది విధాలుగా చేయవచ్చు.

8 + 6 = 8 + 2 + 4 = 14 లేదా 8 + 6 = 9, 10, 11, 12, 13, 14 = 14 (అనగా 8 నుండి మొదలుపెట్టి తరువాత ఆరుసంఖ్యలను లెక్కించి 14 అని చెప్పవచ్చు) లేదా

8 + 6 = 1 + 1 + 1 + . . . (8 సార్లు) + (1 + 1 + 1 + . . .  6 సార్లు) = 14

మరొక ఉదాహరణను పరిశీలిద్దాం! ఒక పాఠశాలలోని ఉపాధ్యాయుడు తీసివేతలు పాఠ్యాంశం చెప్పే క్రమంలో 'తీసివేత' భావనను అవగాహన చేయించిన పిదప "మీరు ఒక షాపులో ₹ 65 కు ఒక నూనె పాకెటు కొని, దుకాణదారునికి ₹100 ఇచ్చిన మీకు తిరిగి ఎంత సొమ్ము వస్తుంది?" అని సమస్య ఇచ్చినప్పుడు కొందరు పిల్లలు ₹65 + ₹5 = ₹70+₹30 = ₹100 కావున ₹35 అని జవాబు ఇవ్వవచ్చు. ఎందుకంటే ఆ అమ్మాయి మొదట్లో ₹65 కు ₹5 కలిపిన ₹70 మరియు ₹70 కు ₹30 కలిపిన ₹100 అవుతాయి అని ఆలోచించి సమస్య సాధించవచ్చు. కాని ఉపాధ్యాయుడు ఆ అమ్మాయి 100 – 65 = 35 అని తీసివేతను చేయాలని ఆశిస్తాడు. ఆ విధంగా చేయకూడదని కూడా మనం తరచుగా చెప్తుంటాం.

ఈ విధంగా చేయడం వలన వారు "స్వంతంగా ఆలోచించడం" అనే స్వాభావిక గుణాన్ని కట్టడి చేసినట్లవుతుంది. తమ ఉపాధ్యాయుడు చెప్పిందే సరైనది అనే ధోరణి పిల్లల్లో అభివృద్ధి చెందుతుంది. తద్వారా వారి సృజనాత్మకత మరియు పలురకాలుగా ఆలోచించే స్వాభావిక తత్వాన్ని అణగదొక్కి కేవలం జ్ఞానాన్ని స్వీకరించే స్వీకర్తగా పిల్లలు తయారవుతున్నారు కదా!

పై అంశాలను వివిధ ఉదాహరణల ద్వారా చర్చించాము కదా! పిల్లలు గణిత భావనలు ఏర్పరచుకొనే సందర్భాలలో ఎలా నిర్వచించుకొంటారో గమనించాము. కింది చర్చనీయాంశాల ద్వారా పాఠ్యపుస్తకాన్ని అవగాహన చేసుకుందాం.

ఈ కింది వాటిని చర్చించండి :

- *గుణకార, భాగహార ప్రక్రియలను పిల్లలు ఏ విధంగా నిర్వచిస్తారు? పాఠ్యపుస్తకంలో వాటి భాగాన్ని చర్చించండి.*

- *కొలతలు కొలిచేటప్పుడు, వాటి ప్రమాణాలను వినియోగించేటప్పుడు పిల్లలు ఎలా ఆలోచిస్తారు?*
- *జ్యామితీయ భావనలలో, పిల్లల నిర్వచనాలు ఎలా ఉంటాయి? పాఠ్యపుస్తకంలో ఎక్కడెక్కడ వాడబడినాయి?*

## గణితం - విద్యా ప్రమాణాలు (సాధించాల్సిన సామర్థ్యాలు)

విద్య నేర్చుకునే ప్రక్రియలో పిల్లలు తరగతి గదిలోనే కాకుండా వారికి నిత్యజీవితంలో ఎదురయ్యే ప్రతి సందర్భంలో నేర్చుకుంటూ ఉంటారు. వారు నేర్చుకునే ప్రక్రియలో వారి సహజ సామర్థ్యాలు వారికి ఉపయోగపడతాయి. ప్రతి పిల్లవాడికి వ్యక్తిగతంగా సహజ సామర్థ్యాలుంటాయి. కాని విద్య ఆ సహజ సామర్థ్యాలను నైపుణ్యాలుగా పరివర్తన చేయాల్సిఉంటుంది. పిల్లలు ప్రతి సందర్భంలో తరగతి గదిలో లేదా బయట ఎదురయ్యే ప్రత్యక్ష అనుభవాలను తరగతి గదిలోనే ఉపయోగించుకొని వాటిని విజ్ఞానంగా మార్చి, వాటి ద్వారా క్రొత్త విషయాలను ఆవిష్కరించే విధంగా తరగతి గది ప్రోత్సహించాలి. గణితపరంగా మాట్లాడాలంటే, పిల్లలలో సమస్య సాధన, తార్కికంగా ఆలోచించడం, కారణాలు చెప్పడం, పలు విషయాలను అనుసంధానం చేయడం, ప్రాతినిధ్య పరచడం వంటి నైపుణ్యాలను గణిత తరగతి పిల్లలలో అభివృద్ధి చెందించాల్సి ఉంటుంది. ఈ నైపుణ్యాలను లక్ష్యంగా తరగతిగది పిల్లలను అభివృద్ధిపర్చాలంటే, మనకు మార్గనిర్దేశనం చేయుటకు ఈ నైపుణ్యాల లక్ష్యంగా కొన్ని ప్రవచనాలు మనకు అవసరమవుతాయి. ఈవిధంగా విద్యాలక్ష్యాలను మార్గనిర్దేశనం చేసే వాక్యాలనే "విద్య ప్రమాణాలు" అంటారు. "ఒక ప్రత్యక్షమైన విషయంకాని, విషయాలతో కాని నిర్దేశించబడిన సమయంలో పిల్లలకు ఏమి తెలిసిఉండాలి మరియు పిల్లలు ఏ నైపుణ్యం ప్రదర్శించగల్గాలి అని తెలిపే సవివరమైన వాక్యాలనే "విద్యా ప్రమాణాలు" అంటారు. తరగతి గదికి వెళ్ళేముందు మనం విద్యా ప్రమాణాలను నిర్ధారించుకోవడానికి మరియు రాసుకోవడానికి ముందు దాని అర్థాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

- అవి సవివరమైన వ్యాఖ్యాలు మరియు సమాజంలోని సాధారణ మానవులు కూడా వాటిని అర్థం చేసుకునే విధంగా ఉంటాయి.
- తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియను మార్గనిర్దేశనం చేసే విధంగా మరియు పిల్లలు అభ్యసనం తరువాత ఏ నైపుణ్యం ప్రదర్శించాలో తెల్పుతాయి.
- పిల్లల నైపుణ్యాలను నైపుణ్య ప్రదర్శనను అంచనా వేయడానికి మార్గనిర్దేశనం చేస్తాయి.
- అవి కొన్నిసార్లు ఒకే విషయంపై కాని, మరికొన్నిసార్లు ఎక్కువ విషయాలను కలిపిగాని నిర్వచించబడతాయి.
- అవి కొన్నిసార్లు ఒకే నైపుణ్యంపై కాని, మరికొన్నిసార్లు ఎక్కువ నైపుణ్యాలను కలిపిగాని నిర్వచించబడతాయి.

కావున పై విషయాలను బట్టి విద్యా ప్రమాణాలు అనగా ఒకే విషయంలోగాని, కొన్ని విషయాలలో కలిపిగాని, ఒకే నైపుణ్యంలోకాని, కొన్ని నైపుణ్యాలలో కాని సాధించడానికి ఉద్దేశింపబడ్డ సవివరమైన వ్యాఖ్యాలు, ఈ నైపుణ్యాలను సాధించడానికి మరియు పిల్లలు వాటిని ప్రదర్శించడానికే ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది. ఇక మనం విద్యప్రమాణాలను మార్గనిర్దేశనం చేసే నైపుణ్యాలను తెలుసుకుందాం. అవి: 1. సమస్య సాధన, 2. కారణాలు చెప్పడం-నిరూపణ చేయడం, 3. వ్యక్తపరచడం, 4. అనుసంధానం, 5. దృశ్యీకరణ-ప్రాతినిధ్య పరచడం. వాటి గురించి విపులంగా తెలుసుకుందాం.

### 1. సమస్య సాధన

గణిత భావనలు, పద్ధతులను ఉపయోగించడం ద్వారా గణిత సమస్యలు సాధించడం సమస్యా సాధనగా భావిస్తాం. పిల్లలు సాధారణంగా ఏదైనా సమస్య ఇచ్చినప్పుడు దానికి సంబంధించిన సూత్రాన్ని గుర్తించడానికి

పిల్లలందరూ సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆర్.టి.ఇ-2009లో పేర్కొన్నారు. కాబట్టి, పాఠశాల విద్యలో పాఠ్య విషయాలతోపాటు సహపాఠ్య అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. ఇందుకోసం పాఠశాల విద్యలో భాషలు, భాషేతర విషయాలతోపాటు కళలు-సాంస్కృతిక విద్య; వ్యాయామ ఆరోగ్య విద్య; పని, కంప్యూటర్ విద్య; విలువలు-జీవన నైపుణ్యాలు అనే అంశాలను చేర్చారు. వీటికి సిలబస్‌ను తరగతివారీగా రూపొందించారు. సిలబస్ ప్రకారం బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించడానికి ఉపాధ్యాయుల కోసం కరదీపికలను రూపొందించారు. ప్రతి తరగతికి వీటి ప్రకారం బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించడం ద్వారా సామర్థ్యాలను సాధించాల్సి ఉంటుంది. వీటికి సంబంధించిన సామర్థ్యాల వివరాలను తెలుసుకుందాం.

**1. విలువల విద్య, జీవన నైపుణ్యాలు**

1. మంచి చెడు విచక్షణా జ్ఞానం, సత్ప్రవర్తన
2. రాజ్యాంగ విలువలు పాటించడం
3. సహనం, దయ, తదానుభూతి, వ్యక్తిగత విలువలు
4. జీవన నైపుణ్యాలు - భావ ప్రసార, సామాజిక, ఉద్వేగ నైపుణ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు
5. ఉపాధ్యాయులు, సహాధ్యాయులు, సమాజం, పాఠశాల, ప్రభుత్వ ఆస్తుల పట్ల సరైన వైఖరులు కలిగి ఉండడం

**2. వ్యాయామ ఆరోగ్య విద్య**

1. ఆటలలో పాల్గొనడం, క్రీడాస్ఫూర్తి
2. యోగా, మెడిటేషన్, స్కౌట్స్, గైడ్స్, ఎన్.సి.సి.
3. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత - ఆరోగ్య అలవాట్లు

4. భద్రత – ప్రథమ చికిత్స

5. ఆరోగ్యం, పోషకాహారం, మంచి ఆహార అలవాట్లు

**3. కళలు, సాంస్కృతిక విద్య**

1. బొమ్మలు గీయడం, నమూనాలు చేయడం, రంగులు వేయడం, అలంకరణలు చేయడం

2. ఒరిగామి, టాన్‌గ్రామి, కుట్లు, అల్లికలు

3. నాటికలు, ఏకాంకికలలో అభినయించడం, కొరియోగ్రఫీ

4. పాటలు పాడడం, వాద్య పరికరాల వినియోగం

5. నృత్యం, స్థానిక కళారూపాలు ప్రదర్శించడం

**4. పని, కంప్యూటర్ విద్య**

1. పనిముట్ల వినియోగం, వస్తువుల తయారీ

2. కార్యక్రమాల్లో పాల్గొనడం, బాధ్యతలు నిర్వర్తించడం, అంతర్ కర్రికులం కార్యక్రమాలు

3. కంప్యూటర్ ఆధారంగా నేర్చుకోవడం

4. కంప్యూటర్‌ను వినియోగించడం

5. సామాజిక కార్యక్రమాలు – శ్రమదానం

## పాఠ్యపుస్తక వినియోగం, ప్రధానోపాధ్యాయుని బాధ్యతలు

ప్రతి సబ్జక్టులో కూడా విద్యా ప్రమాణాలు అనగా, సాధించాల్సిన సామర్థ్యాల ఆధారంగా పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. ప్రతి పాఠంలో వీటి ఆధారంగా అభ్యాసాలు కూడా ఉన్నాయి. భాషేతర విషయాలలో సామర్థ్యాల సాధనకు అనుగుణంగా పాఠ్యాంశాల మధ్యలో ఆలోచింపజేసే ప్రశ్నలు, వ్యక్తిగత/ జట్టు కృత్యాలు, ప్రాజెక్టు పనులు, అన్వేషణలు, క్షేత్ర పరిశీలనలు, ప్రయోగాల వంటివి ఉన్నాయి. పాఠ్యపుస్తకాల్లోని పాఠాలలోని విషయాల అమరిక కూడా సోపానక్రమం ప్రకారం బోధించడానికి అనుగుణంగా చేర్చారు. వీటిని ఉపాధ్యాయులు అనుసరించి ఆచరించినట్లయితే సామర్థ్యాల సాధన సులభమవుతుంది.

ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠ్యపుస్తకాలలోని ముందుమాటను, ఉపాధ్యాయులకు సూచనలను, విద్యార్థులకు సూచనలను, సాధించాల్సిన సామర్థ్యాలను చదివి, అర్థం చేసుకోవాలి. ఏ పాఠాన్ని బోధించినా ఆ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాల గురించి ఉపాధ్యాయులకు ఉన్న అవగాహనను సమీక్షించాలి. ఈ వివరాలను ఉపాధ్యాయులు తమ పాఠ్య ప్రణాళికల్లో పొందుపరిచారా లేదా పరిశీలించాలి. ఇందుకనుగుణంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించేలా చూడాలి. వారు బోధిస్తున్నప్పుడు పరిశీలించి తగిన సలహాలు, సూచనలు అందజేయాలి. పిల్లల స్థాయిన అనగా, సామర్థ్యాల సాధన గురించి పిల్లలు ఎలా ఉన్నారో తెలుసుకోవాలి?

నాణ్యమైన విద్య అనగా, ఆర్.టి.ఇ-2009 ప్రకారం నిర్ధారించిన సామర్థ్యాలను సాధించడమే. ఇందుకోసం పాఠశాల మొత్తం బాధ్యత వహించాల్సి ఉంటుంది. పాఠ్య విషయాలతో పాటు సహపాఠ్య కార్యక్రమాలు కూడా అమలు జరిగేలా చూడాలి. వీటికి నిర్ధారించిన సామర్థ్యాలు కూడా పిల్లలందరూ సాధించడానికి అనుగుణంగా ఆయా తరగతులకు నిర్దేశించిన సిలబస్, ఉపాధ్యాయుల కరదీపికల ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలు, కేటాయించిన పీరియళ్ళలో నిర్వహించేలా చూడాలి. తద్వారా పిల్లలందరూ నాణ్యమైన విద్యతో సర్వతోముఖాభివృద్ధి సాధించడానికి కృషి చేయాలి.



# 4. ఉపాధ్యాయుల తయారీ - వార్షిక, యూనిట్/ పాఠ్య ప్రణాళికలు

బడిఈడు పిల్లలందరూ బడిలో చేరాలి. కనీసం పదవతరగతి పూర్తి అయ్యేవరకు బడిమానకుండా చదువు కొనసాగించాలి. అంతేకాకుండా వారి శక్త్యానుసారం సమగ్ర అభివృద్ధి చెందాలి. నాణ్యతతో కూడిన చదువు వారికి అందించాలి. దీన్ని దృష్టియందుంచుకుని రాష్ట్ర విద్యాశాఖ పలు కార్యక్రమాలను రూపొందించి అమలు పరుస్తున్నది. అయినప్పటికీ ఇటీవల నిర్వహించిన సర్వే ఫలితాలలో నాణ్యమైన చదువు విషయంలో పిల్లలు వెనకబడి ఉన్నారని తేలింది. నమోదు విషయంలో గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ ఇంకా మధ్యలో బడిమానివేసే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. దీనికి ప్రధానకారణం మన చదువులు పిల్లలను పాఠశాలవైపు ఆకర్షితులను చేసేలా ఉండకపోవడం, వారి ఆసక్తులు, అభిరుచులు, అనుభూతులు, ఇష్టాయిష్టాలకు విద్యా కార్యక్రమాలలో స్థానం లేకపోవడమే. పిల్లలకు నేర్చుకోవడమనేది సంక్లిష్ట ప్రక్రియగా, ఒక ప్రహసనంగా మారింది. చదువులు అనాసక్తికరంగా ఉండి ఒత్తిడి, మానసిక ఆందోళనకు దారితీసేలా ఉన్నాయి. ఫలితంగా పిల్లలతో చాలా మంది మధ్యలోనే బడిమానివేస్తున్నారు. మరోరకంగా చెప్పాలంటే బడి నుండి తరిమివేయబడుతున్నారు. ఈ పరిస్థితిని అరికట్టాల్సిన ఆవశ్యకతను గుర్తించి ఉచిత నిర్బంధ విద్యకు బాలల హక్కు చట్టం-2009 అభ్యసనం ఏ విధంగా ఉండాలో ప్రస్తావించింది. ఈ చట్టంలోని సెక్షన్ 29, సబ్‌సెక్షన్ 2 (ఇ)లో దీని వివరణ ఉంది. దీని ప్రకారం అభ్యసనం అనేది కృత్యాలు, కనుగొనడం, అన్వేషణల ద్వారా స్నేహపూరిత వాతావరణంలో శిశుకేంద్రీకృతంగా ఉండాలి. అభ్యసనం ఇలా జరగాలంటే పిల్లల చదువుతో ప్రత్యక్ష, పరోక్ష సంబంధం ఉన్న ప్రతి ఒక్కరు విధిగా అభ్యసనం గురించి ప్రస్తుత పరిస్థితి విశ్లేషణ, విద్యా హక్కు చట్టంలో పేర్కొన్న అంశాలు, పదజాలాల నిర్వచనాలు, వాటిపై సంపూర్ణ అవగాహన, అమలు నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**నాణ్యమైన విద్య (Quality of Education)**

నాణ్యమైన విద్య ముఖ్యంగా ఈ కిందివాటిపై ఆధారపడి ఉంటుంది.

- నాణ్యమైన బోధన (Quality of Teaching)
- అంకితభావం, విషయ పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయులు (Quality of teacher)
- తరగతిగది వాతావరణం - భయరహిత దండనలేని వాతావరణం (Quality of classroom environment - fear free classrooms)

- ఉపాధ్యాయుల తయారీ, TLM ఉపయోగం, వృత్తిపరమైన అభివృద్ధి, (Quality of teacher preparation and their committment towards children learning)
- తరగతి వారీగా సామర్థ్యాల సాధనలో పిల్లల ప్రగతి.

**నాణ్యమైన విద్య - యూనిసెఫ్ (Quality education - UNICEF):**

మంచి ప్రభావవంతమైన వాతావరణంలో పిల్లలందరు కనీస జ్ఞానాత్మక నైపుణ్యాలు (basic cognitive skills) పొందుతారు. విద్యా నాణ్యత ఐదు కోణాల్లో ఉంటుందని యూనిసెఫ్ తెలిపింది.

1. అభ్యాసకుడు (learner)
2. అభ్యసనా వాతావరణం (learning environment)
3. విషయం – సిలబస్, పాఠ్యపుస్తకాలు మొదలగునవి (content - syllabus and textbook etc.)
4. అభ్యసనా విధానాలు (learning processes)
5. అభ్యసన ఫలితాలు (learning outcomes)

పైవన్నియూ కూడా బాలల హక్కుల ఆధారంగా పెంపొందించాల్సి ఉంటుంది. అంటే పాఠశాలలు వివిధ విధానాలు బాలల హక్కుల అమలు దిశగా ఉండాలి. జీవించే హక్కు, సంరక్షణ హక్కు, అభివృద్ధి హక్కు మరియు వికాసం హక్కు, భాగస్వామ్యపు హక్కు. వీటిని అవగాహన చేసుకొని పిల్లలను గౌరవించాలి. హక్కులు పొందేటట్లు చేయాలి.

**విద్యలో నాణ్యత – UNESCO జీవిత పర్యంతం అభ్యసనానికి నాలుగు లక్ష్యాలను నిర్వచించింది.**

**లక్ష్యం 1: తెలుసుకోవడమే నేర్చుకోవడం (learning to know)** పిల్లల స్వయంగా జ్ఞాన నిర్మాణం రోజు చేసుకుంటారు. learner build their own knowledge on daily basis.

అంటే తెలుసుకోవడం ఎలాగో నేర్చుకోవడం, నేర్చుకోవడాన్ని నేర్చుకోవడం, స్వాధ్యాయ లక్ష్యం కలిగి ఉండడం. స్వాధ్యాయం అంటే మనిషి తనకై తాను తెలుసుకోవడం, ప్రయాణించడం.

**లక్ష్యం 2: చేయడానికి అభ్యసనం (learning to do)** నేర్చుకున్నది ఎలా నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలనే దానిపై శ్రద్ధ పెట్టడం. (Focus on the practical application of what is learned.)

అంటే ఇది జ్ఞానం నైపుణ్యంగా మారడం, జ్ఞానశక్తి క్రియాశక్తిగా మారడం. అందులో యాంత్రిక నైపుణ్యాలు మొదలుకొని సృజనాత్మక నైపుణ్యాల వరకు అన్ని నైపుణ్యాలు వచ్చి చేరుతాయి.

**లక్ష్యం 3: కలిసి జీవించడాన్ని నేర్చుకోవడం – learning to live together** సమాజంలో ఒక వ్యక్తిగా జీవించడానికి అవసరమయ్యే జీవన నైపుణ్యాలు, వివక్షతలేని సమాజం, సమానత్వం, స్వేచ్ఛ మొదలగు రాజ్యాంగ విలువలపై దృష్టి Address critical skills for a life free from descrimination, equal opportunity to develop etc.

అంటే మనుషులు ఒకరితో ఒకరు సహజీవనం చేయడం ఎలాగో నేర్పడం. మనుషులు ఒకరినొకరు అర్థం చేసుకోవడాన్ని, కలిసిమెలసి జీవించడాన్ని నేర్వడమెలాగో విద్య నేర్పుతుంది. దీనినే విద్య యొక్క చరమ లక్ష్యంగా పరమప్రయోజనంగా మనం భావించవచ్చు.

**లక్ష్యం 4: ఎదగడానికి నేర్చుకోవడం – learning to be** మనిషి పూర్తి సామర్థ్యం మేరకు ఎదుగుదలకు అవసరమైన నైపుణ్యాలు. Skills needed for individuals to develop their full potential.

అంటే మనిషి తన అస్థిత్వాన్ని అంగీకరించమెట్లానో నేర్చుకోవడం. అన్ని రకాల అస్వాతంత్ర్యాల్ని ధిక్కరించి తను తానుగా ఉండటానికి సాధన చేయడం.

## నాణ్యమైన బోధన (Quality of Teaching)

ఉపాధ్యాయుని నాణ్యమైన బోధన ఈ లక్షణాలను కలిగి ఉంటుంది.

- బోధన అనేది విద్యార్థి కేంద్రీకృతంగా ఉండి నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలి. సెలబస్ పూర్తి అని గాకుండా అందరు పిల్లలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలి.
- బోధన విద్యార్థి అనుభవాలను ఉపయోగించుకుంటూ జరపాలి. బోధన ద్వారా జ్ఞానం ఇవ్వడం అని గాకుండా విమర్శనాత్మక ఆలోచనల ద్వారా, సమస్యల సాధన ద్వారా విద్యార్థి స్వయంగా నేర్చుకొనేటట్లు చెయ్యాలి. నేర్చుకోవడం అనేది విద్యార్థి ప్రయత్నించి స్వయంగా పాల్గొని సమస్య సాధనను ఆలోచించి సొంతంగా ప్రయత్నిస్తేనే జరుగుతుంది.
- పిల్లలు నేర్చుకోవడానికి ఉపాధ్యాయులు, అభ్యసనా కృత్యాలు, పనులు ముందుగానే యోచించి పిల్లలచే చేయించడం ద్వారా పిల్లలు స్వయంగా అన్వేషించి కనుక్కుంటారు. పిల్లల్ని కృత్యాల ద్వారా, ప్రశ్నల ద్వారా ఆలోచింపచేసి తమంతట తాము నేర్చుకొనే విధంగా ఉపాధ్యాయుడు చెయ్యాలి.

వాత్సల్య పూరితంగా పిల్లలను చూడాలి. వారి సమస్యలను, సందేహాలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి దోహదపడాలి. నాణ్యమైన బోధన ఈ అంశాలపై ఆధారపడి ఉంటుంది.

1. ప్రణాళిక చేసుకోవడం మరియు ఉపాధ్యాయుని తయారీ. (Planning and Teacher Preparation)
2. తరగతి గది వాతావరణం – నిర్వహణ. (Classroom environment and Management)
3. బోధనాభ్యసన – విధానాలు. (Teaching and Learning Process)
4. ఉపాధ్యాయుడు వృత్తిపరంగా బాధ్యత వహించడం. (Teacher responsibilities)

### ప్రణాళిక చేసుకోవడం (Planning):

పిల్లల్లో ఏమి రావడానికి, లేక ఏఏ సామర్థ్యాలు సాధించడానికి బోధన చేయాలి అనే అంశంపై ఉపాధ్యాయునికి పూర్తి అవగాహన, పట్టుండాలి. నేర్చుకోవడం అనేది పరిశీలించడం, చేయడం, చర్చలు, ఆలోచించడం ద్వారా జరుగుతుంది. కాబట్టి ఎలాంటి చర్చలు ఏ ఏ అంశాలపై చేయించి పిల్లలచే ఆలోచింపచేయాలి. ఎలాంటి కృత్యాలు ఇచ్చి పిల్లలు అనుభవం ద్వారా స్వయంగా నేర్చుకుంటారని ఆలోచించి, ఎలాంటి టి.ఎల్.ఎం.లు ఉపయోగించాలి, వెనుకబడ్డ విద్యార్థులకు ఎలా సహాయ చేయాలి అని ముందుగానే ఆలోచించి ప్రతి యూనిట్ లేక పాఠంనకు ప్రణాళిక వేసుకోవాలి. పాఠ్యపుస్తకాలు పిల్లలను ఉద్దేశించబడినవి కాబట్టి ఉపాధ్యాయుడు ఇతర రిఫరెన్స్ పుస్తకాలు చదివి, భావనలకు (concepts) తగిన ఉదాహరణలు కృత్యాలు అదనపు సమాచారం తన టీచింగ్ నోట్స్‌లో రాసుకొని పిల్లలకు కొత్తగా అందించాలి. ఉపాధ్యాయులు చదవకుండా, రిఫరెన్స్ పుస్తకాలు చూడకుండా పిల్లల అభ్యసనానికి న్యాయం చేయలేరు. ఉపాధ్యాయుని తయారీ అనేది ఒక వృత్తిపరమైన అభివృద్ధి, బోధన ఉత్తేజపరంగా, పిల్లలను ప్రేరణ కలిగించే విధంగా ఉండాలి. పరస్పర ప్రతిచర్యలతో, చర్చలతో కూడిన బోధనాభ్యసన ప్రక్రియలలో పిల్లలు ఏకాగ్రతతో పాల్గొని బాగుగా నేర్చుకొంటారు.

### ప్రణాళికలు – వార్షిక యూనిట్/ పాఠ్య ప్రణాళిక

ప్రతి ఉపాధ్యాయుడు తాను బోధించే తరగతికి మరియు సబ్జక్టుకు సంవత్సరాంతానికి పిల్లల్లో ఏమి రావాలి? పిల్లలు ఏ సామర్థ్యాలు సాధించాలి? ఆ సామర్థ్యాల సాధనకు ఎటువంటి బోధన మరియు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలి అని ముందే ప్రణాళిక చేసుకోవాలి. ఈ ప్రణాళికలు ముఖ్యంగా రెండు.

1. వార్షిక ప్రణాళిక 2. యూనిట్/ పాఠ్య ప్రణాళిక

వీటిపై ప్రతి ఉపాధ్యాయుడికి మంచి అవగాహన ఉండాలి మరియు ఆశించిన సామర్థ్యాలు పొందడానికి ముందే ఆలోచించి ప్రణాళిక తయారు చేసుకొని నిర్వహించాలి. ఈ ప్రణాళికల యొక్క మాదిరి ఫార్మాట్లను తెలుసుకుందాం.

**వార్షిక ప్రణాళిక (Annual Plan) – సోపానాలు**

1. తరగతి:
2. సబ్జక్టు:
3. సంవత్సరంలో ఈ సబ్జక్టుకు కేటాయించబడిన మొత్తం పీరియడ్లు, బోధనకు అవసరమైన పీరియడ్లు:
4. సంవత్సరాంతానికి పిల్లల్లో ఆశించే అభ్యసన సామర్థ్యాలు:
5. మాసవారీగా పాఠాల విభజన ప్రణాళిక:

| క్ర.సం. (Sl. No.) | నెల (Months) | బోధించాల్సిన యూనిట్/ పాఠం (Unit/ Lesson) | అవసరమైన పీరియడ్ల సంఖ్య (No. of periods) | బోధనా వనరులు, సామగ్రి (Resources for teaching [TLM]) | మాసంలో నిర్వహించే కార్యక్రమాలు, సి.సి.ఇ. (Month-wise specific programmes and CCE) |
|---|---|---|---|---|---|
| 1<br>2<br>3 | | | | | |

6. వార్షిక ప్రణాళిక అమలుపై ఉపాధ్యాయుల ప్రతిస్పందన:
7. వార్షిక ప్రణాళిక మరియు దాని అమలుపై ప్రధానోపాధ్యాయుని సలహాలు మరియు ప్రతిస్పందన:

**వార్షిక ప్రణాళిక సోపానాల వివరణ**

**I. తరగతి** : తరగతి పేరు రాయాలి

**II. విషయం** : సబ్జక్టు 'తెలుగు' రాయాలి

**III. అవసరమైన పీరియళ్ళ సంఖ్య:** అ) మొత్తం పీరియళ్ళు : అకడమిక్ క్యాలండర్ ప్రకారం కేటాయించిన పీరియళ్ళు రాయాలి.

ఆ) బోధనకు అవసరమైన పీరియళ్ళు : పాఠ్యపుస్తకం పూర్తిచేయడానికి అవసరమైన పీరియళ్ళ సంఖ్య రాయాలి.

**IV. సంవత్సరం పూర్తయ్యేసరికి పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు :**

విద్యా సంవత్సరం పూర్తికాగానే పిల్లలు ఆ తరగతికి సంబంధించిన ఆయా సామర్థ్యాలలో ఏమేమి సాధించాలో రాయాలి. ఇవి మొత్తం పాఠ్యపుస్తకాన్ని దృష్టిలో పెట్టుకొని రాయాలి.

**(అ) అవగాహన – ప్రతిస్పందన :**

- వినడం – మాట్లాడడం : (పిల్లలు వేటి గూర్చి ఎలా మాట్లాడాలి అనేది రాయాలి)
- చదవడం – అవగాహన చేసుకోవడం : (వేటిని చదివి అర్థం చేసుకొని ప్రతిస్పందించాలో రాయాలి)

**(ఆ) వ్యక్తీకరణ - సృజనాత్మకత**

- స్వీయరచన : (వేటిని గూర్చి సొంతమాట్లో రాయాలో రాయాలి)
- పదజాలం : (పదజాలాన్ని ఉపయోగించి ఏమేమి చేయాలో రాయాలి)
- సృజనాత్మకత : (సృజనాత్మకంగా ఏ వ్యవహారరూపాల్లో వ్యక్తీకరించాలో రాయలి)
- ప్రశంస : (వేటిని ప్రశంసించగలగాలో రాయాలి)

**(ఇ)** భాషాంశాలు : పదజాలం, వ్యాకరణాంశాల గురించి రాయాలి.

**(ఈ)** ప్రాజెక్టుపని : పాఠాల ఆధారంగా ఏ విధమైన ప్రాజెక్టు పనులు పిల్లలు చేయాలో రాయాలి.

ఇలా ప్రతి సామర్థ్యంలో సంవత్సరాంతానికి పిల్లలు ఏమేమి చేయగలగాలి అనే విషయాలు ఆయా సామర్థ్యాల కింద రాయాలి. పదవతరగతి పాఠ్యపుస్తకంలో దీనికి సంబంధించిన ఒక పేజీ ఉంది.

## V. మాస వారీగా పాఠాల విభజన - ప్రణాళిక:

ఏ నెలలో, ఏ పాఠం బోధించాలి? ఆ పాఠం పూర్తికావడానికి అవసరమైన పీరియళ్ళ సంఖ్య ఎంత? ఇక్కడ పాఠ్యబోధన అంటే ఉన్ముఖీకరణ చిత్రం నుండి సూక్తి వరకు పాఠమే. ఇది ఉపాధ్యాయులు గ్రహించి ప్రతిదానికీ పీరియడు కేటాయించుకోవాలి. అలాగే పాఠ్యబోధనకు అవసరమైన అదనపు సామగ్రి ఏమి ఉపయోగించాలో రాయాలి. ఆయా సామర్థ్యాల అభివృద్ధికై ఏ నెలలో ఏ అదనపు కార్యక్రమాలు నిర్వహించాలో రాయాలి. ఉదా: వ్యాసరచన, వక్తృత్వం, పద్యపఠనం, నాటకం మొ॥నవి అట్లే ఆ మాసంలో సి.సి.ఇ. / పరీక్షల గురించి చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు రాయాలి. ఈ కార్యక్రమాలవల్ల పిల్లల్లో భాషాభివృద్ధి జరగాలి.

పట్టికను కింది విధంగా రాయాలి.

| మాసం | పాఠం పేరు | అవసరమైన పీరియళ్ళ సంఖ్య | బోధనా వనరులు, సామగ్రి | నిర్వహించే కార్యక్రమాలు, CCE |
|---|---|---|---|---|
| జూన్ | వెన్నెల | 12 | ఎర్రన నృసింహపురాణం వెన్నెలను వర్ణించిన పద్యాలు, వెన్నెల సూర్యచంద్రుల ప్రకృతి చిత్రాలు | ప్రకృతి దృశాల్య ఆధారంగా రాసిన రచనల ప్రదర్శన |

**పాఠానికి అవసరమైన పీరియళ్ళ సంఖ్య :** ఒక పాఠానికి సగటున 12 పీరియళ్ళు అవసరమైతాయి. ఇలా మొత్తం అన్ని పాఠాలకు రాయాలి. తప్పనిసరిగా ఒక్కొక్క సామర్థ్యపు అభ్యాసానికి ఒక్కొక్క పీరియడు కేటాయించుకోవాలి. ఉన్ముఖీకరణ, అర్థసంగ్రహణం, పాఠ్యాంశబోధనకు పీరియళ్ళు కేటాయించుకోవాలి. ఉన్ముఖీకరణకు ఒక పీరియడ్, విద్యార్థులకు సూచనలు, ప్రవేశికకు ఒక పీరియడ్ పాఠ్యాంశం గురించి చర్చ అవగాహనకు 3 పీరియళ్ళు అవసరమైతాయి. అభ్యాసాలకు 7 పీరియడ్లు అవసరమైతాయి.

**బోధనా వనరులు మరియు సామగ్రి :**

ప్రతి ఉపాధ్యాయుడు ఆ సంవత్సరంలో బోధించాల్సిన పాఠాలకు అనుగుణంగా వనరులను ముందే సిద్ధం చేసుకోవాలి.

వనరులు అనగా ఉపయుక్త గ్రంథావళి, ఉపాధ్యాయుల కరదీపికలు, బోధనలో ఉపయోగించే సామాగ్రి, నిఘంటువులు, సి.డి.లు/ వీడియోలు, మ్యాగజైన్స్, దినపత్రికల క్లిప్పింగ్స్, టీచింగ్ నోట్స్ మొదలగునవి. ఉపాధ్యాయులు ఇంకనూ ఆలోచించి బోధించే విషయాన్ని అనుసరించి తగిన బోధనా వనరులను సొంతంగా తయారుచేసుకోవాలి. బోధన ఆసక్తికరంగా ఉండాలంటే పిల్లలు అభ్యసనంలో పాల్గొనాలంటే ఉపాధ్యాయుడు ముందే ఆలోచించి తగిన వనరులు ఉపయోగించి ఆసక్తికరంగా బోధించుటకు ప్రయత్నించాలి.

**నిర్వహించాల్సిన కార్యక్రమాలు, సి.సి.ఇ. :**

ఆశించే సామర్థ్యాల సాధన కోసం ఆయా సబ్జక్టుల వారీగా పలు కార్యక్రమాలు కేవలం తరగతి గదుల్లో కాకుండా బయట, నిర్వహణ చేయాలి. వీటిలో క్షేత్ర సందర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన యాత్రలు, సామాజిక సంస్థల సందర్శన, సమాజసేవ, క్విజ్, సెమినార్లు, వివిధ రకాలైన కవితలు, కథలు, కరపత్రాలు పోస్టర్లు మొదలగు వాటిని తయారుచేయుటకు కార్యశాలలు, దినపత్రికలకు వ్యాసాలు రాయటం, కవి సమ్మేళనం, విషయ నిపుణులచే ఉపన్యాసాలు, పద్య పఠనం, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, చిత్రలేఖనం, కవితలు రాయటం, కథలు రాయటం మొదలగు సృజనాత్మక అంశాలలో కార్యక్రమాలను నిర్వహించాలి. వీటిని కూడా వార్షిక ప్రణాళికలో చూపాలి మరియు అమలు చేయాలి. ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థులలో వివిధ సామర్థ్యాలు, అభిరుచులు పెంపొందుతాయి మరియు పాఠశాల ఒక ఆహ్లాదకరమైన ప్రదేశంగా మారుతుంది. దీనికి ప్రతి ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు వృత్తి పరంగా ఆలోచించి వృత్తికి న్యాయం చేయాలి. అలాగే సి.సి.ఇ.కి సంబంధించి ఏ నెలలో నిర్మాణాత్మక మూల్యాంకనం నమోదు చేయాలో, ఏ నెలలో సంగ్రణాత్మక మూల్యాంకనం నిర్వహిస్తారో ప్రణాళికలో పొందుపరచాలి. బోధనా వ్యూహాలు/ కార్యక్రమాల్లో భాగంగా కేవలం తరగతి గదుల్లో కాకుండా కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు అనగా క్షేత్ర సందర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన యాత్రలు, సామాజిక సంస్థల సందర్శన, సమాజ సేవ మొదలగు కార్యక్రమాలను కూడా వార్షిక ప్రణాళికలో చూపాలి మరియు అమలు చేయాలి.

## VI. ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు :

సంవత్సరం పూర్తయ్యేసరికి సామర్థ్యాల సాధనకై ఉపాధ్యాయుడు అదనంగా ఏమేమి నిర్వహించాడు? విద్యార్థుల భాగస్వామ్యం ఎలా ఉంది? ఏయే సామర్థ్యాలలో పిల్లలు ప్రగతిని సాధించారు? వేటిలో వెనుకబడి ఉన్నారు? సృజనాత్మకత, ప్రశంసా పూర్వక పనులు, ప్రాజెక్టుపనులు ఎలా చేసారు? సామర్థ్యాల సాధనకై ఉపాధ్యాయుడు ఇంకా తానేమి చేయగలడో అనే వాటిపై ఉపాధ్యాయుడు తన ప్రతిస్పందనలు రాయాలి. దీనికి కొన్ని పేజీలు వదిలి పెట్టాలి. ఎందుకంటే వార్షిక ప్రణాళిక సోపానాలలో I నుండి V వరకు పెద్దగా మార్పు ఉండదు. కాని ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు ప్రతి పాఠానికి మారుతుంటాయి. అందుకని నెలవారిగా ప్రతిస్పందనలు రాయాలి. ప్రధానోపాధ్యాయుని సలహాలు సూచనలు కూడా నెలవారీగా VIIవ సోపానంలో ఉంటాయి. ఇలా సంవత్సరం మొత్తానికి ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు, ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు రాయడంకాగానే మరొక సంవత్సరానికి సంబంధించి ఇంకొక పేజిలో రాయాలి. అందువల్ల వార్షిక ప్రణాళిక ఈ రెండు సోపానాలకు పేజీలు వదిలి పెట్టాలి.

## VII. ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు :

మాసవారీగా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులతో సమీక్ష, సమావేశం నిర్వహించాలి. ఉపాధ్యాయుల బోధన, పిల్లల ప్రగతి గురించి ప్రధానోపాధ్యాయుడు లక్ష్యాలు నిర్వహించాలి. ప్రధానోపాధ్యాయుడు మాస వారీగా తన సలహాలు, సూచనలు తెలియజేయాలి. వీటిని మాసవారీగా వార్షిక ప్రణాళికలో రాయాలి.

# తెలుగు - నమూనా వార్షిక ప్రణాళిక

| | | |
|---|---|---|
| **I. తరగతి** | : | 10వ |
| **II. విషయం** | : | తెలుగు (ప్రథమభాష) |
| **III. అవసరమైన పీరియళ్ళ సంఖ్య** | : | అ) మొత్తం పీరియళ్ళు : 220 |
| | | ఆ) బోధనకు అవసరమైన పీరియళ్ళు : 180 |
| | | (పాఠాలకి 168, ఉపవాచకానికి 12 పీరియళ్ళు) |

**IV. విద్యా సంవత్సరం పూర్తయ్యే సరికి సాధించాల్సిన సామర్థ్యాలు :**

**అ) అవగాహన – ప్రతిస్పందన :**

దీనిలో "వినడం – మాట్లాడడం, ధారాళంగా చదివి అర్థం చేసుకొని, వ్యక్తీకరించడం" అనే సామర్థ్యాలుంటాయి. వీటిలో పిల్లలు కింది అంశాలను చేయగలగాలి.

- విన్న, చదివిన అంశాలు అర్థం చేసుకోవాలి. తమ అభిప్రాయాలు వ్యక్తపరచాలి.
- సమర్థిస్తూ లేదా విభేదిస్తూ మాట్లాడగలగాలి, కారణాలు వివరించగలగాలి.
- నచ్చిన సందర్భాన్ని అనుభూతులను వర్ణించగలగాలి.
- పద్య భావాలు, పాఠ్యభాగ సారాంశాలు, కథలు, కథానికలను సొంతమాటల్లో చెప్పగలగాలి.
- వక్తృత్వ పోటీల్లో పాల్గొని మాట్లాడగలగాలి, సద్యోభాషణం చేయగలగాలి (ఇచ్చిన అంశం గురించి అప్పటికప్పుడే మాట్లాడడం).
- పాఠం చదివి జాతీయాలు, సామెతలు గుర్తించగలగాలి.
- ఎవరు ఎవరితో అన్నారు? ఏ సందర్భంలో అన్నారు? గుర్తించగలగాలి.
- పాత్రల స్వభావాన్ని పట్టిక రూపంలో తయారుచేయగలగాలి.
- భావాలకు తగిన పద్య పాదాలను, గేయపాదాలను గుర్తించాలి.
- వివరాల కనుగుణంగా పట్టికలు తయారుచేయగలగాలి.
- చదివిన అంశంలోని కీలకాంశాలు, కీలక పదాలు రాయగలగాలి.
- పేరాలకు శీర్షికలు పెట్టడం, శీర్షికలకనుగుణంగా పేరాలను గుర్తించడం చేయగలగాలి.
- అపరిచిత గద్యం లేదా పద్యాలు చదివి ప్రశ్నలకు జవాబులు రాయాలి. ప్రశ్నలు కూడా తయారుచేయగలగాలి.
- పాఠంలో చుక్క గుర్తున్న పద్యాలను చదివి, అర్థం చేసుకొని ప్రతి పదార్థం – రాయగలగాలి.

**ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత**

ఇందులో "స్వీయరచన, సృజనాత్మకత, ప్రశంస" అనే సామర్థ్యాలుంటాయి. వీటిలో పిల్లలు ఈ కిందివి చేయగలగాలి.

- కారణాలు రాయగలగాలి. వివరిస్తూ రాయగలగాలి.
- అభిప్రాయాలు రాయగలగాలి. వివరిస్తూ రాయగలగాలి.
- రచయిత అభిప్రాయాన్ని గ్రహించి వివరించగలగాలి.
- సమర్థిస్తూ లేదా విభేదిస్తూ రాయగలగాలి.

- ప్రకృతి దృశ్యాలను వర్ణించి రాయగలగాలి.
- రచనాశైలిని అభినందిస్తూ రాయటం, అభినందన వ్యాసం, కరపత్రాలు తయారుచేయటం, ఇంటర్వ్యూ కోసం ప్రశ్నావళి తయారుచేయటం, కవితలు రాయగలగటం, సన్మానపత్రం తయారుచేయగలగటం, పత్రికలకు లేఖ లేదా సాహిత్య వ్యాసాలు రాయటం, సంభాషణలు రాయటం వంటివి చేయగలగాలి, సృజనాత్మకత సంభాషణలు, కథనాలు రాయగలగాలి.

**ఇ) భాషాంశాలు**

ఇందులో "పదజాలం, వ్యాకరణాంశాల"కు సంబంధించినది. కింది తరగతుల్లో నేర్చుకున్న వాటితో పాటు పిల్లలు కిందివి చేయగలగాలి.

- పదాలకు అర్థాలు, వ్యుత్పత్తులు, నానార్థాలు, పర్యాయపదాలు రాయగలగాలి.
- ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలు రాయగలగాలి. జాతీయాలను సమర్థవంతంగా వాక్యాల్లో ఉపయోగించగల్గాలి.
- ప్రకృతికి వికృతి, వికృతికి ప్రకృతి పదాలు రాయగలగాలి.
- దైనందిన జీవితంలో సందర్భోచితంగా సరైన పదాలు జాతీయాలు, సామెతలు వినియోగించగలగాలి.
- ఆటవెలది, సీసం, ద్విపద లక్షణాలు అర్థం చేసుకోవాలి. ఆయా ఛందాలను గుర్తించగలగాలి.
- పుంప్వాదేశ సంధి, విసర్గ సంధి, నుగాగమ సంధి, ప్రాతాధిసంధి, శ్చుత్వ సంధులను అర్థం చేసుకొని ఆయా సంధుల గురించి వివరించి రాయగలగాలి.
- అవ్యయీభావ సమాసాన్ని అవగాహన చేసుకొని ఉదాహరణలు ఇవ్వగలగాలి.
- ముక్త పదగ్రస్తం, లాటానుప్రాస, అతిశయోక్తి, అర్థాంతరన్యాసాలంకారాలు అవగాహన చేసుకొని గుర్తించగలగాలి.

**ఈ) ప్రాజెక్టు పనులు**

ఇవి వివిధ సామర్థ్యాల సమాహారం, వివిధ సామర్థ్యాలను సందర్భోచితంగా వినియోగించే శక్తిని పిల్లలకు కలిగిస్తాయి. కథలు, కవితలు, రచయితల వివరాలు, సమాజసేవలో పాల్గొన్న వారి వివరాలు, జీవన విధానాల వివరాలు, సమీక్ష వ్యాసాలు మొదలైనవి సేకరించి నివేదికలు రాసి ప్రదర్శించాలి.

## V. మాసాల వారీగా పాఠాల విభజన - ప్రణాళిక

| నెల | బోధించాల్సిన పాఠం | పీరియడ్ల సంఖ్య | బోధనా వనరులు మరియు సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు, సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| జూన్ | 1. వెన్నెల | 12 | • ఎఱ్ఱన రచించిన నృసింహ పురాణం, ప్రకృతివర్ణన గురించి తెలిపే ఇతర పుస్తకాలు, చిత్రాలు | • ప్రకృతి వర్ణన గురించి వ్యాసరచన పోటీ<br>• నరసింహస్వామి కథ నేపథ్యంలో వచ్చిన గ్రంథాల వివరాల పట్టిక రాయించడం, ప్రదర్శన |
| జూలై | 2. ధన్యుడు | 12 | • పోతన భాగవతం పాఠ్యపుస్తకం, చిన్నయసూరి నీతి చంద్రిక, విలువలను తెలిపే ఇతర కథల పుస్తకాలు | • కథల పోటీ |

| నెల | బోధించాల్సిన పాఠం | పీరియడ్ల సంఖ్య | బోధనా వనరులు మరియు సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు, సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | 3. మాతృభావన<br><br>* బాలకాండం (ఉపవాచకం) | 12<br><br>2 | • 'శివభారతం' పుస్తకం. మాతృసేవకు సంబంధించిన ఇతర పుస్తకాలు | • ఏకాంకిక ప్రదర్శన<br>• నినాదాలు, సూక్తులు రాసి ప్రదర్శించుట<br>• మొదటి నిర్మాణాత్మక మూల్యాంకనం నిర్వహణ, నమోదు |
| ఆగస్టు | 4. జానపదుని జాబు | 12 | • బోయి భీమన్న లేఖా సాహిత్యం, శారదలేఖలు, నెహ్రూగారు రాసిన లేఖలు | • లేఖా రచన<br>• లేఖా సంకలనం |
| | 5. శతక మధురిమ | 12 | • ఆయాకవులు రచించిన శతకాలు | • పద్య పఠనపోటీ<br>• పద్యతోరణం<br>• రెండవ నిర్మాణాత్మక మూల్యాకంనం నిర్వహణ, నమోదు |
| సెప్టెంబరు | 6. నేనెరిగిన బూర్గుల<br><br>* అయోధ్యకాండం (ఉపవాచకం) | 12<br><br>2 | • కొన్ని అభినందన వ్యాసాలు, 1972 డిసెంబరు నాటి 'ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక' | • విద్యార్థుల కవితా సంకలనం<br>• కవితల పోటి<br>• ఉపాధ్యాయుల దినోత్సవం–వ్యాసరచన పోటీ |
| | 7. నగర గీతం | 12 | • సామాజిక సేవకు సంబంధించిన వ్యాసాలు, సిటీలైఫ్ మినీ కవితల పుస్తకం | • వచన కవిత<br>• వ్యాసరచన పోటీ<br>• మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం గురించి తల్లిదండ్రులతో సమావేశం |
| అక్టోబరు | 8. యక్షుడి అప్పు<br><br>* అరణ్యకాండం (ఉపవాచకం) | 12<br><br>2 | • విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన అసంకలిత సాహిత్యం – రూపకాలు – సంపాదకీయాలు అనే గ్రంథం | • నాటకీకరణ<br>• హాస్యనాటక ప్రదర్శన<br>• మొదటి సంగ్రహణాత్మక మూల్యాకనం నిర్వహణ |
| నవంబర్ | 9. బసవేశ్వరపరిణయం | 12 | • 'బసవ పురాణం' గ్రంథం, వివాహ సంస్కృతి గ్రంథాలు | • ద్విపద కావ్యాల సంకలనం<br>• బాలల దినోత్సవం సందర్భంగా సృజనాత్మక పోటీల నిర్వహణ |
| | 10. మా ప్రయత్నం | 12 | • 'మహిళావరణం' అనే పుస్తకం, పేరు గడించినవారు రాసిన ముందు మాటలు | • కరపత్రాల తయారీ ప్రదర్శన<br>• ఉపన్యాస పోటీల నిర్వహణ<br>• 3వ నిర్మాణాత్మక మూల్యాంకనం నిర్వహణ, నమోదు |

| నెల | బోధించాల్సిన పాఠం | పీరియడ్ల సంఖ్య | బోధనా వనరులు మరియు సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు, సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| డిసెంబరు | 11. మాణిక్యవీణ | 12 | • విద్వాన్ విశ్వం గారి వచన రచనా సంపుటి మరికొన్ని వచన కవితలు | • వచన కవితా సంకలనం,<br>• సృజనాత్మక రచనాపోటీలు |
| | 12. గోరంతదీపాలు<br><br>* కిష్కింధాకాండం (ఉపవాచకం) | 12<br><br>2 | • పులికంటి కృష్ణారెడ్డిగారి 'కథావాహిని' పుస్తకం. సామాజిక అంశాలను ప్రతిబింబించే మరికొన్ని కథలు | • చిత్ర ప్రదర్శన<br>• హాస్య సంభాషణ<br>• 2వ సంగ్రహనాత్మక మూల్యాంకనం గురించి తల్లిదండ్రుల సమావేశం |
| జనవరి | 13. భిక్ష<br><br>* సుందరకాండం (ఉపవాచకం) | 12<br><br>2 | • శ్రీనాథుడు రచించిన 'కాశీఖండము' అనే గ్రంథం, భిక్షావ్రతంతో జీవించిన మహాపురుషుల చరిత్ర పుస్తకాలు | • దర్శనీయ స్థలాల బ్రోచర్ల తయారీ ప్రదర్శన<br>• 2వ సంగ్రహణాత్మక మూల్యాంకనం నిర్వహణ, వివరాల నమోదు |
| ఫిబ్రవరి | 14. చిత్రగ్రీవం<br><br>* యుద్ధకాండం (ఉపవాచకం) | 12<br><br>2 | • ధనగోపాల్ ముఖర్జీ రాసిన 'చిత్రగ్రీవం' ఓ పావురం కథ పుస్తకం. మరికొన్ని శాస్త్రీయ విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు | • పోస్టరు తయారీ ప్రదర్శన<br>• పాఠశాల మ్యాగజైన్ తయారీ<br>• 4వ నిర్మాణాత్మక మూల్యాంకనం నమోదు<br>• నిర్మాణాత్మక మూల్యాకనం వివరాలు, నమోదు |
| మార్చి | పునశ్చరణ | | • పరీక్షలకు తయారీ | • నమూనా ప్రశ్నల ద్వారా పిల్లలకు అభ్యాసాలు |
| మొత్తం | | 180 | • నిఘంటువులు, పురాతన నామకోశం, విద్యార్థి కల్పతరువు, కవులు, రచయితలకు సంబంధించిన దృశ్యశ్రవణ సామాగ్రి, అంతర్జాలం | |

# ENGLISH - YEAR PLAN

**Class:** X **Subject:** English

**Total Periods:** 220

**TLP Periods:** 185 - 190

**Expected outcomes at the end of the year including discourses targeted:**

1. Involvement of children during the transaction of all components of all units.
2. Children should be able to listen and express their views and ideas freely during the interaction in different stages of classroom transaction.
3. Children should be able to read and comprehend the reading texts given in the textbook and beyond the textbook individually and collaboratively.
4. Children should able to use appropriate vocabulary and grammar in oral and written discourses.
5. Children should be able to produce oral and written discourses i.e., conversation, description, songs/ poems, narrative/ story, diary, letter, message/ e-mail/ SMS, notice/ poster/ invitation/ ads, slogans/ placards, skit/ play, compeering, choreography, essay, news report/ report, speech, debate/ discussion, bio-sketch/ profile/ autobiography, interview etc.

**Month wise Action Plan**

| Unit No. | Theme of the Unit | No. of Periods Required | Strategy | TLM/ Resources | Month | Programmes/ Activities |
|---|---|---|---|---|---|---|
| 1 | Personality Development | 30 | Interaction, Whole Class Activity, Individual Activity, Group Activity, Feedback. | Textbook Charts Blackboard Newspaper clippings | June, July | Elocution, essay writing on environment |
| 2 | Wit and Humour | 25 | Interaction, Whole Class Activity, Individual Activity, Group Activity, Feedback. | Textbook Charts Blackboard Newspaper clippings | August | Elocution, essay writing and quiz on occasion of Independence Day |
| 3 | Human Relations | 22 | Interaction, Whole Class Activity, Individual Activity, Group Activity, Feedback. | Textbook Charts Blackboard Newspaper clippings | September | Debate and quiz, on occasion of Teachers Day |
| 4 | Films and Theatre | 22 | Interaction, Whole Class Activity, Individual Activity, Group Activity, Feedback. | Textbook Charts Blackboard Newspaper clippings | October | Elocution, essay writing on occasion of Gandhi Jayanthi |

| Unit No. | Theme of the Unit | No. of Periods Required | Strategy | TLM/ Resources | Month | Programmes/ Activities |
|---|---|---|---|---|---|---|
| 5 | Social Issues | 20 | Interaction,<br>Whole Class Activity,<br>Individual Activity,<br>Group Activity,<br>Feedback. | Textbook<br>Charts<br>Blackboard<br>Newspaper clippings | November | Essay writing and quiz on occasion of Children's Day |
| 6 | Bio-diversity | 24 | Interaction,<br>Whole Class Activity,<br>Individual Activity,<br>Group Activity,<br>Feedback. | Textbook<br>Charts<br>Blackboard<br>Newspaper clippings | December | Theatre activities |
| 7 | Nation and Diversity | 20 | Interaction,<br>Whole Class Activity,<br>Individual Activity,<br>Group Activity,<br>Feedback. | Textbook<br>Charts<br>Blackboard<br>Newspaper clippings | January | Essay writing and quiz on occasion of Republic Day |
| 8 | Human Rights | 22 | Interaction,<br>Whole Class Activity,<br>Individual Activity,<br>Group Activity,<br>Feedback. | Textbook<br>Charts<br>Blackboard<br>Newspaper clippings | February | Essay writing and quiz on occasion of National Science Day |

**Teacher Reflections**

**H.M Suggestioins/review**

# గణితము - నమూనా వార్షిక ప్రణాళిక

**I. తరగతి :** 10వ తరగతి

**II. విషయం :** గణితము

**III. అవసరమైన పీరియడ్ల సంఖ్య :** (అ) మొత్తము పీరియడ్లు - 290

(ఆ) బోధనాభ్యసనకు అవసరమైన పీరియడ్లు - 180 + 32

(బోధన + ప్రాజెక్టు)

**IV. సంవత్సరం పూర్తయ్యేసరికి పిల్లలు సాధించవలసిన సామర్థ్యాలు :**

**(1) సమస్యా సాధన :**

- ఇచ్చిన ఆకరణీయ సంఖ్యలను అంతమయ్యే, అంతంకాని దశాంశ భిన్నాలుగా రాయగల్గుతారు.
- సంవర్గమాన న్యాయాల ఆధారముగా సమస్యలను సాధిస్తారు.
- సమీకృత ధర్మాలననుసరించి సమస్యలను సాధిస్తారు.
- వర్గ, ఘన బహుపదిల శూన్యవిలువలకు సంబంధిత సమస్యలను, రెండు చరరాశులలో రేఖీయ సమీకరణముల జతకు సంబంధించిన పదసమస్యలను సాధిస్తారు.
- కారణాంక పద్ధతి/వర్గమును పూర్తిచేయుట వర్గసమీకరణ సమస్యలను సాధిస్తారు.
- అంకశ్రేణిలో nవ పదము, n పదాల మొత్తమునకు సంబంధించి సమస్యలను గుణశ్రేణిలో nవ పదము కనుగొను సమస్యలను సాధిస్తారు.
- నిరూపక వ్యవస్థలో రెండు బిందువుల మధ్య దూరము, త్రిభుజ, చతుర్భుజ వైశాల్యములు, సరళరేఖ వాలునకు సంబంధించి సమస్యలను సాధిస్తారు.
- సరూప త్రిభుజములకు సంబంధించిన సమస్యలను సాధిస్తారు.
- వృత్తముల స్పర్శరేఖ, ఛేదనరేఖ, వృత్తఖండమునకు సంబంధించి సమస్యలను సాధిస్తారు.
- ఘనాకార వస్తువుల సంయోగము వల్ల ఏర్పడిన త్రిమితీయ ఆకృతులు ఉపరితల వైశాల్యం, ఘనపరిమాణమునకు సంబంధించిన సమస్యలను సాధిస్తారు.
- త్రికోణమితి నిష్పత్తులకు సంబంధించిన సమస్యలను సాధిస్తారు.
- త్రికోణమితి అనువర్తనాలకు సంబంధించి పద సమస్యలను సాధిస్తారు.
- సంభావ్యతలోని యాదృచ్ఛిక, పూరక, నిశ్చిత, అనిశ్చిత, సంపూర్ణ ఘటనకు చెందిన సమస్యలను సాధిస్తారు.
- సాంఖ్యక శాస్త్రములో వర్గీకృత/అవర్గీకృత, సగటు, మధ్యగతం, బహుళకములను దత్తాంశములకు సంబంధించిన సమస్యలను సాధిస్తాడు.

**(2) కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం :**

- ఇచ్చిన సంఖ్యలను కరణీయసంఖ్యలని నిరూపిస్తాడు.
- ఇచ్చిన మూలకాలు సమితికి చెందుతాయో లేదో సకారణంగా వివరిస్తాడు.
- ఇచ్చిన విలువలను బహుపదిశూన్యవిలువలు అవుతాయో, లేదో సకారణంగా వివరిస్తాడు.
- ఇచ్చిన సమీకరణాలకు ఏకైక సాధన, అనంత సాధనలా లేక సాధనలు లేవా అనే విషయాన్ని సకారణంగా వివరిస్తాడు.
- ఇచ్చిన బిందువులు సరేఖీయాలు, అవుతాయో, కాదో సకారణముగా వివరిస్తాడు.
- ఇచ్చిన త్రిభుజాల సరూపకతను తెలియజేసి కారణాలు వివరిస్తాడు.
- స్పర్శరేఖ, ఛేదనరేఖలకు సంబంధించిన సిద్ధాంతాలను నిరూపిస్తాడు.
- ఒక ఆకృతిలోని వస్తువును వేరొక ఆకృతిలోనికి రూపాంతరం చేసేటపుడు వాటి ధర్మాలు (ఉపరితల వైశాల్యం, ఘనపరిమాణం) ఏవిధంగా మారుతాయో సకారణంగా వివరిస్తాడు.

**(3) వ్యక్తపరచడం :**

- వాస్తవ సంఖ్యలను ఆవర్తిత, అనావర్తిత దశాంశభిన్నాలుగా వ్యక్తపరుస్తాడు.
- ఘాత రూపంలోని సంఖ్యలను సంవతర్మఆనాలుగానూ మరియు సంవర్గమానాలను ఘాతరూపంలోను వ్యక్తపరుస్తాడు.
- సమితి పరిక్రియలను వెన్ చిత్రాల రూపంలో వ్యక్తపరుస్తాడు.
- పదసమస్యలలోని భావనలను సమీకరణరూపంలో వ్యక్తపరుస్తాడు.
- రేఖాగణిత సమస్యల సాధనా సోపానాలను అవసరమైన గణిత చిహ్నాలనుపయోగించి వ్యక్తపరుస్తాడు.

**(4) అనుసంధానం :**

- రేఖీయ సమీకరణాల జత భావనను నిత్యఈజవిత సంఘటనలకు అనుసంధానం చేస్తాడు.
- అంకశ్రేఢి, గుణశ్రేఢి భావనలను రేఖాగణిత, బీజగణిత భావనలతో అనుసంధానం చేస్తాడు.
- సరూపత్రిభుజాల భావనను దైనందిన జీవిత సంఘటనలతో అనుసంధానం చేస్తాడు.
- క్షేత్రగణిత భావనలను, రేఖాగణిత భావనలతో అనుసంధానం చేస్తాడు.
- త్రికోణమితీయ భావనలను నిత్యజీవిత సమస్యలతో అనుసంధానం చేస్తాడు.

**(5) దృశీకరణ – ప్రాతినిధ్యపరచడం :**

- ఇచ్చన సంఖ్యను కారణాంకాలుగా విభజించి కారణాంక చెట్టుగా దృశ్యీకరిస్తాడు.
- సమితుల సమస్యలను లెన్ చిత్రాలరూపంలో ప్రాతినిధ్యపరుస్తాడు.
- రేఖీయ సమీకరణాలను, వర్గబహుపదులను గ్రాఫ్ కాగితంపై ప్రాతినిధ్యపరుస్తాడు.

- ఇచ్చిన కొలతల ఆధారంగా రేఖాఖండవిభజనను గీసి చూపగలుగుతారు.
- ఇచ్చిన కొలతలతో త్రిభుజాన్ని గీసి చూపగలుగుతారు.
- నిరూపక తలంలో యిచ్చిన బిందువులను గుర్తించి వాటిని కలపడం ద్వారా జ్యామితీయ పటాలను గీసి చూపగలుగుతారు.
- వృత్త స్పర్శరేఖ, ఛేదనరేఖలను నిర్మించగలుగుతారు.
- త్రికోణమితీయ నిష్పత్తుల విలువలను పట్టికద్వారా చూపగలుగుతారు.
- యాదృచ్ఛిక ప్రయోగం ద్వారా వచ్చు ఫలితాలను పట్టికరూపంలో రాసి చూపగలుగుతారు.
- ఇచ్చిన దత్తాంశాన్ని రేఖాచిత్రాల ద్వారా ప్రాతినిధ్యపరచగలుగుతారు.

**V. మాసవారీగా విభజన**

| మాసం | యూనిట్ పేరు | అవసరమైన పీరియడ్ల సంఖ్య | | బోధనా వనరులు కార్యక్రమాలు | నిర్వహించవలసిన కార్యక్రమాలు |
|---|---|---|---|---|---|
| | | బోధనకు | అభ్యాసానికి | | |
| జూన్ | వాస్తవ సంఖ్యలు | 08 | 7 | ● ప్రత్యేక లక్షణాలు గల సంఖ్యలచార్టు/ వర్క్‌షీటు<br>● సంవర్గమాన నియమాల ఛార్టు | 9వ తరగతిలో నేర్చుకున్న భావనలకు సంబంధించి వేసవిలో పిల్లలకు ఎదురయ్యే సందర్భాలు/అనుభవాలను చెప్పించడం |
| జులై | సమితులు | 06 | 7 | ● సమితులకు సంబంధించిన గుర్తులు, వెన్ చిత్రముల చార్టులు | గణిత క్లబ్‌ను ఏర్పాటు చేయడం |
| జూలై | బహుపదులు | 08 | 5 | ● గ్రాఫు బోర్డు, గ్రాఫు చార్టులు | గణిత క్లబ్‌కు కావలసిన వనరులను సేకరించుట, ప్రణాళికను చేయడం |
| ఆగష్టు | రెండు చరరాశులలో రేఖీయ సమీకరణాల జత | 08 | 9 | ● రేఖీయ సమీకరణాల తయారీకి పుస్తకములు పెన్నులు మొ॥న ఉపకరణములు<br>● గ్రాఫులు | క్విజ్ |

| మాసం | యూనిట్ పేరు | అవసరమైన పీరియడ్ల సంఖ్య | | బోధనా వనరులు కార్యక్రమాలు | నిర్వహించవలసిన కార్యక్రమాలు |
|---|---|---|---|---|---|
| | | బోధనకు | అభ్యాసానికి | | |
| ఆగష్టు | సరూప త్రిభుజాలు | 13 | 9 | ● గ్రిడ్ పేపరు,<br>● జ్యామితీయ పరికరాల పెట్టె | గణిత ఫజిళ్ళ ప్రదర్శన |
| సెప్టెంబర్ | త్రికోణమితి | 8 | 8 | ● జ్యామితీయ పరికరాల పెట్టె<br>● త్రికోణమితీయ నిష్పత్తుల చార్టు | గణితంలో సెమినార్ నిర్వహణ |
| సెప్టెంబర్ | సాంఖ్యాకశాస్త్రం | 7 | 8 | ● వివిధ సందర్భాలలో సేకరించిన సమాచారము/చార్టు | |
| అక్టోబర్ | వర్గ సమీకరణాలు | 07 | 10 | – | పాఠశాలలో వివిధ రూపాలలో లభించే సమాచారాన్ని సేకరించి, విశ్లేషించడం, గ్రాఫులలో చూపడం |
| నవంబర్ | శ్రేఢులు | 06 | 11 | ● నిత్యజీవితంలో శ్రేఢులను తెలిపే వివిధ సందర్భాలకు చెందిన చిత్రాల చార్టులు | ప్రాజెక్టుల నిర్వహణ – సమీక్ష |
| నవంబర్ | వృత్తమునకు స్పర్శరేఖలు, ఛేదనరేఖలు | 09 | 6 | ● జ్యామితీయ పరికరాల పెట్టె<br>● వైశాల్యాలు కనుగొన వలసిన డిజైన్ కాగితాలు | క్షేత్రపర్యటనలు |
| డిశంబర్ | నిరూపక జ్యామితి | 08 | 6 | ● గ్రాపు కాగితాలు<br>● జ్యామితీయ పరికరాల పెట్టె, డ్రాయింగ్‌షీట్స్ | పాఠశాలస్థాయి గణిత ఒలింపియాడ్ |

| మాసం | యూనిట్ పేరు | అవసరమైన పీరియడ్ల సంఖ్య | | బోధనా వనరులు కార్యక్రమాలు | నిర్వహించవలసిన కార్యక్రమాలు |
|---|---|---|---|---|---|
| | | బోధనకు | అభ్యాసానికి | | |
| డిశంబర్ | క్షేత్రమితి | 06 | 9 | • అర్ధగోళం, శంఖువు గోళం, ఘనం, దీర్ఘఘనం మ॥ ఆకారాలు | జాతీయ గణిత దినోత్సవం |
| జనవరి | త్రికోణమితి అనువర్తనాలు | 03 | 5 | • ఊర్ధ్వకోణం, నిమ్నకోణం కనుగొనడానికి పరికరాలు | గణిత మేళా |
| ఫిబ్రవరి | సంభావ్యత | 05 | 6 | • నాణాలు, పాచికలు, పేకముక్కలు | గణిత ప్రాజెక్టుల ప్రదర్శన |
| ఫిబ్రవరి | గణితనమూనా విధానాలు | 08 | - | - | - |
| | మొత్తం పీరియడ్లు | 110 | 106 | | |

**VI. వార్షిక ప్రణాళిక అమలుపై ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:**

**VII. వార్షిక ప్రణాళిక అమలుపై ప్రధానోపాధ్యాయుని సలహాలు, ప్రతిస్పందనలు:**

**గమనిక:**

పై ప్రణాళిక నమూనా మాత్రమే. ఉపాధ్యాయుడు తన బోధనావసరములకు అనుగుణముగా పీరియడ్ల సంఖ్యను, బోధనావనరులను, నిర్వహించవలసిన కార్యక్రమాలను మార్పులు చేసుకొనవచ్చు.

**నోట్:** ఈ వార్షిక ప్రణాళికలను ప్రతి ఉపాధ్యాయుడు వేసవి సెలవులలో తయారుచేసుకొని పాఠశాల ప్రారంభించిన రోజు HM కు సమర్పించాలి. HM ఆ ప్రణాళికలను చూసి, తగు సూచనలు ఇవ్వాలి. ప్రతి సబ్జక్టుకు ఒక 200 పేజీల నోట్‌బుక్ పెట్టి దానిలో మొదట వార్షిక ప్రణాళిక (Annual Plan) రాసి, తరువాత పాఠ్యప్రణాళిక (Unit/ Lesson) రాయాలి. ఒక ఉపాధ్యాయుడు 4 తరగతులకు, నాలుగు సబ్జక్టులు బోధిస్తే 4 నోట్‌బుక్‌లు పెట్టుకోవాలి.

# భౌతిక రసాయన శాస్త్రం - నమూనా వార్షిక ప్రణాళిక

**I.** **తరగతి :** 10వ తరగతి

**II.** **సబ్జెక్టు :** భౌతిక రసాయన శాస్త్రము

**III.** **మొత్తం పీరియడ్ల సంఖ్య :** 130

- i) **బోధన కొరకు :** 110
- ii) **ప్రయోగశాల కొరకు :** 20

**IV.** **సాధించాల్సిన విద్యా ప్రమాణాలు :**

1. విద్యార్థులు వివిధరకాల రసాయనచర్యలు, ఆమ్లాలు, క్షారాలు, లవణాలు, వివిధ తలాల వద్ద కాంతి పరావర్తనం, వక్రీభవనం, అణువులలో పరమాణువుల మధ్య బంధము, లోహాల సంగ్రహణలోని ప్రక్రియలు, కార్బన్ యొక్క ప్రత్యేకత మొదలైన భావాలను వివరిస్తారు. ఉదాహరణలను, కారణాలను చెప్పగలుగుతారు.
2. పై భావనలను అర్థంచేసుకోవడానికి ప్రశ్నలు వేస్తారు. నిర్వహించే ప్రయోగాల ఫలితాలను పరికల్పన చేస్తారు.
3. విశిష్టోష్ణం, భాష్పీభవనం, వివిధ రసాయనచర్యల రకాలు, వివిధ తలాల వద్ద కాంతిపరావర్తనం, వక్రీభవనం చెందడం; నిరోధాల శ్రేణి, సమాంతర సంధానం వంటి అంశాలపై ప్రయోగాలు నిర్వహిస్తారు. మట్టినమూనా సేకరణ వంటి pH లను కనుగొనడం వంటి క్షేత్రపర్యటనలలో పాల్గొంటారు.
4. ఓమ్ నియమం, మూలకాల ఆవర్తనపట్టికకు సంబంధించి వివిధ సమాచారాన్ని పట్టిక రూపంలో చూపడం, ఆమ్లాలు, క్షారాల బలాలను విశ్లేషిస్తూ పట్టికరూపంలో ప్రదర్శిస్తారు మరియు విశ్లేషిస్తారు.
5. తాము చేసిన ప్రయోగాలు, పరిశీలనలు, పరికరాల అమరికలను తెలిపే పటాలను గీయగలుగుతారు. విద్యుత్ మోటారు, వివిధ అణువుల ఆకృతుల నమూనాలను తయారుచేసి వివరించగలుగుతారు.
6. కాంతి పరావర్తనం, వక్రీభవనం అనువర్తనాలు, మానవ కన్ను నిర్మాణంలో ఉన్న భౌతికశాస్త్ర విషయాలను, pH వంటి అంశాలు నిజజీవితంలో వినియోగించడంద్వారా శాస్త్రవిషయాలను అభినందిస్తాడు. మూలకాలను సరైన క్రమంలో అమర్చిన తీరు, దీనిద్వారా వాటి అధ్యయనం సులభతరం చేయడంలో శాస్త్రవేత్తల కృషిని అభినందించగలుగుతారు.
7. కటకాలు, ఆమ్లాలు, క్షారాలు, లవణాలు, కర్బన సమ్మేళనాలు, వివిధ రసాయన పదార్థాలను దైనందిన జీవితంలో సమర్థవంతంగా వినియోగిస్తారు. ప్రకృతిలో వైవిధ్యాన్ని గుర్తిస్తాడు.

V. మాసవారీ యూనిట్ల విభజన ప్రణాళిక

| మాసం | యూనిట్ పేరు | పీరియడ్ల సంఖ్య | నిర్వహించాల్సిన కార్యక్రమాలు సి.సి.ఇ. |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| జూన్ | ఉష్ణము | 08 | ప్రయోగశాల కృత్యం |
| జూలై | రసాయనచర్యలు-సమీకరణాలు<br>కాంతి పరావర్తనం | 08<br>08 | కృత్యాల నిర్వహణ, సమాచార సేకరణ చర్చ, వివిధ దర్పణాలతో ప్రయోగాలు నిర్వహణ |
| ఆగష్ట్ | ఆమ్లాలు-క్షారాలు-లవణాలు<br>సమతల ఉపరితలాల వద్ద కాంతి వక్రీభవనం | 08 | సమాచార సేకరణ, చర్చ, క్షేత్రపర్యటన |
| సెప్టెంబర్ | వక్రతలాలవద్ద కాంతి వక్రీభవనం | 10 | |
| సెప్టెంబర్-అక్టోబర్ | మానవుని కన్ను - రంగుల ప్రపంచం | 08 | ఇంటర్వ్యూ, వైద్యునిచే గెస్ట్‌లెక్చర్ |
| అక్టోబర్ | పరమాణు నిర్మాణం | 05 | Model making |
| నవంబర్ | మూలకాల వర్గీకరణ-ఆవర్తనపట్టిక | 10 | ఆవర్తనపట్టిక Shape practicing |
| నవంబర్-డిసెంబర్ | రసాయన బంధం | 10 | నమూనాలు తయారుచేయించడం. |
| డిసెంబర్ | విద్యుత్ ప్రవాహం | 09 | electrician తో గెస్ట్‌లెక్చర్ ఇంటర్వ్యూ |
| డిసెంబర్-జనవరి | విద్యుదయస్కాంతత్వం | 10 | కృత్యాల నిర్వహణ, విద్యుత్‌మోటార్, సోలినాయిడ్ నమూనాల తయారీ |
| జనవరి | లోహసంగ్రహణశాస్త్రం | 05 | ఫ్లోఛార్ట్ తయారుచేయడం, బొమ్మలు గీయించడం, లోహకారునితో ముఖాముఖి |
| ఫిబ్రవరి | కార్బన్ - దాని సమ్మేళనాలు | 12 | కృత్యాల నిర్వహణ, చర్చ, సెమినార్, FA-4 |
| మార్చి | పునఃశ్చరణ తరగతులు | | SA-3 |

**VI. వార్షిక ప్రణాళిక అమలుపై ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:**

**VII. వార్షిక ప్రణాళిక అమలుపై ప్రధానోపాధ్యాయుని సలహాలు, ప్రతిస్పందనలు:**

# జీవ శాస్త్రం - నమూనా వార్షిక ప్రణాళిక

**I. తరగతి :** 10

**II. విషయం :** జీవశాస్త్రం

**III. అవసరమైన పీరియడ్లు :** 90

**IV. విద్యా ప్రమాణాలు**

**1. విషయావగాహన**

వివరించడం, వర్గీకరించడం, విశ్లేషించడం, ఉదాహరణ లివ్వడం, కారణాలు చెప్పడం, మానసిక చిత్రాలు ఏర్పరుచు కోవడం ద్వారా వివిధ జీవశాస్త్ర భావనలను అర్థంచేసుకుంటాడు.

- **వివరించడం :** విద్యార్థి, కిరణజన్య సంయోగ క్రియ జరిగే విధానాన్ని, ఊపిరితిత్తులు మరియు రక్త కేశనాళికలు మధ్య జరిగే వాయువుల వినిమయాన్ని, పరిధీయ నాడీ వ్యవస్థను, రక్త స్కందమును, మూత్రపిండము నిర్మాణాన్ని, మొక్కలలో ఆల్కలాయిడ్లను, కోరకీభవనాన్ని, కణచక్రాన్ని, ఆహార వాహికలో పెరిస్టాలిటిక్ చలనాన్ని, దృశ్యజన్యు రూపాలను, సంఖ్యాపిరమిడ్‌ను, సుస్థిరాభివృద్ధిని వివరించగలడు.
- **వర్గీకరించడం :** పోషణ ఆధారంగా జీవులను, శ్వాసక్రియలో పాల్గొనే కారకాలను బట్టి శ్వాసక్రియా విధానాలను, నిర్మాణము మరియు విధిని బట్టి రక్తనాళాలను, పనిచేసే విధానం ప్రకారం నాడులను, ఉపయోగాన్ని బట్టి మొక్కలలో జీవరసాయన పదార్థాలను, మానవ ప్రమేయం ఆధారంగా శాఖీయ ప్రత్యుత్పత్తిని, క్రోమోసోమును బట్టి లింగ నిర్ధారణను, ఆవరణ వ్యవస్థలో పిరమిడ్లను వర్గీకరిస్తారు.
- **విశ్లేశించడం :** విద్యార్థి, ప్రయోగ ఫలితాలు గ్రాఫులు, పటాలు, చిత్రాలు, పట్టికలు, సమాచార రేఖాచిత్రాలు, ఫ్లోచార్టులు, సంఘటనలు, అధ్యయన పోర్టులు, సమాచార వాక్యాలు, పరికరాల అమరికలను విశ్లేషిస్తాడు.
- కిరణజన్య సంయోగక్రియకు సంబంధించిన ప్రయోగాల ఫలితాలను
- రక్తంలో లాక్టిక్ ఆమ్లము గాఢతను, గ్రాఫును
- హృదయం అంతనిర్మాణాన్ని చూపే పటాన్ని
- ప్లాస్మా మరియు మూత్రం యొక్క సంఘటనలను చూపు పట్టికలను
- ఆహారవాహికలో ఆహారవాహిక – సమాచార రేఖాచిత్రాన్ని
- మానవునిలో జీర్ణవ్యవస్థ ఫ్లోచార్టును
- పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం అనే సంఘటనను
- కొతపల్లి గ్రామంలో నీటి యాజమాన్యం దిశగా ఒక ప్రయత్నం అనే సమాచారాన్ని
- అవాయు శ్వాస క్రియ ప్రయోగంలోని పరికరాల అమరికను విశ్లేషిస్తాడు.

**ఉదాహరణలివ్వడం :**

- విద్యార్థి, సొంతంగా తన జ్ఞానాన్ని వినియోగించి మరియు వివిధ ఆధారాలను బట్టి ఉదాహరణలివ్వగలడు. పోషకాహారలోపం వలన వచ్చే వ్యాధుల కిణ్వాణానికి, ప్రీతీకారచర్యలకు, వాయునాళవ్యవస్థ ద్వార శ్వాస

క్రియజరిపే జీవులకు, వివిధ అనువర్తనాలను చూపించే మొక్కలను, విత్తనరహిత ఫలాలకు, కుటుంబంలోని వ్యక్తులలో లక్షణాల వైవిధ్యతకు, ఆహారపు గొలుసులకు, సహజ వనరులకు సొంతంగా ఉదాహరణ లివ్వగలడు.

- విద్యార్థి, పరపోషకాలకు, శరీరకుడ్యం ద్వారా శ్వాసక్రియ జరిపే జీవులకు, ఏక వలయ రక్త ప్రసరణ జరుపు జీవులకు, మూత్రపిండ వ్యవస్థగల జీవులకు, వినాళ గ్రంథులకు, సిద్ధబీజాలను ఏర్పరచే మొక్కలకు, హార్మోనులకు, నిర్మాణసామ్య, క్రియాసామ్య అవయవాలకు, జీవులలో శక్తిని కోల్పోయే పరిస్థితులకు, పునరుద్ధరింపలేని వనరులకు ఉదాహరణలిస్తాడు.

**కారణాలు చెప్పడం :**

ప్రయోగ ఫలితాలు, వివిధ భావనలు, దృగ్విషయాలు, చర్య – ప్రతిచర్యలకు, కారణాలను తెలుపుతాడు.

- విద్యార్థి, మోల్స్ అర్ధపత్ర ప్రయోగంలో అయోడీన్ పరీక్ష ఫలితానికి, మెరాస్మస్ వ్యాధికి, ధమనుల ధృఢత్వానికి, ఊపిరితిత్తుల సంకోచ, సడలికలకు, డయాలిస్‌కు, కంటిపాప పరిమాణంలో వచ్చే మార్పులకు, క్షయకరణ విభజన జరుగుటకు, చిన్న ప్రేవు నిర్మాణానికి, జనకతరంలోని లక్షణాలు పిల్లతరంలో కనిపించక పోవడానికి, ఏదులాబాదు రిజర్వాయర్ చేపల్లో భారీ మూలకాలకాల చేరికకు, సహజవనరులు తరిగిపోవుటకు కారణాలు వివరిస్తాడు.

**మానసిక చిత్రాలు ఏర్పరచుకోవడం :**

ప్రత్యక్షానుభవాల ద్వారా అర్థంచేసుకోవడానికి వీలులేని అమూర్తభావనలను తార్కిక ఆలోచనలతో అర్థంచేసుకోవడం, వాటి గురించి మానసికంగా భావనలను ఏర్పరచుకోవడం. ఏర్పరుచుకున్న మానసిక చిత్రాలను అవసరమైన సంధర్భాలలో తిరిగి ఉపయోగించడం.

## 2. ప్రశ్నలు అడగడం, పరికల్పనలు చేయడం

వివిధ భావనలపై ఆలోచనాత్మక ప్రశ్నలు వేయడం / అడగడం సమాచార సేకరణ, పరిశీలన, ఇంటర్వ్యూ చేసే సంధర్భంలో అవసరమైన ప్రశ్నలు రూపొందించడం. ప్రయోగాలు, పరిశీలనలు చేసేటపుడు ఫలితాలను ఊహించి, పరికల్పనలు చేస్తాడు.

విద్యార్థి
- కాంతి – కిరణజన్య సంయోగ క్రియ మధ్య గల సంబంధంపై, ఉపజిహ్వక పాత్రపై / విధులపై, హృదయ స్పందనపై, రక్తపీడనముపై, మూత్రము యొక్క రంగు మరియు ఘనపరిమాణంపై, మొక్కలలో ఉద్దీపనలకు ప్రతిస్పందనలపై, రక్తంలో ఇన్సులిన్ స్థాయిలపై, పునరుత్పత్తి, AIDS, త్రేన్పులు, పరిణామము, లింగనిర్ధారణ, ఆహారపు జాలకం ఆహారపు పిరమిడ్లకు సంబంధించిన అంశాలపై ఆలోచనాత్మక ప్రశ్నలు అడుగగలడు.

విద్యార్థి
- లాలజలస్రావం తగ్గితే సంభవించే మార్పులు, ఇడ్లీ, దోస, బ్రెడ్‌ల తయారీలో కిణ్వనము జరుగకపోతే వచ్చే పర్యవసనాలు, ఆకులోని పత్రరంధ్రాలు మూసుకునిపోయే పరిస్థితులు, మొక్కలలో వలె, విసర్జక పదార్థాలు మనలో నిలువ వుంటే వచ్చే పరిణామాలు, నాడీకణాల మధ్య సంబంధం లేకపోతే కలిగే

మార్పులు, మానవ స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో ఎక్కువ అండాలు ఫలదీకరణ చెందడం, పిండము రెండుగా విడిపోవడం. వలన కలిగే పరిణామాలు, జీవక్రియలకు మధ్య సమన్వయలోపంతో వచ్చే మార్పులు, జీవుల లక్షణాలలో వైవిధ్యం లేకపోతే మరియు ఆర్జిత లక్షణాలు అనువంశికంగా సంక్రమిస్తే వచ్చే పర్యవసనాలను ఊహించే పరికల్పనలు చేయగలడు.

**3. ప్రయోగాలు మరియు క్షేత్రపరిశోధనలు**

విద్యార్థి, కిరణజన్య సంయోగక్రియలో $CO_2$ మరియు కాంతి ఆవశ్యకత, ఆక్సిజన్ విడుదలను నిరూపించే ప్రయోగాలు అవాయుశ్వాస క్రియలో ఉష్ణము మరియు $CO_2$ విడుదల, వాయుసహిత శ్వాసక్రియలో ఉష్ణము, $CO_2$ విడుదల, దహన ప్రక్రియలో ఉష్ణము విడుదల. వేరు పీడనము, మొక్కకాంతి వైపు పెరుగుల, బ్రెడ్‌పై పెంచిన రైజోపస్‌ను సూక్ష్మదర్శినిలో పరిశీలించుట, ఆమ్లం మరియు పత్ర ప్రయోగములు చేయగలడు. అంతేకాకుండ గొఱ్ఱె లేక మేక తాజా గుండెను పరిశీలించుట, మేక, లేక గొఱ్ఱె మూత్ర పిండాన్ని పరిశీలించడం, పరిసరాలలో గల ఏదైనా ఆవరణ వ్యవస్థను సందర్శించడం చేస్తాడు.

పై ప్రయోగాలు మరియు క్షేత్ర పరిశోధనల వలన విద్యార్థి సరియైన పరికరాలను ఎంపికచేసి అమర్చగలడు ప్రయోగాలను, క్షేత్రాన్ని పరిశీలించి అంశాలను నమోదు చేయగలడు మరియు విశ్లేషించగలడు. ఫలితాలను నిర్ధారించి, సాధారణీకరణాలను రాబట్టగలడు.

**4. సమాచార నైపుణ్యాలు**

- సమాచారాన్ని సేకరించడం, వర్గీకరించడం, పట్టికలు రూపొందించడం, విశ్లేషించడం, నివేదించడం
- పట్టికలు, చిత్రాలు, ఫ్లోచార్టులు, గ్రాఫులు మొదలైన అంశాల ద్వారా ఇవ్వబడిన సమాచారాన్ని విశ్లేషించడం మరియు నివేదించడం.
- అనారోగ్యకరమైన ఆహార అలవాట్లు, స్థూలకాయత్వం, రక్తదానం అవగాహన, లింగనిర్ధారణ, డయబెటిస్ జాగ్రత్తలు వంటి అంశాలపై సమాచారాన్ని సేకరించగలడు. సేకరించిన సమాచారాన్ని వర్గీకరించి, అవసరమైన పట్టికలు రూపొందించగలడు. సమాచారాన్ని విశ్లేషించి, నివేదికలను తయారుచేయగలడు.
- జీర్ణక్రియా ఎంజైములు, విటమిన్లు, వ్యాధులు–లక్షణాలు, రక్తనాళాలు – నిర్మాణం – విధులు, ప్లాస్మా – సంఘటనము, మూత్రము – సంఘటనము, ఆల్కాలాయిడ్లు – ఉపయోగాలు, మెదడు – విభాగాలు – విధులు, అంతస్రావ గ్రంథులు, మొక్కలలో హార్మోనులు – ఉపయోగాలు, కొల్లేరు సరస్సు – అధ్యయనాల ఫలితాలు, వనపర్తి – వడ్డిచెర్ల గ్రామాల సర్వే ఫలితాలు మొదలైన పట్టికలలో ఇవ్వబడిన సమాచారాన్ని విశ్లేషించగలడు. నివేదించగలడు.
- ఊపిరితిత్తులు – రక్తకేశనాళికల మధ్య వాయువుల వినిమయం చూపు చిత్రం, మానవ హృదయం – అంతర్నిర్మాణం, పరధీయ నాడీ వ్యవస్థ, స్వయంచోదిత నాడీ వ్యవస్థ, పుష్పించే మొక్క జీవిత చరిత్ర, మానవ పిండాభివృద్ధి దశలు, మానవులలో లింగ నిర్ధారణ, సంఖ్యాపిరమిడ్ మొదలైన పటములను విశ్లేషించి, వ్రాయగలడు.

## 5. చిత్రాలు, గ్రాఫ్‌లు గీయడం - నమూనాలు చేయడం ద్వారా భావ ప్రసారం

విద్యార్థి కిరణజన్య సంయోగక్రియలో $CO_2$ మరియు కాంతి ఆవశ్యకత, ఆక్సిజన్ విడుదలను నిరూపించే ప్రయోగాల పటములు, ఆకు మరియు హరితరేణువు అడ్డుకోత పటము మానవునిలో శ్వాస వ్యవస్థ. మైటోఖాండ్రియా అంతర్నిర్మాణము అవాయుశ్వాసక్రియలో ఉష్ణము మరియు $CO_2$ విడుదల, వాయు సహిత శ్వాసక్రియలో ఉష్ణము, $CO_2$ విడుదల, దహన ప్రక్రియలో $CO_2$, ఉష్ణము విడుదల, మానవునిలో గుండె అంతర్నిర్మాణము, మూత్రపిండ అంతర్నిర్మాణము, విసర్జక వ్యవస్థ, మూత్రనాళిక నిర్మాణము పటములను, నాడీకణము, మెదడు, మానవ స్త్రీ, పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థల పటములు, పుష్పము అంతర్నిర్మాణము, మొక్కలలో అండం నిర్మాణము, మొక్కలలో ఫలదీకరణము పటములను గీచి, భాగాలను గుర్తించగలడు. వీటి ద్వారా భావనలను వివరిస్తాడు.

- రొట్టెపై పెరుగుతున్న రైజోపస్‌ను, సమవిభజన, క్షయకరణ విభజనను చూపించే శాశ్వత స్లైడ్‌లను సూక్ష్మ దర్శినిలో పరిశీలించి బొమ్మలను గీయగలడు.
- కాంతి, నిష్కాంతి చర్యలు, మానవుని జీర్ణవ్యవస్థ, శ్వాసక్రియలో వివిధ దశలు, మానవునిలో వాయు ప్రసారమార్గం, మానవునిలో రక్తప్రసరణ మార్గము, నెఫ్రానులో మూత్రము వడపోత, ఆహారపు గొలుసులు, ఆహారపు జాలకమునకు సంబంధించిన ఫ్లోచార్టులు, అలైంగిక ప్రత్యుత్పత్తి రకాలు, 3Rలు, విటమిన్‌లు - వ్యాధులకు సంబంధించిన సమాచార రేఖాచిత్రాలను గీయగలడు.
- వయస్సు - నాడీ స్పందన, కణచక్రం - పట్టేకాలం, జీవులు - జీవద్రవ్యరాశి (శక్తి) కి సంబంధించిన గ్రాఫులు, క్వాషియార్కర్ - మారాస్‌మస్, వ్యాధుల లక్షణాలు, లైంగిక అలైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య పోలికలకు సంబంధించిన పట్టికలు, హరితరేణువు, మైటోకాండ్రియా, మానవునిలో మూత్రవిసర్జన వ్యవస్థ, మూత్రపిండము, శ్వాస వ్యవస్థ, మానవుని జీర్ణవ్యవస్థ, కణవిభజన దశలు, మానవుని - గుండె నిర్మాణము, మెదడు, మొక్కలలో ఫలదీకరణము, ఆహారపు పిరమిడ్లు మొదలైన నమూనాలు తయారుచేయగలడు.

## 6. సౌందర్యాత్మక స్పృహ మరియు ప్రశంస, విలువలు

- సైన్స్ క్లబ్బులు నిర్వహించే కార్యక్రమాలు - జీవశాస్త్రంలో - గోడపత్రిక నిర్వహణ, జంతువులలో - మొక్కలలో వింతలు - విశేషాలు, ప్రదర్శించడం, ప్రత్యేక దినాలు - ఎర్త్‌డే, సైన్స్‌డే, AIDS డే వంటి రోజులను పాటించడం / జరుపుకోవడం, క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహించగలడు, వాటిలో పాల్గొనగలడు.
- విటమిన్‌లు - ఆహారపు వనరులు, అధిక రక్తపీడనం - కారణాలు - జాగ్రత్తలు, భావావేశాలు - నియంత్రణ, ప్రత్యుత్పత్తి ఆరోగ్యము, HIV...AIDS మేనరికం - వివాహాలు - పర్యవసానాలు, పర్యావరణం పరిరక్షణ, సహజవనరుల సంరక్షణ మొదలగు అంశాలపై సెమినార్లలో పాల్గొనగలడు.

ఆహారవాహిక - ఆరోగ్య సూత్రాలు, వనరులు - విచక్షణ, జీవకారుణ్యం (జంతు సంరక్షణ), అవయవ దానం - ఆవశ్యకత మొదలైన అంశాలపై కరపత్రాలు, నినాదాలు, తయారుచేయగలడు. వివిధ జీవక్రియలు, అనువంశికత మొదలైన అంశాలపై కవితలు, కార్టూనులు, అవయవ వ్యవస్థ - వివిధ భాగాల మధ్య సంభాషణ / డైలాగ్స్ వ్రాయగలడు.

**జీవక్రియలు – అద్భుతాలు :**

- కిరణజన్య సంయోగ క్రియలో ఆకులు, ఆహారాన్ని తయారుచేయడం, ప్రత్యక్షం, పరోక్షంగా జీవరాసులన్నింటికి ఆహారాన్ని అందించడం.
- మింగిన ఆహారం, సన్నని ఆహారవాహిక గుండా, పెరిస్టాలిటిక్ చలనాల ద్వారా జీర్ణాశయాన్ని చేరడం, ఆ సమయంలో వివిధ జీర్ణరసాలు జీర్ణాశయాన్ని చేరడం, విడుదలవ్వడం, ఒక్కొక్క పోషక పదార్థానికి, ఒక్కొక్క ప్రత్యేకమైన ఎంజైము సరైన పరిమాణంలో విడుదలై జీర్ణం చేయడం, జీర్ణమైన ఆహారం అతి సూక్ష్మమైన చూషకాల ద్వారా శోషించబడడమనే సంక్లిష్ట ప్రక్రియ ఒక అద్భుతం.
- అతి పలుచని వాయుగోణుల త్వచములు మరియు రక్త కేశనాళికలు ద్వారా, వాయు వినిమయం జరగడం, ఆహారం, వాయువుల ప్రసార మార్గాలకు ఆటంకం ఏర్పడకుండా చూడగలిగే సామర్థ్య గల అతిచిన్న ఉపజిహ్విక ఉండడం, విచిత్రం.
- హృదయావరణ ద్రవం హృదయాన్ని కాపాడడం, ఆమ్లజని సహిత మరియు రహిత రక్తం కలవకుండా, వేరు వేరు నాళాలలో ప్రవహించడం, హృదయంలోని కవాటాలు క్రమశిక్షణతో తెరుచుకోవడం, మూసుకోవడం వంటి విధులు నిర్వహించడం అనూహ్యం.
- అతి పెద్ద మొక్కలకు కావలసిన నీటిని, అతి సూక్ష్మమైన వేరు కేశాలు శోషించడం, అవి వెలువరించే పీడనంతో భూమ్యాకర్షణ శక్తికి వ్యతిరేఖంగా నీటి ఎత్తైన చెట్ల చివరి వరకు పంపించగలగడం ఎంతటి సంభ్రమాశ్చర్యాలు కలిగించే ప్రక్రియ!
- ఒక మూత్రపిండములో, మిలియన్ల వృక్కనాళికలు ఇమిడి ఉండడం. ఒక్కొక్క మూత్రనాళిక (నెఫ్రాన్) వ్యర్థ పదార్థాలను వేరుచేయడం, ఉపయోగపడే పదార్థాలను పునఃశోషణ జరుపుట అనేది ఒక సంక్లిష్టమైన ప్రక్రియ.
- మొక్కలు వాటి వ్యర్థ పదార్థాలైన ఆల్కలాయిడ్లను తిరిగి ఉపయోగపడేలా మలుచుకోవడం, ఆ పదార్థాలే మానవులకు ఉపయోగపడే రీతిలో ఉండడం ఒక విచక్షణాయుతమైన ప్రక్రియ.
- నాడీ ప్రచోదనాలు విద్యుత్తు రూపంలో ఉండడం, వాటి ద్వారా వేగంగా, స్పష్టంగా, సమాచార ప్రసారం జరగడం, మెదడు – ఆలోచించడం, జ్ఞాపకశక్తి, విశ్లేషణ వంటి పనులు నిర్వహించడం ఎంతో ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది.
- మానవుని పిండాభివృద్ధి – క్రియానుగత సంక్లిష్ట పరిణామం.
- పుష్పములోని భాగాలు ఒక్కచోటనే, ఒక్కోవిధికి ప్రత్యేకంగా రూపొందడం.
- ఫలదీకరణంలో అండము విత్తనంగా మార్పుచెందడం.
- క్షయకరణలో క్రోమోజోములు సంఖ్య సగమగుట – అది జాతి యొక్క ప్రత్యేకతను నిలుపుట.
- ఉపయుక్తమైన లక్షణాలు గల జీవుల ఎంపికలో ప్రకృతి యొక్క పాత్ర అనూహ్యమైనది.

- ఆహారపు జాలకములో ప్రతి చిన్న జీవి, అతి పెద్ద జీవి ఏదో ఒక పోషకస్థాయిలో ముఖ్యమైన భూమికను పోషించడం. జీవులు సంఖ్యాపరంగా కూడా ఆవరణ వ్యవస్థలో ఒక క్రమ పద్ధతిలో, క్రమ సంఖ్యలో ఉండాల్సిన ఆవశ్యకత.
- భూగర్భజలం బావులలో నీరు తరిగిపోతే కలిగే పంట నష్టం ఆవశ్యకత, మనం తెలుసుకున్న సమాచారంతో నిరూపించబడడం. నీటి వనరులు ఎంత విశిష్టమైనవో తెలుస్తుంది.

## 7. జీవవైవిధ్యం పట్ల సున్నితత్వం / నిత్య జీవితంలో అన్వయం :

- కిరనజన్య సంయోగ క్రియ ప్రాముఖ్యత వలన మొక్కలను పాఠశాల ఆవరణలో పెంచడం, సంరక్షించడం.
- పోషణ అవగాహనతో పోషకాహారాన్ని గ్రహించడం, జంక్ ఫుడ్స్‌కు దూరముగా ఉండటం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించు కోవటము.
- శ్వాసక్రియకు సంబంధించిన జ్ఞానముతో ప్రాణాయామము చేయడం. కిణ్వ ప్రక్రియ వలనే ఇడ్లీ, దోసె వంటి పదార్థములు మెత్తగా ఉంటాయని గుర్తించటము.
- అధికరక్త పీడనము అవగాహన వలన నివారణ చర్యలు తీసుకొనుట, ఇతరులకు తెలియ జెప్పడం.
- మొక్కలలో పదార్థాల రవాణా తెలుసు కోవటము వలన మూలకేశాల (వేర్లు) పెరుగుదల మరియు నీటి శోషణ – మృత్తిక నిర్మాణానికి మధ్య సంబంధాన్ని గుర్తించి, మొక్కలను పెంచడం.
- వ్యర్థపదార్థాలను బయటకు పంపడం మొక్క అవసరము, దాని ఆవశ్యకత తెలియటం వలన, నీటిని ఎక్కువగా త్రాగి కాలకృత్యముగా అలవాటు చేసుకోవడం.
- మొక్కల పెంపకములో అంటకట్టుట, అంటు త్రొక్కుట మరియు ఛేదనము పద్ధతులను అవలంబిస్తాడు.
- ఆహారపదార్థమైన బ్రెడ్, పండ్లు, కూరగాయలపై సాధారణ బూజు పెరగకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.
- బాల్యవివాహాలు, భ్రూణహత్యలు వంటి సామాజిక దురాచారములను అరికడతాడు.
- లింగ నిర్ధారణలో స్త్రీలు భాద్యులు కారని గుర్తించి, ప్రవర్తిస్తాడు.
- పర్యావరణ పరిరక్షణ తన బాధ్యతగా నిర్వర్తిస్తాడు. జీవకారుణ్యాన్ని కలిగి ఉంటాడు.
- పంటల అధికోత్పత్తికి జీవ నియంత్రణ, పంట మార్పిడి, సంకరణ విత్తనాల వినియోగం యొక్క ప్రాముఖ్యతను రైతులకు తెలియజేస్తాడు.
- జలవనరుల సంరక్షణలో తనవంతు పాత్ర నిర్వర్తిస్తాడు. నీటిని పొదుపుగా వాడతాడు.
- ఇతర సహజ వనరులను విచక్షణతో వినియోగించుకుంటాడు.

**V. మాసవారీ యూనిట్ల విభజన ప్రణాళిక**

| మాసం | యూనిట్ పేరు | పీరియడ్ల సంఖ్య | వనరులు | నిర్వహించాల్సిన కార్యక్రమాలు సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| జూన్ | పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ | 10 | | ● కిరణజన్య సంయోగక్రియకు, కాంతి $Co_2$ పత్రహరితం అవసరమని చూపే ప్రయోగాలు.<br>● పిండిపదార్థాన్ని గుర్తించే, ప్రయోగం, చర్చ, ఛార్టుల ప్రదర్శన చర్చ, స్లైడ్ల పరిశీలన. |
| జూన్ / జూలై | శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ | 10 | | ● లెవోయిజర్, ప్రీస్లీ పరిశోధనలు చర్చ<br>● కృత్యాల నిర్వహణ – ఉచ్ఛ్వాస, నిశ్వాసం సున్నపుతేట<br>● ఈస్ట్, అవాయుశ్వాస క్రియ, చక్కెర మండించడం, శ్వాసక్రియలో $Co_2$ ఉష్ణోగ్రత విడుదల ప్రయోగపూర్వకంగా చర్చ – ప్రాణాయామంలో శిక్షణ. |
| జూలై | ప్రసరణ–పదార్థ రవాణా వ్యవస్థ | 10 | | ● కృత్యాల నిర్వహణ – నాడీ స్పందన హృదయస్పందన, స్టెతస్కోప్ వినియోగం<br>● మేక గుండె అంతర్నిర్మాణం పరిశీలించుట.<br>● రక్తపీడనం, వేరుపీడనం, ప్రయోగాల నిర్వహణ<br>● సెమినార్ – థలసీమియా వ్యాధి చర్చ |
| ఆగష్టు | విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ | 10 | | ● మేక/గొర్రె మూత్రపిండం నిలువుకోత డిసెక్షన్ చేసి పరిశీలించుట.<br>● రక్తం, మూత్రపరీక్షల రిపోర్ట్లు పరిశీలించుట.<br>● డయాలసిస్ మరియు మూత్రపిండ |

| మాసం | యూనిట్ పేరు | పీరియడ్ల సంఖ్య | వనరులు | నిర్వహించాల్సిన కార్యక్రమాలు సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | | | | ● ఆల్కలాయిడ్‌లు లభించు మొక్కల హెర్బేరియం తయారుచేయడం.<br>● అవయవదానంపై సింపోజియం నిర్వహణ. |
**గమనిక :** పై పాఠ్యప్రణాళిక నమూనా మాత్రమే. ఉపాధ్యాయుడు తన బోధనాంశాలకు అనుగుణంగా పీరియడ్ల సంఖ్యను, బోధనావ్యూహాలను, వనరులను మార్పులు చేసుకొనవచ్చును.

**టీచింగ్‌నోట్స్ :** అదనపు సమాచారం, అవగాహన, ఇతర రిఫరెన్సు గ్రంథాలు చదివి భావనలపై మరింత సమాచారం ఉదాహరణలు, పిల్లలను ఆలోచింపచేసే ప్రశ్నలు, సమస్యలు, ఉదాహరణలు మొదలగునవి రాయాలి. పాఠ్యపుస్తకంలో ఉన్న సమాచారాన్ని ఎత్తి రాయకూడదు. ఒక ఉపాధ్యాయుడు ఏవిధంగా బోధనకు తయారవుతున్నాడు అని చూడాలంటే ఈ వార్షిక ప్రణాళిక మరియు పాఠ్యప్రణాళిక, టీచింగ్‌నోట్స్ చూస్తే, చెప్పవచ్చు. ఈ వార్షిక మరియు పాఠ్యప్రణాళికలు ప్రతి సంవత్సరం రాయనవసరం లేదు. ఒకసారి రాసి, ప్రతి సంవత్సరం అదనంగా విషయాలు రాసుకుంటే సరిపోతుంది. పాఠ్యపుస్తకాలు మారనంతవరకు ఈ ప్రణాళికలను ప్రతి సంవత్సరం వృద్ధిపొందిస్తే సరిపోతుంది.

# భౌతిక రసాయన శాస్త్రం

## పాఠ్య ప్రణాళిక

**పాఠం పేరు :** కార్బన్ – దాని సమ్మేళనాలు

**తరగతి :** 10వ తరగతి

**పీరియడ్లు :** 12

**విద్యా ప్రమాణాలు/ సాధించాల్సిన సామర్థ్యాలు**

**1. విషయావగాహన :**

- కార్బన్ యొక్క అసామాన్య ధర్మాలు, సంకరీకరణం, రూపాంతరత, నామకరణం వంటి భావనలను వివరించగలరు.
- హైడ్రోకార్బన్లను సంతృప్త, అసంతృప్త హైడ్రోకార్బన్లుగా కర్బన రూపాంతరాలను స్ఫటిక, అస్ఫటిక రూపాంతరాలుగా వర్గీకరిస్తారు.
- వజ్రము, గ్రాఫైట్‌ల మార్పు భేదాలు చెప్పగలరు.
- ఆల్కీన్, ఆల్కైల మధ్య పోలికలు చెప్పగలరు.
- వివిధ సంకరీకరణాలున్న అణువులకు, కార్బన్ రూపాంతరాలకు ఉదాహరణలు ఇవ్వగలరు.
- ఆల్కేన్లు ప్రతిక్షేపణచర్యల్లోను, ఆల్కీన్, ఆల్కైన్లు సంకలన చర్యలలోను పాల్గొనడానికి కారణాలను, హైడ్రోకార్బన్లను ఇంధనాలుగా వాడడానికి గల కారణాలను చెప్పగలరు.

**2. ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం:**

- ఇథనాల్ సోడియంతో చర్య, సబ్బు, మురికిని తొలగించే విధానం, కాటినేషన్ అణుసాదృశ్యం మొదలైన భావనలపై ప్రశ్నిస్తారు.
- ఇథనాల్ సోడియంతో చర్యలో వచ్చే వాయువును గమనించి దానిని పరికల్పన చేస్తారు.
- ఏదైనా కర్బన సమ్మేళనానికి ఎన్ని అణుసాదృశ్యకాలు రావచ్చో పరికల్పన చేస్తారు.

**3. ప్రయోగాలు, క్షేత్రపర్యటనలు:**

- ఇథనాల్, ఎసిటిక్ ఆమ్లముతో చర్యను (ఎస్టరీకరణచర్య) వివరించడానికి ప్రయోగాన్ని నిర్వహిస్తాడు.
- ఇథనాల్, సోడియంతో చర్యలో వెలువడే వాయును గుర్తించడానిక ప్రయోగపరీక్ష నిర్వహిస్తారు.

**4. సమాచార నైపుణ్యాలు:**

- పండ్లను కృత్రిమంగా పక్వంచేయుటకు వాడే కర్బనసమ్మేళనాల గురించి సమాచారాన్ని సేకరిస్తాడు.

**5. బొమ్మలుగీయడం – నమూనాలు తయారీ:**

- ఈథేన్ అణునిర్మాణం, ఏదైనా కర్బన సమ్మేళనానికి అణు సాదృశ్యకాలు వంటి వాటికి బొమ్మలు గీయగలరు.
- డైమండ్, గ్రాఫైట్ నిర్మాణాల నమూనాలు తయారుచేయగలగడం.

**6. అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ:**

- రోజువారీ జీవితంలో కర్బన సమ్మేళనాల పాత్రను అభినందిస్తాడు.

**7. నిజజీవిత వినియోగం, జీవవైవిధ్యంపట్ల సానుభూతి కలిగిఉండడం :**

- ఆల్కహాల్‌యొక్క దుష్ఫలితాలను తెలుసుకోవడంద్వారా సమాజంలో అవగాహన కలిగిస్తాడు.
- ఇంధన పొదుపుపై అవగాహన కలిగిఉంటాడు.

**టీచర్స్ నోట్స్ (అదనపు వనరులు, కార్యక్రమాలు)**

1. కర్బన సమ్మేళనాల నామీకరణను సులువుగా గుర్తించుకొనుటకుగాను ఇంటర్మీడియల్ పాఠ్యపుస్తకంను పరిశీలించాలి.
2. సబ్బులు – సపోనిఫికేషన్; మిసిలి గురించిన అదనపు సమాచారం కోసం NCERT పుస్తకాన్ని పరిశీలించాలి.
3. సైన్స్ మ్యాగజైన్‌లనుంచి కర్బన నవీన రూపాంతరాలకు సంబంధించిన కీలక సమాచారం.
4. అంతర్జాతీయ నుంచి కర్బన సమ్మేళనాల సమీకరణకు గురించిన సమాచారం.

**ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు**

పాఠం బోధించిన తరువాత ఉపాధ్యాయుడు స్వీయ మూల్యాంకనం, విద్యార్థుల ప్రతిస్పందనలు నమోదు చేసుకోవాలి.

> మానవుడిగా ప్రతి వ్యక్తికి ఆత్మ గౌరవం ఉంటుంది. ప్రాధాన్యత ఉంటుంది. దీన్ని గుర్తించి, విశ్వసించడమే ప్రజాస్వామ్యానికి పునాది. ప్రతి వ్యక్తి సర్వతోముఖంగా, సంపూర్ణంగా అభివృద్ధి చెందడమే ప్రజాస్వామిక విద్యా లక్ష్యం. 'విద్య' విద్యార్థికి సమాజంలో బహుముఖంగా జీవించగల కళను నేర్పాలి. అట్లని వ్యక్తి తనకు తాను ఒంటరిగా జీవించనూ లేడు. అభివృద్ధి చెందనూ లేడు. తన తోటివారితో కలిసి గౌరవప్రదంగా, స్నేహపూర్వంగా, సమర్థవంతంగా జీవించే అర్హతల్ని అందించని 'విద్య' విద్యే కాదు.
>
> *-సెకండరీ విద్యా కమీషన్, 1952-53*

# కార్బన్ - దాని సమ్మేళనాలు

**$P_1$** కార్బన్ ప్రాముఖ్యత ప్రారంభం

**$P_2$** సంకరీకరణ రకములు
1) $SP^3$
2) $SP^2$
3) $SP$

**$P_3$** కార్బన్ రూపాంతరాలు
1) అస్ఫటిక రూపాంతరాలు
2) స్ఫటిక రూపాంతరాలు

**$P_4$** కార్బన్ స్వభావం
1) శృంఖల సామర్థ్యం
2) బహుబంధాలు ఏర్పాటు

**$P_5$** హైడ్రోకార్బన్‌లు ప్రమేయసమూహాలు
A) 1) సంతృప్తి
2) అసంతృప్త
B) ఆల్కహాల్
ఆల్కహైడ్
కీటోన్
కార్బక్సిలిక్ ఆమ్లం
ఈథర్
ఎస్టర్
అమైన్

**$P_6$**
a) అణుసాదృశ్యం
b) సమజాతశ్రేణులు
a) నిర్మాణాత్మక అణుసాదృశ్యం
b) ఆల్కేన్ సమజాతశ్రేణులు
ఆల్కీన్ సమజాతశ్రేణులు
ఆల్కైన్ సమజాతశ్రేణులు

**$P_7$** కర్బనసమ్మేళనాల నామీకరణ (కృత్యం-1) IUPAC నామకరణ

**$P_8$** కార్బన్ పరమాణువులు లెక్కించుట ప్రమేయ సమూహాల పూర్వ, పరపదాలు

**$P_9$** కర్బన సమ్మేళనాలు రసాయన ధర్మాలు
a) దహనం
b) పాక్షిక ఆక్సీకరణచర్యలు
c) సంకలనచర్యలు
d) ప్రతిక్షేపకచర్యలు

**$P_{10}$** కొన్ని ముఖ్యమైన కర్బన సమ్మేళనాలు ఇథనాల్, ఇథనోయిక్ ఆమ్లం ఇథైల్ ఎసిటేట్

**$P_{11}$** సబ్బులు - సపోనిఫికేషన్ చర్య సబ్బునురగకణం మసిలి తయారుచేయటం

**$P_{12}$** సబ్బు యొక్క శుభ్రపరిచే గుణం

# పీరియడ్‌వారీ కేటాయింపు

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | TLM / వనరులు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1. | కార్బన్-ప్రాముఖ్యత | చర్చ | ఛార్టు, పాఠ్యపుస్తకం | కార్బన్ సంయోజకత ఎంత? ఉత్తేజిత స్థితిలో కార్బన్ ఎలక్ట్రాన్ విన్యాసం? |
| 2. | సంహారీకరణం | ప్రదర్శన, చర్చ, జట్టుకృత్యం | బంతిపుల్ల నమూనా, ఛార్టు | • $Sp^3$ సంకరీకరణం కల అణువు ఆకృతి?<br>• ఈథైన్‌లో $\sigma$, $\pi$ బంధాల సంఖ్య ఎంత? |
| 3. | కార్బన్-రూపాంతరాలు | ప్రదర్శన, చర్చ | బంతిపుల్లనమూనా, ఛార్టు | • గ్రాఫైట్‌ను కందెనగా వాడడానికి కారణం చెప్పండి<br>• గ్రాఫైట్, డైమండ్ మధ్య బేధాలు, పోలికలు చెప్పండి |
| 4. | కార్బన్ స్వభావం | ప్రదర్శన, చర్చ, జట్టుకృత్యం | బంతిపుల్ల నమూనా, ఛార్టు | కార్బన్-కార్బన్ మధ్య ఏర్పడే బంధాలు ఏవి? ఉదాహరణ లివ్వండి. |
| 5. | హైడ్రోకార్బన్లు ప్రమేయ సమూహాలు | చర్చ | ఛార్టు | • సాధారణ కోటోన్ పేర్కొని అణుఫార్ములా రాయండి.<br>• జతపరుచుట |
| 6. | అణుసాదృశ్యం సమజాతశ్రేణులు | ప్రదర్శన, చర్చ | ఛార్టు | • $CH_3OH$<br>$C_2H_5OH$<br>$C_3H_7OH$<br>పై సమ్మేళనాలు ఒక సమజాతశ్రేణికి చెందినవా? కావా?<br>• $C_4H_{10}$ యొక్క అణు సాదృశ్యకాలు రాయండి. |

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | TLM / వనరులు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7. | కర్బన సమ్మేళనాల నామీకరణ (కృత్యం-1) | చర్చ, జట్టుకృత్యం | ఛార్టు, పాఠ్యపుస్తకం | ● $CH_3$-CH-$CH_2$-$CH_3$ యొక్క నామము? ● బ్యూట్-2-ఐన్ నిర్మాణాత్మకఫార్ములా? |
| 8. | కార్బన్ పరమాణువు లను లెక్కించుట | చర్చ | పాఠ్యపుస్తకం, ఫ్లాష్‌కార్డులు | ● ఆల్కహాల్ ప్రమేయ సమూహం యొక్క పరపదము? |
| 9. | కార్బన సమ్మేళనాల రసాయన ధర్మాలు | ప్రదర్శన, చర్చ | పాఠ్యపుస్తకం, ఛార్టు | - |
| 10. | కొన్ని ముఖ్యమైన కర్బన సమ్మేళనాలు-ఇథనాల్, ఇథనోయిక్ ఆమ్లం, ఇథైల్ ఎసిటేట్ (కృత్యం-2) | ప్రయోగం, ప్రదర్శన, చర్చ | ఇథైల్ ఆల్కహాల్, ఎసిటిక్ ఆమ్లం, బీకరు, పరీక్షనాళిక బర్నర్ | ఎస్టరీకరణ చర్య స్వగత చర్య అని ఎలా చెప్పగలవు? |
| 11. | సబ్బులు-సఫోనిఫికేషన్ చర్య - మిసిలి (కృత్యం-3) | ప్రదర్శన, చర్చ | పరీక్షనాళికలు, వంటనూనె | ● సబ్బు తయారీకి వాడే పదార్థాలు ఏవి? |
| 12. | సబ్బు యొక్క శుభ్రపరిచే గుణం | ప్రదర్శన, చర్చ | పాఠ్యపుస్తకం, ఛార్టు, వివిధరకాల సబ్బులు | ● సబ్బు శుభ్రపరిచే గుణం చెప్పడానికి వివిధ దశలు చెప్పండి. పటాలను గీయండి. |

**టీచర్స్ నోట్స్ (అదనపు సమాచార సేకరణ)**

**ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు**

పాఠం బోధించిన తరువాత ఉపాధ్యాయుడు స్వీయ మూల్యాంకనం, విద్యార్థుల ప్రతిస్పందనలు నమోదు చేయాలి.

# జీవశాస్త్రం

## పాఠ్యపథకం

1. **తరగతి :** 10
2. **పాఠం :** విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
3. **పీరియడ్ల సంఖ్య :** 10
4. **సాధించాల్సిన విద్యా ప్రమాణాలు**

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | TLM / వనరులు | మూల్యాంకనం/ CCE |
|---|---|---|---|---|
| 1. | విసర్జన ఉపోద్ఘాతం- మానవులలో విసర్జన | చర్చ Reports | విసర్జన వ్యవస్థ ఛార్టులు విసర్జన అవయవాలు చూపు ఛార్టులు | 1. మానవ శరీరంలోని విసర్జక అవయవాలు ఏవి ?<br>2. జీవి శరీరంలో వ్యర్థ పదార్థాలు ఎలా ఏర్పడు తున్నాయి? |
| 2. | ప్రయోగశాల కృత్యం విసర్జన వ్యవస్థ | డిసెక్షన్ నమూనా పరిశీలన, చర్చ | మేక, గొర్రె మూత్రపిండం/ త్రీడీ పిక్చర్, ఛార్టులు | 1. మూత్రపిండం యొక్క నిలువుకోత పటమును గీచి భాగాలు గుర్తించండి |
| 3. | మూత్రపిండముయొక్క నిర్మాణము | చర్చ, పరిశీలన | ● మూత్రపిండ నిర్మాణం చూపు చార్టు<br>● మూత్రపిండ నమూనా | 1. అధివృక్క గ్రంథిని గురించి వ్రాయండి?<br>2. నెఫ్రాన్‌లో జరుగు వడపోతలో నీకు అద్భుతమైన చర్య అని అనిపించిన అంశం ఏమిటి ? ఎందుకు ? |
| 4. | మూత్రం ఏర్పడు విధానం | చర్చ, పరిశీలన | నెఫ్రాన్ నిర్మాణాన్ని తెలిపే చార్టు | 1. మూత్రంలో అధిక శాతంలోగల సంఘటనం ఏది?<br>2. నెఫ్రాన్‌లో ఎంతశాతం నీరు పునఃశోషణం చెందుతుంది? ఎందుకు? |

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | TLM / వనరులు | మూల్యాంకనం/ CCE |
|---|---|---|---|---|
| | | | | 3. కొంతమందిలో అతిమూత్ర విసర్జనవ్యాధి ఉంటుంది దీనికి గల కారణమేమి ? |
| 5. | మూత్రం సంఘటనం | 1) రిపోర్ట్సు సేకరణ- పరిశీలన<br>2) విశ్లేషణ- చర్చ | 1) pH పేపర్<br>2) క్లినికల్ లాబ్ రిపోర్ట్ | ● మానవుని మూత్రంరంగు లేతపసుపు రంగులో ఉండడానికి గల కారణం ఏమిటి?<br>● డయాబిటిస్ ఇన్సిపిడస్ వ్యాధి లక్షణాలు ఏవి?<br>● మానవ శరీరం నుండి మూత్రవిసర్జన జరగకపోతే ఏమౌతుంది? |
| 6. | డయాలసిస్-కృత్రిమ మూత్రపిండం | 1. డయాలసిస్ యొక్క ఆవశ్యకత - చర్చ-విశ్లేషణ | ● డయాలసిస్ యంత్రం చూపు చార్టు<br>● డయాసిస్ చూపు వీడియో | ● డయాలసిస్ ప్రక్రియ ఏ సందర్భంలో నిర్వహిస్తారు?<br>● కృత్రిమ మూత్రపిండంవల్ల ఉపయోగం ఏమిటి?<br>● అవయవదానం మంచిదని నీవు భావిస్తున్నావా? ఎందుకు? |
| | మూత్రపిండ మార్పిడి ఇతర విసర్జనమార్గాలు ఇతరజీవుల్లో విసర్జన | పరిశీలన - చర్చ | ఊపిరితిత్తులు, చర్మం పటములను చూపు ఛార్టులు | ● మానవ శరీరంలోని చర్మం, మూత్రపిండం ఒకేరకమైన విధులు నిర్వర్తిస్తాయి అనవచ్చా? ఎందుకు? |
| 7. | మొక్కలలో విసర్జన ఆల్కలాయిడ్‌లు | సేకరణ - పరిశీలన - చర్చ | మొక్కల జీవక్రియాత్పన్నాలు ఉదా : జిగుర్లు, లెటెక్స్ | ఆల్కలాయిడ్‌ల నల్లమొక్కలకు కలిగే లాభం ఏమిటి? |

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | TLM / వనరులు | మూల్యాంకనం/ CCE |
|---|---|---|---|---|
| | మొక్కలలోని ఇతర ద్వితీయ జీవక్రియో త్పన్నాలు<br>మీకు తెలుసా విసర్జించడం, స్రవించడం | చర్చ<br><br>చర్చ | వేపమొక్క జట్రోపమొక్క<br>– విసర్జన, స్రవించడం మధ్య బేధాలు తెలిపే చార్టు.<br>– ఇతర జీవక్రియా ఉత్పన్నాల పట్టిక | ద్వితీయ జీవక్రియా ఉత్పన్నాలు అంటే ఏమిటి? టానిన్‌లు, రెసిన్‌లతో కూడిఉన్న ఆల్కలాయిడ్లను కలిగివున్న మొక్కలకు ఉదాహరణలు చెప్పండి. |
| 8. | మనం ఏం కీలక పదాలు నేర్చుకున్నాం అభ్యసనాన్ని మెరుగు పరచడం | చర్చ, మొత్తం తరగతి కృత్యం, వ్యక్తిగత కృత్యం | పాఠ్యపుస్తకం, నల్లబల్ల నోటుపుస్తకాలు | పాఠ్యపుస్తకంలోని 12 ప్రశ్నలు |
| 9. | అభ్యసనాన్ని మెరుగు పరుచుకొందాం | వ్యక్తిగత, మొత్తం తరగతి కృత్యము | పాఠ్యపుస్తకం, నల్లబల్ల | పాఠ్యపుస్తకంలోని 13–24 ప్రశ్నలు |
| 10. | అనుబంధం అవయవదానం జీవితానికో వరం | సేకరణ – చర్చ | వార్తాపత్రికల క్లిప్స్ అంతర్జాలసమాచారం | ● అవయవదానంపై పనిచేసే NGO's సమాచారం సేకరించండి<br>● 'జీవన్‌దాన్' కు అవయవ దానం చేయాలంటే ఏమేమి చేయాలో తెలుపుతూ కరపత్రం తయారుచేయండి. |

### టీచర్స్ నోట్స్ (అదనపు వనరులు, కార్యక్రమాలు)

1. మూత్రపిండ, విసర్జక వ్యవస్థ సంబంధిత వైద్యవిభాగాలు (నెఫ్రాలజిస్ట్, యూరాలజిస్ట్), మూత్రపిండ వ్యాధుల గురించిన సమాచారం.
2. Kidney day ని (March 13th) జరపటం.
3. 'అవయవదానం'పై సింపోజియం నిర్వహణ, జీవన్ దాన్ సంస్థగురించిన సమాచారాన్ని సేకరించడం
4. మూత్రపిండ, నిసర్జక వ్యవస్థ సంబంధిత వైద్యవిభాగాల సమాచారం (నెఫ్రాలజిస్టు, యూరాలజిస్టు)
5. బయోడీజిల్, మందు మొక్కల గురించిన సమాచారం
6. కాఫీ, పొగాకు వంటి మొక్కల ఉత్పన్నాలు నాడీవ్యవస్థపై చూపే ప్రభావం గురించిన సమాచారం

### ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు

పాఠం బోధించిన తరువాత ఉపాధ్యాయుడు స్వీయ మూల్యాంకనం, విద్యార్థుల ప్రతిస్పందనలు నమోదు చేయాలి.

# సాంఘిక శాస్త్రం

## పాఠ్య ప్రణాళిక - నమూనా

**1.** **పాఠం పేరు** : భారతదేశ భౌగోళిక స్వరూపాలు

**2.** **తరగతి** : 10వ

**3.** **పీరియడ్‌ల సంఖ్య** : 8

**4.** **పాఠం లక్ష్యాలు/సామర్థ్యాలు :**

**ఎ) విషయ అవగాహన :**

1) భారతదేశ ఉనికిని అక్షాంశ రేఖాంశాల ఆధారంగా వివరిస్తారు.

2) శీతోష్ణస్థితిలోని వైవిధ్యతలను, వివరిస్తారు.

3) భారతదేశ భౌగోళిక స్వరూపాలను వర్గీకరిస్తారు.

4) ద్వీపానికి-ద్వీపకల్పానికి మధ్య తేడాలను చెబుతారు.

5) ప్రామాణిక కాల భావనని వివరిస్తారు.

6) అంగారా, గోండ్వానా భూములను గురించి వివరిస్తారు.

7) పీఠభూమికి, మైదానానికి భేదాన్ని తెలుపుతారు.

8) ఎడారులు ఎలా ఏర్పడతాయో తెలుపుతారు.

9) మైదానాల, పీఠభూముల రకాలను వర్గీకరిస్తారు.

**బి) పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకొని, వ్యాఖ్యానించుట :**

1) పేజీ నెం.5 లోని హిమాలయాలు అంశం చదివి దానిపై వ్యాఖ్యానిస్తారు.

2) ద్వీపకల్ప పీఠభూమిలోని ఛోటానాగపూర్ నందు ఖనిజ వనరులు అభివృద్ధి చెందటంపై వ్యాఖ్యానిస్తారు.

**సి) సమాచార నైపుణ్యములు :**

1) హిమాలయాలలోని విభిన్న వృక్షజాలం గూర్చి సమాచారం సేకరించి పట్టికలో నమోదు చేసి విశ్లేషణ చేస్తారు.

2) వివిధ రకాల హిమాలయ జీవుల వివరాలు సేకరిస్తారు.

3) భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో సూర్యోదయ సూర్యాస్తమయములను గుర్తించి పట్టిక రూపంలో వ్రాసి, విశ్లేషిస్తారు.

**డి) సమకాలీన అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట :**

1) తుఫానుల తాకిడిని తీరప్రాంతాలు ఎదుర్కొనే సమస్యలపై స్పందిస్తారు, పరిష్కారాలను సూచిస్తారు.

2) చెరువులు కనుమరుగవటంపై ప్రతిస్పందిస్తారు, నివారణా చర్యలను సూచిస్తారు.

ఇ) పటనైపుణ్యాలు :

1) భారతదేశ భౌతిక పటంలో డెల్టాలను గుర్తిస్తారు.

2) పర్వత నమూనాలు తయారు చేస్తారు.

3) భారతదేశ పటంలో పర్వతాలు, పీఠభూములు, మైదానాలు గుర్తించి వాటికి రంగులు వేస్తారు.

4) బ్రహ్మపుత్రానదీ మార్గాన్ని గుర్తిస్తారు.

ఎఫ్) ప్రశంస, సున్నితత్వం :

1) అడవుల ప్రయోజనాలను తెలుపుతారు.

2) వన మహోత్సవాన్ని అందరితో కలిసి నిర్వహిస్తారు.

3) తీర ప్రాంత ప్రజల జీవన విధానం, అంతర్గత ప్రాంత జీవన విధానం, ఎడారి ప్రజల జీవన విధానం, దీవుల ప్రజల జీవన విధానాలపై స్పందించి సహాయ సహకారాలను అందిస్తారు.

## 5. పీరియడ్ వారీగా భావనలు, బోధనాభ్యసన అంశాలు మరియు విధానాలు

| పీరియడ్ | భావనలు/ బోధనాంశం | బోధనావ్యూహాలు,పద్ధతులు అభ్యసన అనుభవాలు | TLM/ వనరులు | పిల్లల అవగాహన- పరిశీలన |
|---|---|---|---|---|
| 1వ | ఉనికి, భూగర్భ నేపథ్యం | 1) మైండ్ మ్యాపిగ్<br>2) పదజాలంపై చర్చ<br>3) చదువుట ప్రతిస్పం-దించుట.<br>4) ప్రశ్నలు మరియు చర్చ. | 1) గ్లోబు<br>2) అట్లాసు<br>3) భారతదేశ పటం<br>4) సూర్యోదయ సూర్యాస్తమయాల పేపర్ కట్టింగ్స్ | 1) ఉనికి అంటే ఏమిటి?<br>2) భారతదేశ భూభాగం ఎలా ఏర్పడింది? దీని ఆధారంగా భూగర్భ నేపథ్యం |
| 2వ | భౌగోళిక స్వరూపాలు హిమాలయాలు | 1) నిన్నటి పాఠంపై ప్రశ్నలు<br>2) చదువుట ప్రతిస్పం-దించుట<br>3) విశ్లేషణ | 1) భారతదేశ పటం<br>2) హిమాలయాలలోని శిఖరాల ఎత్తుల గ్రాఫ్.<br>3) వృక్షజాల - సమాచారం పట్టిక | 1) హిమాలయాలలోని ముఖ్య శిఖరాలు గుర్తించటం.<br>2) ఇతర పర్వతాలు పటంలో గుర్తించుట.<br>3) హిమాలయాలు లేకపోతే ఏం జరుగుతుంది ప్రతిస్పందన |
| 3వ | గంగాసింధుమైదానం | 1) నిన్నటి పాఠంపై ప్రశ్నలు<br>2) చదువుట ప్రతిస్పం-దించుట. | 1) భారతదేశ పటం.<br>2) ఔట్‌లైన్ మ్యాప్<br>3) మైదానాలలోని భేదాల పట్టిక. | 1) మనదేశంలోని మైదానాలలోని రకాల వర్గీకరణ<br>2) గంగా మైదానంలో నదులు ఉపనదుల పరిశీలన.<br>3) ఉపరితల వ్యత్యాసాల ఆధారంగా మైదానాలు. |

| పీరియడ్ | భావనలు/ బోధనాంశం | బోధనావ్యూహాలు,పద్ధతులు అభ్యసన అనుభవాలు | TLM/ వనరులు | పిల్లల అవగాహన- పరిశీలన |
|---|---|---|---|---|
| 4వ | ద్వీపకల్ప పీఠభూమి | 1) నిన్నటి పాఠం మీద ప్రశ్నలు<br>2) విషయ అవగాహన<br>3) చదువుట, ప్రతిస్పందించుట.<br>4) సమాచార సేకరణ | 1) భారతదేశ పటం<br>2) పీఠభూమికి చెందిన చిత్రపటాలు<br>3) ఔట్‌లైన్ మ్యాప్<br>4) తూర్పు, పశ్చిమ కనుమల కొండల పటం. | 1) ద్వీపకల్ప పీఠభూమి వర్గీకరణ<br>2) ద్వీపకల్ప నదుల వర్గీకరణ<br>3) విభిన్న పీఠభూములు పటంలో గుర్తించడం<br>4) పీఠభూముల పై చర్చ |
| 5వ | థార్ ఎడారి తీరమైదానాలు దీవులు | 1) పునశ్చరణ<br>2) విషయ అవగాహన<br>3) విషయ విశ్లేషణ<br>4) చదవడం-ప్రతిస్పం-దించుట. | 1) భారతదేశ పటం<br>2) ఎడారులు, దీవులకు సంబంధించిన చిత్ర పటాల సేకరణ<br>3) ఎడారి జీవుల చిత్రాలు<br>4) దీవులలోని పక్షుల చిత్రాలు. | 1) ఎడారులు ఏర్పడటానికి కారణాలు చెప్పటం.<br>2) ఎడారులలో ఉన్న వృక్షజాలం తీర ప్రాంతా-లలోని వృక్షాల తేడా-చర్చ.<br>3) భారతదేశంలో తీర ప్రాంతాలకు చెందిన వివిధ పేర్లకు చెందిన సమాచార సేకరణ. |
| 6వ | కీలక పదాలు | 1) ప్రశ్నలు-చర్చ | - | - |
| 7వ | అభ్యసనాన్ని మెరుగు పరుచుకోండి. | 1) పూర్తి తరగతికి చర్చ<br>2) ప్రాజెక్టుపని | - | - సమాచార విశ్లేషణ నైపుణ్యాలను పొందటం. |
| 8వ | అభ్యసనాన్ని మెరుగు పరచుకొనుట | 1) పూర్తి తరగతిలో చర్చ<br>2) ప్రాజెక్టుపని | 1) భారతదేశ పటం | - పటాన్ని పరిశీలించి వివరాలు చెప్పడం. |

**6. ఉపాధ్యాయుని నోట్సు:** (ఉపాధ్యాయులు అదనంగా సేకరించుకోవలసిన సమాచారం, కృత్యాలు)

1) భౌగోళిక స్వరూపం, 2) హిమాలయాలు, 3) గంగా, సింధూ నదీ మైదానాలు, 4) ద్వీపకల్ప పీఠభూమి, 5) ఎడారులు, 6) అట్లాస్, 7) మరికొన్ని ఆలోచింపజేసే ప్రశ్నలు, 8) సునామీలు-చిత్రాలు, 9) ప్రాజెక్టు పనులకు కావలసిన సమాచారం, కథలు, హాస్య సంఘటనలు మొదలైనవి.

**7. ఉపాధ్యాయుని ప్రతిస్పందన :** (బోధనలో తన అంచనాలు, ఎదురైన అనుభవాలు, కృత్యాలు సఫలం/ విఫలం అయిన వివరాలు, మొదలైన అంశాలపై స్వీయ మూల్యాంకనం రాయాలి).

నాణ్యమైన విద్య నాణ్యమైన బోధనపైన ఆధారపడి ఉంటుంది. నాణ్యమైన ఉపాధ్యాయులు మాత్రమే నాణ్యమైన రీతిలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించగలరు. ఇందుకోసం వార్షిక, పాఠ్యప్రణాళికలను రూపొందించుకొని తగిన సంసిద్ధతతో నిర్వహించడంపైననే ఉపాధ్యాయుల నాణ్యత ఆధాపడి ఉంటుంది. కాబట్టి, ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లోని ఉపాధ్యాయులందరూ తగిన సంసిద్ధతతో ప్రణాళికలు రూపొందించుకొని బోధించేలా చూడాలి.




# 5. బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ- ప్రధానోపాధ్యాయుడి బాధ్యతలు

పాఠశాల నిర్వహణలో ప్రధానోపాధ్యాయుడు ముఖ్యమైన వ్యక్తి. ఈయన అధికారి మాత్రమే కాదు, నాయకుడు కూడా. ప్రధానోపాధ్యాయుడి పనితీరుపైననే పాఠశాల ఫలితాలు ఆధారపడి ఉంటాయి. తాను పనిచేస్తూ, ఇతరులకు ఆదర్శంగా ఉంటూ పాఠశాలను లక్ష్యసాధన దిశగా నడపాల్సి ఉంటుంది. పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు తమ పనితీరును ఆదర్శవంతంగా మార్చుకోవడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలి. ప్రతి ఉపాధ్యాయుడికి పాఠశాల సమయంలో ఏం చేయాలో కాలనిర్ణయ పట్టిక ఉంటుంది. అట్లే పాఠశాల సమయంలో తన పనిని సమర్థంగా నిర్వహించడానికి సమయ విభజనతో ప్రణాళిక రూపొందించుకోవాలి. ఉపాధ్యాయులందరూ వార్షిక ప్రణాళికను, పాఠ్య ప్రణాళికలను రూపొందించుకొని బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించేలా చూడాలి. ఇందుకోసం వీటిపైన అవగాహన కలిగి ఉండడం అవసరం. తాను వారంలో 8 పీరియడ్లు బోధించాల్సి ఉంటుంది కాబట్టి తాను బోధించే తరగతికి వార్షిక ప్రణాళికలను, పాఠ్యప్రణాళికలను స్వయంగా రూపొందించుకొని అమలుపర్చాలి. వార్షిక ప్రణాళికలోని అంశాలను సబ్జక్టు వారీగా ఉపాధ్యాయులు అమలుపర్చడం గురించి సమీక్షించి సలహాలు, సూచనలు అందజేయాలి. ఈ సమీక్షకు ముందే తాను ఆయా సబ్జక్టువారీగా ఉపాధ్యాయుల బోధనాభ్యసన ప్రక్రియలను పరిశీలించాల్సి ఉంటుంది. అట్లే ఉపాధ్యాయుల తయారీ/ సంసిద్ధతను తెలుసుకోవాలి. పిల్లల నోటుపుస్తకాలను, భాగస్వామ్యాన్ని, ప్రతిస్పందించే తీరును స్వయంగా పరిశీలించాలి. ఆయా సబ్జక్టులలోని ప్రాజెక్టు పనులను పిల్లలు చేసిన తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలి. పిల్లలకు నిర్వహించే లఘు పరీక్షకు సంబంధించిన వివరాలను చూడాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనంలోని జవాబు పత్రాలను పరిశీలించి పిల్లలు రాసిన తీరును, ఎదుర్కొనే ఇబ్బందులను ఉపాధ్యాయులతో చర్చించాలి. సిలబస్ పూర్తి కావడమంటే పాఠాలు పూర్తి చేయడం మాత్రమే కాదు. ఆయా పాఠాలకు సంబంధించిన విద్యా ప్రమాణాలను సాధించడం. కాబట్టి అంతకుముందు పూర్తయిన పాఠాలలో పిల్లలు ఏ మేరకు ఆయా సామర్థ్యాలను సాధించారో పరీక్షించాలి. పిల్లలు సాధించలేని సామర్థ్యాలలో ఉపాధ్యాయులు ఏ రకమైన ప్రత్యామ్నాయ బోధనను నిర్వహించారో చర్చించాలి. వీటిని సమర్థంగా నిర్వహించడానికి ప్రధానోపాధ్యాయులందరూ కింది అంశాలలో పట్టు సాధించాలి. అవి:

1. నూతన పాఠ్యపుస్తకాలపై అవగాహన
2. సాధించాల్సిన సామర్థ్యాలపై అవగాహన
3. వార్షిక, పాఠ్యప్రణాళికలపై అవగాహన

4. సబ్జక్టు వారీగా బోధనా సోపానాలపై అవగాహన
5. ఉపాధ్యాయులు సిద్ధం కావలసిన తీరుపై అవగాహన
6. నిరంతర సమగ్ర మూల్యాంకనంపై అవగాహన

ప్రధానోపాధ్యాయులు ఇందుకోసం కిందివిధంగా ప్రణాళిక చేసుకోవాలి.

1. తన పాఠశాలకు పాఠశాల అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలి. (స్కూల్ డెవలప్‌మెంట్ ప్లాన్)
2. సబ్జక్టు వారీగా పిల్లల స్థాయిని నిర్ధారించుకొని సంవత్సరాంతానికి సాధించాల్సిన స్థాయిని లక్ష్యంగా పెట్టుకోవాలి.
3. వనరులను గుర్తించి పెంపొందించుకోవాల్సిన అదనపు వనరులను నిర్ధారించుకోవాలి.

సిలబస్, పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలు, సమీక్షా సమావేశాలు, తల్లిదండ్రుల సమావేశాలు మొదలగు వాటి ఆధారంగా పాఠశాల క్యాలెండర్‌ను ఉపాధ్యాయులతో కలిసి రూపొందించుకోవాలి. మాసవారీగా ఈ వివరాలను పొందుపర్చుకొని వాటిని అమలుపర్చాలి. ప్రతి ఉపాధ్యాయుడికి లక్ష్యాలను నిర్ధారించి, మాసవారీగా సమీక్షించాలి. సలహాలు, సూచనలు అందజేయాలి.

## బోధనాభ్యసన ప్రక్రియలు

- నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం-2009, జాతీయ విద్యాప్రణాళికా చట్రం-2005 ప్రకారం మన రాష్ట్రంలో రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధి పత్రం- 2011ను రూపొందించారు. దీని ప్రకారం 1 నుండి 10వ తగరతి వరకు పాఠ్యపుస్తకాలను ఆధునీకరించారు.
- ఈ నూతన పాఠ్యపుస్తకాలు తరగతి వారీగా, సబ్జక్టువారీగా నిర్ధారించిన సామర్థ్యాల సాధన కోసం, పిల్లల్లో బహుముఖ మూర్తిమత్వాన్ని పెంపొందించడానికి, ఆలోచింపజేయడానికి, వ్యక్తీకరించడానికి, విశ్లేషణా సామర్థ్యాలు మొదలగు వాటిని పెంపొందించడానికి ఉద్దేశించినవి.
- 2010 ఏప్రిల్ మాసం నుండి రాష్ట్రంలో 1 నుండి 8వ తరగతి వరకు నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు జరుగుతున్నది. దీనిలో ప్రశ్నించే విధానంలో మార్పు జరిగింది. ప్రాజెక్టు పనులకు, స్వయం వ్యక్తీకరణకు ప్రాముఖ్యత ఇవ్వబడింది.
- కృత్యాలు, సంభాషణలు, చర్చలు, ప్రాజెక్టుపనులు, ప్రయోగాల ద్వారా తరగతిగదిలో బోధనాభ్యసన ప్రక్రియలో పిల్లలు పాల్గొనే విధానాలలో పూర్తి మార్పులు తీసుకురావడం జరిగింది. దీనివల్ల విద్యార్థుల్లో జ్ఞాన నిర్మాణం జరిగే విధానాలలో మార్పు వచ్చింది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు 10వ తరగతి పరీక్షలలో కూడా సంస్కరణలు చేపట్టారు.
- 10వ తరగతి పరీక్షలలో సంస్కరణలు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 17, తేది.14.05.14 ద్వారా అమలులోకి వచ్చాయి. కాబట్టి వీటికి పిల్లలు సిద్ధమయ్యేలా బోధనాభ్యసన ప్రక్రియలు ఉండాలి.
- బోధనాభ్యసన ప్రక్రియలు బట్టీ విధానాలకు అతీతంగా, అర్థవంతంగా ఉండాలి.
- ఆయా సబ్జక్టులకు సంబంధించిన నూతన పాఠ్య పుస్తకాలను ఆమూలాగ్రంగా చదవాలి. వాటిలో పొందుపరిచిన ఉపాధ్యాయుల సూచనల ప్రకారం బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- ఇందుకోసం వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలను రూపొందించుకోవాలి.
- ప్రతి పాఠానికి సాధించాల్సిన సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.

- ఇందుకోసం పాఠంలో పొందుపరిచిన కృత్యాలు, జట్టుపనులు, ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు, సమాచార సేకరణ కృత్యాలు, అన్వేషణలు, ప్రాజెక్టు పనులు మొదలగు వాటిని తప్పనిసరిగా నిర్వహించాలి.
- ఆయా సబ్జక్టులకు నిర్ధారించిన సోపానాల ప్రకారం బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- పాఠాల మధ్యలోని ప్రశ్నలను పిల్లల చేత చదివించాలి. ఆలోచింపజేసి చర్చ నిర్వహించాలి. పిల్లల అభిప్రాయాలను తెలుసుకొని సరైన సమాధానాలు పిల్లలు గ్రహించేలా చేయాలి.
- పాఠాలలో ఇచ్చిన చిత్రాలు, ప్రక్రియా చిత్రాలు, సమాచార పట్టికలను పరిశీలింపజేయాలి.
- వీలైనంత మేరకు పిల్లలు వ్యక్తిగతంగా కృత్యాలలో పాల్గనేలా, రాసేలా చూడాలి.
- పిల్లలను ఆలోచింపజేయడం, వ్యక్తీకరింపజేయడం, విశ్లేషించడం, తమ తప్పులను తామే సరిదిద్దుకునేలా అవసరమైన కృత్యాలతో కూడిన బోధనాభ్యసన ప్రక్రియలు ఉండాలి.
- ఏ అంశం గురించైనా పిల్లలు ఆలోచించి సొంతంగా రాసేలా ప్రోత్సహించాలి.
- పిల్లలు రాయలేరని ఉపాధ్యాయులే నల్లబల్లపై సమాధానాలు రాయడం, గైడ్లలో చూసి రాయమనడం జరగకూడదు. పబ్లిక్ పరీక్షలలో ప్రశ్నలు పాఠ్యపుస్తకంలో ఉన్నవి ఉన్నట్లుగా రావు. ఆలోచింపజేసేలా ఉంటాయి. కాబట్టి, వీలైనన్ని ఆలోచింపజేసే ప్రశ్నలు ముందస్తుగా రూపొందించుకొని బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించుకోవాలి.

## వివిధ సబ్జక్టులు - బోధనా సోపానాలు

### English - Classroom Transaction Steps

In order to achieve the Academic Standards, the teacher has to follow the steps in different modules i.e. Face sheet (picture interaction), Reading, Discourse construction, Editing and Textual exercises. The module-wise steps are given below.

**Pre-reading (Face sheet/ picture interaction)**

1. Interact with the learners based on the trigger picture.
2. Ask questions in additions to what has been given in TB.
3. Use well-framed questions.
4. Allow the learners to respond in mother tongue.
5. Megaphone the children's responses in English.
6. Elicit and accept the divergent responses from the learners.
7. Elicit relevant responses (words and sentences) and write on the BB/chart.
8. Utter the word holistically but not letter by letter.
9. Ask the learners to read the words and sentences from the BB/ chart.

**Reading**

1. Specify which part of the reading passage is to be read
2. Ask the learners read individually.

3. Give proper instructions such as the following.
    - Tick the sentences /words you are able to read.
    - Identify the characters/ location, events / dialogues in the story.
4. Give further support to low-proficient learners in the following manner.
    - Interact with the low- proficient learners to generate a subtext.
    - Write the sub text on BB / on chart / in the notebook of the learner.
    - Ask the learners to associate the sub text with the reading text.
5. Put the learners in groups for sharing their reading experience.
6. Give proper instructions for sharing the reading experience.
7. Monitor the group activity (i.e., check whether the instructions are being followed).
8. Facilitate sharing of reading experience between the groups.
9. Make use of a glossary. (The glossary given in the TB and developed by the teacher additionally)
10. Pose some questions to check comprehension.
11. Ask some analytical questions to extrapolate the text.
12. Make use of a concept mapping activity.
13. Read the text aloud with proper voice modulation.
14. Give chance to the learners to read aloud.
15. Give proper feedback while the learners are reading aloud.
16. Invite feedback from other learners on loud reading.

**Post- reading (Discourse construction)**

1. The post-reading activities:
    - Identify a discourse and assign a task to construct it.
    - Write the targeted discourse on BB and ask children to copy it.
    - Write down the questions and answers.
2. Follow the process for the construction of discourse individually.
    - Interact to make the context of the discourse (available from the reading passage).
    - Ask questions to help the learners get ideas such as events, characters, location, etc.
    - Ask questions to sensitize the learners on some features of the discourse.
    - Give support to low –proficient learners.
3. Provide opportunity for individual presentation.
4. Give feedback on the presentation.
5. Invite feedback from the other learners.

6. Provide slot for refining the individual work in groups.
7. Give proper instructions regarding the following.
    - How to share the written work
    - What are the things to be taken care of while writing ( checking missing words, excess words, proper word forms, using proper punctuations, other writing conventions)
    - whether all members are writing down the group product in their notebooks on a separate page
    - Who will present the work in the whole class?
8. Monitor the group work to ensure proper collaboration.
9. Provide slot for presentation by the groups.
10. Give feedback.
11. Present your version of the discourse.

**Editing**

1. Conduct the editing as a whole class activity through interaction.
    - Thematic editing and checking discourse features
    - Editing the well-formedness of the sentence (sentence structure) – word order, excess words, missing words
    - Editing the errors related to word forms (tense forms, prefixes, suffixes, agreement, etc.)
    - Editing punctuations
    - Editing spelling errors
2. Check the remaining groups' products undertaken by the groups.
3. Let the learners refine their individual work based on these inputs on a separate page.
4. Compile the refined works together to make the big book.

**Steps for transaction of Textual exercises:**

- Whole class interaction
- Elicit responces and write key words/ phrases on a chart
- Put children in small groups
- Let children read the exercises in groups and discuss
- Let them share their ideas in the groups
- Let groups present their answers one by one
- Let other group reflect and suggest changes
- Teacher consolidate the group work.

## గణితం – బోధనా సోపానాలు

**గణితాన్ని ఎలా బోధించాలి? (How to teach Maths ?)**

బోధనాభ్యసన ప్రక్రియలు ప్రణాళికాబద్ధంగా జరగాలి. ప్రతి పీరియడ్ కూడా సోపానాల ప్రకారం నిర్వహించబడాలి, ఒక్కొక్క యూనిట్‌కు ఎన్ని పీరియడులు అవసరమౌతాయి? ఏ పీరియడులో ఏ అంశాలపై అవగాహన కల్పించాలి. తరగతిగదిలో 45 ని.లు పిల్లలను బోధనాభ్యసన ప్రక్రియలు ఎలా నిర్వహించాలి. పిల్లలకు అభ్యాసం ఎలా కల్పించాలి అనేది బోధనాభ్యసన ప్రక్రియల్లో ప్రధానం. ఇందుకోసం బోధనాభ్యసన ప్రక్రియలలో పిల్లలందరినీ భాగస్వాములను చేయాలి. ఇది ఉపాధ్యాయునికి సవాళ్ళతో కూడుకున్నది. ముందస్తు ప్రణాళికలో నిర్మాణాత్మకమైన ఆలోచనలతో, క్రమబద్ధమైన సోపానాలను పాటిస్తూ బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించినప్పుడు సవాళ్ళను కూడా అధిగమించి అనుకున్న లక్ష్యాలను సాధించగలం. ఇందుకోసం మనం అధిగమించి అనుకున్న లక్ష్యాలను సాధించగలం. ఇందుకోసం మనం బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణకు అవసరమైన అతిముఖ్యమైన పాఠ్యప్రణాళిక కోసం ఉద్దేశించబడిన సోపానాలను పరిశీలిద్దాం.

**I. పాఠంపేరు :** ______________

- చెప్పబోయే పాఠ్యాంశం ఏపాఠంకు సంబంధించినదో ఆ పాఠం / అధ్యాయం పేరు రాయాలి.

**II. పీరియడ్ సంఖ్య :** ______________ **బోధనాసమయం / కాలం :** ______________

- పాఠ్యప్రణాళికలోని బోధించాల్సిన అంశంనకు సంబంధించిన పీరియడ్ సంఖ్యను రాయాలి.
- పాఠ్యాంశాన్ని ఎంత సమయం బోధిస్తున్నారో రాయాలి. అదే విధంగా ఏ సమయంలో (ఏ పిరియడ్‌లో) ప్రారంభమై ఎప్పుడు ముగుస్తుందో ఆ సమయం రాయాలి.

**III. బోధనాంశం :**

చెప్పబోయే గణిత భావనకు సంబంధించి ఏ బోధనాంశంను బోధిస్తారో దాని పేరు రాయాలి.

**IV. పాఠ్యాంశ బోధన ద్వారా సాధించాల్సిన విద్యాప్రమాణాలు :** పిల్లలు పాఠ్యాంశబోధన ద్వారా

1. సమస్యాసాధన (దీనిలో పిల్లలు ఏమి చేయగలుగుతారో గుర్తించి రాసుకోవాలి)
2. కారణాలు చెప్పడం – నిరూపణలు చేయడం (దీనిలో పిల్లలు ఏమి చేయగలుగుతారో గుర్తించి రాసుకోవాలి)
3. వ్యక్తపరచడం (దీనిలో పిల్లలు ఏమి చేయగలుగుతారో గుర్తించి రాసుకోవాలి)
4. అనుసంధానం చేయడం (దీనిలో పిల్లలు ఏమి చేయగలుగుతారో గుర్తించి రాసుకోవాలి)
5. ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరించడం (దీనిలో పిల్లలు ఏమి చేయగలుగుతారో గుర్తించి రాసుకోవాలి)

(చెప్పబోయే పాఠ్యాంశాన్ని బోధించిన తర్వాత, పైన తెలిపిన సామర్థ్యాల వారీగా పిల్లలు సంబంధిత పాఠ్యాంశంలో ఏయే విద్యాప్రమాణాలు సాధించగలరో వాటిని గుర్తించి రాయాలి.)

**V. పరిచయం :**

1) పిల్లలను పలకరించడం (ఆప్యాయతతో) Greetings : పిల్లలను ఉపాధ్యాయుడే ముందుగా పలకరించాలి. వారిని ఆప్యాయతతో, వారి సమస్యలు గురించి చర్చించడం ద్వారా ఉపాధ్యాయుడు తమ గురించి ఆలోచిస్తారు, తమకోసం ఉన్నారనే భావన కల్గించడం.

2) పూర్వ భావనల పరిశీలన / పూర్వభావనల పరిశీలన (Testing of Priorities, Concept mapping, knowledge) :

- చెప్పబోయే పాఠ్యాంశమునకు సంబంధించిన పూర్వభావనలు పిల్లలు ఏమేరకు కలిగిఉన్నారో ఉపాధ్యాయుడు కింది వాటినుపయోగించి తెలుసుకోవాలి.
- పిల్లల గత అనుభవాలను / ఏదేని సందర్భం / సంఘటన / నిజజీవిత సన్నివేశం / కృత్యం / ఆటలు మొదలగు వాటి ద్వారా, లేక Mind mappinig / Brain storming పద్ధతుల ద్వారా చేయాలి.
- Concept mapping అనగా పాఠంపేరు లేక భావనలు నల్లబల్లపై రాసి, ఆ భావనలపై పిల్లలకు ఏమి తెలుసో చెప్పించి టీచర్ నల్లబల్లపై రాయాలి.

3) శీర్షిక ప్రకటన (Announcement of the topic) :

చెప్పబోయే పాఠ్యాంశం గురించి చర్చిస్తూ ఉపాధ్యాయుడు శీర్షిక ప్రకటన చేయాలి. దీనివల్ల పిల్లలు ఆరోజు తాము ఏం నేర్చుకోబోతున్నారో తెలుస్తుంది.

4) పాఠ్యాంశం యొక్క ప్రాధాన్యత (Need & Relevence of the Topic) :

పిల్లలు నేర్చుకునే భావన / అంశం యొక్క ప్రాధాన్యతను నిత్య జీవితంలో వాటి వినియోగాన్ని, నేర్చుకునే అవసరాన్ని పిల్లలకు తెలియజేయాలి.

5) బోధనాభ్యసన సామాగ్రి (Teaching Learning Material) :

పాఠ్యాంశబోధనకు / భావనల విస్తృత అవగాహనకు అనువయిన సామాగ్రిని తప్పక తయారుచేసి పిల్లలతో తరగతిగదిలో వినియోగింపజేయాలి.

## VI. ప్రదర్శన - చర్చ (Presentation & Discussion) :

1) చదవడం (Reading) :

- పాఠ్యపుస్తకంలోని పాఠ్యాంశాన్ని (నేర్చుకోబోయే భావనకు చెందినవి) పిల్లలచే చదివించాలి. అందులోని కీలకపదాలు / సాంకేతిక పదాలు / అర్థంకాని అంశాలు / గుర్తులను పిల్లలచే గుర్తింపజేసి వాటిని ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాసి పిల్లలతో చర్చపంజేస్తూ వాటిని గురించి అవగాహనపరచాలి.

2) భావనపరిచయం (Activity for understanding the concept) :

- భావనలను పిల్లలు మరింత విస్తృతంగా అవగాహన పరచుకోవడానికి కృత్యంను నిర్వహిస్తూ (అందరు పిల్లలను కృత్యంలో పాల్గొనేలా చూస్తూ) పిల్లలచే చర్చింపజేయడం ద్వారా భావనను అవగాహనపరచాలి. వీటిని ఎక్కువగా ఉదాహరణల ద్వారా నిత్యజీవిత సందర్భాలతో అనుసంధించాలి.

3) సమస్య సాధన (Problem Solving) :

- భావనను అర్థం చేసుకున్న పిల్లలు దానికి సంబంధించిన సమస్యా సాధనను సోపానాలననుసరించి ఏ విధంగా సాధించాలో నల్లబల్లపై సమస్యను రాసి సమస్యాసాధనను పిల్లలతో చర్చింపజేస్తూ అవగాహన పరచాలి.

**VII. మాదిరి సమస్య సాధన (Model Problem Solving) :**

- నల్లబల్లపై సాధింపజేసిన సమస్యలాంటిదే, మరొక సమస్యను నల్లబల్లపై రాసి పిల్లలచే వారి నోటు పుస్తకములలో వ్యక్తిగతంగా సాధింపజేయాలి.
- పిల్లలు సమస్యను సాధించిన తర్వాత వారిని ముగ్గురు / నలుగురు చొప్పున గ్రూపులుగా చేసి వారు చేసిన సమస్య సాధనను గ్రూపులలో చర్చింపజేయాలి.
- గ్రూపులలో పిల్లలు సమస్యా సాధనపై చర్చిస్తున్న విధమును పరిశీలించాలి.
- పిల్లలు సమస్యాసాధనలో చిన్న చిన్న తప్పులు చేస్తున్నట్లయితే వారే తప్పును సరిదిద్దుకునేలా సందర్భాలు కల్పించాలి లేదా చర్చింపజేయాలి.
- ఒక వేళ పిల్లలు సమస్యాసాధనలో ఎక్కువ తప్పులు చేసినట్లయితే ఆ సమస్యను నల్లబల్లపై రాసి సమస్యాసాధనను మరొకసారి పిల్లలతో పూర్తి తరగతిలో చర్చింపజేస్తూ వివరించాలి.

**VIII. పునశ్చరణ (Recaptulation) :**

పిల్లలు ఆరోజు / ఆ పీరియడ్‌లో నేర్చుకున్న భావనలు / అంశాలను మరొకసారి పునశ్చరణ గావించాలి. అనగా నేర్చుకున్న అంశాలు ఒక్కొక్కరిచే చర్చింపజేస్తూ (mindmapping మొదలగు వాటిద్వారా) బోర్డుపై రాస్తూ పునశ్చరణ గావించాలి. లేదా ఉపాధ్యాయుడు తానే ఆ రోజు చర్చించిన అంశాలను ఒక్కొక్కటిగా బోర్డుపై రాసి తెలియజేయాలి.

**IX. ఇంటి పని (Home Work) / అభ్యాసం :**

- ఆ పీరియడ్‌లో నేర్చుకొన్న భావనలకు చెందిన సమస్యలు (ఇవి చేయండి, ప్రయత్నించండి, అభ్యాసంలోని సమస్యలు) పిల్లలకు అభ్యాసం కోసం ఇవ్వాలి. స్వంతంగా పిల్లలనే చేయమనాలి. సాధ్యమైనంతవరకు సమస్యలు తరగతిగదిలోనే చేయించాలి. ఒకవేళ సమయం చాలకపోతేనే ఇంటిదగ్గర చేయమనాలి.
- పిల్లలు చేసినవాటిని పరిశీలించి తప్పక సరిచేయాలి.

**సూచన :** పిల్లల్లో భావనల అవగాహనకు బాగా ప్రయత్నించాలి. భావనల అవగాహన బాగా అయితే వాటికి సంబంధించిన లెక్కలు చేయడానికి పిల్లలు ప్రయత్నిస్తారు. దీనికోసం ఉదాహరణలుగా నిత్యజీవిత సందర్భాలు ఇవ్వాలి. గణిత భావనలు అవగాహన కోసం, ఉదాహరణల కోసం, మంచి కృత్యాల కోసం ఉపాధ్యాయుడు ఇతరగ్రంథాలు (reference books) చదవాలి. దీనికోసం తాను ఎంత సమయం కేటాయిస్తున్నాడు, ఎంత సామాగ్రి, మెటీరియల్ (Notes) తయారుచేస్తున్నాడు అనేది అతిముఖ్యమైన అంశం. దీనిపై గుణాత్మకత (Quality) అనేది ఆధారపడి ఉంది. "గణితం అంటే లెక్కలు చేయడం మాత్రమే కాదు. భావనలపై మంచి పట్టు ఉండి విద్యాప్రమాణాలు సాధించడం."

## విజ్ఞానశాస్త్రం - బోధనా సోపానాలు

తరగతికి తగినవిధంగా ఉపాధ్యాయుడు సామాన్యశాస్త్రం ( భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం ) బోధించేటప్పుడు విద్యాప్రమాణాల సాధనను దృష్టిలో ఉంచుకుని సామాన్యశాస్త్ర బోధనా లక్ష్యాలు సాధించేందుకు అనువుగా బోధనాభ్యసన వ్యూహాలు రూపొందించుకోవాలి.

- ప్రతి పాఠానికి ఒకే తరహా బోధన కాకుండా పాఠ్య విషయం ఆధారంగా ప్రయోగం, పరిశీలన, సమాచార సేకరణ, క్షేత్రపరిశీలన, ఇంటర్వ్యూ, ప్రాజక్ట్ మొదలైన వ్యూహాలను ఎంపిక చేసుకొని అమలు చేయడం.
- పాఠ్యాంశాన్ని చదివి వినిపించడం కాకుండా పిల్లలే పాఠం చదివి దానిలోని విషయాన్ని చర్చలు, ప్రశ్నల ద్వారా విశ్లేషించేందుకు అవకాశం కల్పించడం.
- పిల్లలు ప్రశ్నించడానికి తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి తగిన వాతావరణం నెలకొల్పడం.
- పాఠంలోని భావనలను అర్థంచేసుకోవడానికి ప్రయోగాలు నిర్వహించేటప్పుడు పిల్లలు పరికరాలు అమర్చడం, పరిశీలించడం, నమోదుచేయడం, దీనిని విశ్లేషించడం, నిర్ధారణకు రావడం మొదలైన ప్రక్రియానైపుణ్యాలను పెంపొందించడానికి ప్రయత్నించడం.
- తరగతి గది చర్చలలో పిల్లలు కేవలం 'సరైన సమాధానాలు' మాత్రమే చెప్పాలని ఆలోచించకుండా వారి భావాలు స్వేచ్ఛగా వ్యక్తీకరించినప్పుడు అంగీకరించడం.
- ఉపాధ్యాయుడు బహుళ సమాధానాలు వచ్చే ప్రశ్నలు వేయడంద్వారా పిల్లలు ఆలోచించేందుకు అవకాశం కల్పించడం.
- ప్రయోగాలు నిర్వహించేటప్పుడు వేరు వేరు ప్రత్యామ్నాయాలు (Variables) అడుగుతూ, ప్రశ్నిస్తూ ఫలితాలను ఊహించడం, నమోదుచేయడం కోసం ప్రయత్నించాలి.
- పాఠ్యాంశబోధనకు అవసరమైనప్పుడు స్థానికంగా ఉండే వృత్తి నిపుణులు, విషయ నిపుణులను పాఠశాలకు ఆహ్వానించి వారితో పిల్లలకు బోధన చేయించాలి.
- పిల్లలు జట్లలో పనిచేయడానికి అనువైన కృత్యాలు రూపొందించడం ద్వారా పిల్లలతో పరస్పరం సహకారం, ఇచ్చిపుచ్చుకోవడం వంటి గుణాలు పెంపొందించేలా చూడాలి.
- పాఠ్యాంశ బోధనకు అనుగుణంగా అవసరమైన పరికరాలు, సామాగ్రి ముందుగా సిద్ధంచేసుకోవాలి. అవసరమైన గ్రంథాలయ పుస్తకాలను పరిశీలించి పాఠానికి అనుబంధ అంశాలు సిద్ధం చేసుకోవడం వల్ల పాఠ్యాంశాన్ని మరింత విపులంగా, విశ్లేషణాత్మకంగా బోధించాలి.
- తరగతి గది బోధనలో ఉపాధ్యాయుడు, పిల్లలు సాధించిన సామర్థ్యాలను గుర్తించడం, ఎంత వరకు సాధించారో మాపనం చేయడం బోధనలో భాగంగా నిర్వహించాలి.
- మాపనం ద్వారా వచ్చిన ఫలితాలు విశ్లేషించి పిల్లలకు ఫీడ్‌బ్యాక్ ఇవ్వడం ద్వారా సామర్థ్యాల సాధనలో ప్రగతికి కృషిజరగాలి.

### సైన్స్‌ను ఎలా బోధించాలి?

విజ్ఞానశాస్త్ర తరగతిగది ప్రశ్నలకు, పరిశోధనలకు చేస్తూ నేర్చుకోడానికి, చర్చలకు వేదికగా ఉండాలి. అంటే సైన్స్ స్వభావాన్ని, విద్యా లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ జరగాలి. పాఠ్యపుస్తకంలో ఉన్న

సమాచారాన్ని చదివి వినిపించడం, వివరించడం, ప్రశ్నలకు సమాధానాలు బట్టీపట్టించడం మొదలైనవి విజ్ఞానశాస్త్ర తరగతి స్వభావానికి పూర్తిగా విరుద్ధమైన ప్రక్రియలు. కాబట్టి పిల్లల్ని ఆలోచింపజేసేందుకు ఉత్తేజాన్ని కలిగించే ప్రశ్నలద్వారా చర్చలు జరపడం, తమ అనుభవాలు జోడించి భావనలను అర్థంచేసుకునేందుకు వీలుగా కృత్యాలు నిర్వహించడం అవసరం.

సైన్స్ నేర్చుకోవడం ప్రశ్నతోనే ప్రారంభమవుతుంది. కాబట్టి ఉపాధ్యాయుడు పాఠ్యవిషయం పట్ల పిల్లలకు కలిగే సందేహాలు స్వేచ్ఛగా వ్యక్తీకరించేలా, ప్రశ్నించేలా ప్రోత్సహించాలి. తమ అనుభవాలను వివరించడానికి వీలుగా చర్చలుండాలి. పాఠ్యపుస్తకంలోని భావనలకే పరిమితం కాకుండా ఆయా భావనల పూర్వాపరాలను తెలుసుకోడానికి అనుబంధ అంశాలు జోడించాలి. శాస్త్రీయ ఆవిష్కరణలేవీ ఒకేసారి పుట్టుకురాలేదు. అవి పరమ సత్యాలు కూడా కావు. నిరంతరం జరుగుతున్న, జరుపుతున్న పరిశోధనల వల్ల ప్రస్తుతం మనం ఈ విషయాలు తెలుసుకో గలుగుతున్నాయని ఇవి శాశ్వతం కాదనీ భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలు జరగవచ్చుననే శాస్త్రీయ ఆలోచనను పెంపొందించే సైన్స్ – చారిత్రక నేపథ్యాలను పిల్లలకు వివరించాలి. వాటిపై చర్చించాలి.

పిల్లలు పరిసరాలను పరిశీలించడం, పరిశోధించడం ద్వారా విజ్ఞానశాస్త్ర భావనలు అర్థంచేసుకొనేందుకు వీలుండాలి. ఇందుకోసం పాఠ్యపుస్తకంలో సూచించిన ప్రయోగాలు నిర్వహించాలి. ప్రయోగం చేయకుండానే ఫలితాలు వివరించినట్లయితే పిల్లల్లో తప్పుడు భావనలు బలపడే ప్రమాదం ఉంది. మౌలికాంశాలు కూడా తెలియకపోతే ఉన్నత తరగతులలో సైన్స్ నేర్చుకోడం క్లిష్టంగా మారుతుంది. కాబట్టి ప్రయోగాన్ని నిర్వహించడమనేది కేవలం ఒక ప్రదర్శన మాదిరిగా కాకుండా పిల్లలు చేస్తూ నేర్చుకోడానికి, ఫలితాల ఆధారంగా చర్చించడానికి, నిర్ధారణకు రావడానికి వీలుగా ఉండాలి. విజ్ఞానశాస్త్ర తరగతిలో ప్రశ్నించడం, చర్చించడం, వ్యక్తిగత–జట్టు–మొత్తం తరగతి కృత్యాలు నిర్వహించడం, ప్రాజెక్టుపనులు చేయడం, ఇంటర్వ్యూలు నిర్వహించడం, సెమినార్, సింపోజియం నిర్వహించడం, సమాచారం సేకరించడం – నివేదికలు రాయడం – విశ్లేషించడం, బొమ్మలు గీయడం, నమూనాలు చేయడం, క్విజ్ నిర్వహించడం, లేఖలు, వ్యాసాలు, నినాదాలు రాయడం, ప్రత్యామ్నాయ పరికరాలు తయారుచేయడం, వాటిని ఉపయోగించి ప్రయోగాలు నిర్వహించడం, క్షేత్రపర్యటనలు చేయడం మొదలైన బోధనా వ్యూహాలను అవసరానికి తగినట్టుగా ఉపయోగించాలి.

ఒక పీరియడ్ బోధనలో ఉపాధ్యాయుడు ఏఏ సోపానాలు పాటించాలో పరిశీలిద్దాం.

I. ఉపోద్ఘాతం :
1. పలకరింపు
2. మైండ్‌మ్యాపింగ్
3. శోధనాత్మక ప్రశ్నలు
4. పాఠం పేరు చెప్పడం

II. పాఠం చదవడం :
1. పాఠం చదవడం, అర్థంకాని పదాలు, భావనలు గుర్తించడం.
2. జట్లలో చర్చించడం
3. ఉపాధ్యాయుడు బోర్డుమీద రాసి వివరించడం

III. కృత్యాల నిర్వహణ – భావనల అవగాహన :
1. జట్లలో కృత్యాలు చేయడం
2. నివేదికలు తయారుచేయడం, బొమ్మలు గీయడం, గ్రాఫులు, నమూనాలు రూపొందించడం.

IV. ప్రదర్శన – చర్చ :

1. పిల్లలు రూపొందించిన నివేదికలు, బొమ్మలు, నమూనాలు, గ్రాఫులు ప్రదర్శించడం.
2. ఆలోచనాత్మక ప్రశ్నలు నల్లబల్లపై రాసి పిల్లల ప్రదర్శనల ఆధారంగా పాఠ్యాంశాన్ని వివరించడం, చర్చించడం.

V. ముగింపు – మూల్యాంకనం :

1. పాఠ్యాంశంలో చర్చించిన భావనలన్నింటిపై క్లుప్తంగా ముగింపు ఇవ్వడం.
2. ప్రశ్నలకు పిల్లలు సొంతంగా సమాధానాలు రాయడం, తర్వాత పీరియడ్‌కు అవసరమైన పాఠం చదవడం, కావల్సిన సామగ్రి, సమాచారం సేకరించుకు రావడం.

యూనిట్ బోధన ద్వారా సాధించే విద్యాప్రమాణాలు లేదా లక్ష్యాలు, పాఠం ప్రాధాన్యతలను గురించి మొదటి పీరియడ్‌లో మాత్రమే చర్చించాలి

**సాధించాల్సిన విద్యాప్రమాణాలు:** విజ్ఞాన శాస్త్రానికి నిర్దేశించిన 7 విద్యా ప్రమాణాలను ఆ పాఠం పూర్తయ్యేసరికి సాధించేందుకు ప్రయత్నించాలి. కాబట్టి ఒక పీరియడ్‌లో ఏఏ భావనలున్నాయో గమనించి వాటికి అనుకూలంగా విద్యాప్రమాణాలు నిర్ధారించుకోవాలి.

**పాఠం ప్రాధాన్యత:** ఈ పాఠం ఎందుకు నేర్చుకోవాలి? తద్వారా పిల్లలకు ఏమి లాభం అనే కోణంలో ఉపాధ్యాయుడు పాఠం ప్రాధాన్యతను వివరించాలి. దీనివల్ల పాఠం ఎందుకు నేర్చుకుంటున్నామో పిల్లలు అర్థం చేసుకోగలుగుతారు.

## 1. Mind Maping చేయించుట:

**పలకరింపు:** పిల్లలను పలకరించడానికి 'గుడ్‌మార్నింగ్ పిల్లలూ', 'పిల్లలూ బాగున్నారా' అనే కాకుండా రిథమిక్ చప్పట్లు వంటి చిన్నచిన్న ఆటలు, ఆలోచింపజేసే పజిల్స్, సగం బొమ్మ లేదా బొమ్మలో కొంత భాగం ఇచ్చి ఆలోచింపజేయడం మొదలైన పద్ధతుల్లో పలకరించవచ్చు.

**మైండ్‌మ్యాపింగ్ చేయించడం:** ప్రతి పాఠానికి ప్రారంభ పీరియడ్‌లో మాత్రమే మైండ్‌మ్యాపింగ్ చేయించాలి. సరయిన కీలక పదాన్ని నల్లబల్లపై రాసి పిల్లలకు ఆ అంశంపట్ల ఉన్న భావనలు, అభిప్రాయాలు, ఉదాహరణలు, లక్షణాలు, ధర్మాలు వారి మాటల్లో సొంతంగా చెప్పించి నల్లబల్లపై రాయాలి. ఇది పాఠం పేరు రప్పించడానికి చేసే ప్రయత్నం కాదు. కొన్నిసార్లు పాఠంపేరే కీలకపదంగా ఉంటుంది. అయితే అన్నిసార్లు ఇలా వీలుకాదు. పాఠానికి సంబంధించిన దగ్గరి భావనను కీలకపదంగా ఇవ్వాలి.

**శోధనాత్మక ప్రశ్నలు అడగడం:** పిల్లలను ఆలోచింపజేయడానికి కీలకంపదం ఆధారంగా సంబంధిత భావనలను చెప్పించడానికి Probing Questions (శోధించే ప్రశ్నలు) అడుగుతూ చర్చిస్తూ కీలక అంశాలను నల్లబల్లపై రాయాలి. పాఠ్యాంశం నేర్చుకోవడానికి ఆసక్తి కల్గించేలా పిల్లలను పురికొల్పాలి. పాఠ్యాంశ భావనలను నేర్చుకొనేందుకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలి. (పాఠం ప్రారంభ పీరియడ్‌లో మాత్రమే మైండ్‌మ్యాపింగ్ చేయించాలి. తరువాత పీరియడ్లలో శోధనాత్మక ప్రశ్నలద్వారా లేదా ముందు పీరియడ్‌లో నేర్చుకున్న అంశాలపై ఆలోచనాత్మక ప్రశ్నల ద్వారా పీరియడ్‌ను ప్రారంభించాలి.)

**2. పాఠ్యపుస్తకం చదవడం - కీలకపదాలు గుర్తించడం (Reading - Recognising Key Words)**

పాఠ్యబోధనలో ఆ రోజు పీరియడ్‌కు నిర్ధారించుకున్న సిలబస్‌లో బోధించవలసిన పాఠ్యభాగాన్ని విద్యార్థులతో వ్యక్తిగతంగా చదివించాలి. పాఠాన్ని చదువుతూ వారికి అర్థంకాని, నూతనంగా పరిచయమైన పదాలను, భావనలు గుర్తింపజేయాలి. వాటిని ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాయాలి. వాటిని గురించి జట్లలో చర్చింపజేయాలి. ఉపాధ్యాయుడు వివరణ ఇవ్వాలి. పాఠంలో ఏఏ అంశాలు తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించమనాలి.

**3. కృత్యాల నిర్వహణ - భావనల అవగాహన (Activities):**

పాఠ్యాంశ భావనలను అవగాహన చేసుకోవడానికి, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ప్రశ్నలు అడగాలి. సమస్యల పరిష్కారానికి పరికల్పనలు చేయాలి. పరికల్పనలను నిర్ధారణ చేసుకోవడానికి ప్రయోగాలు చేయించాలి. ఇందుకు కావలసిన పరికరాలను అమర్చుకోడం, ప్రయోగం చేయడం, నమోదు చేయడం, సమస్యా సాధనలో భాగంగా వ్యక్తిగతంగా, జట్లలో వివిధ ప్రక్రియా నైపుణ్యాల ద్వారా సమాచార సేకరణలు, విశ్లేషణలు చేయించాలి. ప్రాజెక్టులు నిర్వహించాలి. ఫలితాలను విశ్లేషించమనాలి.

నేర్చుకున్న భావనలను బొమ్మలు గీయడం, భాగాలు గుర్తించడం ద్వారా వ్యక్తీకరించాలి. క్రమానుగతాలు, ప్రక్రియలు, పరిశీలనాత్మక పనులను తెలిపే పటాలు గీయడం, నమూనాలు, ప్రత్యామ్నాయ పరికరాలు తయారుచేయించాలి. పాఠ్యాంశంలోని విజ్ఞానశాస్త్ర సూత్రాలలోని, ఆవిష్కరణలలోని గొప్పదనాన్ని గుర్తించి ప్రశంసించే గుణాన్ని అభివృద్ధిపరచడానికి వారితో మాట్లాడించాలి. జీవ వైవిధ్యాన్ని గుర్తించి పరిసరాలను పరిరక్షించే స్పృహను పెంపొందించాలి. తరగతి గదిలో పొందిన జ్ఞానాన్ని నిజజీవితంలో వినియోగించుకునేలా అన్వయం చేసుకునేలాకృత్యాలు చేయించాలి.

పై భావనల అవగాహన కోసం తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలో కింది కృత్యాలను నిర్వహించాలి.

1. ప్రయోగాలు, ప్రాజెక్టులు, క్షేత్రపరిశీలనలు, సమాచార సేకరణలు, పట్టికలు రూపొందించడం.
2. పట్టికలలోని సమాచారం విశ్లేషించడం, ఫలితాలను నిర్ధారించడం.
3. ఇంటర్వ్యూ, క్విజ్, సెమినార్, సింపోజియంలు నిర్వహించడం.
4. చేసిన ప్రయోగాలు, పరిశీలనలకు విధానాలు, నివేదికలు రాయడం.
5. పరిశీలనలు, ప్రయోగాలకు చెందిన పటాలు, గ్రాఫులు గీయడం, బొమ్మలు గీసి భాగాలు గుర్తించి, వివరించడం, నమూనాల తయారుచేయడం
6. విజ్ఞానశాస్త్ర చారిత్రక అంశాలను, కథలను, పరిశోధనలను చదివించడం.
7. వ్యాసాలు, పోస్టర్లు, లోగోలు, పాటలు, కథలు, కార్టూన్‌లు తయారుచేయించడం.
8. గోడ పత్రిక, పిల్లల డైరీ, పాఠశాల మ్యాగజైన్, థియేటర్ డే, సారస్వత సంఘ సమావేశం నిర్వహించడంకోసం సమాచారాన్ని రూపొందించడం.

(**సూచన:** పీరియడ్ పథకంలో ఈ సోపానం అంశాన్నిబట్టి మారుతూ ఉంటుంది. పీరియడ్‌లో ఎంపిక చేసుకున్న అంశం ఆధారంగా ఏ అంశాన్ని ఎలా నిర్వహించాలో నూతన పాఠ్యపుస్తకం అంశాల వివరణ అధ్యాయంలో చూడండి.

ఆ సూచనల ఆధారంగా మీ పథకంలో ఈ సోపానాన్ని తయారు చేసుకోండి. ఉపాధ్యాయులు కృత్యానికి అవసరమైన సామగ్రి,పరికరాలు, వస్తువులు మొదలైన అవసరమైన అంశాలు సేకరించి సిద్ధం చేసుకోవాలి. ఒకవేళ ఏ కృత్యం లేకుండా కేవలం సమాచారం మాత్రమే ఉన్నప్పుడు దానిపై ఆలోచనాత్మక ప్రశ్నలను బోర్డు మీద రాసి వాటిపై పిల్లలతో చర్చించాలి.)

**4. ప్రదర్శన - చర్చ (Demonstration - Discussion)**

భావనల అవగాహనకోసం పిల్లలు అనేక కృత్యాలలో పాల్గొంటారు. వివిధ అంశాలను రూపొందిస్తారు. వాటన్నింటిని తరగతి గదిలో ప్రదర్శింపజేయాలి. వాటిపై చర్చించాలి. ప్రధానాంశాలను బోర్డుపై రాయాలి. వాటి ఆధారంగా పిల్లలు రూపొందించిన అంశాలను విశ్లేషించాలి. పాఠ్యాంశాన్ని విశ్లేషించడానికి, చర్చించడానికి తోడ్పడే ఆలోచనాత్మక ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి.

**5. ముగింపు - మూల్యాంకనం (Conclusion - Evaluation)**

బోధనాభ్యసనంలో చివరిగా పిల్లలు తాము నేర్చుకున్న అంశాలను పునశ్చరణ చేసుకునేందుకు అవకాశం కల్పించాలి. దీనిలో ఉపాధ్యాయుడు అనేక పద్ధతులు పాటించవచ్చు. పిల్లలచే ఒక్కొక్క అంశాన్ని చెప్పించి ముగింపునివ్వడం, ఒక విద్యార్థితో ముగింపునిప్పించడం లేదా ఉపాధ్యాయుడే ముగింపునివ్వడం మొదలైనవి.

మూల్యాంకనం రెండు విధాలుగా జరగాలి. పాఠ్యబోధన జరుగుతున్నప్పుడు అంతర్భాగంగా జరగాలి. పాఠ్యబోధన అనంతరం జరగాలి.

- వైవిధ్య ప్రతిస్పందనలకు మూల్యాంకనంలో అవకాశమివ్వాలి.
- పాఠ్యపుస్తకంలో ఉండే అంశాలపై - జట్లలో చర్చించండి. ఏం గమనించారో రాయండి. పట్టిక నింపండి మొదలైన శీర్షికలన్నీ బోధనలో భాగంగానే జరగాలి. (ఫార్మాటివ్ అస్సెస్‌మెంట్) పాఠం చెప్పడం, మూల్యాంకనం చేయడం రెండూ ఒకేసారి జరుగుతాయన్నమాట.
- మూల్యాంకనం నిర్ణీత సమయంలో కాకుండా సందర్భానుసారంగా నిర్వహించబడాలి.
- పాఠ్యాంశంలోని కీలకపదాలపై విద్యార్థుల అభిప్రాయాలను భావనలను వివరించమనాలి.
- ఆ పీరియడ్‌లో నేర్చుకున్న పాఠ్యాంశానికి సంబంధించి మనమేం తెలుసుకున్నాం శీర్షికలోని అంశాలను జట్లలో చర్చించమనాలి. సొంతంగా స్పందనలను రాయమనాలి.
- 'అభ్యసనాన్ని మెరుగుపరుచుకుందాం' శీర్షికలోని అంశాలను వ్యక్తిగతంగా చేయించాలి.
- పిల్లల నోటుపుస్తకాలను, కృత్య పత్రాలను తోటి విద్యార్థులతో గానీ, ఉపాధ్యాయుడు గానీ పరిశీలించాలి.
- ఇంటిపనికోసం కృత్యాలు కల్పించాలి.

ఇలా పై సోపానాల ప్రకారం ఉపాధ్యాయుడు బోధనాభ్యసన వ్యూహాలను అమలుచేయాలి. బట్టీపట్టడం, వల్లె వేయడం, పుస్తకాలలోని, గైడ్లు ప్రశ్నల బ్యాంకులలోని అంశాలను ఎత్తిరాయడం లేదా యాంత్రికంగా చదవటం వంటి యాంత్రికమయిన విధానాలకు బదులు బోధనాభ్యసన వ్యూహాలు పిల్లలు అర్థవంతంగా నేర్చుకోవడానికి దోహదపడాలి.

- పరస్పర ప్రతిచర్యలు (Interactions), స్వీయవ్యక్తీకరణ (Self expression), ప్రశ్నించడం (Questioning) వంటివి బోధనాభ్యసన ప్రక్రియల్లో కీలకం కావాలి.
- ప్రయోగాలు, అన్వేషణలు, కృత్యాలు, ప్రాజెక్టు పనులు, క్రీడలు మొదలుగునవి బోధనావ్యూహాల్లో, బోధనాభ్యసన ప్రక్రియల్లో కీలకం కావాలి, అంతర్భాగం కావాలి.

- బోధనాభ్యసన వ్యూహాలంటే ఉపాధ్యాయులు వివరించడం లేదా చదివి వినిపించడం కాదు. ఉపాధ్యాయులు పిల్లలు నేర్చుకోవడాన్ని ప్రేరేపించేలా, పాల్గొనేలా చేయాలి. అవసరమగు సామాగ్రిని ఉపయోగించాలి. అందుబాటులో ఉంచాలి. అభ్యసన వాతావరణాన్ని కల్పించాలి.
- పిల్లలు వ్యక్తిగతంగా, తోటివారితో ఉపాధ్యాయుల ద్వారా, సామాగ్రి ద్వారా అభ్యసించేలా బోధనాభ్యసన వ్యూహాలు, ప్రక్రియల నిర్వహణ ఉండాలి. పిల్లల అభ్యసన సమయం పూర్తిగా సద్వినియోగం కావాలి.
- పిల్లలందరూ తమ సొంత భాషలో నేర్చుకోవడానికి అనువైన ఏర్పాట్లు/వాతావరణం ఉండాలి. ఉపాధ్యాయులు పిల్లల భాషను వినియోగించాలి.
- బోధనాభ్యసన వ్యూహాల నిర్వహణ పిల్లల అనుభవాలు, పూర్వాజ్ఞానం ఆధారంగా ప్రారంభం కావాలి.
- స్థానిక కళలు, ఉత్పాదక అంశాలు, శ్రమజీవుల అనుభవాలను బోధనాభ్యసన వ్యూహాల్లో, ప్రక్రియల్లో వనరులుగా ఉపయోగించాలి.

సమర్థవంతమయిన పాఠశాల నిర్వహణలో పిల్లలు నేర్చుకోవడమనేది ఒక కీలకమయిన అంశము. ఇది ఉపాధ్యాయుడు అనుసరించే బోధనా వ్యూహాలపై ఆధారపడి ఉంటుంది. తరగతి గదిలో పిల్లలు జ్ఞాన నిర్మాణం చేసుకోవాలంటే ఉపాధ్యాయుడు వివిధ రకాలయిన బోధనా వ్యూహాలను అమలు చేయాలి.

## భాష - బోధనాభ్యసన ప్రక్రియలు

భాషా బోధనలో ఉపాధ్యాయులు సోపానాల ప్రకారం బోధించాలి. ఇందుకనుగుణంగా పాఠ్య పుస్తకాల్లోని పాఠాలలోని విషయాలను పొందుపరచారు. ఏ పాఠమైనా నాలుగు విభాగాలుగా ఉంటుంది. అవి:

**1. ఉన్ముఖీకరణ–** ఇందుకోసం ఆలోచింపజేసే చిత్రాలతో కూడిన ప్రశ్నలు, సన్నివేశాలు, సంఘటనలు, పద్యాలు, సూక్తులు, నినాదాలు, కార్టూన్లు మొదలగునవి ఉన్నాయి. వీటిని అడగడం ద్వారా పిల్లల్ని పాఠ్యాంశ ఇతివృత్తం వైపు సంసిద్ధులను చేయవచ్చు. అట్లే కవి పరిచయం, పాఠ్యాంశ నేపథ్యం, ఉద్దేశం మొదలగు వివరాల ద్వారా పాఠం వైపు పిల్లల్లో ఆసక్తి పెంపొందించవచ్చు. ఇందుకోసం ఒక పీరియడ్‌ను కేటాయించుకోవాలి.

**2. అర్థ సంగ్రహణం, పఠన కృత్యాలు–** 'విద్యార్థులకు సూచనలు' అనే పేరుతో గడిలో కొన్ని సూచనలున్నాయి. వీటిని పిల్లలతో చదివించి నిర్వహించాలి. పాఠ్యాంశ చిత్రం పరిశీలించడం, పాఠంలో విషయాన్ని ఊహించడం, పాఠం చదివి అర్థంకాని పదాలను గుర్తించడం, నిఘంటువు ద్వారా లేదా తోటివారితో చర్చించడం ద్వారా లేదా ఉపాధ్యాయుల ద్వారా అర్థాలను తెలుసుకోవాలి. ఈ పనులు చేయడానికి ఒక పీరియడ్‌ను కేటాయించుకోవాలి.

**3. పాఠ్యాంశంలోని విషయంపై చర్చ, అవగాహన–** పాఠంలోని విషయాన్ని పిల్లలతో చదివించడం, అంశం ఆధారంగా పిల్లలను ఆలోచింపజేయడం, సమకాలీన పరిస్థితులకు అన్వయించడం, రచయిత, కవి ఆంతర్యాన్ని గ్రహించడం, పాఠంలోని విషయంతో ఏకీభవించడం లేదా విభేదించడం, భాషా శైలిని ప్రశంసించడం వంటి పనులు పాఠ్యాంశ బోధనా సమయంలో జరగాలి. పాఠం బోధించడం అంటే పాఠంలోని విషయాన్ని తిరిగి వివరించడం కాదు. దాని ఆధారంగా పిల్లల్ని ఆలోచింపజేసి సృజనాత్మకత, కల్పనాశక్తి, విశ్లేషణాశక్తి, విమర్శన దృక్పథాన్ని పెంపొందింపజేయాలి. ఈ పనులు చేయడానికి సగటున మూడు నుండి నాలుగు పీరియళ్ళు కేటాయించుకోవాలి.

**4. సామర్థ్యాల సాధన కోసం అభ్యాసాలు చేయడం–** ఇందుకోసం ప్రతి పాఠంలో 'ఇవి చేయండి' పేరుతో సామర్థ్యాల ఆధారంగా అభ్యాసాలు ఉన్నాయి. వీటిని నిర్వహించడానికి ఒక్కొక్క సామర్థ్యానికి సగటున ఒక పీరియడ్

కేటాయించుకోవాలి. ఆ పీరియడ్‌లో పాఠ్య పుస్తకంలోని అభ్యాసాలను పిల్లలతో చేయించాలి. వాటికి పిల్లలే సొంతంగా రాసేలా చూడాలి. పిల్లలు రాసిన వాటిని పరిశీలించి, చర్చ ద్వారా దోషాలను నివారించాలి. అభ్యాసాలలో 'నేనివి చేయగలనా?' పేరుతో 8వ తరగతి వరకు స్వీయ మూల్యాంకన అభ్యాసం ఉంది. వీటిలోని అంశాలను పిల్లలు చేయగలరో లేదో వారినే గుర్తించమనాలి. 80% మంది పిల్లలు చేయగలిగినట్లయితే తదుపరి పాఠాన్ని బోధించాలి.

- భాషా సబ్జక్టులలో పిల్లలు పాఠ్యపుస్తకాలకు పరిమితం కాకుండా బాల సాహిత్యాన్ని, వార్తాంశాలను, మ్యాగజైన్లను, అదనపు పఠన సామగ్రిని చదివి నివేదికలు రాయాల్సి ఉంటుంది. కాబట్టి, బోధనాభ్యసన ప్రక్రియలు వీటిని దృష్టిలో ఉంచుకొని నిర్వహించాలి. పాఠాలలో ఇచ్చిన ప్రాజెక్టు పనులు, ప్రశంసాత్మక కృత్యాలు ఇందుకు ఉపయోగపడతాయి. వీటి ఆధారంగా పిల్లలు చదవడం, నివేదిక రాయడంపై అభ్యాసం పొందాలి.

## గణితం – బోధనాభ్యసన ప్రక్రియలు

గణితంలోని సామర్థ్యాల ఆధారంగా అధ్యాయాలు ఉన్నాయి. ప్రతి అధ్యాయంలో భావనలను పరిచయం చేయడానికి సన్నివేశాలు, సంఘటనలు, పూర్వ గణిత భావనలు, వాటికి సంబంధించిన సమస్యలతో విషయం ప్రారంభమైంది. వీటిని నిర్వహించడం ద్వారా గణిత భావనల పట్ల పిల్లలకు అవగాహనను పెంపొందించవచ్చు. గణిత భావనలను అవగాహన చేసుకున్న పిల్లలు వీటిని పద్ధతి ప్రకారం/ సోపాన క్రమం ప్రకారం చేయడానికి తగిన ఉదాహరణలను పొందుపరచారు. వీటిని తప్పనిసరిగా ఉపాధ్యాయుడు పిల్లలతో చర్చింపజేయాలి. అవగాహన కల్పించాలి. వీటిని అవగాహన చేసుకున్న తరవాత పిల్లలే 'ఇవి చేయండి (Do This)' అనే సమస్యలను సొంతంగా చేయాలి. ఒకవేళ వీటిని సాధించనట్లయితే పిల్లలకు గణిత భావనలు అర్థం కాలేదని గుర్తించాలి. అలాంటి సందర్భంలో గణిత భావనల పట్ల తిరిగి అవగాహన కల్పించాలి. 'ఇవి చేయండి' చేసిన తరవాత 'ప్రయత్నించండి (Try This)' లోని సమస్యలను సాధించాలి. వీటిలో ఉన్న సమస్యల కాఠిన్యత స్థాయి కొంచెం ఎక్కువగా ఉంటుంది. వీటిని అవసరమైతే జట్లలో కూడా చేయించవచ్చు. ఇలా వివిధ గణిత భావనలను పాఠ్యపుస్తకాల్లో ప్రవేశపెట్టారు. 'ఇవి చేయండి', 'ప్రయత్నించండి' తరవాత, ఆ అధ్యాయానికి సంబంధించిన అభ్యాసాలు ఉంటాయి. వీటిలోని సమస్యలను పిల్లలతో సాధింపజేయాలి. పిల్లలు వీటని చేసిన తరవాత చర్చ ద్వారా తప్పులు సవరించుకునేలా చూడాలి. ఇందుకనుగుణంగా పీరియళ్ళను కేటాయించుకోవాలి. పాఠశాలలోనే పిల్లలు గణిత సమస్యలను సాధించేలా చూడాలి.

- గణితంలో పిల్లలు భావనలను అవగాహన చేసుకోవడం, సమస్యలను సాధించడంతోపాటు భావనల ఆధారంగా సమస్యలను రాసే సామర్థ్యాన్ని పొందాలి. ఇందుకనుగుణంగా ఒక్కొక్క యూనిట్ పూర్తి కాగానే మాదిరి సమస్యలను పిల్లలే సొంతంగా రాసేలా చూడాలి. పిల్లలు రాసిన సమస్యలను ఇతర విద్యార్థులకు ఇచ్చి తప్పులు సరిదిద్దమనాలి, వాటిని సాధించమని కూడా చెప్పాలి. గణిత పాఠ్య పుస్తకాలలో ఇచ్చిన ప్రాజెక్టు పనులను చేయించాలి.

## విజ్ఞానశాస్త్రం – బోధనాభ్యసన ప్రక్రియలు

విజ్ఞానశాస్త్రంలోని పాఠాలు, సన్నివేశాలు, సంఘటనలు, కథనాలు, కీలక ప్రశ్నలతో ప్రారంభమయ్యాయి. వివిధ భావనలను పిల్లలకు పరిచయం చేయడానికి వ్యక్తిగత కృత్యాలు, జట్టు కృత్యాలు, సేకరణలు, ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు, కృత్యాలు, జట్టు పనులు మొదలగునవి ఉన్నాయి. పాఠంలోని విషయాన్ని పిల్లలతో చదివించి చర్చ కోసం ఉద్దేశించిన బాక్సులలోని ప్రశ్నలను అడగాలి. చర్చ ద్వారా భావనలపట్ల అవగాహన కల్పించాలి. పాఠ్యాంశంలోని వివిధ భావనలన్నీ అవగాహన కల్పించిన తరవాత కీలక పదాలు, అంశాల పట్ల పున:శ్చరణ చేయాలి. ఆ తరవాత 'అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి'లోని అభ్యాసాలను పిల్లలతో చర్చింపజేసి సొంతంగా రాసేలా చూడాలి. ఒక పాఠం/ యూనిట్‌లోని

భావనలను అవగాహనపరచడానికి 60% పీరియళ్ళను కేటాయించుకుంటే, మిగతా 40% పీరియళ్ళలో పిల్లలు అభ్యాసాలను సొంతంగా రాసేలా చూడాలి.

- విజ్ఞానశాస్త్రంలో ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు ముఖ్యమైనవి. పాఠాలలో వివిధ భావనలకు అనుగుణంగా ప్రయోగాలను పొందుపరిచారు. ఇందుకనుగుణంగా సామగ్రిని, పరికరాలను సిద్ధం చేసుకొని తప్పనిసరిగా ప్రయోగాలను నిర్వహించాలి. ప్రయోగ నిర్వహణకు ముందు పిల్లలను ఆలోచింపజేయాలి. పరికల్పనలు రూపొందింపజేయాలి. ఆ తరవాత ప్రయోగం నిర్వహించి పరిశీలనలను నమోదు చేయమనాలి. ప్రయోగానంతరం ఏం నేర్చుకున్నారు? ఎందుకిలా జరిగింది? కారణాలేమిటి? మొదలగు విషయాల గురించి చర్చించాలి.
- ప్రయోగాల నిర్వహణ అనంతరం పిల్లల చేత ల్యాబ్ రికార్డు రాయించాలి. దాన్ని పరిశీలించాలి.
- పాఠాలలో పొందుపరిచిన చిత్రాలను పిల్లల చేత పరిశీలింపజేయాలి. చిత్రాలను గీసేలా అభ్యాసం కల్పించాలి. చిత్రాల ఆధారంగా ప్రయోగాన్ని వివరించడం, పనిచేసే విధానాన్ని వివరించడం వంటివి పిల్లల చేత చెప్పించడం, రాయించడం జరగాలి.

## సాంఘికశాస్త్రం – బోధనాభ్యసన ప్రక్రియలు

సాంఘికశాస్త్రంలో కూడా కథనాలు, చిత్రాలు, ప్రశ్నలు, సన్నివేశాలు, సంఘటనలు, గ్రాఫ్‌లు, ప్రక్రియా చిత్రాలు వంటివి పొందుపరచారు. వీటిని తరగతిలో పిల్లలతో చదివించి చర్చ నిర్వహించాలి. ఇందుకోసం పాఠం మధ్యలో బాక్సుల్లో ప్రశ్నలు ఉన్నాయి. వీటితోపాటు అదనపు ప్రశ్నలు కూడా అడగాలి. ఏ పాఠాన్ని ప్రారంభించినా మేథోమథనంతో ప్రారంభం కావాలి. ఆ తరవాత పుస్తకంలోని విషయాన్ని చదివించి సాంకేతిక పదాలను, అర్థంకాని విషయాలను పిల్లలతో గుర్తింపజేయాలి. వీటిని అవగాహన కల్పించడానికి పాఠంలో ఇచ్చిన చిత్రాలు, సన్నివేశాలు, గ్రాఫ్‌లు, ప్రక్రియా చిత్రాలు, సమాచార పట్టికలను పిల్లలతో పరిశీలింపజేయాలి. ఆ తరవాత పాఠ్యాంశంలోని విషయానికి అనుగుణంగా సామర్థ్యాలాధారిత అభ్యాసాలను పిల్లలతో నిర్వహించాలి. సామర్థ్యాలు సాధించేలా చూడాలి. పాఠంలోని విషయం పట్ల అవగాహన కల్పించడానికి, చర్చించడానికి 60% పీరియళ్ళు కేటాయించుకోవాలి. మిగతా పీరియళ్ళలో అభ్యాసాలను పిల్లలు సొంతంగా రాసేలా చూడాలి.

- సాంఘిక శాస్త్రంలో పిల్లలు సమకాలీన అంశాల గురించి, సంఘటనల గురించి ప్రతిస్పందించగలగాలి. ఇందుకోసం సమాజంలో జరుగుతున్న సంఘటనలను నమోదు చేసి ప్రతిస్పందించడానికి నివేదిక రాయించాలి.
- పాఠాలలోని వివిధ భావనలను సమకాలీన, స్థానిక అంశాలతో మేళవించి ఆలోచింపజేసేలా చర్చలు, జట్టుపనులు నిర్వహించాలి. పాఠాలలోని విషయాన్ని చదివి వ్యాఖ్యానించేలా చూడాలి.
- పాఠాలలో పొందుపరిచిన మ్యాప్‌లను, ప్రక్రియా చిత్రాలను (Process diagrams), సమాచార పట్టికలను పరిశీలింపజేయాలి. వీటి ఆధారంగా వివిధ భావనలను పిల్లలు గ్రహించేలా ఆలోచింపజేసే ప్రశ్నలు అడగాలి. వీటిని పిల్లలు అర్థం చేసుకునేలా చూడాలి.
- తమకు తెలిసిన సమాచారాన్ని నివేదికల రూపంలో, పట్టికల రూపంలో ప్రదర్శించేలా అభ్యాసం కల్పించాలి.

## సహపాఠ్య కార్యక్రమాలు – బోధనాభ్యసన ప్రక్రియలు

భాషలు, భాషేతర సబ్జక్టులతోపాటు 'విలువల విద్య–జీవన నైపుణ్యాలు', 'కళలు–సాంస్కృతిక విద్య', 'వ్యాయామ, ఆరోగ్య విద్య', 'పని, కంప్యూటర్ విద్య'లను కూడా ప్రధాన సబ్జక్టులుగానే ప్రవేశపెట్టారు. వీటికి కూడా ఉన్నత పాఠశాలల్లో వారానికి మూడు (3) పీరియళ్ళ చొప్పున కేటాయించారు. వీటికి కేటాయించిన పీరియళ్ళలో ఉపాధ్యాయులు తప్పనిసరిగా వీటికి సంబంధించిన సామర్థ్యాలు సాధించేలా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. ఇందుకోసం సిలబస్‌ను, తరగతివారీగా

చేయించాల్సిన కృత్యాలు, పనులు మొదలగునవి నిర్వహించడానికి ఉపాధ్యాయ కరదీపికలను కూడా రూపొందించారు. వీటి ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సక్రమంగా జరగాలి. ప్రభుత్వ ఉత్తర్వులు 17, తేది. 14.05.2014లో పేర్కొన్నవిధంగా ఉపాధ్యాయులకు బాధ్యతలను అప్పగించాలి.

- సాధారణంగా బోధనాభ్యసన ప్రక్రియలు అంటే పాఠంలోని విషయాన్ని వివరించడానికే పరిమితం అయ్యేవారు. మొత్తం పీరియళ్ళను ఇందుకోసమే వినియోగించుకునేవారు. ప్రస్తుతం ప్రతిపాదించిన సంస్కరణల దృష్ట్యా బోధనకు అనగా పాఠంలోని విషయాన్ని వివరించడం కన్నా చర్చించడానికి 40% పీరియళ్ళను కేటాయించాలి. మిగతా 60% పీరియళ్ళను పిల్లలు సామర్థ్యాల వారీగా అభ్యాసం పొందడానికి వినియోగించాలి.
- పాఠ్యపుస్తకాలలోని ప్రతి పాఠంలో ఇచ్చిన అభ్యాసాలను కూడా పిల్లలు ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాలలోనే సొంతంగా రాయాలి. వీటిని చదివించడం, సరిదిద్దడం జరగాలి.
- పిల్లలు రాసిన అంశాలను సరిదిద్దడానికి పూర్తి తరగతిలో చర్చ జరగాలి. ఎక్కడ పొరపాటు జరిగింది? ఎందుకు? సరైనదేది? అని ప్రశ్నించడం ద్వారా చర్చ నిర్వహించాలి. ఆ తరవాత పిల్లలు వ్యక్తిగతంగా రాసేలా చూడాలి.
- సామర్థ్యాల వారీగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహిస్తున్నప్పుడే ఎవరెవరు ఏమేమి చేయగలుగుతున్నారు? ఎందుకు చేయలేక పోతున్నారు? మొదలగు అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రత్యామ్నాయ బోధనా వ్యూహాల ద్వారా పిల్లలు సామర్థ్యాలు సాధించేలా చూడాలి. ఇవన్నీ కూడా బోధనాభ్యసన ప్రక్రియల్లో అంతర్భాగమే.
- ఒక పాఠం/ యూనిట్ పూర్తి కావడమంటే దాని ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను పిల్లలు సాధించడమని అర్థం. కాబట్టి, ఆ తరగతిలోని కనీసం 80% మంది పిల్లలు నిర్ధారిత సామర్థ్యాలను సాధించిన తరవాతనే మరొక యూనిట్ లేదా పాఠాన్ని ప్రారంభించాలి. ఈ దృష్టితోనే బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.

ఒక పాఠశాల పనితీరు ప్రధానోపాధ్యాయుడి విధులు, బాధ్యతల నిర్వహణపైన ఆధారపడి ఉంటుంది. ఉపాధ్యాయులందరూ ప్రణాళికాబద్ధంగా నూతన పాఠ్యపుస్తకాల ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలు అమలుపరచేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి. ప్రధానోపాధ్యాయులు తాము కేటాయించుకున్న తరగతికి వార్షిక/ పాఠ్య ప్రణాళికలు రాసి బోధనాభ్యసన ప్రక్రియలను అర్థవంతంగా నిర్వహించి ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా ఉండాలి. మిగతా ఉపాధ్యాయులు ఆశించిన రీతిలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహిస్తున్నారా? లేదా? పరిశీలించాలి. వీటి ఆధారంగా వారికి తగిన సలహాలు, సూచనలు అందజేయాలి. తద్వారా పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యను పిల్లలందరూ పొందేలా ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలి.

**ఉదయం అసెంబ్లీ**

పిల్లల్ని సిద్ధం చేస్తూ పాఠశాల దినం ప్రారంభమౌతుంది. ఈ ప్రారంభంలోనే పాఠశాలను, మరుగుదొడ్లను శుభ్రం చేసుకోవడం, ప్రదర్శనకు బోర్డులు తదితరాల్ని సిద్ధం చేసుకోవడం, క్లాస్‌రూమ్ సామాగ్రిని సర్దుకోవడం లాంటి పనుల వల్ల స్కూలు తమది అనే భావం అటు పిల్లలకు, ఇటు టీచర్లకు కూడా కలుగుతుంది. పాఠశాల సామాగ్రి పట్ల బాధ్యత ఏర్పడుతుంది. ఈ సమయం పిల్లలు, టీచర్లు గత దినం కార్యకలాపాల్ని గురించి సమీక్షించుకోవడానికి కూడా పనికొస్తుంది. ఫలితంగా క్లాస్‌రూమ్‌లో సమయం మిగులుతుంది.

అసెంబ్లీలో కూర్చున్నప్పుడు వరుసల్లో కాదు చిన్న పిల్లలు ముందు, పెద్ద పిల్లలు వెనుక ఉండేలా కూర్చుంటారు. ఒక రోజు ఒక ఉత్తేజకరమైన కథ వింటారు. మరుసటి రోజు సంగీతాన్నో, అతిథి ఉపన్యాసాన్నో వింటారు. దినపత్రికలోని వార్తను చదివి చర్చిస్తారు. తరవాత అందరూ క్లాసుకు పోతారు.



# 6. ఆర్.టి.ఇ-2009 ప్రకారం పాఠశాల సమయం, పనివేళలు, కాలాంశాలు, సబ్జక్టు వారీ భారత్వం

మన రాష్ట్రంలో 2010 ఏప్రిల్ నుండి నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం-2009 అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం పిల్లలందరూ గుణాత్మక విద్యను పొందాలి. ఇందుకోసం SCERT, AP ని రాష్ట్ర ప్రభుత్వం విద్యాపరమైన అధీకృత సంస్థగా గుర్తించి సెక్షన్ **29లోని సబ్ సెక్షన్-1, 2 అంశాలను మరియు సెక్షన్30లోని సబ్ సెక్షన్‌లు 1, 2లోని అంశాలను అమలుపర్చుటకు** అవసరమైన అంశాలను చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. దీని ప్రకారం గుణాత్మక విద్యకు సంబంధించిన విద్యా ప్రణాళికలను, పాఠ్య ప్రణాళికలను, మూల్యాంకన విధానాలను నిర్ధారించాల్సి ఉంటుంది.

విద్యా ప్రణాళికలో భాగంగా చట్టంలోని షెడ్యూళ్లలో బడికి సంబంధించిన నియమాలు, ప్రామాణికాలు ఉన్నాయి. వీటి ప్రకారం ఉపాధ్యాయుల సంఖ్య, భవనం, వసతి సౌకర్యాలతోపాటు, పాఠశాల పనిదినాలు, బోధనా గంటలను అమలుపరచాల్సి ఉంటుంది.

- ఆర్.టి.ఇ చట్టం ప్రకారం ఒక విద్యా సంవత్సరంలో **ప్రాథమిక పాఠశాలలో సంవత్సరానికి 800 బోధనా గంటలు** ఉండాలి. అట్లే **6 నుంచి 8వ తరగతి వరకు ఒక విద్యా సంవత్సరంలో 1000 బోధనా గంటలు ఉండాలి.** అనగా పిల్లలు ఆయా సబ్జక్టులను నేర్చుకోవడానికి అవసరమైన బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణకు సంబంధించిన సమయంగా ఈ '**బోధనా గంటలను**' భావించాల్సి ఉంటుంది.
- ఈ షెడ్యూల్ ప్రకారం **ప్రతి ఉపాధ్యాయుడు, ఒక వారంలో బోధనకు కనీసం 45 గంటలతో పాటు తయారీకి అదనపు గంటలు పని చేయాల్సి** ఉంటుంది.

### ప్రస్తుత పని గంటలు:

- ప్రాథమిక పాఠశాలలు **రోజుకు 5.30 గంటలు** పనిచేస్తుంది. వీటిలో **30 నిమిషాలు స్వల్ప విరామం** ఉంటుంది **(సమయం 9.00 నుండి 12.15; 1.15 నుండి 3.35)**.
- ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు **రోజుకు 6.00 గంటలు** పనిచేస్తాయి. ఇందులో **20 నిమిషాలు స్వల్ప విరామం** ఉంటుంది.
- ఈ సమయం మొత్తం కూడా పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాలకే వినియోగించాల్సి ఉండగా ఈ మొత్తం సమయాన్ని ఎక్కువ పాఠశాలల్లో బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణకే వినియోగిస్తున్నారు.

- ఆర్.టి.ఇ చట్టం ప్రకారం **ఉపాధ్యాయులు వారానికి 45 గంటలు అనగా ఒకరోజుకు 7.30 గంటలు పని చేయాలి**. అట్లే అదనపు సమయంలో బోధించాల్సిన అంశాల గురించి తయారీ (preparation)కి వెచ్చించాల్సి ఉంటుంది.

- ప్రతి ఉపాధ్యాయుడు సెక్షన్ 24లోని సబ్ సెక్షన్ 1 ప్రకారం విధులను నిర్వర్తించాలి. అనగా సకాలంలో బడికి హాజరు కావడం, సమయ పాలన పాటించడం, నిర్ధారించిన పాఠ్యాంశాలు సకాలంలో పూర్తి చేయడం, శిశు కేంద్రంగా వారికి అనువైన విధానాలతో అనగా కృత్యాలు, పరిశోధనలు, ప్రాజెక్టు పనుల వంటి అర్థవంతమైన కార్యకలాపాలతో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించడం, పిల్లలు జ్ఞానాన్ని అర్థం చేసుకున్న విధానం మరియు అన్వయించే సామర్థ్యాలపై నిరంతర సమగ్ర మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది.

- పిల్లలు నేర్చుకొనే సామర్థ్యాన్ని అంచనా వేసి అవసరమైతే **అభ్యసనంలో వెనుకబడిన పిల్లలకు ప్రత్యామ్నాయ బోధనను (Remedial teaching)** నిర్వహించాల్సి ఉంటుంది. పిల్లల ప్రగతిని మాసవారీగా పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి వారితో పంచుకోవాల్సి ఉంటుంది.

- అట్లే పాఠశాల పనివేళల్లోనే పిల్లలు, ఉపాధ్యాయుల సమక్షంలో ఆయా సబ్జక్టుల్లో అభ్యాసం పొందడానికి, తమకు అర్థంకాని అంశాల గురించి అడిగి తెలుసుకోవడానికి సమయాన్ని కేటాయించాల్సి ఉంటుంది.

- పిల్లలపై ఉండే ఒత్తిడిని, ఇంటిపని భారాన్ని తగ్గించడానికి పాఠశాలలోనే వీటిని పూర్తి చేయాల్సి ఉంటుంది.

- గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల తల్లిదండ్రులు వ్యవసాయాధారిత పనులకు వెళ్లడం, కూలీ పనులు చేయడం, ఇతర వృత్తి పనుల్లో నిమగ్నమై ఉంటారు. కాబట్టి **ప్రాథమిక పాఠశాలల్లోని పిల్లలు 3.30 గంటలకే పాఠశాలను వదలి వెళ్లడం ద్వారా వారు ఇబ్బంది పడుతున్నారు. ఈ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది.**

- పాఠశాల సమయం పూర్తిగా పిల్లలకు సంబంధించినది. ఈ సమయం మొత్తం పిల్లలు నేర్చుకోవడానికి వినియోగించబడాలి. ఈ సమయంలో నోటుపుస్తకాలు దిద్దడం, రికార్డులు రాయడం, ఇతర పరిపాలనా పనులు చేయడం సరైంది కాదు. వీటి వల్ల పిల్లల యొక్క నేర్చుకొనే సమయం వృథాగా మారుతుంది. అట్లే పిల్లలను గైడ్లు, ప్రశ్నల బ్యాంకులు, స్టడీ మెటీరియళ్లు మొదలగు వాటిని చూసి నోటుబుక్కుల్లో రాసుకోమనడం సరైంది కాదు. కాబట్టి పాఠశాల సమయం పూర్తిగా పిల్లలు నేర్చుకోవడానికి అనగా ఉపాధ్యాయులతో చర్చించడం, కృత్యాలలో పాల్గొనడం, ప్రయోగాలు, పఠ నైపుణ్యాలు, గ్రంథాలయ పుస్తక పఠనం వంటి అభ్యసనా ప్రక్రియలకు, ప్రత్యామ్నాయ బోధనకు సమయం అర్థవంతంగా వినియోగించబడాలి.

- ఈ కార్యకలాపాలు అనగా ఉపాధ్యాయులు, బోధనకు తయారు కావడం, పిల్లల నోటుపుస్తకాలు, ప్రాజెక్టు పనులు, రాత పనులు, జవాబు పత్రాల వంటి వాటిని మూల్యాంకనం చేయడం, పిల్లల ప్రగతి గురించి తల్లిదండ్రులతో చర్చించడం, సమావేశాలు నిర్వహించడం, చదువులో వెనుకబడిన పిల్లలకు ప్రత్యామ్నాయ బోధన నిర్వహించడానికి **ప్రస్తుతం ఉన్న పాఠశాల సమయాన్ని RTE-2009 చట్టం ప్రకారం సవరించాల్సి ఉంటుంది.**

ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని పాఠశాలల పనివేళలను ఈ కింది విధంగా సవరించడం జరిగింది.

## 1. ప్రాథమిక పాఠశాలల పనివేళలు

| ప్రస్తుత పనివేళలు | మారిన పనివేళలు |
|---|---|
| ఉదయం: 9.00 గంటల నుండి 12.15 గంటలు | ఉదయం: 9.00 గంటల నుండి 12.10 గంటల వరకు |
| భోజన విరామం: 12.15 గంటల నుండి 1.15 గంటలు | భోజన విరామం: 12.10 గంటల నుండి 1.10 గంటలు |
| మధ్యాహ్నం: 1.15 గంటల నుండి 3.35 గంటలు | మధ్యాహ్నం: 1.10 గంటల నుండి 4.00 గంటలు |
| భోజన విరామంతో కలిపి మొత్తం సమయం: 6.35 గంటలు. | భోజన విరామంతో కలిపి మొత్తం సమయం: 7.00 గంటలు. |

**ప్రాథమిక పాఠశాలల కేటాయించిన సమయం, కాలాంశాలు:**

- 09.00 నుండి 09.15 – 15 నిమిషాలు ప్రార్థన సమావేశం నిర్వహణ.
- 09.15 నుండి 10.00 – 1వ పీరియడ్
- 10.00 నుండి 10.40 – 2వ పీరియడ్
- 10.40 నుండి 10.50 – విరామం
- 10.50 నుండి 11.30 – 3వ పీరియడ్
- 11.30 నుండి 12.10 – 4వ పీరియడ్
- 12.10 నుండి 01.10 – భోజన విరామం
- 01.10 నుండి 01.50 – 5వ పీరియడ్
- 01.50 నుండి 02.30 – 6వ పీరియడ్
- 02.30 నుండి 02.40 – విరామం
- 02.40 నుండి 03.20 – 7వ పీరియడ్
- 03.20 నుండి 04.00 – 8వ పీరియడ్
- పైన తెలిపిన విధంగా ఆయా సబ్జక్టులకు కేటాయించిన సమయంలో బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ జరగాలి.

## 2. ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలు

| ప్రస్తుత పనివేళలు | మారిన పనివేళలు |
|---|---|
| ఉదయం: 9.00 గంటల నుండి 12.10 గంటలు. | ఉదయం: 9.00 గంటల నుండి 12.30 గంటల వరకు |
| భోజన విరామం: 12.10 గంటల నుండి 1.10 గంటలు. | భోజన విరామం: 12.30 గంటల నుండి 1.20 గంటలు |
| మధ్యాహ్నం: 1.10 గంటల నుండి 4.00 గంటలు. | మధ్యాహ్నం: 1.20 గంటల నుండి 4.30 గంటలు |
| భోజన విరామంతో కలిపి మొత్తం మొత్తం సమయం: 7.00 గంటలు. | భోజన విరామంతో కలిపి మొత్తం సమయం: 7.30 గంటలు. |

**ప్రాథమికోన్నత పాఠశాలల కేటాయించిన సమయం, కాలాంశాలు:**

- 09.00 నుండి 09.15 – 15 నిమిషాలు ప్రార్థన సమావేశం నిర్వహణ.
- 09.15 నుండి 10.00 – 1వ పీరియడ్
- 10.00 నుండి 10.45 – 2వ పీరియడ్
- 10.45 నుండి 11.00 – విరామం
- 11.00 నుండి 11.45 – 3వ పీరియడ్
- 11.45 నుండి 12.30 – 4వ పీరియడ్
- 12.30 నుండి 01.20 – భోజన విరామం
- 01.20 నుండి 02.05 – 5వ పీరియడ్
- 02.05 నుండి 02.50 – 6వ పీరియడ్
- 02.50 నుండి 03.00 – విరామం
- 03.00 నుండి 03.45 – 7వ పీరియడ్
- 03.45 నుండి 04.30 – 8వ పీరియడ్
- పైన తెలిపిన విధంగా ఆయా సబ్జక్టులకు కేటాయించిన సమయంలో బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ జరగాలి.

**ప్రాథమిక పాఠశాలలో సబ్జక్టుల వారీగా పీరియళ్ళ విభజన:**

| క్ర.సం | సబ్జక్టు/ అంశం | ప్రస్తుత కాలాంశాలు | మారిన కాలాంశాలు |
|---|---|---|---|
| | **అ. భాషలు** | | |
| 1 | మాతృ భాష/ ప్రథమ భాష | 10 పీరియళ్ళు | 10 పీరియళ్ళు |
| 2 | ద్వితీయ భాష – ఆంగ్లం | 6 పీరియళ్ళు | 6 పీరియళ్ళు |
| 3 | గ్రంథాలయ. పుస్తక పఠనం, ప్రతిస్పందన | – | 2 పీరియళ్ళు |
| | **ఆ. భాషేతర అంశాలు** | | |
| 4 | గణితం | 12 పీరియళ్ళు | 10 పీరియళ్ళు |
| 5 | పరిసరాల విజ్ఞానం | 5 పీరియళ్ళు | 6 పీరియళ్ళు |
| | **ఇ. సహపాఠ్య అంశాలు** | | |
| 6 | ఆరోగ్య వ్యాయామ విద్య | 3 పీరియళ్ళు | 5 పీరియళ్ళు |
| 7 | పని, కంప్యూటర్ విద్య | 3 పీరియళ్ళు | 2 పీరియళ్ళు |
| 8 | విలువల విద్య, జీవన నైపుణ్యాలు | 1 పీరియడ్ | 3 పీరియళ్ళు |
| 9 | కళలు, సాంస్కృతిక విద్య | 2 పీరియళ్ళు | 4 పీరియళ్ళు |
| | మొత్తం పీరియళ్ళు | 42 పీరియళ్ళు | 48 పీరియళ్ళు |

ప్రాథమికోన్నత తరగతులకు సబ్జక్టు వారీగా కేటాయించిన పీరియళ్ళు:

| క్ర.సం | సబ్జక్టు/ అంశం | ప్రస్తుత కాలాంశాలు | మారిన కాలాంశాలు |
|---|---|---|---|
| | **అ. భాషలు** | | |
| 1 | మాతృ భాష/ ప్రథమ భాష | 6 పీరియళ్ళు | 6 పీరియళ్ళు |
| 2 | ద్వితీయ భాష - హిందీ | 3 పీరియళ్ళు | 4 పీరియళ్ళు |
| 3 | తృతీయ భాష - ఆంగ్లం | 6 పీరియళ్ళు | 6 పీరియళ్ళు |
| 4 | గ్రంథాలయ పుస్తక పఠనం, ప్రతిస్పందన | 2 పీరియళ్ళు | 2 పీరియళ్ళు |
| | **ఆ. భాషేతర అంశాలు** | | |
| 4 | గణితం | 8 పీరియళ్ళు | 8 పీరియళ్ళు |
| 5 | విజ్ఞాన శాస్త్రం | 6 పీరియళ్ళు | 6 పీరియళ్ళు |
| 6 | సాంఘిక శాస్త్రం | 6 పీరియళ్ళు | 6 పీరియళ్ళు |
| 7 | ప్రయోగాలు చేయడం | - | 1 పీరియడ్ |
| | **ఇ. సహపాఠ్య అంశాలు** | | |
| 6 | ఆరోగ్య వ్యాయామ విద్య | 6 పీరియళ్ళు | 3 పీరియళ్ళు |
| 7 | పని, కంప్యూటర్ విద్య | 2 పీరియళ్ళు | 2 పీరియళ్ళు |
| 8 | విలువల విద్య, జీవన నైపుణ్యాలు | 1 పీరియడ్ | 2 పీరియళ్ళు |
| 9 | కళలు, సాంస్కృతిక విద్య | 2 పీరియళ్ళు | 2 పీరియళ్ళు |
| | మొత్తం పీరియళ్ళు | 48 పీరియళ్ళు | 48 పీరియళ్ళు |

### 3. ఉన్నత పాఠశాలల పనివేళలు

| ప్రస్తుత పని వేళలు | మారిన పనివేళలు |
|---|---|
| ఉదయం: 9.45 గంటల నుండి 12.55 గంటలు | ఉదయం: 9.00 గంటల నుండి 12.50 గంటల వరకు |
| భోజన విరామం: 12.55 గంటల నుండి 1.45 గంటలు | భోజన విరామం: 12.50 గంటల నుండి 1.40 గంటలు |
| మధ్యాహ్నం: 1.45 గంటల నుండి 4.45 గంటలు | మధ్యాహ్నం: 1.40 గంటల నుండి 4.30 గంటలు |
| భోజన విరామంతో కలిపి మొత్తం సమయం: 7.00 గంటలు. | భోజన విరామంతో కలిపి మొత్తం సమయం: 7.30 గంటలు. |

**ఉన్నత పాఠశాలలకు కేటాయించిన సమయం, కాలాంశాలు:**

- 09.00 నుండి 09.15 - 15 నిమిషాలు ప్రార్థన సమావేశం నిర్వహణ.
- 09.15 నుండి 10.00 - 1వ పీరియడ్
- 10.00 నుండి 10.40 - 2వ పీరియడ్
- 10.40 నుండి 11.20 - 3వ పీరియడ్
- 11.20 నుండి 12.10 - 4వ పీరియడ్
- 12.10 నుండి 12.50 - 5వ పీరియడ్
- 12.50 నుండి 01.40 - భోజన విరామం
- 01.40 నుండి 02.20- 6వ పీరియడ్
- 02.20 నుండి 03.00 - 7వ పీరియడ్
- 03.00 నుండి 03.10 - విరామం
- 03.10 నుండి 03.50 - 8వ పీరియడ్
- 03.50 నుండి 04.30 - 9వ పీరియడ్
- పైన తెలిపినవిధంగా ఆయా సబ్జక్టులకు కేటాయించిన సమయంలో బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ జరగాలి.

**ఉన్నత పాఠశాలల్లో సబ్జక్టుల వారీగా పీరియళ్ళ విభజన:**

| క్ర.సం | సబ్జక్టు/ అంశం | ప్రస్తుత కాలాంశాలు | మారిన కాలాంశాలు |
|---|---|---|---|
| | **అ. భాషలు** | | |
| 1 | మాతృ భాష/ ప్రథమ భాష | 6 పీరియళ్ళు | 6 పీరియళ్ళు |
| 2 | ద్వితీయ భాష – హిందీ | 3 పీరియళ్ళు | 4 పీరియళ్ళు |
| 3 | తృతీయ భాష – ఆంగ్లం | 6 పీరియళ్ళు | 6 పీరియళ్ళు |
| 4 | గ్రంథాలయ పుస్తక పఠనం, ప్రతిస్పందన | 1 పీరియళ్ళు | 2 పీరియళ్ళు |
| | **ఆ. భాషేతర అంశాలు** | | |
| 4 | గణితం | 8 పీరియళ్ళు | 8 పీరియళ్ళు |
| 5 | భౌతిక రసాయన శాస్త్రం | 4 పీరియళ్ళు | 4 పీరియళ్ళు |
| 6 | జీవశాస్త్రం | 4 పీరియళ్ళు | 4 పీరియళ్ళు |
| 7 | ప్రయోగాలు చేయడం | – | 1 పీరియడ్ |
| 8 | సాంఘిక శాస్త్రం | 6 పీరియళ్ళు | 6 పీరియళ్ళు |
| 9 | సాంఘిక శాస్త్రం– సమకాలీన, సామాజిక అంశాలపై చర్చ | – | 1 పీరియడ్ |
| | **ఇ. సహపాఠ్య అంశాలు** | | |
| 6 | ఆరోగ్య వ్యాయామ విద్య | 6 పీరియళ్ళు | 3 పీరియళ్ళు |
| 7 | పని, కంప్యూటర్ విద్య | 2 పీరియళ్ళు | 3 పీరియళ్ళు |
| 8 | విలువల విద్య, జీవన నైపుణ్యాలు | 1 పీరియడ్ | 3 పీరియళ్ళు |
| 9 | కళలు, సాంస్కృతిక విద్య | 1 పీరియళ్ళు | 3 పీరియళ్ళు |
| | మొత్తం పీరియళ్ళు | 48 పీరియళ్ళు | 54 పీరియళ్ళు |

నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం–2009 ప్రకారం పాఠశాలల పనివేళలను అమలుపరచాలి. పైన తెలిపిన విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి బాధ్యతలను కేటాయించాలి. పాఠ్య, సహపాఠ్య విషయాలను వాటికి కేటాయించిన భారత్వం ప్రకారం కార్యక్రమాలు అమలు జరిగేలా చూడాలి. మాసవారీ నిర్వహించే సమీక్షాసమావేశాలలో వీటిని సమీక్షించాలి. వివిధ సబ్జక్టులలో బోధనాభ్యసన ప్రక్రియలతోపాటు పిల్లల వెనుకబాటుతనాన్ని గుర్తించి, వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయ బోధనను కూడా నిర్వహించడానికి అవకాశం ఏర్పడింది. నిర్మాణాత్మక మూల్యాంకనానికి సంబంధించిన వివిధ విషయాలను అమలుపరచడానికి ప్రస్తుతం ప్రతిపాదించిన నూతన విధానం అనుకూలంగా ఉంది. పిల్లలతో సొంతంగా రాయించడం, పుస్తక పఠనం చేయించి నివేదికలు రాయించడం, ప్రయోగాల నిర్వహణ అనంతరం ల్యాబ్ రికార్డు రాయించడం, సమకాలీన సంఘటనల గురించి నివేదికలు రాయడం మొదలగునవి పాఠశాలలోనే పిల్లలతో చేయించడానికి వీలుగా పనివేళలు, కాలాంశాలు ఉన్నాయి. కాబట్టి, ఉపాధ్యాయులు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడేవిధంగా పాఠశాలల్లోనే వివిధ కార్యక్రమాలను పనివేళలు, కాలాంశాల ప్రకారం నిర్వహించాలి.

# నమూనా కాలనిర్ణయ పట్టిక - తయారీ సూచనలు

- ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి ప్రతి ఉన్నత పాఠశాలలో రోజుకు 9 పీరియళ్ళ చొప్పున వారానికి 54 పీరియళ్ళకు కాలనిర్ణయపట్టిక రూపొందించుకోవాలి.
- ఒక పాఠశాలలో 6 నుండి 10 తరగతులు మాత్రమే ఉన్నప్పుడు వాటిని ఒక్కొక్క తరగతి ఒక్కొక్క సెక్షన్‌గా భావించాలి. అప్పుడు ఆ పాఠశాలలో 5 సెక్షన్లకు 54×5=270 పీరియళ్ళు అందుబాటులో ఉంటాయి.
- ఒక పాఠశాలలో కనీసం 8 మంది ఉపాధ్యాయులు (తెలుగు-1, హిందీ-1, ఇంగ్లీషు-1, గణితం-1, భౌతికరసాయన శాస్త్రం-1, జీవశాస్త్రం-1, సాంఘికశాస్త్రం-1, పి.ఇ.టి-1) పని చేస్తున్నప్పుడు ఈ 270 పీరియళ్ళను అందరు ఉపాధ్యాయులు కేటాయించుకోవాలి. ప్రధానోపాధ్యాయుడు కూడా కొన్ని పీరియళ్ళకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.
- మొదటగా ఎవరి విషయపరమైన పీరియళ్ళ కేటాయింపు ఆయా విషయ ఉపాధ్యాయులకు కేటాయించిన తదుపరి మిగతా పీరియళ్ళను అనగా సహపాఠ్య అంశాలు పాఠశాలలోని అందరు ఉపాధ్యాయులందరికి అదనపు భారం పడకుండా, అందరికి ఇంచుమించు సమాన భారం ఉండేలా కాలనిర్ణయపట్టిక బాధ్యతలను కేటాయించుకోవాలి. గ్రంథాలయం, ల్యాబ్, సమకాలీన అంశాలపై చర్చకు చెందిన పీరియళ్ళు ఆయా విషయ బోధన చేసే సంబంధిత ఉపాధ్యాయులకు అనుబంధ పీరియళ్ళుగా కేటాయించాలి.
- అనగా, 270 పీరియళ్ళను 8 మంది ఉపాధ్యాయులు పంచుకున్నప్పుడు సుమారుగా ఒక్కొక్క ఉపాధ్యాయునికి 34 పీరియళ్ళు కేటాయించబడతాయి. ఈ 34 పీరియళ్ళను ఉదాహరణకు గణిత ఉపాధ్యాయునికి కేటాయించినపుడు వీరికి 8, 9, 10 తరగతుల గణిత బోధనకు వారానికి 8 పీరియళ్ళ చొప్పున 8×3=24 పీరియళ్ళు అవసరమవుతాయి. కావున, 34లో 24 పీరియళ్ళు గణిత విషయ పీరియళ్ళకు పోగా 10 పీరియళ్ళు అదనంగా కేటాయించాలి. కావున ఈ 10 పీరియళ్ళు కంప్యూటర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించినవి కేటాయించాలి.
- అలాగే తెలుగు ఉపాధ్యాయుడికి పీరియళ్ళు కేటాయించాల్సి వచ్చినప్పుడు 6 నుండి 10 తరగతులకు వారానికి ఒక్కొక్క తరగతికి 6 పీరియళ్ళ చొప్పున 6×5=30 పీరియళ్ళు విషయపరంగా కేటాయించబడి ఉన్నాయి. కావున 34 పీరియళ్ళకు 30 విషయ పీరియళ్ళు పోగా మిగతా నాలుగు పీరియళ్ళు అదనంగా కేటాయించుకోవాల్సి ఉంటుంది. అలాగే వీరికి గ్రంథాలయ పుస్తక పఠనం కోసం వారానికి ప్రతి తరగతికి 2 పీరియళ్ళు కేటాయించబడి ఉన్నాయి. కాలనిర్ణయపట్టిక తయారు చేసుకునేటప్పుడు వారానికి 2 పీరియళ్ళ చొప్పున నెలకు 8 పీరియళ్ళు అందుబాటులో ఉంటాయి. కావున వీటిలో 3 పీరియళ్ళు తెలుగుకు, 2 పీరియళ్ళు హిందీకి, 3 పీరియళ్ళు ఇంగ్లీష్‌కు కేటాయించుకోవాలి. తెలుగులో 30 పీరియళ్ళకు అదనంగా ఈ 3 పీరియళ్ళను కలుపుకొని కాలనిర్ణయపట్టిక రూపొందించుకోవాలి.
- వ్యాయామ ఉపాధ్యాయునికి (పి.ఇ.టి/పి.డి) కాలనిర్ణయపట్టిక బాధ్యతలు అప్పగించుటకు అతనికి 6 నుండి 10 తరగతులకు 3×5=15 పీరియళ్ళు 'వ్యాయామ-ఆరోగ్య విద్య' కోసం కేటాయించబడి ఉన్నాయి. అయితే ఇతనికి కేటాయించాల్సిన పీరియళ్ళ కన్నా 19 పీరియళ్ళు తక్కువ ఉన్నాయి. కావున వీరికి అదనపు పీరియళ్ళు కేటాయించేటపుడు సహపాఠ్య (కోకరికులర్) అంశాలలో ఏమి బోధిస్తే పిల్లలకు న్యాయం చేయగలుగుతాడో అతని కోరిక మేరకు వాటిని కేటాయించాలి లేదా ప్రధానోపాధ్యాయుడు పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాధికారం చేసి బాధ్యతలను అప్పగించాల్సి ఉంటుంది.

- ఇలా అన్ని సబ్జక్టులలో ఉపాధ్యాయులకు పీరియళ్ళ భారం సమానంగా ఉండేలా కేటాయించాలి. ఇందుకోసం మొదటగా విషయ భారత్వం గల పీరియళ్ళు, తరవాత ఆయా విషయ ఉపాధ్యాయులకు సంబంధిత (గ్రంథాలయ పఠనం, ల్యాబ్ పీరియడ్, సమకాలీన అంశాలపై చర్చ) పీరియళ్ళు కేటాయించి, తదుపరి తక్కువపడిన పీరియళ్ళకు సహపాఠ్య అంశాల పీరియళ్ళను కేటాయించాలి.
- గ్రంథాలయం పీరియళ్ళు వారానికి 2 చొప్పున నెలకు 8 పీరియళ్ళు అందుబాటులో ఉంటాయి. 8 పీరియళ్ళలో 3 తెలుగు, 3 ఇంగ్లీష్, 2 హింది విషయాలకు కేటాయించుకోవాలి.
- ల్యాబ్ పీరియడ్ వారానికి ఒకటి చొప్పున నెలకు 4 పీరియళ్ళు అందుబాటులో ఉంటాయి. కావున భౌతిక రసాయనశాస్త్రానికి 2 పీరియళ్ళు, జీవశాస్త్రానికి 2 పీరియళ్ళ చొప్పున కేటాయించుకోవాలి. ఈ రెండు పీరియళ్ళను భౌతిక రసాయన ఉపాధ్యాయులు ఒకటవ, మూడవ వారం వినియోగించుకుంటే.. జీవశాస్త్ర ఉపాధ్యాయులు రెండవ, నాల్గవ వారాలలో వినియోగించుకోవాలి.
- సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులకు 'సమకాలీన అంశాలపై చర్చ' పీరియళ్ళు వారానికి ఒకటి చొప్పున నెలకు 4 పీరియళ్ళు అందుబాటులో ఉంటాయి.
- సహపాఠ్య అంశాలను బోధించడానికి కూడా ఉపాధ్యాయులు బాధ్యతలను పంచుకోవాలి. చాలావరకు పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు (పి.ఇ.టి/పి.డి) ఉన్నారు. అక్కడక్కడ కొన్ని పాఠశాలల్లో కళలు-సాంస్కృతిక, పనివిద్య ఉపాధ్యాయులు ఉన్నారు. వీరు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో వీటికి చెందిన పీరియళ్ళు ఆ ఉపాధ్యాయులకే కేటాయించాలి. ఒకవేళ ఆ ఉపాధ్యాయులు పాఠశాలలో లేనట్లయితే ఆ బాధ్యతలు కిందివిధంగా పంచుకోవాలి.
- 'విలువల విద్య-జీవన నైపుణ్యాలు' బోధనకు తెలుగు, హింది ఉపాధ్యాయులు బాధ్యత వహించాలి. కంప్యూటర్ విద్య (ఐ.సి.టి) బోధనకు గణిత ఉపాధ్యాయులు బాధ్యత వహించాలి. 'వ్యాయామ-ఆరోగ్య విద్య' బోధన బాధ్యతను వ్యాయామ ఉపాధ్యాయులు లేనప్పుడు జీవశాస్త్ర ఉపాధ్యాయులకు కేటాయించాలి. ఒకవేళ వ్యాయామ ఉపాధ్యాయుడు ఉంటే ఆ బాధ్యతలు అతనికి కేటాయిస్తారు. కావున వారికి అదనంగా విలువల విద్య-జీవన నైపుణ్యాలు, పనివిద్య, కళలు-సాంస్కృతిక విద్యకు చెందిన వాటిలో ఏదేని కొన్ని పీరియళ్ళు భారం పెరగకుండా బాధ్యత ఇవ్వాలి. పనివిద్య బోధనకు భౌతిక రసాయనశాస్త్ర ఉపాధ్యాయులకు బాధ్యత ఇవ్వాలి. కళలు-సాంస్కృతిక విద్య పీరియళ్ళు సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులకు కేటాయించాలి.
- వ్యాయామ ఉపాధ్యాయులకు ఐదు తరగతులకుగాను 15 పీరియళ్ళు మాత్రమే బాధ్యత వహిస్తారు. కావున వీరికి అదనంగా (సమాన భారం కేటాయింపు కోసం) సహపాఠ్య అంశాలకు చెందిన బోధనాంశాలలో బాధ్యత వహించేలా అదనపు పీరియళ్ళు కేటాయించాలి. అలాగే అవసరం మేరకు భారం పెరగకుండా కొన్ని సహపాఠ్య అంశాల పీరియళ్ళు ఇంగ్లీష్ ఉపాధ్యాయునికి కూడా కేటాయించాలి.
- పీరియళ్ళ కేటాయింపు కోసం ఉపాధ్యాయుల సంఖ్యను కూడా ఆధారంగా చేసుకొని అందరికి సమాన భారత్వం ఉండేలా చూడాలి. ఎందుకనగా ఒక్కొక్కసారి కొన్ని విషయాలకు ఇద్దరేసి చొప్పున ఉపాధ్యాయులు ఉండవచ్చు.

పై సూచనలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు విషయవారీగా ఉపాధ్యాయులకు కేటాయించబడ్డ పీరియళ్ళు పట్టికలో చూపబడ్డాయి. పరిశీలించండి.

## ఉపాధ్యాయుల వారీగా కేటాయించిన పీరియళ్ళు

| క్ర.సం. | బాధ్యత వహించాల్సిన ఉపాధ్యాయులు | కేటాయించబడ్డ విషయబోధన పీరియడ్లు | కేటాయించబడ్డ సంబంధ పీరియడ్లు | కేటాయించబడ్డ సహపాఠ్యాంశాల పీరియడ్లు | మొత్తం పీరియడ్లు |
|---|---|---|---|---|---|
| 1 | తెలుగు ఉపాధ్యాయులు | 5×6=30 | 1 | 3 | 34 |
| 2 | హింది ఉపాధ్యాయులు | 5×4=20 | 1 | 13 | 34 |
| 3 | ఇంగ్లీష్ ఉపాధ్యాయులు | 5×6=30 | 1 | 3 | 34 |
| 4 | గణిత ఉపాధ్యాయులు | 3×8=24 | - | 8+2 | 32+2 |
| 5 | భౌతిక రసాయనశాస్త్ర ఉపాధ్యాయులు | 3×4=12 (8,9,10)<br>2×6=12 (6, 7) | 1 | 9 | 34 |
| 6 | జీవశాస్త్ర ఉపాధ్యాయులు | 3×4=12 (8,9,10)<br>2×6=12 (6, 7) | 1 | 9 | 34 |
| 7 | సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు | 5×6=30 | 1 | 3 | 34 |
| 8 | వ్యాయామ ఉపాధ్యాయులు | 5×3=15 | - | 17 | 32 |
| | | 197 | 4+2 | 65+2 | 270 |

- పై పట్టికలో సమాన భారత్వం ఉండేలా అందరు ఉపాధ్యాయులకు పీరియళ్ళ బాధ్యతలు కేటాయించడమైనది. అయితే పీరియళ్ళ పంపిణీలో విషయవారీ పీరియళ్ళు ఎవరి సబ్జక్టువి వారికే కేటాయించబడతాయి. సబ్జక్టు సంబంధ పీరియళ్ళు కూడా ఏ విషయ సంబంధితమైనవి వారికే కేటాయించబడతాయి. కాని సహపాఠ్య అంశాలకు చెందిన పీరియళ్ళు మొదటగా ఉపాధ్యాయుల ఇష్ట ప్రకారం కోరుకునే అవకాశం కల్పించి కేటాయించాలి (లేదా) ఎవ్వరూ ముందుకురాని యెడల ప్రధానోపాధ్యాయులు విధిగా సూచనలో పొందుపరచినవిధంగా పీరియళ్ళు కేటాయించాలి.
- ఒకవేళ పాఠశాలలో ఒక సబ్జక్టుకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న యెడల వారిద్దరికి కూడా సంబంధిత సబ్జక్టు పీరియళ్ళు కేటాయించిన పిదప సమాన భారత్వం ఉండేలా అదనపు పీరియళ్ళు కేటాయించాలి. ఇలా ఎన్ని సబ్జక్టులు ఉన్నా బాధ్యతలు కేటాయించాలి.



# 7. వనరుల ఆవశ్యకత - వినియోగం - ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు

పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందడం విద్యాహక్కు చట్టం ప్రకారం ఒక హక్కుగా మారింది. నాణ్యమైన విద్య నాణ్యమైన బోధనాభ్యసన ప్రక్రియలపైన ఆధారపడి ఉంటుంది. బోధనాభ్యసన ప్రక్రియలు అర్థవంతంగా పిల్లల భాగస్వామ్యాన్ని పెంచేవిగా ప్రతిచర్యలతో కూడి ఉండడం అవసరం. వీటిని అమలుపరచడానికి ఉపాధ్యాయులు అవసరమైన సామగ్రిని, వనరులను వినియోగించాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉపాధ్యాయులు వార్షిక, పాఠ్యప్రణాళికలను రాయడం, ఆ సందర్భంగా అవసరమైన సామగ్రిని, వనరులను గుర్తించడం అత్యంత అవసరం. వీటిలో పొందుపరచిన విధంగా బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణకు సామగ్రిని సేకరించడం లేదా సమకూర్చుకోవడం లేదా రూపొందించుకోవడం జరగాలి. కొన్ని సందర్భాలలో మానవ వనరులను కూడా వినియోగించాల్సి ఉంటుంది. అనగా స్థానికంగా ఉండే కళాకారులు, రచయితలు, వృత్తి నిపుణులు, సాహితీవేత్తలు, వ్యవసాయదారులు, ఉత్పత్తి రంగాలకు చెందినవారు, క్రీడాకారులు మొదలగువారి సేవలను పాఠశాలల్లో వినియోగించుకోవచ్చు. ఇందుకోసం ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో చర్చించి పిల్లలకు మేలు జరిగేలా వనరులు సద్వినియోగమయ్యేలా చూడాల్సి ఉంటుంది.

వనరులలో ప్రధానంగా ఆర్థికపరమైన వనరులు రాజీవ్ విద్యా మిషన్ (సర్వ శిక్ష అభియాన్), రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ ద్వారా సమకూరుతున్నాయి. వీటితోపాటు స్థానికంగా ఉండే ప్రజలు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విద్యాభిమానులు మొదలగు వారు కూడా పాఠశాలలకు నిధులను అందిస్తుంటారు. వీటిని ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చించి పారదర్శకంగా వినియోగించాలి. నిధులను వినియోగించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను విధిగా పాటించాలి. అయితే, వినియోగించే క్రమంలో ఉపాధ్యాయులతో చర్చించి అవసరాలను గుర్తించాలి. ప్రాధాన్యతాక్రమంలో అవసరాల మేరకు నిధులను ఖర్చు చేయాలి. వీటిలో బోధనాభ్యసన ప్రక్రియల కోసం ఉద్దేశించిన నిధులను ఆయా ఉపాధ్యాయుల సహకారంతో అవసరమైన వస్తువులను కొనుగోలు చేయడానికి లేదా కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖర్చు చేయాలి. కొంతమంది ప్రధానోపాధ్యాయులు వీటికి అదనంగా తమ పలుకుబడితో, చొరవతో అదనపు వనరులను కూడా సమకూర్చి బోధనాభ్యసన ప్రక్రియలు అర్థవంతంగా నిర్వహించబడేలా చేసి నాణ్యమైన విద్యను పిల్లలందరికీ అందించడానికి విశేషమైన కృషిని చేస్తున్నారు. నిధుల వినియోగంలో పారదర్శక విధానాలను అమలుపరచడం ద్వారా అపోహలకు తావులేకుండా వనరులను సమకూర్చి పాఠశాలలను బలోపేతం చేస్తున్నారు.

రాష్ట్రంలో నూతన పాఠ్యపుస్తకాలు అమలులోకి వచ్చాయి. వీటితోపాటే పరీక్షల సంస్కరణలు అమలులోకి వస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని కూడా అమలుపరుస్తున్నారు. వీటిని విజయవంతంగా అమలుపరచడానికి ఉపాధ్యాయులు అవసరమైన వనరులను గుర్తించి సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ప్రధానంగా పాఠ్యపుస్తకానికే పరిమితం కాకుండా అన్వేషణ కృత్యాలలో పాల్గొనడం, ప్రయోగాలు చేయడం, ప్రాజెక్టు పనులు నిర్వహించడం, పుస్తక పఠనం-నివేదికలు రాయడం, సమకాలీన అంశాల గురించి నివేదికలు రాయడం మొదలగునవి బోధనాభ్యసన ప్రక్రియలలో కీలకంగా మారాయి. ఇవి నిర్మాణాత్మక మూల్యాంకనంలో కూడా అంతర్భాగంగా ఉన్నాయి. పాఠ్యపుస్తకాలు, సమాచార కేంద్రంగా కాకుండా పిల్లల్ని ఆలోచింపజేయడం, స్వయం అభ్యాసకులుగా తీర్చిదిద్దడానికి ఉద్దేశించినవి. వీటి ఆధారంగా పిల్లలు అభ్యసించాలంటే అదనపు వనరులు అనగా పరామర్శ గ్రంథాలు, బాలసాహిత్యం, వివిధ విషయాలకు సంబంధించిన వివరణాత్మక పుస్తకాలు, మ్యాగజైన్లు, ప్రయోగ సామగ్రి, పరికరాలు, మ్యాపులు, అట్లాస్‌లు, గ్లోబులు, అంతర్జాలం మొదలగునవి అత్యంత అవసరమైన అంశాలుగా మారాయి. ఆర్.టి.ఇ-2009లో కూడా వీటికి సంబంధించిన వివరాలను సెక్షన్ 29లో, షెడ్యూల్‌లో పొందుపరచారు. కాబట్టి, వనరులను సమకూర్చుకోవడం వాటి ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలను నాణ్యమైన రీతిలో నిర్వహించబడడానికి అవసరమైన చర్యలను చేపట్టాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదే. ఇందుకోసం గత మూడు సంవత్సరాలుగా నూతన పాఠ్యపుస్తకాల గురించి రూపొందించిన ఉపాధ్యాయ కరదీపికలలో కూడా వనరుల వివరాలను సమగ్రంగా పొందుపరచారు. ప్రధానోపాధ్యాయయులు వీటి ఆధారంగా సమకూర్చాల్సి ఉంటుంది.

కొన్ని పాఠశాలల్లో చక్కటి వనరులు అనగా గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, సామగ్రి, మ్యాగజైన్లు వంటి వనరులు ఉన్నప్పటికీ కూడా వీటిని పిల్లలకు అందుబాటులోకి తేవడానికి ప్రయత్నించడం లేదు. వీటిని ఉపయోగించడం వల్ల అవి చెడిపోతాయని లేదా పాడవుతాయని, ఎవరైనా అధికారులు అడుగుతారనే మీమాంసతో, జంకుతో వీటిని పిల్లలకు అందుబాటులోకి తేవడం లేదు. పాఠశాలలో ఉన్న వనరులు పిల్లలకు ఉద్దేశించినవి. వీటిని పిల్లలు ఉపయోగించేలా చూడడం, అల్లే ఉపాధ్యాయులు కూడా ఉపయోగించడం అవసరం. పాఠశాలలోని వనరులను వినియోగించకుండానే అవి పాడైపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రధానోపాధ్యాయులు ఎలాంటి భయం, ఆందోళనలకు గురికాకుండా సంబంధిత ఉపాధ్యాయులకు వాటి బాధ్యతలను అప్పగించి వినియోగించేలా చూడాలి. వివిధ సబ్జక్టులలో ఏయే సామగ్రి, పరామర్శ గ్రంథాలు, వనరులు అవసరమవుతాయో వాటి వివరాలను తెలుసుకుందాం. వీటిని నూతన పాఠ్యపుస్తకాల ఆధారంగా గుర్తించడం జరిగింది. ఈ జాబితాలను పరిశీలించి సంబంధిత ఉపాధ్యాయులతో చర్చించి సమకూర్చుకోవడమో లేదా కొనుగోలు చేయడమో చేయాలి. ఆ తరవాత వాటిని తప్పనిసరిగా వినియోగించేలా చూడాలి.

వనరుల వినియోగం గురించి వార్షిక, పాఠ్యప్రణాళికల్లో ఉపాధ్యాయులు వివరాలను పొందుపరుస్తారు. ప్రధానోపాధ్యాయులు వీటిని మాస ప్రారంభంలోనే పరిశీలించి పాఠశాలలోని వనరులను వినియోగించేలా ప్రణాళికలో వివరాలు పొందుపరచారా? పరిశీలించాలి. గత మాసంలోని పాఠాలకు సంబంధించిన పాఠ్యప్రణాళికల్లో పొందుపరచిన బోధనాభ్యసన ప్రక్రియల్లో వనరులను వినియోగించడం గురించి సమీక్షించాలి. ఉపాధ్యాయులు బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహిస్తున్నప్పుడు ప్రధానోపాధ్యాయులు వెళ్ళి పరిశీలించాలి. పాఠ్యప్రణాళికల ఆధారంగా పోల్చి చూడాలి. అవసరమైతే పిల్లలతో చర్చించాలి. పిల్లలు అందుబాటులోని వనరులను, సామగ్రిని ఉపయోగించి బోధనాభ్యసన ప్రక్రియల్లో పాల్గొన్నప్పుడు వారి అభ్యసనం అర్థవంతంగా మారుతుంది. సబ్జక్టువారీగా సామగ్రి, వనరుల వివరాలు తెలుసుకుందాం.

## (అ) తెలుగు – భాషా వనరులు, పరామర్శ గ్రంథాలు, సామగ్రి

### 1, 2 తరగతులు – భాషా బోధన వనరులు

- వర్ణమాల చార్టులు
- గుణింతాల చార్టులు
- ద్విత్వ, సంయుక్తాక్షరాల చార్టు
- స్నేహ బాలకార్డులు
- బాలసాహిత్యం
- వార్తాపత్రికలు / మేగజైన్లు
- వానచినుకులు పుస్తకాలు
- కథావాచకాలు
- చిత్రకథ పుస్తకాలు
- అక్షరాల కార్డులు
- పదజాల పట్టికలు మొదలైనవి
- ఆలోచింపజేసే చిత్రాలు

### 3, 4, 5 తరగతులు – భాషా బోధన వనరులు

- నింఘటువు – తెలుగు నిఘంటువు, ఇంగ్లీషు, తెలుగు నిఘంటువు, ఆంధ్రనామ సంగ్రహము, అమరకోశము, పూర్వ గాధాలహరి, విద్యార్థి కల్పతరువు.
- వర్షాలకు సంబంధించి పాటల పుస్తకం.
- హాస్యకథలు (పరమానందయ్య శిష్యులకథలు, తెనాలి రామలింగ కథలు, నసీరుద్దీన్ కథలు మొదలగునవి).
- సమయస్ఫూర్తి కథలు (అక్బర్ బీర్బల్ కథలు / మర్యాదరామన్న కథలు).
- ప్లాస్టిక్ అనర్థాల గురించి వివరించే పేపర్ కథనాలు / వ్యాసాలు.
- పాతవార్తా పత్రికలు, చార్టులు.
- సరోజినీనాయుడు జీవిత చరిత్రపుస్తకం.
- జాతీయ భావం పెంపొందించే గేయాలు, పాటలు, కథలు.
- వివిధ పండుగల గురించి ఆయా సందర్భాల్లో వచ్చే వార్తా కథనాలు.
- శతకాలు (వేమన, సుమతి, కుమార, తెలుగుబాల, తెలుగుబిడ్డ, నార్ల మొదలగునవి)
- జంతువుల కథలు.
- ప్రకృతి సంరక్షణకు సంబంధించిన నినాదాలు, కథనాలు, గేయాలు, పాటలు, పద్యాలు మొదలగునవి.
- జాతీయాలు, సామెతల పుస్తకాలు వీటితో కూడిన కథలు.
- పిల్లల పాటలు, గేయాలు, జాతీయ గీతాలు.
- వికలాంగులై ఉంది గొప్పవారైన వారి కథలు, వార్తలు (సేకరణలు).
- చిల్డ్రన్ బుక్‌ట్రస్ట్ పుస్తకాలు.
- వివిధ వృత్తుల, సంచార జాతుల వారికి వివరాలతో ఉన్న పుస్తకాలు, చిత్రాలు.

- తపాలావ్యవస్థ సమాచారం, పిన్‌కోడ్‌లు.
- స్వాతంత్ర్యోద్యమకారులు చిత్రాలు, వివరాలు, జీవితచరిత్రలు.
- వివిధ రకాల గ్రీటింగ్ కార్డులు.
- ఆంధ్రప్రదేశ్, భారతదేశంలోని దర్శనీయ స్థలాల వివరాలు, చిత్రాలు.
- చెట్లు, మొక్కల గురించిన కవితలు / గేయాలు / పాటలు / పద్యాలు / చిత్రాలు.
- సంగీత వాద్యాల చిత్రాలు, వివరాలు.
- రైతు జీవితచిత్రం, ఎదురయ్యే ఇబ్బందులను తెలిపే వార్తా కథనాలు చిత్రాలు.
- పింగళి వెంకయ్య జీవితచరిత్ర.
- వివిధ దేశాల జాతీయ పతాకాల చిత్రాలు.
- స్వాతంత్ర్యోద్యమ గాథలు.
- ప్రకృతి సంబంధ చిత్రాలు (సూర్యోదయం, సూర్యాస్తమయం,తోటలు, సెలయేళ్లు, పక్షులు)
- ఎగ్జిబిషన్‌ల వివరాలు, చిత్రాలు.
- సంక్రాంతి వంటి పర్వదినాలకు చెందిన గాథలు.
- కాలుష్యం మంచినీటి ఎద్దడి అంశాలపై వార్తా కథనాలు, చిత్రాలు.
- వార్తా పత్రికల్లోని కథలు, కవితలు, చిత్రాలు, గేయాలు, ఛలోక్తులు.
- వివిధ రకాల పోస్టర్లు.
- తరగతిలో వివిధ రకాల కథల పుస్తకాలు, కథాకార్డులు, బాలసాహిత్యం అందుబాటులో ఉండాలి.
- పాటలు, గేయాలు, కథలకు చెందిన దృశ్య శ్రవణ సామగ్రి.
- పిల్లలు సృజనాత్మకంగా ఆలోచించడానికి వీలుగా ప్రకృతి చిత్రాలు, కాల్పనిక చిత్రాలు, హాస్యచిత్రాలు, కార్టూన్లు, అటవీనేపథ్య చిత్రాలు మొదలగునవి సేకరించి అందుబాటులో ఉండేలాచూడాలి.
- పదజాల పట్టికలు, మ్యాగజైన్లు, వార్తాపత్రికల్లో పిల్లలకు సంబంధించిన అంశాలు.
- ద్విభాష చిత్ర కథలు (Bilingual Picture Stories) కార్డులు, చిత్రపదకోశాలు మొదలగునవి.
- శబ్దరత్నాకరము, శబ్దచింతామణి మొదలైన తెలుగు నిఘంటువులు అందుబాటులో ఉంచాలి.

## 6, 7 తరగతులు – భాషా బోధన వనరులు

**1. నిఘంటువులు**

1. సూర్యరాయాంధ్ర నిఘంటువు
2. సూర్యరాయంధ్ర నిఘంటు శేషము (శ్రీహరికోశము)
3. శబ్ద రత్నాకరము – బహుజనపల్లి సీతారామాచార్యులు
4. తెలుగు నిఘంటువు – తెలుగు అకాడమి
5. ఆంధ్రనామసంగ్రహము
6. మాండలిక పదకోశాలు – తెలుగు అకాడమి
7. బ్రౌణ్య నిఘంటువు – తెలుగు – తెలుగు
8. ఆధునిక వ్యవహారకోశం – బూదరాజు రాధాకృష్ణ
9. పత్రికా పదకోశం – ప్రెస్ అకాడమీ, ఆం.ప్ర.

10. పర్యాయపదకోశం – జి.కె.రెడ్డి
11. పారమార్థిక పదకోశం – పొత్తూరు వేంకటేశ్వరరావు
12. నానార్థ పదకోశం

**2. విజ్ఞాన సర్వస్వాలు**

1. సంగ్రహాంధ్ర విజ్ఞానకోశం
2. తెలుగు భాషాసమితి వారి విజ్ఞాన సర్వస్వాలు 3, 4, 6 భాగాలు
3. విశాలాంధ్ర వారి విజ్ఞాన సర్వస్వం
4. బాల విజ్ఞాన సర్వస్వం – ఖాసింఖాన్

**3. భాష**

1. భాష – సమాజం – సంస్కృతి – భద్రిరాజు కృష్ణమూర్తి
2. తెలుగు భాషాచరిత్ర – భద్రిరాజు కృష్ణమూర్తి
3. భాష – ఆధునిక దృక్పథం – పోరంకి దక్షిణామూర్తి
4. భాషాశాస్త్ర వ్యాసాలు – బూదరాజు రాధాకృష్ణ
5. మన భాష – డా॥ డి. చంద్రశేకర్ రెడ్డి
6. వ్యావహారిక భాషా వికాసం – బూదరాజు రాధాకృష్ణ
7. మాటలు – మూటలు
8. మాటల వాడుక – వాడుక మాటలు – అనుభవాలు – న్యాయాలు, బూదరాజు రాధాకృష్ణ
9. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు – పి.ఎస్.సుబ్రహ్మణ్యం
10. తెలుగు వాక్యం – చేకూరి రామారావు
11. భాషాంతరంగం – చేకూరి రామారావు
12. వాడుక భాషే రాస్తున్నామా – ముప్పాళ్ళ రంగనాయకమ్మ
13. అనువాద సమస్యలు – రాచమల్లు రామచంద్రారెడ్డి

**4. పరామర్శ గ్రంథాలు**

1. పెద్ద బాలశిక్షణ
2. పూర్వగాథాలహరి
3. పురాతన నామకోశం
4. విద్యార్థి కల్పవల్లి – రోహిణీ పబ్లికేషన్స్
5. విద్యార్థి కల్పతరువు
6. సంస్కృతి సూక్తి సౌరభం – తెలుగు అకాడమి
7. సూక్తి ముక్తావళి – మహీధర జగన్మోహనరావు
8. అక్షరాలు – ఎమెస్కో

**5. చరిత్ర – సంస్కృతి**

1. ఆంధ్రుల సాంఘిక చరిత్ర – సురవరం ప్రతాపరెడ్డి
2. ఆంధ్రుల చరిత్ర – సంస్కృతి – ఖండవల్లి లక్ష్మీరంజనం – భాలేందు శేఖరం
3. ఆచారాలు – శాస్త్రీయత – పాటీల్ నారాయణరెడ్డి – అనంతపురం

**6. వ్యాకరణ – ఛందోలంకార శాస్త్రాలు**

1. వ్యాకరణ పదకోశం – తెలుగు అకాడమీ
2. బాల వ్యాకరణం – వ్యాఖ్యతో
3. ప్రౌఢ వ్యాకరణం – వ్యాఖ్యతో
4. అప్పకవీయం
5. ఛందో వికాసం
6. సులక్షణ సారం
7. కావ్యాలంకార సంగ్రహము
8. ప్రతాపరుద్ర యశోభూషణం

**7. సాహిత్య చరిత్ర – కవుల చరిత్రలు**

1. సమగ్రాంధ్ర సాహిత్యం – ఆరుద్ర
2. ఆంధ్రసాహిత్య చరిత్ర – జి.నాగయ్య
3. ఆంధ్ర రచయిత్రులు – మధునా పంతుల

**8. 6, 7 తరగతుల బోధనకు అవసరమయ్యే అదనపు గ్రంథాలు**

- దేశభక్తి గేయాలు
- ఆరుద్ర కవితలు – పాటలు
- రాయప్రోలు గేయాలు
- శతక కవులు – శతకాలు
- దాశరథి కృష్ణమాచార్యులు – రచనలు
- కరుణశ్రీ – పుష్పవిలాపం
- చాటుపద్యాలు – కవులు
- శ్రీశ్రీ కవితలు – గీతాలు
- డా ॥ సి. నారాయణరెడ్డి రచనలు, పాటలు
- స్ఫూర్తిదాతలుగా నిల్చిన ప్రత్యేకావసరాలు గల వ్యక్తులు
- తెలుగు భాష గొప్పతనాన్ని తెలిపే పద్యాలు, పాటలు
- వివిధ రంగాలలో పేరుపొందిన స్త్రీ మూర్తులు
- సాంస్కృతిక చారిత్రక ప్రదేశాలు
- నదుల చరిత్ర
- వివిధ భాషా మాండలికాలకు చెందిన కథలు
- సంఘ సంస్కర్తలు
- నోబెల్ బహుమతి గ్రహీతలు
- ప్రముఖులు రాసిన లేఖలు (పుస్తకరూపంలో ఉన్నవి) ఉదా॥ నెహ్రూ లేఖలు
- సామెతలు
- పొడుపుకథలు

## 8, 9 తరగతులు - భాషా బోధన వనరులు

**పరామర్శ గ్రంథాలు :** పాఠ్యబోధనను సమగ్రంగా నిర్వహించడానికి పరామర్శ గ్రంథాలు తప్పనిసరి. పాఠ్యపుస్తకంలో ఎన్ని వివరణలున్నా అవి పరిమితంగానే ఉంటాయి. పదవిజ్ఞానం, పూర్వగాథలు. వ్యాకరణాంశాలు, అదనపు సమాచారాలు... ఇవి ఎంత విరివిగా సంపాదించగలిగితే ఉపాధ్యాయులకు అంత సౌకర్యంగా, విద్యార్థులకు ఉత్సాహభరితంగానూ ఉంటాయి. ఈ కింద కొన్ని ముఖ్యమైన పరామర్శ గ్రంథాలు సూచింపబడ్డాయి. పాఠశాల అవసరాన్ని బట్టి వీటి విస్తరణ, కుదింపూ సంభవం.

1. శబ్దరత్నాకరము - బహుజనపల్లి సీతారామాచార్యులు
2. బ్రౌణ్యనిఘంటువు - తెలుగు - తెలుగు
3. మాండలిక పదకోశాలు - తెలుగు అకాడమి
4. ఆంధ్రనామ సంగ్రహము
5. విద్యార్థి కల్పతరువు
6. విజ్ఞాన సర్వస్వం (3, 4, 6 భాగాలు) - తెలుగు భాషాసమితి
7. బాల విజ్ఞాన సర్వస్వం - ఖాసింఖాన్
8. విశ్వవిజ్ఞాన దర్శిని - ఆచార్య నరేంద్రదేవ్
9. భాష - సమాజం - సంస్కృతి - భద్రిరాజు కృష్ణమూర్తి
10. తెలుగు భాషా చరిత్ర - భద్రిరాజు కృష్ణమూర్తి
11. వ్యావహారిక భాషా వికాసం - బూదరాజు రాధాకృష్ణ
12. మాటలు - మాటలు - బూదరాజు రాధాకృష్ణ
13. మాటల వాడుక - వాడుక మాటలు - బూదరాజు రాధాకృష్ణ
14. తెలుగు వాక్యం - చేకూరి రామారావు
15. పూర్వగాథాలహరి - వేమూరి శ్రీనివాసరావు
16. పురాతన నామకోశం - బూదరాజు రాధాకృష్ణ
17. సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ - డా॥ ఎస్. నళిని
18. పాలమూరు జిల్లా దేవాలయాలు - కపిలవాయి లింగమూర్తి
19. దుందుభి (గేయకావ్యం) - గంగాపురం హనుమచ్ఛర్మ
20. రామరాజీయం - బిరుదురాజు రామరాజు
21. శ్రీమదాంధ్ర మహాభారతం (ఆది, సభా, అరణ్య) - నన్నయ
22. శతక సాహిత్యం (1, 2 భాగాలు) - సాహిత్య అకాడమి.
23. మహాప్రస్థానం - శ్రీశ్రీ
24. దర్శనీయ స్థలాలు (అజంతా, ఎల్లోరా...)
25. హరిశ్చంద్రోపాఖ్యానం (ద్విపద) - గౌరన
26. నార్ల రచనలు (ఐదవ సంపుటి) - నార్ల వేంకటేశ్వరరావు
27. వట్టికోట ఆళ్వార్‌స్వామి కథలు
28. తెలుగు గజళ్ళు (సమగ్రాంధ్రసాహిత్యం - 6వ సంపుటి) - డా॥ సి.నారాయణరెడ్డి

29. రామాభ్యుదయం – అయ్యలరాజు రామభద్రుడు
30. నండూరి రామమోహనరావు వార్తావాఖ్యలు
31. సమైక్యభారతి (కవితా సంకలనం) – రాష్ట్ర సమాచారశాఖ
32. శ్రీమదాంధ్ర మహాభారతం (ఉద్యోగపర్వం) – తిక్కన
33. వచన రామాయణం
34. వచన మహాభారతం
35. సాక్షివ్యాసావళి (3వ సంపుటి) – పానుగంటి లక్ష్మీనరసింహారావు
36. శివతాండవం – పుట్టపర్తి నారాయణాచార్యులు
37. ఒక విజేత ఆత్మకథ – ఎ.పి.జె.అబ్దుల్ కలామ్
38. శారద లేఖలు – కనపర్తి వరలక్ష్మమ్మ
39. సింహాసన ద్వాత్రింశిక – కొరవి గోపరాజు
40. నూరేళ్ళపంట – డా॥ భార్గవీరావు
41. రుబాయిలు – డా॥ సామల సదాశివ
42. అనాది స్రోతస్సు – జిడ్డు కృష్ణమూర్తి
43. నా గొడవ – కాళోజీ
44. సావిత్రి సమగ్ర రచనా సంపుటి – అరణ్య కృష్ణ (సంపాదకులు)
45. కృషీవలుడు – దువ్వూరి రామిరెడ్డి
46. ప్రాచీన గాథాలహరి – పిలకా గణపతిశాస్త్రి
47. పారమార్థిక పదకోశం – పొత్తూరి వేంకటేశ్వరరావు
48. వ్యాకరణ పదకోశం – తెలుగు అకాడమి
49. సాహిత్య పదకోశం – తెలుగు అకాడమి

## 10వ తరగతి – భాషా బోధన వనరులు

- ప్రపంచశాంతి కొరకు కృషిచేసిన వారిని గూర్చి తెలిపే పుస్తకాలు
- వివిధ శాస్త్రవేత్తలు (శాస్త్రవేత్తలను గూర్చి తెలిపే పుస్తకం)
- భారతదేశంలోని ప్రధాన నగరాలను గూర్చి తెలిపే పుస్తకం
- “కన్యాశుల్కం” – గురజాడ
- శ్రీనాథుని రచనలు
- “చిత్రగ్రీవం ఓ పావురం కథ” – ధనగోపాల్‌ముఖర్జీ
- పక్షులను గూర్చి తెలిపే గ్రంథం.
- నృసింహపురాణం – ఎఱ్ఱన
- నీతిచంద్రిక – చిన్నయసూరి
- శ్రీ శివభారతం – డా॥గడియారం వేంకటశేషశాస్త్రి
- జానపదుని జాబులు – డా॥బోయిభీమన్న
- మల్లభూపాలీయం (నీతిశతకం) – ఎలకూచి బాలసరస్వతి

- చిత్తశతకం – శ్రీపతి భాస్కర కవి
- తరిగొండ నృసింహశతకం – తరిగొండ వెంగమాంబ
- విశ్వనాథేశ్వర శతకం – గుమ్మన్నగారి లక్ష్మీనరసింహశర్మ
- నింబగిరి నరసింహశతకం – అందెవేంకటరాజం
- శ్రీలొంకరామేశ్వర శతకం – నంబిశ్రీధరరావు
- అలిశెట్టి ప్రభాకర్ కవితలు
- "అసంకలిత సాహిత్యం – 4, రూపకాలు సంపాదకీయాలు" – విశ్వనాథసత్యనారాయణ
- బసవ పురాణం – పాల్కురికి సోమనాథుడు
- ఉత్పలమాల శతకం – ఉత్పల సత్యనారాయణ చార్య
- భక్తచింతామణి శతకం – వడ్డాది సుబ్బారాయ కవి
- మహిళావరణం (సంపుటి)
- విద్వాన్ విశ్వం రచనా సంపుటి
- కథా వాహిని – పులికంటి కృష్ణారెడ్డి
- కాశీఖండం – శ్రీనాథుడు
- వాల్మీకి రామాయణం

**దృశ్య శ్రవణ సామగ్రి:** పద్యాలు, పాటలు, అభినయ గేయాలు మొదలగు సి.డి.లు, పాఠ్యాంశ బోధన గురించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించేలా వీడియో సి.డి.లు సమకూర్చాలి.

## Resources required for teaching new English Textbooks

**Primary**

1. Dictionary – English to Telugu and English to English.
2. Spoken English by Shashi Kumar.
3. 200 coloured charts.
4. DVDs – 5.
5. National Book Trust – Children literature (story books) – 20.
6. Wisdom monthly magazine.
7. Pendrive (memory stick).
8. Crayons.
9. Stationery items (glue, tape, scissors, scales, markers).
10. Teaching English 3 – 11 (The Essential Guide) by Cathy Burnett and Julia Myers.

**UP and High School**

1. Oxford Advanced Learners Dictionary (VIIIth Edition by A.S. Hornby) – 2.
2. Oxford Learner's Pocket Thesaurus – 1.
3. Oxford Basics for Children – Storytelling by Eleanor Watts – 1.
4. Grammar by Scott Thornbury – 1.
5. English Role Play by Gillian Porter-Ladousse – 1.

6. Teaching Other Subjects Through English by Scheelagh Deller and Christine Price – 1.
7. Collins Dictionary – 2.
8. Dictionaries of Idioms and Phrases.
9. Phonetic Dictionary by Daniel Jones – 2.
10. English Conversation and Practice – 2.
11. 10 DVDs on poems/ songs.
12. Tuition to Intuition by K.N. Anandan – 1.
13. Over Head Projector.
14. Unit Transaction (classroom process) DVDs developed by SCERT.
15. Oxford Advanced Learners Thesaurus.
16. English Newspapers.
17. Picture story books by Indian authors.
18. Children's English magazines – Champak, Chandamama.
19. 200 charts.
20. Sketch pen sets – 12.
21. Glue – 6.
22. Brown tape – 4.
23. Scissors – 2.
24. Spoken English by Sasi Kumar – 2.
25. Pendrive (memory stick).
26. English reading cards – 400 (EFLU and Orient Black Swan).
27. DVD contains textbook based songs developed by SCERT.
28. English CDs developed RIE, Bangalore.
29. Young World (by the Hindu newspaper).
30. Teacher handbooks developed by SCERT and RVM from 2005-2014.
31. Grammar practice activities.

    A Practical Guide to Teachers– Penny Ur.
32. Teaching Large Multi-level Classes– Natalic Hen.
33. Learner Autonomy in the English Classroom– Paul Lennon (ed.)
34. Teaching Speaking – Holistic Approach– Jack C. Richards (Cambridge Language publication).
35. Literature in the Language Classroom – A Resource Book of Ideas (Cambridge University publication).
36. Five – Minute Activities by Penny Ur (Cambridge University publication).
37. Professional Development for Language Teachers (Cambridge University publication).
38. Classic English (Short stories) (Cambridge University publication).
39. Aspects of children literature by Sharmila Sinha (Natimal Book Trust of India).
40. Story Books English (Natimal Book Trust of India).

## हिंदी - अध्ययन व अध्यापन सहायक सामग्री

| क्र.सं. | सहायक सामग्री | लेखक/कवी | विशेष |
|---|---|---|---|
| 1. | चित्र कथा की पुस्तकें | - | - |
| 2. | फलों का चार्ट | - | - |
| 3. | चित्र पठन की पुस्तकें | - | - |
| 4. | वर्णमाला चार्ट | - | - |
| 5. | मात्राएँ व बारहखड़ी चार्ट | - | - |
| 6. | ढपली, ढ़ोला, बाज़ा | - | सांस्कृतिक कला की वस्तुएँ |
| 7. | रंगों का चार्ट | - | - |
| 8. | फूलों का चार्ट | - | - |
| 9. | सृजनात्मक चित्रों की पुस्तकें | - | - |
| 10. | कार्टून के चित्रों की पुस्तकें | - | - |
| 11. | पेड़-पौधों के चार्ट | - | - |
| 12. | भारतीय संविधान में हिंदी | - | हिंदी का महत्व |
| 13. | पशु-पक्षियों के चार्ट | - | - |
| 14. | पौष्ठिक भोजन का चार्ट | - | - |
| 15. | स्वच्छता के नियम का चार्ट | - | - |
| 16. | त्यौहारों का चार्ट | - | - |
| 17. | ऐतिहासिक इमारतों का चार्ट | - | - |
| 18. | भारत की जनजातियाँ व संस्कृति | C.B.T. -नई दिल्ली | - |
| 19. | कबीर के दोहे - बाल साहित्य | साहित्य सीरीज़-वाराणसी | - |
| 20. | साहसी बालकों की कहानियाँ | साहित्य सीरीज़-वाराणसी | - |
| 21. | देशभक्ति गीत CDs | | |
| 22. | देशभक्ति गीत पुस्तक | - | - |
| 23. | बच्चों के चुटकुले | - | - |
| 24. | बाल मुहावरा कोश | - | - |
| 25. | बाल कहावत कोश | - | - |
| 26. | बाल पर्यायवाची कोश | - | - |
| 27. | बाल शब्द कोश | - | - |
| 28. | ग्रामीण व्यवसाय चार्ट | - | - |
| 29. | गाँधी, तारे ज़मीं पर, लाइफ़ आफ़ पाई सिनेमा DVDs | - | - |

| | | | |
|---|---|---|---|
| 30. | भाषा खेल | | |
| 31. | तुलसी के दोहे - बालसाहित्य | - | - |
| 32. | रहीम के दोहे - बाल साहित्य | - | - |
| 33. | खेलों के चार्ट | | |
| 34. | ''संयुक्त राष्ट्र संघ'' संक्षिप्त परिचय | - | - |
| 35. | बाल अधिकार संक्षिप्त परिचय | - | - |
| 36. | महिला अधिकार संक्षिप्त परिचय | - | - |
| 37. | शिक्षा का अधिकार संक्षिप्त परिचय | - | - |
| 38. | सुभद्रा कुमारी चौहान की कविताएँ | - | - |
| 39. | पंचतंत्र की कहानियाँ | - | - |
| 40. | बाल महाभारत की प्रेरणाप्रद कहानियाँ | - | - |
| 41. | इस्लाम धर्म व रमज़ान | - | - |
| 42. | इसरो व उसके उपग्रह | - | - |
| 43. | सुनीता विलियम्स | - | - |
| 44. | राष्ट्रीय चिह्न, पशु, पक्षी चार्ट | - | - |
| 45. | सोहनलाल द्विवेदी का परिचय | - | - |
| 46. | प्रेमचंद की कहानियाँ/ईदगाह | - | - |
| 47. | दिनकर की कविताएँ | - | - |
| 48. | लोकगीत बाल साहित्य | - | - |
| 49. | अंधेर नगरी - चौपट राजा कहानी | भारतेंदु हरिश्चंद्र | - |
| 50. | बिहारी के दोहे - बाल साहित्य | | |
| 51. | अग्नि की उडान | A.P.J. अब्दुल कलाम | - |
| 52. | संक्षिप्त हिंदी साहित्य का इतिहास | - | - |
| 53. | अकबर बीरबल की कहानियाँ | - | - |
| 54. | मालगुड़ी की कहानियाँ | - | - |
| 55. | मन्नु भंडारी की कहानियाँ | - | - |
| 56. | सरल हिंदी व्याकरण | सरस्वती पब्लिकेशन्स | - |
| 57. | पाठ्यक्रम - व्याकरण | एस.एम. अहमद | - |
| 58. | पर्यायवाची कोश | राजपाल | - |
| 59. | समास कोश | राजपाल | - |
| 60. | संधि कोश | राजपाल | - |
| 61. | हिंदी निबंध | सरस्वती | |
| 62. | कहानी संचय | सरस्वती- | - |
| 63. | अपठित बोध 1,2,3,4,5 | सरस्वती- | - |
| 64. | रस, छंद, अलंकार | - | - |
| 65. | पग-लेखन | - | - |

## Mathematics

**I to V Material for Maths**

1. Pebbles Garland (different colours of Pebbels 10 each, total pebbles 100)

10 **x**10 =100.

2. Loose pebbles – 100.
3. Plastic sticks (length 12 cm each) – 500; big and small rubber bands (1 packet).
4. Unit, tens, hundreds cards (different colours and different sizes each one 20).
5. Flash cards (normal size 1 to 50) – 2 sets.
6. Objects of different things like vegetable, fruit, play things etc. @20 each (small things models).
7. Different shapes of cards @ 20 each (different colours) triangle, square, rectangle, circle etc.
8. 3-D models– cube, cuboids, cone, cylinder, sphere, ring, hemisphere.
9. Cubic blocks. (unit, tens, hundreds) – 4 sets.
10. Model watch.
11. Wall mirror (normal/ big size).
12. Measurements.
    a. Containers/ capacity: 1 lt, 2 lt, ½ lt, 200ml, 100ml, 100ml, 50ml.
    b. Weight: 1 kg, 2 kg, ½ kg, 200g. 100g, 50g.
    c. Length: 1m scale, 30cm scale, 15cm scale, tape.
13. Compass box (big).
14. Dummy currency.
15. Folding paper.
16. Grid sheets.
17. Dot sheets (Isometric sheet).
18. Tangram (5 sets)
19. Dice (different sizes and colour) – 5.
20. Nets of cube, cuboids, (open, closed).
21. 3-D models and objects.
22. Model wood: cube, cuboids, cylinder, cone, sphere etc.
23. Things wood: box, ball, small drum etc.
24. Thread.
25. Rubrics cube.
26. Colour papers.
27. Thin end board/ plastic sheet.
28. Cubic boxes – 10.

29. Number chart 1 – 100.
30. Ribbon (containing numbers) 1 to 50/ 1 to 100.
31. Fraction disc.
32. Torch light.
33. Tape/ small scale / big scale.
34. Simple balance.
35. Maths instrument box.
36. Books of Mathematics puzzles, stories and games.
37. Cards with pictures.
38. News magazines.
39. NCERT Mathematics reference books.
40. Reference books related to Mathematics.

**VI and VII Material for Maths**

1. Population statistics tables – A.P and India (2001 and 2011).
2. Charts: Indo-Arabic and International system (place value charts).
3. Number chart 1 – 100.
4. Geo board.
5. Thread.
6. Panel board.
7. Wall clock.
8. Match sticks/ broom sticks and rubber bands.
9. Card board sheets/ thick sheets/ colour papers,
10. Fraction disc.
11. Model graph sheets, bar graphs, pie graphs charts.
12. Graph sheet, grid chart, grid sheet, isometric chart and sheets.
13. Wall mirror.
14. 3-D shapes – Solids wood – cubes (24), cuboids, sphere, cone, cylinder, prism etc.
15. Angle formation kit.
16. Nets of cube and cuboids etc.
17. Different shapes (triangles, circles, rectangle, square) different sizes and colours – 20 each.
18. Mathematician charts.
19. Compass box (instrument box).
20. Meter scale.
21. Reference books and magazines related to Mathematics.

22. NCERT Mathematics reference books.
23. Fun and fundamentals of Mathematics– Jainath Nilekar and Mangal Nilekar.
*24. Pilla Bhashalo* Algebra– Namini Subramanya Naidu.
25. Mosco puzzles, 359 Mathematical Recreations– Borris A. Kordemsky.

**Material for high school Mathematics**

1. Instrument box (compass box) – big size (synthetic material).
2. Plastic coins – two colours - @50 each.
3. Metre scale (wood/ synthetic).
4. Geo board.
5. Panel board.
6. Metal scale.
7. Wall clock.
8. Bottle caps.
9. 1 cm or 1 inch wooden cubes (100).
10. Mirror.
11. Solid models (wood– cubes (24), cuboids, cylinder, cone, sphere, prism, pyramids).
12. GI wire/ wool thread.
13. Puzzle books.
14. Tangram.
15. Bank broucher (internet rates – period wise) (banking charts).
16. Square tables (charts).
17. VAT, sales tax (charts).
18. Mathematician charts.
19. Isometric chart.
20. Isometric sheets.
21. Grid paper (chart).
22. Grid paper sheets.
23. 1 – 100 number chart.
24. Graph chart.
25. Tracing papers.
26. Card board.
27. Rubber bands and match sticks/ plastic sticks (2cm length).
28. Seizer, cutter, cutting player.
29. Torch light.

30. Fraction disc.

31. Angle formation kit.

32. Population statics tables (2001 and 2011) India and A.P.

33. Nets of different 3-D shapes (cube, cuboids, cone, pyramid etc.)

34. Reference books and other books related to Mathematics.

35. Magazines related to Mathematics.

36. NCERT Maths reference books.

37. University Press Dictionary of Mathematics– John O E Clark.

38. Short stories about numbers– Rajneesh Kumar.

39. A Premier on number Sequences– Shilesh Sherali.

40. Maths Charmers– Alfred S. Posamentier.

41. Mathematics Maxwells. First Stpes in Number Theory a Primer on divisibility– Shilesh Shirali

42. Themescow Puzzles – 359 Mathematical Recreations– Bories A. Kordemsky.

43. A Biography of the World's Most Mysterious Number– Alfred S. Posamentier.

**రిఫరెన్సు పుస్తకాలు:**


1. Introduction to Geometric Constructions (by Ramesh Krishnamurthi)
2. 59 mathematical ideas (by Tony Willy)
3. Sacred Geometry (by Thames & Hudson)
4. Mathematics for all (by UNESCO)
5. 536 Puzzles & curious problems (by Henry Ernest Dudemy)
6. A problem solving approach through generalising a specializing (by Rina Zazkis, Simon Fraser University)
7. Challenging problems in Geometry (by Alfred Posamentier, Charles T. Salkind)
8. Sources of mathematical discovery
9. Hindu Geometry (by Bibhutibhusan Datta and Avadhesh Narayan Singh)
10. An introduction to contemporary mathematics (by John Hutchinson)
11. Graphs and their uses (by Oystein Ore, Yale University)
12. A passion for mathematics (by Clifford A. Pickover)
13. Algebra with Arithmetic and Mensuration (From the SANSCRIT) (or Brahmegupta and Bhascara) (transalated by Henry Thomas Colebrooke)
14. The Aryabhattiya of Aryabhatta (translated by Waltger Eugene Clark)
15. Euclid's Elements of Geometry (translation by Richard Fitzpatrik)

16. Geometry and the imagination (by D. Hilbert, Schon - Vossen)
17. Patterns of plausible inference (by G. Polya)
18. A History of Mathematical Notations (by Florian Cajori, California)
19. Integrated Algebra-1 (by Annxavier Gantert)
20. The Fundamental theorem of Arithmatic (by Mir Publishers, Moscow)
21. Mathematical reasoning writing and proof (by Ted Sundstrom)
22. Mathematical problems and puzzles (by S. Straszewicz)
23. Dictionary of Mathematics (Oxford)
24. How to solve it ? (by G. Polya)
25. Q.E.D. (Beuaty in Mathematical proof by Polstar)
26. Mysteries of the equilateral triangle (by Brian J. Mc Cartin)
27. The contest problem book VIII (by J. Douglas Faires and David Wells)
28. Introduction to the Foundations of Mathematics (by Raymond L. Wilden)
29. The Universal Book of Mathematics (by David Darling)
30. The Nothing that is (A natural history of zero) (by Robert Kaptan)
31. Magazines related to Mathematics
32. University Press Dictionary of Mathematics - John DE Clark
33. Short stories about numbers - Rajneesh Kumar
34. A premier on number sequences - Shilesh Sherali
35. Maths Charmers - Alfred S. Posamentior
36. Mathematics Maxwells First Steps in number theory a primer on divisability - Shilesh Shirali
37. Themescow Puzzles - 359 Mathematical Recreations - Bories A. Kordemsky
38. A biography of the world's most mysterious number - Alfred S. Posamentier

## పరిసరాల విజ్ఞానం

**3వ తరగతి:**

- వివిధ పనులను/ వృత్తులను తెలిపే చార్టులు.
- జంతువులు – నివాసాలు – పక్షులు – నివాసాలు తెలిపే చార్టులు.
- పూల మొక్కలు – పండ్ల మొక్కలు – నీటి మొక్కలు – ఎడారి మొక్కలు తెలిపే చార్టులు.
- ఆహార పదార్థాలు తెలిపే చార్టులు.
  ఆహారపదార్థం – జంతువుల నుండి – మొక్కల నుండి – రెండింటి నుండి.
- జంతువులు – పక్షులు తినే ఆహారం తెలిపే చార్టులు.
- వివిధ రకాల వృత్తుల చార్టులు.

- నీటి వనరులు చార్టు.
- వాహనాలను తెలిపే చార్టు (రోడ్డు – రైలు – వాయు – జల)

**4వ తరగతి :**

- గృహోపకరణాల చార్టు
- ట్రాఫిక్ నియమాలు చార్టు
- జంతువులు

  చెవులు కనిపించేవి – చెవులు కనిపించనవి తెలిపే చార్టు.
- జంతువులు

  చర్మంపై ఈకలు కలిగినవి – చర్మంపై వెంట్రుకలు కలిగినవి తెలిపే చార్టు.
- అంతరిస్తున్న జంతువుల – పక్షులు – కీటకలు – తెలిపే చార్టు.
- పక్షి, జంతువు పేరు – నివాసం పేరు (పక్షి గూళ్ళు) – నివాస నిర్మాణానికి వాడే వస్తువులు తెలిపే చార్టు.
- తీగలు – పొదలు – వృక్షాలు తెలిపే చార్టు, వివిధ రకాల పండ్లు, కూరగాయలు.
- విత్తనం మొలకెత్తి దశలు తెలిపే చార్టు.
- దిక్కులు, మూలలను తెలిపే చార్టు.
- జిల్లా పటం (దిక్కులు, సరిహద్దులు తెలుపబడాలి)
- రాష్ట్ర పటం (దిక్కులు, సరిహద్దులు తెలుపబడాలి)
- సామాజిక సంస్థలు చేయు పనులు తెలిపే చార్టు.

  (గ్రామస్థాయి – మండలస్థాయి – జిల్లాస్థాయి)
- వివిధ రకాల ఇళ్ళ చార్టు.
- గృహ నిర్మాణంలో వాడే పరికరాల చార్టు

**5వ తరగతి :**

- వ్యవసాయ పనులు – ఉపయోగించే పనిముట్లు తెలిపే చార్టు.
- ఆహార పదార్థాలు – శక్తినిచ్చేవి – పెరుగుదలకు ఉపయోగపడేవి – ఆరోగ్యాన్నిచ్చేవి – తెలిపే చార్టు.
- ఆహార పిరమిడ్ చార్టు.
- శ్వాసవ్యవస్థ – ఊపిరితిత్తుల చార్టు.
- రక్తప్రసరణ వ్యవస్థ – గుండె చార్టు.
- జీర్ణవ్యవస్థ చార్టు.
- విసర్జక వ్యవస్థ చార్టు.
- నాడీ వ్యవస్థ చార్టు.
- ఆంధ్రప్రదేశ్ – నదులు తెలిపే చార్టు.
- సౌరకుటుంబం చార్టు.
- చంద్రకళల చార్టు.
- ప్రపంచపటం.
- ఇంధన వనరుల చార్టు.

**<u>వస్తువులు:</u>**

– గ్లోబు (1)

- భూతద్దాలు (10)
- ప్లాస్టిక్ బీకర్లు పెద్దవి (3), చిన్నవి (3)
- పరీక్షనాళికలు (10)
- పరీక్షనాళికల స్టాండ్ (1)
- వడపోత కాగితాలు
- స్ప్రింగ్ త్రాసు (1)
- తూనిక రాళ్ళు (50 గ్రా. నుండి కిలో వరకు)
- త్రాసు (1)
- గుండె, మూత్రపిండాల నమూనాలు
- మైక్రోస్కోప్

## Physical Science

### 1. Heat

1. Celsius thermometer – 05.
2. Farren heat thermometer – 05.
3. Six min–max thermometer – 05.
4. Calori meter – 05.
5. Energy conversion balls – 02 sets.
6. Metal conductivity apparatus – 5 sets.
7. Steam generator – 02.
8. Conversion demonstrator – 02.
9. Poster on investing heat (conduction, innovation and radiation)

### 2. Mechanics

1. Spring balance – 05.
2. Weights with hook – 05.
3. Pullies (three types) – 05 each.
4. Wooden blocks (4 x 6 cm) – 05.
5. Center of gravity demonstration kit.
6. Ring and disc inertia set – 02.
7. Metal balls (steel) – 12
8. Inclined plane set – 2.
9. Centripetal force apparatus – 05.
10. Poster on investigating force, motion and energy.
11. Pendulum set.

### 3. Magnetism

1. Bar magnets (steel) – 06.
2. Horse shoe magnet – 03.

3. Magnetic compass – 06.
4. Iron filings or magnetic marbles – 250g.
5. Electro magnet construction (set) – 02.
6. Poster investigating magnetism of earth – 02.

**4. Electricity**

1. Simple circuit kit (electric switch) – 2 sets
2. Volt meter – 5
3. Ammeter – 5
4. Variable resistance – 5
5. Lamp board (3 socket), lamp socket (pin type, screw type) – 5
6. Pith ball electroscope – 2
7. Gold leaf electroscope – 2
8. Friction rods, (glass, iron, ebonite) – 5 each.
9. Friction pads (glass, iron and ebonite) – 5 each
10. Insulated copper wire bundles – 1
11. DC motor construction – Kit – 2
12. Coulombs law apparatus – 2
13. Poster on investigating electromagnetism – 1
14. DC dynamo construction – Kit – 2
15. Transformer (step up and step down) construction – Kit – 2
16. Galvanometer – 3
17. Solenoid – 3

**5. Measurement**

1. Metal scale (steel) – 5
2. Vernior Collipers – 10
3. Screw gauge – 10
4. Spring balances (2.5N to 50N) – 10
5. Electronic weighing machine for measuring mass of small density – 2
6. Weighing box of different weights (1 to 50g) – 2
7. Measuring Jars of different sizes – 5 each
8. Poster on investigating units and measurements – 2

**6. Sound and Waves**

1. Tuning fork (Aluminum/ steel) of fixed frequencies – 10
2. Plastic spring – 10
3. Metal slinky – 10
4. Wave demonstration apparatus – 2

5. Ripple tank apparatus – 2
6. Longitudinal wave demonstration – 2 Sets
7. Resonance apparatus – 2
8. Poster on investigating sound production propagation and properties of sound wave–2

**7. Basic Material**

1. Power supply (DC): 13.8V DC – 2
2. Wire leads with alligator clips: 24" long – 5
3. Soldering iron – 5
4. Lead wire bundle for soldering – 2
5. Cutting plier (long nose and normal) – 2
6. Multi–meter mini – 2
7. Electric tape – 5
8. Electric tool kit – 2

**8. Light and Optics**

1. Mirrors and mirror holders – 5
2. Prisms set (Acrylic) – 5
3. Mirrors acrylic plain 2.5" **x** 3.5" – 5
4. Mirror glass concave 7.5cm diameter – 5
5. Mirror glass convex 7.5cm diameter – 5
6. Lenses glass – double convex 3.8 cm diameters, 5cm FL – 5
7. Lenses glass – double concave 3.8cm diameter, 10cm FL – 5
8. Reflection and refraction tank – 2
9. Dispersion cube – 5
10. Meter stick optical bench kit – 2
11. LASER torch – 5

## Chemistry

1. Liquid chromatography kit – 2 sets.
2. Chromatography – 10 sets.
3. Kit for inquiry investigation on food chemistry and nutrition lab – 2 sets.
4. Kit on kitchen chemistry – 2 sets.
5. Electrolysis kit – 2 sets.
6. Electroplating kit – 2 sets.
7. Electrodes (Zinc, Copper, Iron) – 10 each.
8. Poster on gas laws mole concept, atomic structure – chart.
9. Molecular models (inorganic and organic) – ball and stick models – 10.

10. Models on atomic orbitals – 2 sets.
11. Modern periodic table – chart.
12. Ceramic plate – 5.
13. Brush – 5.
14. Label tapes – 5 pkts
15. Filter Papers – 5 pkts
16. Graduated Cylinder 100 ml – 10
17. Petri dish – 10
18. Conical flasks 125 ml – 5
19. Conical flasks 200 ml – 5
20. Rubber stoppers – 20
21. Test tubes – 50
22. Boiling tubes – 25
23. Retard stand – 10
24. Spirit lamps – 10
25. Droppers (Glass) – 10
26. Droppers (Rubber) – 10
27. Stop watch – 5
28. Tongs – 15
29. Spatuchla – 10
30. Glass Rods – 10
31. Beakers (small) – 20
32. Beakers (big) – 20
33. Pipettes – 10
34. Burettes – 10
35. Iron mesh – 10
36. Thissel funnel – 5
37. Plastic funnel – 5
38. Glass Jars (small) – 5
39. Glass Jars (big) – 5

**Chemicals:**

1. Magnesium Ribbon – 1 Pkt
2. Vinegar 500ml
3. Sodium Bicarbonate 250gms
4. Phenolphthalein 100gm
5. Zinc Granules 200gms

6. Starch powder 250gms
7. Hydrochloric Acid 500ml
8. Potassium Iodide 500ml
9. Ammonium Chloride 500gms
10. 95% Ethyle Alcohol 500ml
11. Sodium Acetate 200ml
12. Silver Nitrate 50gm
13. Glycerin 250ml
14. Calcium Hydroxide 200gms
15. Sodium Sulphate 200gms
16. Iron Failings 250gms
17. Aluminum Failings 250gms
18. Calcium Carbonate 200gms
19. Lead Nitrate 200gms
20. Lead Acetate 200gms
21. Graphite Rods – 20
22. Silver Bromide – 250ml
23. Copper Sulphate – 250ml
24. Potassium Nitrate 250ml
25. Coconut Oil 250ml
26. Hypo 250ml
27. Cupric Chloride 200gms
28. Strontium Chloride 200gms

## Biological Science

1. Glass beakers 100ml – 2 sets.
2. Glass beakers 200ml – 2 sets.
3. Glass beakers 500ml – 2 sets.
4. Plastic beakers 200ml – 2 sets.
5. Watch glass – 50.
6. China dish – 50.
7. Test tubes – 2 boxes.
8. Boiling tubes – 1 box.
9. Point brushes – 50.
10. Forceps – 50.
11. Glass slides – 5 boxes.
12. Cover slips – 10 boxes.

13. Simple microscopes – 10.
14. Compound microscopes – 10.
15. Hand lenses – 10.
16. Dissection tray – 5.
17. Dissection boxes – 5.
18. Permanent slides – cytology (plant cells tissues; animal cell, tissues).

Algae – common slides.

Fungi – common slides.

19. Tilling tools (hand spade, hand plough) – 2 sets.
20. Indicators

Methelene blue – 2 bottles.

Jonus green – 2 bottles.

Safranine – 2 bottles.

21. Litmus papers – Blue litmus, Red litmus papers
22. Glycerin – 2 bottles.
23. Bell jars – 4.
24. Glass tubes – 20.
25. Rubber tubes – 20.
26. Thermos flasks – 5.
27. Rubber stoppers – 20.
28. Retard stands – 10.
29. Iron tri-pad – 10.
30. Spirit lamps – 10.
31. Funnels – 10.
32. Nylon rope – 5 sets.
33. Hand glouses – 10 boxes.

**Charts:**

1. Flow charts – for Life Processes, Digestion, Respiration, Excretion, Reproduction.
2. Mendal theories.
3. Plant cell.
4. Animal cell.
5. Bio-geo chemical cycles.
6. Food webs.
7. Ecological pyramids.
8. World, India maps.

## Social Studies

- Video of space
- Atlas
- Charts
- India map
- Chart showing fixed and variable assets
- Map of Africa
- Different forms related to driving license
- World map
- Different types of rocks
- Globe
- Cereals
- Map of Europe
- Traffic signals
- World map (physical and poilitical)
- Atlas (Oxford)
- India map (political and physical)
- Andhra Pradesh map (political and physical)
- Movements of the earth (Videos CDs) a) Rotation of the earth b) Revolution of ther earth
- Available Raw materials / minerals
- Currency - coins - notes old / new (according to availability)
- Cheque
- Cash deposit form
- Bank pass book
- A/c opening application form etc
- Copy of Indian Constitution
- Photo of parliament
- Model Form of FIR
- Copy of RTE Act
- Differnt musical instruments
- Different varieties of sports material
- Different pictures related to natural calamities collected from, news papers / magazines
- Globe
- Charts
- Particulars of populations 2011
- Baro meter
- Samples of different soils
- Stationary of bank transactions
- Draft
- Cash with drawl form
- ATM Card
- Photos of National leaders
- National symbols
- Photo of president palace
- BMI chart
- Copy of RTI act
- Pictures video of differnt dance forms of India

## సాంఘిక శాస్త్రం అవసరమైన ఇతర వనరులు

1. రెఫరెన్స్ పుస్తకాలు
   - ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాల భూగోళం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రం పుస్తకాలు.
   - డిగ్రీ తెలుగు అకాడమి భూగోళశాస్త్రం
   - యోజన
   - ఇండియా టుడే
   - CBSE Books (NCERT)
   - ICSE Books
   - ఏకలవ్య Textbooks
   - దినపత్రికలు
   - దిన పత్రికలలోని ఆర్టికల్స్
2. సోషల్ స్టడీస్ ఫోరాలు/క్లబ్‌లు
   - సోషల్ స్టడీస్ ఫోరం/క్లబ్‌లు
   - ఉపాధ్యాయ సంఘాలు
3. వనరుల కేంద్రాలు
   - SCERT, Hyd
   - DIET
   - జిల్లా గ్రంథాలయాలు
   - పాఠశాల గ్రంథాలయాలు
4. మానవ వనరులు – బ్యాంక్ సిబ్బంది
   - అడ్వకేట్స్
   - పోలీస్ సిబ్బంది
   - ప్రజా ప్రతినిధులు
   - MRO, MDO, MEO
5. మీడియా
   - టెలికాన్ఫరెన్స్‌లు
   - Suject వారి C.Dలు
   - MANA T.V
   - సప్తగిరి ఛానల్
   - www.weekly.com
   - www.aravindaguptatoys.com
   - www.pbs.org/teachers



# ప్రధానోపాధ్యాయుల అకడమిక్ మానిటరింగ్

పాఠశాల విద్యా వ్యవస్థలో పాఠశాల ఒక ముఖ్యమైన కేంద్రం. విద్యాశాఖలోని కార్యకలాపాలన్నీ పాఠశాల కేంద్రంగానే అమలవుతాయి. వీటిలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు, అధికార బృందం పాలుపంచుకుంటారు. వీటన్నింటికీ నాయకత్వం వహించే వ్యక్తి ప్రధానోపాధ్యాయుడు. ఒక పాఠశాల అభివృద్ధి చెందాలన్నా, ఆ పాఠశాల ఫలితాలిచ్చే కేంద్రంగా మారాలన్నా ప్రధానోపాధ్యాయుడి పనితీరుపైననే ఆధారపడి ఉంటుంది. పాఠశాలలోని వ్యక్తుల సేవలను, వనరులను, స్థానిక సమాజాన్ని పూర్తి స్థాయిలో వినియోగించి పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రధానోపాధ్యాయుడిపైన ఉంటుంది. పాఠశాలను సమాజంతోటి, అధికారులతోటి సమన్వయపరచే వ్యక్తి ప్రధానోపాధ్యాయుడు. ప్రధానోపాధ్యాయుడు పాఠశాల గురించి వివిధ రకాల విధులు, బాధ్యతలు కలిగి ఉన్నప్పటికీ వీటన్నింటి సారాంశం పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందడమే. కాబట్టి, ప్రధానోపాధ్యాయుడు ఇందుకు అవసరమైన కార్యకలాపాలను, విధులపై ఎక్కువ దృష్టి సారించాల్సి ఉంటుంది.

పాఠశాలకు ప్రథమ అధికారి, నాయకుడు ప్రధానోపాధ్యాయుడు. విద్యాపరమైన బాధ్యతలను నిర్వర్తించడానికి సరైన ప్రణాళిక రూపొందించుకొని అమలుపరచాల్సి ఉంటుంది. ఇందుకోసం పాఠశాల పనివేళలు, కాలాంశాలు, అకడమిక్ క్యాలెండర్ మొదలగు వాటిని పూర్తిగా అర్థం చేసుకొని సబ్జక్టు వారీగా భారత్వాల ప్రకారం విధులను కేటాయించాలి. దాని ప్రకారం అమలు జరిగేలా చూడాలి. ఈ క్రమంలో ప్రధానోపాధ్యాయుడు తాను ఆదర్శంగా ఉంటూ ఇతరులకు మార్గదర్శనం చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం మానిటరింగ్ అనేది కీలక పాత్ర పోషిస్తుంది.

## అకడమిక్ మానిటరింగ్

మానిటరింగ్ అనే పదాన్ని గతంలోని పర్యవేక్షణ అనే పదానికి ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్నాం. గతంలో తనిఖీ, పర్యవేక్షణ అనేవి ప్రాచుర్యంలో ఉండేవి. నాడు పాఠశాలలకు ఇందుకోసం వెళ్ళేవారు పాఠశాలలోని కార్యకలాపాలను, బోధనను పరిశీలించి రిమార్కులు తెలియజేసేవారు. వాస్తవంగా వీటి వల్ల చోటుచేసుకున్న అభివృద్ధి నామమాత్రమనే చెప్పవచ్చు. పాఠశాలకు ఎవరైనా సందర్శనకు వస్తున్నారంటే ఉపాధ్యాయుల్లో ఒక రకమైన అభద్రతా భావం, భయం, ఆందోళనలు చోటుచేసుకునేవి. వీటికి బదులుగా ఉపాధ్యాయులకు తోడ్పడేవిధంగా, వారిలో వృత్తిపరమైన అభివృద్ధి జరిగేవిధంగా సహకరించే ప్రత్యామ్నాయ వ్యవస్థ ఆవశ్యకత ఏర్పడింది.

ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేయడానికి, వృత్తిపరమైన అభివృద్ధి చోటుచేసుకోవడానికి తద్వారా పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి అవసరమైన రీతిలో సహకరించి పరిస్థితిని మెరుగుపరచడానికి ఉద్దేశించినదే అకడమిక్ మానిటరింగ్. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, విశ్లేషించి అభివృద్ధి కోసం చేపట్టే చర్యలను అకడమిక్ మానిటరింగ్ అని భావించవచ్చు.

ప్రధానోపాధ్యాయులు అకడమిక్ మానిటరింగ్ చేయడానికి కింది బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది.

(అ) ప్రణాళికలు రూపొందించడం, వాటిని అమలుపరచడం.

(ఆ) పాఠశాలలో అకడమిక్ క్యాలెండర్ ప్రకారం కాలనిర్ణయపట్టికలను రూపొందించడం, అమలుపరచడం.

(ఇ) పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాలకు చెందిన బోధనాభ్యసన ప్రక్రియలు అర్థవంతంగా లక్ష్యసాధన జరిగేలా నిర్వహించేలా చూడడం. ఇందుకోసం తరగతిగది పరిశీలన చేయడం.

(ఈ) పిల్లల స్థాయిలను పరిశీలించడం, ప్రత్యామ్నాయ బోధన ద్వారా పిల్లల స్థాయి మెరుగుపడేలా చూడడం.

(ఉ) నిరంతర సమగ్ర మూల్యాంకనం, పరీక్షల సంస్కరణలు సరిగ్గా అమలు జరిగేలా చూడడం.

(ఊ) అకడమిక్ మానిటరింగ్‌లో భాగంగా మాసవారీగా ఉపాధ్యాయులతో సమీక్షాసమావేశాలు నిర్వహించడం, లక్ష్యాలను నిర్ధారించడం.

పైన తెలిపిన బాధ్యతలను ప్రధానోపాధ్యాయులు నిర్వర్తించడం ద్వారా పాఠశాలను జ్ఞాన కేంద్రంగా మార్చవచ్చు. ఇప్పుడు ఒక్కొక్క అంశం గురించి తెలుసుకుందాం.

## (అ) ప్రణాళికలు రూపొందించడం, వాటిని అమలుపరచడం

**పాఠశాల అభివృద్ధి ప్రణాళిక:**

- పాఠశాల అభివృద్ధి కోసం ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్.ఎం.సి), పిల్లలతో చర్చించి పాఠశాల అభివృద్ధి ప్రణాళిక (స్కూల్ డెవలప్‌మెంట్ ప్లాన్)ను రూపొందించాలి.
- పాఠశాలకు సంబంధించిన అన్ని రంగాలలో ప్రస్తుత పరిస్థితి, లక్ష్యం, లక్ష్య సాధనకు పట్టే సమయం, వనరులు, బాధ్యత వహించేవారు అనే వివరాలతో పాఠశాల అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలి. ఉదాహరణకు పాఠశాలలో పిల్లల నమోదు, హాజరు, పిల్లల స్థాయి, బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు, సమాజ భాగస్వామ్యం, పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలు, వనరులు/ భౌతిక వసతులు మొదలగు విషయాల ఆధారంగా పాఠశాల అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలి.
- పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో పొందుపరచిన వివరాల ఆధారంగా వాటిని మానిటరింగ్ చేయడం, సమీక్షించడం ద్వారా లక్ష్య సాధనకు కృషి చేయాలి.

**వార్షిక ప్రణాళిక:**

- పాఠశాలలోని ప్రతి తరగతికి సంబంధించిన ఆయా సబ్జక్టుల వారీగా ఉపాధ్యాయులు వార్షిక ప్రణాళికను రూపొందించేలా చూడాలి.
- వార్షిక ప్రణాళిక విద్యా సంవత్సరం ప్రారంభంలో లేదా పాఠశాలలు మూసే సమయంలో అనగా వేసవి సెలవుల కంటే ముందు రూపొందించాలి.
- వార్షిక ప్రణాళిక నమూనా రాసే విధానం గురించి ఇంతకుముందు అధ్యాయాల్లో తెలుసుకున్నారు. అయితే, వార్షిక ప్రణాళికను అమలుపరచడం అతిముఖ్యమైనది. వార్షిక ప్రణాళికలో మాసవారీగా నిర్వహించాల్సిన కార్యక్రమాల

వివరాలు ఉంటాయి. అట్లే పూర్తి చేయాల్సిన పాఠాలు, వినియోగించాల్సిన వనరుల వివరాలు కూడా ఉంటాయి. వీటి గురించి మాసం చివరలో ఉపాధ్యాయులు ఏమేమి అమలుపరచారు? వీటి వల్ల కలిగిన ఫలితాలు ఏమిటి? అనేది విశ్లేషించాలి. అట్లే రాబోయే మాసంలో నిర్వహించే కార్యకలాపాల గురించి కూడా చర్చించాలి.

- ప్రధానంగా ప్రతి ఉపాధ్యాయుడు ఒక్కొక్క మాసంలో నిర్వహించాల్సిన కార్యకలాపాల గురించి తమ వార్షిక ప్రణాళికలో వివరాలను పొందుపరుస్తారు. వీటి గురించి సమీక్షించి పిల్లలకు భారం కాకుండా ఏమేమి నిర్వహించాలో సమావేశంలో చర్చించి నిర్ధారించాలి. అవి అమలు జరిగేలా చూడాలి.
- వార్షిక ప్రణాళిక ప్రకారం సహపాఠ్య కార్యక్రమాలు కూడా మాసవారీగా కేటాయించిన పీరియళ్ళలో నిర్వహించేలా చూడాలి. వాటిని సమీక్షించాలి.
- వార్షిక ప్రణాళికలో ఉపాధ్యాయుల ప్రతిస్పందనలు ఉపాధ్యాయులు రాస్తారు. వీటిని మాసవారీగా ఉపాధ్యాయులు రాసేలా చూడాలి. రాసిన ప్రతిస్పందనల ఆధారంగా వారిని అభినందించడమో లేదా అవసరమైన సలహాలు, సూచనలు చేయాలి.
- వార్షిక ప్రణాళికలో 'ప్రధానోపాధ్యాయుడు సలహాలు, సూచనలు' అనే అంశం ఉంది. కాబట్టి, మాసవారీగా నిర్వహించే సమీక్షల్లో ప్రధానోపాధ్యాయుడు ఆయా ఉపాధ్యాయుల పనితీరు, ఫలితాల సాధన, సామర్థ్యాల సాధన మొదలగు అంశాల గురించి సలహాలు, సూచనలు అందజేయాలి.
- విద్యా సంవత్సరం చివరలో వార్షిక ప్రణాళికలో పొందుపరచిన విధంగా ఆశించిన సామర్థ్యాల సాధన జరిగిందో లేదో ప్రధానోపాధ్యాయుడు మానిటరింగ్ చేయాలి.

**పాఠ్య ప్రణాళిక:**

- ప్రతి ఉపాధ్యాయుడు తాను బోధించే తరగతికి సంబంధించిన పాఠాలకు పాఠ్యప్రణాళికలు రాయాల్సి ఉంటుంది. ఉపాధ్యాయుడు రాబోయే మాసానికి ముందస్తుగా పాఠ్య ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. దీని ప్రకారం అవసరమైన సామగ్రిని సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఇవి సక్రమంగా కొనసాగేలా ప్రధానోపాధ్యాయుడు మానిటరింగ్ చేయాలి.
- పాఠ్య ప్రణాళికలో ఉపాధ్యాయులు పీరియడ్ వారీగా నిర్వహించే బోధనాభ్యసన ప్రక్రియల వివరాలను పొందుపరుస్తారు. వీటిని పరిశీలించాల్సి ఉంటుంది.
- ఒక పీరియడ్‌కు అవసరమైన సామగ్రిని సిద్ధం చేసుకున్నారా? ఆ పీరియడ్‌కు అవసరమైన బోధనాంశం ఆధారంగా సామర్థ్యాల వారీగా మూల్యాంకనం నిర్వహిస్తున్నారా? మానిటరింగ్ చేయాలి.
- పాఠ్య ప్రణాళిక ద్వారా ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధిని, వైఖరులను, పనితీరును తెలుసుకోవచ్చు. ఉపాధ్యాయులు పాఠానికి అవసరమైన పాఠ్య ప్రణాళిక రాసేటప్పుడు అదనపు సమాచారాన్ని, కృత్యాలను, విశేషాంశాలను, పారిభాషిక/ సాంకేతిక పదజాలాల వివరణలను, ఆలోచింపజేసే ప్రశ్నలను పొందుపరచాల్సి ఉంటుంది. వీటిని ఉపాధ్యాయులు పరామర్శ గ్రంథాలను చదవడం, అంతర్జాలం నుండి వివరాలు సేకరించడం లేదా విషయనిపుణులు, అనుభవజ్ఞులతో చర్చించడం ద్వారా సేకరిస్తారు. ఈ వివరాలను 'ఉపాధ్యాయుల తయారీ, అదనపు సమాచార సేకరణ' అనే అంశం వద్ద రాస్తారు. వీటిని పరిశీలించాలి.
- ప్రధానోపాధ్యాయుడు కూడా తాను బోధించే తరగతికి వార్షిక, పాఠ్య ప్రణాళికలను రూపొందించాలి. వాటిని అమలుపరచడం ద్వారా మార్గదర్శకులుగా ఉండాలి.

## (అ) పాఠశాలలో అకడమిక్ క్యాలెండర్ ప్రకారం కాలనిర్ణయపట్టికలను రూపొందించడం, అమలుపరచడం

- ప్రతి విద్యా సంవత్సరం పాఠశాల విద్యాశాఖ నుండి అకడమిక్ క్యాలెండర్ పంపిణీ చేస్తారు లేదా అంతర్జాలంలో అందుబాటులో ఉంచుతారు. దీని ఆధారంగా కార్యకలాపాలను మాసవారీగా నిర్వహించాల్సి ఉంటుంది.
- ఈ అకడమిక్ క్యాలెండర్‌లో మాసవారీగా అన్ని సబ్జక్టులకు సంబంధించిన పూర్తి కావల్సిన పాఠ్యాంశాల వివరాలు, ఆ మాసంలో నిర్వహించాల్సిన కార్యక్రమాల వివరాలు కూడా ఉంటాయి. అకడమిక్ క్యాలెండర్‌లోని అంశాలను పాఠశాలల్లో అమలుపరచడం, వాటిని మానిటరింగ్ చేయడం ద్వారా ప్రధానోపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించవచ్చు.
- నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం ప్రతి పాఠశాల 7.30 గంటలు (భోజన విరామంతో కలిపి) పని చేయాల్సి ఉంటుంది. పాఠశాల పనివేళలను ఇందుకనుగుణంగా సవరించి పాఠశాల నడిచేలా చూడాలి.
- పాఠశాల పనివేళలు, సబ్జక్టుల వారీగా కేటాయించిన కాలాంశాల ప్రకారం పాఠశాలలో కాలనిర్ణయపట్టికను రూపొందించాలి. ఇందుకోసం 6వ అధ్యాయంలో పేర్కొన్న విధంగా కాలనిర్ణయపట్టిక రూపొందించాలి. అది అమలు జరిగేలా చూడాలి.
- పరీక్షల సంస్కరణలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాత్మక మూల్యాంకనంలోని అంశాలకు కూడా పీరియళ్ళను కేటాయించారు. ఆయా పీరియళ్ళలో అవి అమలు జరిగేలా చూడాలి. ఉదాహరణకు భాషల గురించి గ్రంథాలయ పుస్తకాలు చదవడం, నివేదికలు రాయడానికి వారానికి రెండు పీరియళ్ళు కేటాయించారు. దీని వల్ల ఒక నెలలో ఎనిమిది (8) పీరియళ్ళు పుస్తక పఠనానికి లభిస్తాయి. వీటిలో మూడు పీరియళ్ళు తెలుగుకు, మూడు పీరియళ్ళు ఇంగ్లీష్‌కు, రెండు పీరియళ్ళు హిందీకి ఉపయోగించుకోవాలి.
- దీనివల్ల పుస్తక పఠనం, నివేదికలు రాయడం వంటివి పాఠశాలలోనే నిర్వహించవచ్చు. ఒక పీరియడ్‌లో గ్రంథాలయ పుస్తకాలు చదవడం, ఇంకొక పీరియడ్‌లో నివేదిక రాయడం, చివరి పీరియడ్‌లో వాటిని ప్రదర్శించడం చేయవచ్చు.
- ప్రయోగాల నిర్వహణ, ల్యాబ్ రికార్డు రాయడానికి వారానికి ఒక పీరియడ్ కేటాయించాలి. అనగా నెలకు నాలుగు పీరియళ్ళు లభిస్తాయి. వీటిలో రెండు పీరియళ్ళు భౌతిక రసాయనశాస్త్రాలకు, మిగతా రెండు పీరియళ్ళను జీవశాస్త్రానికి ఉపయోగించాలి. మొదటి పీరియడ్‌లో ప్రయోగ నిర్వహణ రికార్డు రాయడం జరగాలి. రెండవ పీరియడ్‌లో వాటిని ప్రదర్శించడానికి వినియోగించాలి.
- సాంఘికశాస్త్రంలో సమకాలీన అంశాల గురించి ప్రతిస్పందించి నివేదిక రాయడం లేదా వార్తాపత్రికల్లో ప్రచురితమైన సామాజిక అంశాలకు సంబంధించిన వాటిని చదివి నివేదిక రాయడం గురించి వారానికి ఒక పీరియడ్ కేటాయించారు. దీనివల్ల నెలకు నాలుగు పీరియళ్ళు లభిస్తాయి. నెలకు ఒక అంశాన్ని గురించి పిల్లలు రాయాల్సి ఉంటుంది. కాబట్టి, ఒక పీరియడ్‌లో సామాజిక సంఘటనల గురించి జాబితా తయారు చేసి పిల్లలకు కేటాయించడానికి వినియోగించవచ్చు. రెండవ పీరియడ్‌లో పిల్లలు వాటి గురించి రాయడానికి వినియోగించవచ్చు. మూడవ పీరియడ్‌లో పిల్లలు రాసిన అంశాలను ప్రదర్శించమనవచ్చు. నాల్గవ పీరియడ్‌లో సామాజికపరమైన వ్యాసాలను వార్తాపత్రికల నుండి సేకరించడం కోసం ఉపయోగించుకోవాలి.
- అట్లే సహపాఠ్య కార్యక్రమాలకు కూడా వారానికి మూడు పీరియళ్ళు కేటాయించారు. జి.ఓ. 17లో తెలిపిన విధంగా ఉపాధ్యాయులకు బాధ్యతలు కేటాయించాలి లేదా ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులకు ఇవ్వాలి.

- సహపాఠ్య కార్యక్రమాల గురించి సిలబస్, ఉపాధ్యాయుల కరదీపికలను రూపొందించారు. అట్లే మాసవారీగా అకడమిక్ క్యాలెండర్‌లో వీటి వివరాలను పొందుపరచారు. వీటి ఆధారంగా వాటికి కేటాయించిన పీరియళ్ళలో ఆ కార్యక్రమాలు నిర్వహించేలా మానిటరింగ్ చేయాలి.

### (ఇ) బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ, తరగతిగది పరిశీలన

- పాఠ్య ప్రణాళికలో పొందుపరచిన విధంగా ఉపాధ్యాయుడు బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహిస్తున్నారా? లేదా? పరిశీలించాలి.
- ఉపాధ్యాయులు తగిన సంసిద్ధతతో అవసరమైన సామగ్రి సహాయంతో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- పాఠ్య బోధన అంటే పాఠంలోని విషయాన్ని కేవలం వివరించడం మాత్రమే కాదు. పాఠంలోని విషయాన్ని పిల్లలతో చదివించడం, దాని గురించి ఆలోచింపజేయడం, ఆ సమాచారాన్ని విశ్లేషించడం, సమకాలీన పరిస్థితులతో అన్వయం చేయడం, వాటి గురించి పిల్లల ప్రతిస్పందనలను తెలుసుకోవడం మొదలగునవి జరగాలి. ఇవి చోటుచేసుకోవడానికి ఉపాధ్యాయులు బోధనాంశం గురించి ఆలోచింపజేసే ప్రశ్నలు సిద్ధం చేసుకోవాలి. వీటి ఆధారంగా తరగతిలో చర్చలు, జట్టుపనులు, వ్యక్తిగత కృత్యాలు మొదలగునవి నిర్వహించాలి. ఇవి జరుగుతున్నాయా? లేదా? ప్రధానోపాధ్యాయుడు మానిటరింగ్ చేయాలి.
- పాఠ్యాంశ బోధనా సమయంలో పిల్లల భాగస్వామ్యం, పిల్లలు ప్రశ్నించడం గురించి పరిశీలించాలి.
- సాంఘికశాస్త్రం, భౌతిక రసాయన, జీవశాస్త్రాలు, తెలుగు, హిందీ సబ్జక్టులలో పాఠాల మధ్యలో ప్రశ్నలున్నాయి. వీటిని పాఠ్యాంశ బోధనాసమయంలో చర్చకు వినియోగిస్తున్నారా? లేదా పరిశీలించాలి.
- గణిత పాఠ్యపుస్తకాల్లో ప్రతి అధ్యాయంలో భావనలను పరిచయం చేయడానికి సన్నివేశాలు, సంఘటనలు, పూర్వ భావనలు, వాటికి సంబంధించిన సమస్యలున్నాయి. వీటిని పిల్లలతో చదివించడం, చర్చించడం ద్వారా గణిత భావనల పట్ల పిల్లలకు అవగాహన కల్పిస్తున్నారా? లేదా? చూడాలి. గణిత భావనల పట్ల అవగాహన పొందిన పిల్లలు 'ఇవి చేయండి'లోని సమస్యలను సొంతంగా చేయాలి. వాటిని సొంతంగా చేయనట్లయితే పిల్లలకు మళ్ళీ గణిత భావనలను అవగాహన కల్పిస్తున్నారా? లేదా? పరిశీలించాలి. 'ఇవి చేయండి'లోని సమస్యలు పిల్లలు సాధించిన తరవాత 'ప్రయత్నించండి'లోని సమస్యలను పిల్లలు జట్లలోగాని, వ్యక్తిగతంగాగాని చేసేలా చూడాలి. ఆ తరవాతనే అభ్యాసాలలోని సమస్యలను పిల్లలు సాధించాల్సి ఉంటుంది. ఇవన్నీ సక్రమంగా జరిగేలా ప్రధానోపాధ్యాయులు మానిటరింగ్ చేయాలి.
- భౌతిక రసాయన, జీవశాస్త్రాల్లో ప్రయోగాలు, కృత్యాలు వంటివి ఉన్నాయి. వీటిని తప్పనిసరిగా నిర్వహించేలా చూడాలి. ఇందుకవసరమైన సామగ్రిని, పరికరాలను ఉపాధ్యాయులు వినియోగించేలా చూడాలి.
- ఒక పీరియడ్ పూర్తయిన పిదప ఆ పీరియడ్ ద్వారా ఆశించే సామర్థ్యాల సాధన గురించి తెలుసుకోవడానికి సామర్థ్యాధారిత ప్రశ్నల ద్వారా మూల్యాంకనం జరిగిందా? లేదా? చూడాలి.
- ప్రతి సబ్జక్టులో కూడా ఒక పాఠం లేదా యూనిట్‌కు ఎన్ని పీరియళ్ళు అవసరమో, వార్షిక/ పాఠ్య ప్రణాళికలో వివరాలు ఉన్నాయి. ఈ పీరియళ్ళలో సుమారు 50% బోధనాంశం గురించి చర్చించి అవగాహన కల్పించడానికి, మిగతా సగం పీరియళ్ళను సామర్థ్యాల ఆధారంగా ఇచ్చిన అభ్యాసాలను పిల్లలు ఉపాధ్యాయుల సమక్షంలో సొంతంగా చేయడానికి ఉద్దేశించినవి. ఆ ప్రకారంగా అమలు జరిగేలా చూడాలి.
- ప్రధానోపాధ్యాయులు తరగతి గది పరిశీలనను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి. ఇందుకోసం ఒక పరిశీలన పత్రం రూపొందించుకోవాలి. ఉదాహరణకు కింది పరిశీలన పత్రంను పరిశీలించండి.

## తరగతిగది పరిశీలన పత్రం

తరగతి : ............ సబ్జక్టు: ..............................

పీరియడ్: ............ ఉపాధ్యాయుడి పేరు: ..............................

**అ) ఉపాధ్యాయుల తయారీ సంసిద్ధత:**

- పాఠ్య ప్రణాళిక రూపొందించుకున్నారా? అవును/ కాదు
- పాఠ్య ప్రణాళిక ప్రకారం ఆ పీరియడ్‌లో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహిస్తున్నారా? అవును/ కాదు
- సామగ్రి/ పరికరాలను సిద్ధం చేసుకున్నారా? అవును/ కాదు
- దృశ్య, శ్రవణ సామగ్రి/ పి.పి.టి/ అంతర్జాలం వంటివి ఉపయోగిస్తున్నారా? అవును/ కాదు
- బోధనాంశానికి అవసరమైన అదనపు సమాచారం, కృత్యాలు వివరాలను పాఠ్య ప్రణాళికలో పొందుపరిచారా? అవును/ కాదు

**ఆ) బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ:**

- పిల్లలను బోధనాంశం వైపు ఆసక్తి కలిగించేలా చర్చ/ కృత్యం/ మేథోమధనం నిర్వహించారా? అవును/ కాదు
- బోధనాంశంలోని వివరాలు/ భావనలు/ అంశాలు పిల్లలు అర్థం చేసుకునేలా కృత్యాలు నిర్వహించారా? అవును/ కాదు
- పాఠం మధ్యలోని బాక్సుల్లోని ప్రశ్నల ఆధారంగా చర్చ నిర్వహించారా? అవును/ కాదు
- పాఠ్యాంశ బోధనా సమయంలో నల్లబల్లను సక్రమంగా వినియోగించారా? అవును/ కాదు
- పాఠ్యాంశ బోధనా సమయంలో ఆలోచింపజేసే ప్రశ్నలు అడిగారా? అవును/ కాదు
- వ్యక్తిగత కృత్యాలు/ జట్టు కృత్యాలు చోటు చేసుకున్నాయా? అవును/ కాదు
- పిల్లలు చర్చల్లో, జట్టుపనుల్లో, పూర్తి తరగతి కృత్యాల్లో పాల్గొంటున్నారా? అవును/ కాదు
- పిల్లలకు బోధనాంశం పట్ల ప్రాథమిక అవగాహన లేనప్పుడు ఉపాధ్యాయుడు ఇందుకవసరమైన మౌలిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ బోధన నిర్వహించారా? అవును/ కాదు
- పాఠ్య పుస్తకాన్ని సందర్భోచితంగా, సమర్థంగా వినియోగించారా? అవును/ కాదు
- పిల్లలు ఉపాధ్యాయుణ్ణి ప్రశ్నలు అడుగుతున్నారా? అవును/ కాదు

**ఇ) మూల్యాంకనం:**

- సామర్థ్యాల ఆధారంగా మూల్యాంకనం జరిగిందా? అవును/ కాదు
- పిల్లల నోటుబుక్‌లు పరిశీలించారా? అవును/ కాదు
- పిల్లలు తమ దోషాలను సరిదిద్దుకోవడానికి అవసరమైన చర్చ నిర్వహించారా? అవును/ కాదు
- పిల్లలు ఏ అంశాలలో వెనుకబాటుతనంలో ఉన్నారో ఉపాధ్యాయుడు గుర్తించారా? అవును/ కాదు
- అవసరమైన చర్యలు చేపట్టారా? అవును/ కాదు

**ఈ) నిర్మాణాత్మక మూల్యాంకనం:**

- గ్రంథాలయ పుస్తకం పఠనం ఆధారంగా నివేదికలు రాశారా? అవును/ కాదు
- సైన్స్‌లో ప్రయోగాలు చేసి, ల్యాబ్ రికార్డు రాశారా? అవును/ కాదు
- గణితంలో పూర్తయిన అధ్యాయాల్లోని భావనల ఆధారంగా నూతన సమస్యలు సొంతంగా రాశారా? అవును/ కాదు
- సాంఘికశాస్త్రంలో సామాజిక అంశాల ఆధారంగా/ సామాజిక అంశాలకు సంబంధించిన వార్తాంశాల ఆధారంగా నివేదికలు రాశారా? అవును/ కాదు
- ప్రాజెక్టుపనుల్లో పిల్లలు పాల్గొని నివేదికలు రాశారా? అవును/ కాదు
- పాఠాల్లోని అభ్యాసాలకు/ ప్రశ్నలకు సొంతంగా జవాబులు రాశారా? అవును/ కాదు
- సొంతంగా రాసిన జవాబులు ఉపాధ్యాయులు సరిచూశారా? అవును/ కాదు
- లఘు పరీక్ష నిర్వహించారా? అవును/ కాదు

**ఉ) సంగ్రహణాత్మక మూల్యాంకనం:**

- 8వ తరగతి వరకు ఉపాధ్యాయులు తాము రూపొందించిన ప్రశ్నాపత్రాల ఆధారంగా పరీక్షలు నిర్వహించారా? అవును/ కాదు
- 9, 10 తరగతులకు డి.సి.ఇ.బి ప్రశ్నాపత్రాలతో పరీక్షలు నిర్వహించారా? అవును/ కాదు
- జవాబుపత్రాలను సూచికల ఆధారంగా సక్రమంగా దిద్దారా? అవును/ కాదు
- వీటికి సంబంధించిన సి.సి.ఇ/ పరీక్షల రికార్డులను సరిగా నిర్వహిస్తున్నారా? అవును/ కాదు

**ఊ) అభిప్రాయం:**

- బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణలో గమనించిన మంచి అంశాలు (బలాలు)

- బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణలో గమనించిన బలహీనతలు

- మెరుగుపడడానికి ఇచ్చిన సలహాలు, సూచనలు

- అభిప్రాయం:

**ప్రధానోపాధ్యాయుడి సంతకం**

### (ఈ) పిల్లల స్థాయిలను పరిశీలించడం, ప్రత్యామ్నాయ బోధన ద్వారా పిల్లల స్థాయి మెరుగుపడేలా చూడడం

- ఆర్.టి.ఇ-2009 చట్టం ప్రకారం పిల్లలందరూ తరగతి వారీగా, సబ్జక్టు వారీగా నిర్ధారించిన సామర్థ్యాలను సాధించాల్సి ఉంటుంది. తరగతి పరిశీలనకు వెళ్ళినపుడు పిల్లల స్థాయిని తెలుసుకోవాలి.
- ఒక పాఠం పూర్తయిన పిదప ఆ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను పిల్లలందరూ సాధించారా? లేదా తెలుసుకోవాలి.
- పాఠ్య పుస్తకాలలోని పాఠాలలో స్వీయ మూల్యాంకన కృత్యాలను పొందుపరచారు. పిల్లలు వీటిని చదివి వారు చేయగలిగిన వాటిని గుర్తించమని చెప్పాలి.
- పిల్లలు చేయలేని అంశాలను గుర్తించి, వాటిని సాధించేలా ప్రత్యామ్నాయ బోధన నిర్వహించేలా చూడాలి.
- ఒక పాఠంలోని సామర్థ్యాలను 80% మంది పిల్లలు సాధించిన తరవాతనే తదుపరి పాఠాన్ని ప్రారంభించాలి.

### (ఉ) నిరంతర సమగ్ర మూల్యాంకనం, పరీక్షల సంస్కరణలు సరిగ్గా అమలు జరిగేలా చూడడం

- 6 నుండి 8వ తరగతి వరకు సి.సి.ఇ ని; 9, 10 తరగతులకు పరీక్షల సంస్కరణలు అమలు జరిగేలా చూడాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని నాలుగుసార్లు (జులై, ఆగస్టు, నవంబర్, ఫిబ్రవరి) నిర్వహించాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని విద్యా సంవత్సరంలో మూడుసార్లు (సెప్టెంబర్/ అక్టోబర్, డిసెంబర్/ జనవరి, మార్చి/ ఏప్రిల్) నిర్వహించాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనంలోని అంశాలను సక్రమంగా నిర్వహించేలా మానిటరింగ్ చేయాలి. వీటికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేసేలా చూడాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనంలోని జవాబుపత్రాలను సరిగ్గా దిద్దేలా చూడాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనం వివరాలను అనగా నాలుగుసార్లు నిర్వహించిన సగటును పరీక్షల బోర్డుకు ఆన్‌లైన్‌లో వివరాలు సమర్పించాలి.
- సహపాఠ్య కార్యక్రమాల మూల్యాంకనాన్ని సంగ్రహణాత్మక మూల్యాంకనంతోపాటు నిర్వహించి గ్రేడులు నమోదు చేయాలి. అయితే, వీటికి పరీక్షలు నిర్వహించకూడదు. పరిశీలనలు, పిల్లల ప్రదర్శనలు, వారి ప్రవర్తనల ఆధారంగా గ్రేడులు నమోదు చేయాలి.
- పబ్లిక్ పరీక్షల కోసం పిల్లలను సిద్ధం చేయాలనే ఉద్దేశంతో ఆదరబాదరగా డిసెంబర్ వరకే పాఠాలను పూర్తి చేయడమనే అశాస్త్రీయ పనులకు స్వస్తి పలకాలి. ఒక పాఠానికి కేటాయించిన పీరియళ్ళ ప్రకారం విషయసూచికలో సూచించిన విధంగా ఆయా మాసాల్లో పాఠాలకు సంబంధించిన బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనంలోని రాతపనులను రాయడానికి ఒక నోటుబుక్, మిగతా మూడింటికి మరొక నోటుబుక్ ఉండేలా చూడాలి.
- మాడరేషన్ కమిటీ సభ్యులు పాఠశాలను సందర్శించి ఇచ్చిన సూచనలను పాటించాలి.
- ప్రతి సంగ్రహణాత్మక వివరాలను ఆయా మాసాలలో పూరించిన పిదప ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించాలి. పిల్లల ప్రగతి గురించి చర్చించి చర్యలు చేపట్టాలి.
- పిల్లలకు భారం కాకుండా, భయాందోళనలకు గురి కాకుండా నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి.

**(ఉ) మాసవారీగా ఉపాధ్యాయులతో సమీక్షాసమావేశాలు నిర్వహించడం, లక్ష్యాలను నిర్ధారించడం**

- మాసానికి ఒకసారి ఉపాధ్యాయులతో సమీక్షాసమావేశాలు నిర్వహించాలి.
- సమావేశంలో పిల్లల ప్రగతి గురించి, బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ గురించి, వనరుల వినియోగం గురించి సమీక్షించాలి.
- బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ పరిశీలించి ఇచ్చిన సూచనలను ఏ మేరకు అమలుపరిచారో చర్చించాలి.
- తదుపరి మాసంలో బోధించే పాఠాల గురించి పాఠ్య ప్రణాళికలు రాయడం, వనరులను సమకూర్చుకోవడం గురించి చర్చించాలి.
- అట్లే నిర్వహించే ప్రాజెక్టు పనుల గురించి, క్షేత్ర పరిశీలనలు గురించి, అదనపు కార్యక్రమాల గురించి చర్చించి నిర్వహణకు వీలుగా పిల్లలకు భారం కాకుండా చర్యలు చేపట్టాలి. ఉపాధ్యాయులతో చర్చించి నిర్ణయాలు గైకొనాలి.
- మాసానికి చెందిన సిలబస్ పూర్తి కావడమంటే యాంత్రికంగా పాఠాలు పూర్తి కావడం కాదు. ఆ పాఠాలకు నిర్ధారించిన సామర్థ్యాలను సాధించడం. కాబట్టి, పిల్లల్లో ఎంతమంది సామర్థ్యాలను సాధించగలిగారో సమీక్షించాలి. ఏయే సామర్థ్యాలలో పిల్లలు వెనుకబడుతున్నారో గుర్తించి ప్రత్యామ్నాయ బోధన గురించి సూచించాలి.
- తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్ధారించాలి. అమలు జరిగేలా చూడాలి.

## అకడమిక్ మానిటరింగ్ కోసం కార్యాచరణ ప్రణాళిక

అకడమిక్ మానిటరింగ్ కోసం ప్రధానోపాధ్యాయుడు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి. ప్రతిరోజు ఏయే పీరియడ్‌లో ఏం చేయాలో నిర్ధారించుకోవాలి. అట్లే అకడమిక్ మానిటరింగ్‌ను దృష్టిలో పెట్టుకొని సబ్జక్టువారీగా ఏ రోజు ఏ సబ్జక్టు విషయాలు, ఉపాధ్యాయుల పనితీరు, బోధనాభ్యసన ప్రక్రియలు, పిల్లల నోటుబుక్‌లు, జవాబుపత్రాలు పరిశీలించాలో ప్రణాళిక చేసుకోవాలి. ఇందుకోసం కింది విధంగా చేయవచ్చు.

- ప్రతి రోజు 9 పీరియడ్లు ఉంటాయి. వీటిలో కిందివిధంగా విభజన చేసుకోవాలి. అవసరమైతే మార్పు కూడా చేసుకోవచ్చు.

| క్ర.సం. | పీరియడ్ | ప్రధానోపాధ్యాయులు చేయాల్సిన కార్యక్రమాలు/ పనులు |
|---|---|---|
| 1 | 1వ పీరియడ్ | హాజరు పరిశీలన, మధ్యాహ్న భోజన వివరాలు, ఉపాధ్యాయులను తరగతులకు పంపడం మొ॥వి |
| 2 | 2వ పీరియడ్ | తరగతి గది బోధన. |
| 3 | 3వ పీరియడ్ | వార్షిక, పాఠ్యప్రణాళికల పరిశీలన. |
| 4 | 4వ పీరియడ్ | బోధనాభ్యసన ప్రక్రియల పరిశీలన. |
| 5 | 5వ పీరియడ్ | సి.సి.ఇ. అమలుతీరు పరిశీలన (పిల్లలతో చర్చించడం, ప్రాజెక్టుపనులు, స్లిప్‌టెస్ట్ జవాబుపత్రాలు మొ॥వి పరిశీలించడం. |
| 6 | 6వ పీరియడ్ | పిల్లల నోట్‌పుస్తకాలు, సంగ్రహణాత్మక మూల్యాంకనం జవాబు పత్రాల పరిశీలన. |
| 7 | 7,8 పీరియళ్ళు | పరిపాలనపరమైన రికార్డులు, రిజిష్టర్ల నిర్వహణ. |
| 8 | 9వ పీరియడ్ | ఉపాధ్యాయులతో సమావేశాలు, తల్లిదండ్రులతో సమావేశాలు మొ॥వి. |

పట్టికలో తెలిపిన సమయసారిణి (టైం టేబుల్) ప్రధానోపాధ్యాయుడు రూపొందించుకొని అమలుపర్చాలి. ఆదర్శంగా ఉండాలి. అయితే, ఆయా పీరియడ్లలో చూపినవిధంగానే కాకుండా మార్పులుచేర్పులు చేసుకోవచ్చు. తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో నిర్వహించే సమీక్షా సమావేశాల వివరాలను నమోదు చేయడానికి మినిట్స్ బుక్‌ను నిర్వహించాలి.

- అకడమిక్ మానిటరింగ్ నిర్వహించడానికి రోజుకొక సబ్జక్టు చొప్పున కేటాయించుకోవాలి. ఉదా:

  సోమవారం– తెలుగు

  మంగళవారం– ఆంగ్లం

  బుధవారం– గణితం

  గురువారం– విజ్ఞానశాస్త్రం

  శుక్రవారం– సాంఘికశాస్త్రం

  శనివారం– హింది

ఒక మాసంలో తప్పనిసరిగా ప్రతి ఉపాధ్యాయుడి పనితీరును, ఆ ఉపాధ్యాయుడు బోధించే ప్రతి సబ్జక్టును విధిగా మానిటరింగ్ చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలి. వివరాలను నమోదు చేయాలి. వనరులను, మానవ సేవలను సమర్థంగా వినియోగించడానికి ప్రణాళిక అవసరం. ఆ ప్రణాళికను అమలుపర్చి లక్ష్య సాధన దిశగా సహచరులను నడిపించడానికి నాయకత్వం అవసరం. ప్రతి ప్రధానోపాధ్యాయుడు సరైన ప్రణాళికతో, నాయకత్వంతో సాధారణ పాఠశాలను ఫలితాలిచ్చే పాఠశాలగా మార్చాలి.

ప్రధానోపాధ్యాయుడు ఒక నాయకుడు. అధికారి కూడా. పాఠశాలను ఫలితాలిచ్చే సంస్థగా మార్చడానికి కృషి చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు నాణ్యమైన విద్యను అందించగలిగిన సంస్థగా పాఠశాలను రూపొందించడం ద్వారా సమాజానికి మేలు చేసినవారమవుతాం. విద్య ప్రైవేటీకరణ చోటు చేసుకున్న సందర్భంలో ఉచితంగా విద్య ప్రభుత్వ పాఠశాలల్లో లభించగలిగేలా చేయడం నిజమైన సేవ. ప్రభుత్వ పాఠశాలల్లో విభిన్న వర్గాలతో కలిసి పిల్లలు విద్యను అభ్యసించడం ద్వారా ఒక సామాజిక దృక్పథం పిల్లలకు ఏర్పడుతుంది. ప్రధానోపాధ్యాయుడు తన తోటి ఉపాధ్యాయులను ప్రేరేపిస్తూ మార్గదర్శకుడిగా ఉండాలి.

ప్రధానోపాధ్యాయుడు ఏకపక్షంగా నిర్ణయాలు గైకొనకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్ణయాలు గైకొనాలి. ఉపాధ్యాయులను నమ్మడం, వారికి బాధ్యతలు అప్పగించడం, వారి సహాయంతో ప్రణాళికలు రూపొందించడం, సమాజ సహకారాన్ని పొందడం, వాటిని అమలుపరచడం, అమలులోని లోటుపాట్లను, సమస్యలను గుర్తించడం ద్వారా అధిగమించడానికి కృషి చేయాలి. ఒక పాఠశాలలో ఎన్ని కార్యక్రమాలు నిర్వహించామన్నది ముఖ్యం కాదు. పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాల వల్ల పిల్లలకు ఎంత నాణ్యమైన విద్యను అందించామన్నదే ముఖ్యం. కాబట్టి, నాణ్యమైన విద్యను అందించేలా పాఠశాల కార్యక్రమాలకు ప్రధానోపాధ్యాయుడు మార్గదర్శిగా ఉండి నాయకత్వం వహించాలి. ప్రధానోపాధ్యాయుడు తాను బోధిస్తూ, తాను పనిచేస్తూ ఇతరులను పనిచేసేలా చూడాలి. అలా చేయడం ద్వారా పాఠశాలల పట్ల సమాజానికి నమ్మకం కలిగేలా తద్వారా పాఠశాలల్లో పరిమాణాత్మక, గుణాత్మక ఫలితాలను సాధించవచ్చు.



# 9. పదవ తరగతి పరీక్షలు - సంస్కరణలు

## పదవ తరగతి పరీక్షలు - సంస్కరణలు

**జి.వొ.యం.ఎస్.నం.17, తేది : 14-05-2014న ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం 9వ, 10వ తరగతుల పరీక్షా సంస్కరణల గురించిన వివరాలు**

### A. ఆవశ్యకత

- ప్రధానంగా పాఠశాల అంటే కేవలం పరీక్షలకు సిద్ధం చేసే సంస్థగా పాఠ్యపుస్తకాలకే పరిమితమై పిల్లలను యాంత్రికంగా సిద్ధం చేయడం ఆందోళన కలిగించే అంశం. పుస్తకాలలోని విషయాలను బట్టీ పట్టించడం, యాంత్రికంగా సిలబస్‌ను పూర్తి చేయడం విద్యా లక్ష్యాల సాధనకు ఏమాత్రం దోహదపడదు. పాఠశాల అంటే పిల్లల్లో అన్వేషించడం, చర్చించడం, రిఫరెన్స్ పుస్తకాలు చదివేలా చేయడం, విచక్షణా జ్ఞానాన్ని పెంపొందించేలా విశ్లేషణా నైపుణ్యాలు అలవడేలా చేయడం జరగాలి. వీటిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఇప్పుడున్న పరీక్షల విధానం మార్చాల్సివచ్చింది.
- పాఠశాల విద్యలో కేవలం 10వ తరగతి మాత్రమే అతి ముఖ్యమైనదిగా భావించి ఏదో రకంగా ఫలితాలు సాధించాలనే ధోరణి నెలకొన్నది. దీనివల్ల యాంత్రికంగా సిలబస్‌ను నిర్ధారించిన సమయం కంటే ముందే తూతూమంత్రంగా పూర్తి చేస్తున్నారు. పిల్లలకు ఆలోచించేలా, విశ్లేషించేలా, అన్వయించేలా అభ్యాసం కల్పించడం లేదు. దీనికి బదులుగా పిల్లలు గైడ్లు, ప్రశ్నల బ్యాంకులు, స్టడీ మెటీరియళ్ళను ఆశ్రయించి అర్థమైనా కాకున్నా బట్టీపడుతున్నారు. మార్కుల కోసం, ర్యాంకుల కోసం అదేపనిగా అనాలోచితంగా గంటల తరబడి గైడ్లతో కుస్తీపట్టడం జరుగుతున్నది. 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను తయారు చేయడమనే ప్రక్రియ ఉపాధ్యాయులలో మరియు విద్యార్థులలో తీవ్ర

మానసిక ఒత్తిడి, ఆందోళనలకు గురిచేసే ప్రక్రియగా తయారైంది. దీనివల్ల పిల్లల్లో స్తబ్ధత నెలకొని మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. పాఠశాలలు జ్ఞానార్జన కేంద్రాలకు బదులుగా కోచింగ్ సెంటర్ల పాత్రకు పరిమితమవుతున్నాయి. దీన్ని నివారించడం అత్యంత ఆవశ్యకమైంది.

- బట్టీ విధానాల ద్వారా పిల్లలు మార్కులు పొందినప్పటికీ వారి వాస్తవ శక్తి సామర్థ్యాలు బహిర్గతం కావడం లేదు. పిల్లల మార్కులను వాస్తవ జ్ఞానంగా, శక్తి సామర్థ్యాలుగా పరిగణించి వారిపైన అధిక భారాన్ని మోపడం, వారి నుండి అతిగా ఆశించడం వల్ల పై తరగతుల్లో పిల్లలు ఈ అంచనాలను అందుకోలేక వైఫల్యాలకు గురవుతున్నారు. కొన్ని సందర్భాలలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడుతున్నారు. దీన్ని నివారించి పరీక్షలు పిల్లల యొక్క వాస్తవ శక్తి సామర్థ్యాలను, విశ్లేషణ, అన్వయించే శక్తులను బహిర్గతపరిచేవిగా సంస్కరణలు చేపట్టారు.

- పాఠశాల – పిల్లల సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలి. సమగ్ర అభివృద్ధి జరగాలంటే పిల్లలు శారీరకంగా, మానసికంగా, సాంఘీకంగా, భావోద్వేగపరంగా, నైతికపరంగా వివిధ కృత్యాలలో, కార్యకలాపాలలో పాల్గొనాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితులలో కేవలం భాషలు, విజ్ఞానశాస్త్రం, గణితం, సాంఘికశాస్త్రం వంటి పాఠ్య విషయాలకే పరిమితమై బోధనాభ్యసన జరుగుతున్నది. వీటినే మూల్యాంకనం చేస్తున్నాం. సహపాఠ్య కార్యక్రమాలుగా భావిస్తున్న వ్యాయామ ఆరోగ్య విద్య, కళలు–సాంస్కృతిక విద్య, కంప్యూటర్– పని విద్య, విలువలు–జీవన నైపుణ్యాలు వంటి అంశాలను కూడా పాఠ్య విషయాలుగానే పరిగణించి బోధనాభ్యసన జరగాలి. వీటిని కూడా మూల్యాంకనం చేయాల్సిన అవసరం ఉన్నది.

- పాఠశాల విద్యలో అతి ముఖ్యమైన వ్యక్తి ఉపాధ్యాయుడు. ఉపాధ్యాయుడు నిర్వహించే వివిధ కార్యకలాపాలపైననే విద్యార్థుల అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. కానీ దురదృష్టవశాత్తు ప్రతి అంశాన్ని పరీక్షలతో ముడిపెట్టి అభివృద్ధికి సంబంధించిన కార్యలాపాలను వెనుకకు నెట్టివేయడం జరుగుతున్నది. ఇది ఒక రకంగా ఉపాధ్యాయులను నమ్మకపోవడమే. ఉపాధ్యాయులను నమ్మి బాధ్యతలు అప్పగించి లక్ష్యాలను నిర్ధారిస్తే ఇప్పుడున్న పరిస్థితి కంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. కాబట్టి, మూల్యాంకన విధానాలను కూడా ఈ కోణంలో సంస్కరించాల్సిన అవసరం ఉంది. అనగా కేవలం పబ్లిక్ పరీక్షలకే పూర్తి భారత్వాన్ని కేటాయించకుండా పాఠశాల స్థాయిలో కూడా ఉపాధ్యాయుడిని పరిగణనలోకి తీసుకొని కొంత భారత్వాన్ని అంతర్గత మూల్యాంకనానికి లేదా నిర్మాణాత్మక మూల్యాంకనానికి కేటాయించాల్సి ఉంటుంది.

- ప్రస్తుత పరిస్థితులలో పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేయడానికి కేవలం పరీక్షలకే పరిమితం కావడం వల్ల పిల్లలు ఆందోళనకు, ఒత్తిడికి గురవుతున్నారు. వీటిని నివారించడానికి ప్రత్యామ్నాయ అంశాలను చేర్చాల్సి ఉంటుంది. ప్రాజెక్టు పనులు, ప్రయోగాలు, అసైన్‌మెంట్లు, పిల్లల నోట్‌బుక్స్, పిల్లల భాగస్వామ్యం మొదలగు అంశాలను కూడా మూల్యాంకనంలో వినియోగించుకోవాల్సి ఉంటుంది.

## B. నేపథ్యం

- నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం-2009, జాతీయ విద్యాప్రణాళికా చట్రం-2005 ప్రకారం రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధి పత్రం-2011ను రూపొందించారు. దీని ప్రకారం 1 నుండి 10వ తగరతి వరకు పాఠ్యపుస్తకాలను ఆధునీకరించారు.
- ఈ నూతన పాఠ్యపుస్తకాలు తరగతి వారీగా, సబ్జక్టువారీగా నిర్ధారించిన సామర్థ్యాల సాధన కోసం, పిల్లల్లో బహుముఖ మూర్తిమత్వాన్ని పెంపొందించడానికి, ఆలోచింపజేయడానికి, వ్యక్తీకరించడానికి, విశ్లేషణా సామర్థ్యాలు మొదలగు వాటిని పెంపొందించడానికి ఉద్దేశించినవి.
- రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖలో రావలసిన మార్పుచేర్పుల గురించి ఒక్కొక్క సబ్జక్టుకు సంబంధించిన ఆధారపత్రాలను రూపొందించుకున్నాం. అట్లే బట్టీ విధానాలకు స్వస్తి చెపుతూ పరీక్షల సంస్కరణల గురించి కూడా ఆధారపత్రాన్ని రూపొందించారు.
- 2010 ఏప్రిల్ మాసం నుండి రాష్ట్రంలో 1 నుండి 8వ తరగతి వరకు నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు జరుగుతున్నది. దీనివల్ల ప్రశ్నించే విధానంలో మార్పు జరిగింది. ప్రాజెక్టు పనులకు, స్వయం వ్యక్తీకరణకు ప్రాముఖ్యత ఇచ్చారు.
- కృత్యాలు, సంభాషణలు, చర్చలు, ప్రాజెక్టుపనులు, ప్రయోగాల ద్వారా తరగతిగదిలో బోధనాభ్యసన ప్రక్రియలో పిల్లలు పాల్గొనే విధానాలలో పూర్తి మార్పులు తీసుకురావడం జరిగింది. దీనివల్ల విద్యార్థుల్లో జ్ఞాన నిర్మాణం జరిగే విధానాలలో మార్పు వచ్చింది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు 9, 10వ తరగతి పరీక్షలలో కూడా సంస్కరణల ఆవశ్యకత ఏర్పడింది.

పాఠశాల ప్రణాళికలో పై మార్పులకు అనుగుణంగా పాఠ్యపుస్తకాల్లో, బోధనాభ్యసన ప్రక్రియల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. కాబట్టి, మూల్యాంకన విధానంలో కూడా మార్పు అనివార్యమైనది. ఇందులో ఏ అంశాలను మూల్యాంకనం చేయాలి? ఎలా మూల్యాంకనం చేయాలి? అభ్యసనం మెరుగుపరుచుకోవడానికి ఎటువంటి సూచనలు ఇవ్వాలి? అనేవి ప్రధానమైనవి.

## ప్రభుత్వ ఉత్వర్వులు

మన రాష్ట్రంలో పరీక్షల సంస్కరణలను అమలుపరచడానికి ప్రభుత్వం తేది. 14.05.2014 రోజున జి.ఓ.నెం.17 జారీ చేసింది. ఆ తరవాత క్షేత్రస్థాయి నుంచి వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్రంలోని విద్యాశాఖ ఉన్నతాధికారుల కమిటీ పరిశీలించి స్వల్ప మార్పులను చేపట్టింది. వీటికి సంబంధించిన ఉత్తర్వులను తేది. 26.08.2014 రోజున జి.ఓ.నెం.2ను జారీ చేసింది. వీటి ప్రకారం రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు 9, 10 తరగతులకు పరీక్షల సంస్కరణలను అమలుపరచాల్సి ఉంటుంది. 1 నుండి 8వ తరగతి వరకు నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని అమలుపరచడానికి ప్రభుత్వం తేది. 24.10.2013 రోజున జి.ఓ.నెం.60ను జారీ చేసింది. వీటి ప్రకారం 1 నుండి 10వ తరగతి వరకు పరీక్షల్లో సంస్కరణలు అమలుజరగాల్సి ఉంటుంది.

# C. మార్గదర్శకాలు

## SSC సంస్కరణల ప్రతిపాదలనకు ఎస్.సి.ఇ.ఆర్.టి. చేపట్టిన చర్యలు

- 10వ తరగతి పరీక్షలలో సంస్కరణల ఆవశ్యకత గురించి పాఠ్యపుస్తక రచయితలు, విషయనిపుణులతో సెప్టెంబర్ 2013 మాసంలో సమావేశం నిర్వహించి చర్చించారు.
- ప్రస్తుత CBSE పరీక్షా విధానాలను దృష్టిలో ఉంచుకొని సంస్కరణలకు సంబంధించిన నేపథ్యాన్ని, అవసరమైన అంశాలను నిర్ధారించారు.
- మాసంలో ప్రాథమికంగా రూపొందించిన ప్రతిపాదనల గురించి చర్చించడానికి సబ్జక్టువారీగా ఉపాధ్యాయులు, కొంతమంది ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులు, ప్రైవేట్ పాఠశాలల సంఘ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాథమిక ప్రతిపాదనలు తయారు చేశారు.
- 2014 మార్చి, ఏప్రిల్ మాసాలలో అన్ని జిల్లాల్లో జిల్లా విద్యాధికారుల ఆధ్వర్యంలో డి.సి.ఇ.బి ద్వారా 10వ తరగతి పరీక్షల సంస్కరణల గురించి ఎస్.సి.ఇ.ఆర్.టి. రూపొందించిన ప్రాథమిక ప్రతిపాదనలను చర్చించి అభిప్రాయాలు, సలహాలు, సూచనలతో నివేదిక రూపొందించి సమర్పించాలని కోరారు. ఇందుకనుగుణంగా అన్ని జిల్లాల్లో జిల్లా విద్యాధికారులు సమావేశాలు నిర్వహించి నివేదికలు సమర్పించారు.
- అట్లే రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలకు కూడా ప్రాథమిక ప్రతిపాదనలను పంపించి అధ్యయనం చేయమని కోరారు. వారు అధ్యయనం చేసిన అంశాలను చర్చించడానికి తేది. 26.04.2014 రోజు ఎస్.సి.ఇ.ఆర్.టి. సమావేశ మందిరంలో రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘ బాధ్యులతో సమావేశాన్ని నిర్వహించారు.
- తేది 3-5-14 రోజు పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన అదనపు సంచాలకులు, ఇతర ఉన్నతాధికారులు, SCERT అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ ప్రతిపాదనలగురించి చర్చించి సంస్కరణలను ఆమోదించారు.
- పైన తెలిపిన అంశాల ఆధారంగా ఒక్కొక్క అంశాన్ని నిశితంగా పరిశీలించి, విషయాలను క్రోడీకరించి, విశ్లేషించి ఎస్.సి.ఇ.ఆర్.టి ప్రతిపాదనల ఆధారంగా సంస్కరణలు చేపట్టారు.

## సంస్కరణలు

### ఎ) పరిమాణాత్మక అంశాలు:

#### 1. ఒకొక్క సబ్జక్టుకు నిర్ధారించిన పేపర్ల సంఖ్య

- ప్రస్తుతం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ద్వితీయ భాష (తెలుగు/ హిందీ) మినహాయించి మిగతా అన్ని సబ్జక్టులకు రెండేసి పేపర్ల చొప్పున పరీక్షలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా నూతన విధానంలో కూడా ఒక్కొక్క సబ్జక్టుకు (ద్వితీయ భాష మినహాయించి) రెండేసి పేపర్ల చొప్పున నిర్వహిస్తారు.

- విజ్ఞానశాస్త్రంలో జీవశాస్త్రానికి, భౌతిక రసాయన శాస్త్రాలకు వేర్వేరు పేపర్లు ఉంటాయి. సాంఘికశాస్త్రంలో భూగోళశాస్త్రం, అర్థశాస్త్రం మొదటి పేపర్‌గా, పౌరశాస్త్రం, చరిత్ర రెండవ పేపర్‌గా; గణితంలో సంఖ్యలు, సమితులు, బీజగణితం, ప్రోగ్రెషన్, కోఆర్డినేట్ జామెట్రీ మొదటి పేపర్‌గా, జామెట్రీ, త్రికోణమితి, మెన్సురేషన్, సాంఖ్యకశాస్త్రం, సంభావ్యత, రెండవ పేపర్‌గా ఉంటాయి. భాషల్లో భాషా సామర్థ్యాల ఆధారంగా రెండు పేపర్లను నిర్వహిస్తారు. ఉదాహరణకు ప్రథమ భాషలో మొదటి పేపర్‌ను స్వీయరచన, పదజాలం సామర్థ్యాల ఆధారంగా నిర్వహిస్తారు. రెండవ పేపర్‌ను పఠనావగాహన, సృజనాత్మక వ్యక్తీకరణ, వ్యాకరణాంశాల ఆధారంగా నిర్వహిస్తారు.

## 2. పరీక్షలు - మార్కులు

పాఠ్య విషయాలు

| సబ్జక్టు | మొదటి పేపర్ | రెండవ పేపర్ | నిర్మాణాత్మక మూల్యాంకనం | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|
| ప్రథమ భాష (తెలుగు/ హిందీ/ ఉర్దూ మొ॥వి) | 40 | 40 | 20 | 100 |
| ద్వితీయ భాష (తెలుగు/ హిందీ) | 80 | - | 20 | 100 |
| తృతీయ భాష (ఆంగ్లం) | 40 | 40 | 20 | 100 |
| గణితం | 40 | 40 | 20 | 100 |
| విజ్ఞానశాస్త్రం | 40 (ఫిజిక్స్) | 40 (బయాలజీ) | 20 | 100 |
| సాంఘికశాస్త్రం | 40 | 40 | 20 | 100 |
| **మొత్తం మార్కులు** | **280** | **200** | **120** | **600** |

మన రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం నుండి కాంపోజిట్ తెలుగు అనగా సంస్కృతంతో కలిపి నేర్చుకోవడం ఉండదు. అట్లే ఓరియంటల్ సంస్కృతం సబ్జక్టుకు రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కొక్కటి 80 మార్కుల చొప్పున నిర్వహిస్తారు. ఒక్కొక్క దాంట్లో మిగతా 20 మార్కులు నిర్మాణాత్మక మూల్యాంకనం ద్వారా కేటాయిస్తారు. మొదటిది పద్యభాగం, రెండవది గద్యపాఠాల ఆధారంగా నిర్వహిస్తారు.

## 3. మార్కులు - భారత్వం

- ప్రతి సబ్జక్టులో 80% మార్కులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు. మిగతా 20% మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Assessment) ద్వారా కేటాయిస్తారు.
- 20% మార్కులను ఒక విద్యా సంవత్సరంలో నిర్వహించే నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనాల సగటును లెక్కించి జమ చేస్తారు.

- పిల్లలకు పబ్లిక్ పరీక్షలలో రాయడానికి అవసరమైన శిక్షణ పొందేలా మొదటి, రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనాలను (Summative Assessment) కూడా 80% మార్కులకే ప్రశ్నాపత్రాలు రూపొందించి పరీక్షలు నిర్వహిస్తారు. మిగతా 20% మార్కులను అంతకుముందు నిర్వహించిన నిర్మాణాత్మక మూల్యాంకనం ఆధారంగా కేటాయిస్తారు.

  మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం – 20% (FA) + 80% పరీక్షల్లో మార్కులు.

  రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనం – 20% (FA) + 80% పరీక్షల్లో మార్కులు.

- ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనంలో మార్కులను కిందివిధంగా కేటాయిస్తారు. అవి:

| వ.సం. | నిర్మాణాత్మక మూల్యాంకన అంశం | మార్కులు |
|---|---|---|
| 1 | భాషా విషయాలలో గ్రంథాలయ మరియు ఇతర పుస్తకాలు అంటే – కథా సాహిత్యం, బాలసాహిత్యం, వార్తా పత్రికలు – మ్యాగజైన్లు ఇతర పుస్తకాలు చదివి నివేదికలు, సమీక్షలు రాసి ప్రదర్శించడం. విజ్ఞానశాస్త్రంలో ప్రయోగాలు చేయగలగడం; సాంఘికశాస్త్రంలో చదవడం, విశ్లేషించడం మరియు ప్రస్తుత సామాజిక సమస్యలపై ప్రతిస్పందించడం; గణితంలో వివిధ భావనలకు సంబంధించిన గణిత సమస్యల తయారీ. | 5 |
| 2 | పిల్లలు నోట్ పుస్తకాలలో సొంతంగా రాసిన అంశాలు (పాఠంలోని అభ్యాసాలకు స్వయంగా రాయడం). | 5 |
| 3 | ప్రాజెక్టు పనులు | 5 |
| 4 | లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్) | 5 |

- 10వ తరగతిలో వచ్చే పరీక్షల సంస్కరణలను 9వ తరగతిలో అమలుపరుస్తారు. దీనివల్ల పిల్లలకు 9వ తరగతి నుండే అభ్యాసం లభిస్తుంది.

- పిల్లలు తప్పనిసరిగా నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనాలకు హాజరుకావాల్సి ఉంటుంది. ఒకవేళ పిల్లలు ఎవరైనా ఏదైనా సందర్భంగా నిర్మాణాత్మక మూల్యాంకనాలకు గైర్హాజరయితే ఉపాధ్యాయులు తప్పనిసరిగా వారికి వెంటనే మళ్ళీ నిర్వహించి మార్కులు కేటాయించాల్సి ఉంటుంది.

- 4వ నిర్మాణాత్మక మూల్యాంకనం ఫిబ్రవరి మాసంలో నిర్వహించిన తరవాత రికార్డులను పరిశీలించి సరిచూసి ఈ వివరాలను ఆన్‌లైన్ ద్వారా ప్రధానోపాధ్యాయుడు నిర్ధారించిన ఫార్మాట్‌లో పరీక్షల బోర్డుకు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌ను కమీషనర్, ప్రభుత్వ పరీక్షల విభాగం వారు చేపడతారు.

- నిర్మాణాత్మక (అంతర్గత) మూల్యాంకనం సక్రమంగా నిర్వహించేలా చూసే బాధ్యత ప్రధానోపాధ్యాయుడిదే. ప్రధానోపాధ్యాయుడు నిర్మాణాత్మక మూల్యాంకనం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ఉపాధ్యాయుల తరగతిగది బోధనను కూడా పరిశీలించాలి. గమనించిన విషయాలను ఉపాధ్యాయులతో నిర్వహించే మాసవారీ సమీక్షా సమావేశాలలో చర్చించాలి. నిర్మాణాత్మక మూల్యాంకనం అమలు తీరును ఉప విద్యాధికారికి కూడా పాఠశాలలు సందర్శించి పరిశీలిస్తారు. వీరు అమలు తీరులోని లోపాలను గుర్తించి కావల్సిన సలహాలు, సూచనలు ఇవ్వాలి. అవసరమైతే ఆయా సబ్జక్టులలోని విషయనిపుణులతో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలి. నిర్మాణాత్మక మూల్యాంకనం అంటే కేవలం నిర్వహించి మార్కులు వేయడానికి ఉద్దేశించినది కాదు. పిల్లలు నేర్చుకునే అంశాలలోని ఇబ్బందులను గుర్తించి సరిదిద్దడానికి ఉద్దేశించినది. నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా పిల్లలకు సరైన అభ్యాసం కల్పించవచ్చు. పబ్లిక్ పరీక్షల్లో కూడా ఆత్మవిశ్వాసంతో జవాబులు రాయడానికి నిర్మాణాత్మక మూల్యాంకనం తోడ్పడుతుంది. కాబట్టి, ప్రధానోపాధ్యాయుడు ప్రతి సబ్జక్టులో వీటిని పూర్తిగా సక్రమంగా అమలుజరిగేలా చూడాలి. ఒక్కొక్క అంశానికి సంబంధించిన ఆధారాలు అనగా నోట్‌బుక్‌లు, నివేదికలు పాఠశాలలో అందుబాటులో ఉంచాలి. వాటిని భద్రపరచాలి.
- ఉప విద్యాధికారులు తమ పరిధిలోని సబ్జక్టువారీ విషయనిపుణులతో బృందాలను ఏర్పరచుకొని పాఠశాలల మానిటరింగ్‌ను చేపట్టాలి. ఇందుకనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలి. తన పరిధిలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ఉపాధ్యాయులు శిక్షణ పొందేలా చూడాలి.

## 4. ఉత్తీర్ణతా మార్కులు

- నిర్మాణాత్మక మూల్యాంకనానికి 20% మార్కులు కేటాయించినప్పటికీ పిల్లలు తప్పనిసరిగా పబ్లిక్ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది. పబ్లిక్ పరీక్షలలోని ఒక్కొక్క సబ్జక్టుకు సంబంధించిన 80% మార్కులకు అనగా 80 మార్కులకు కనీసం 28 మార్కులు పొందినపుడే ఉత్తీర్ణత పొందినట్లుగా భావిస్తారు.
- అయితే, ఒక్కొక్క సబ్జక్టులో నిర్మాణాత్మక మూల్యాంకనం, పబ్లిక్ పరీక్షలో పొందిన మార్కులను కూడినప్పుడు తప్పనిసరిగా పిల్లలు కనీసం 35% మార్కులు పొందాలి. అనగా 35 మార్కులు పొందినప్పుడే ఉత్తీర్ణులు అయినట్లు. పబ్లిక్ పరీక్షల్లో 28 మార్కులు పొందాలి. అయితే, నిర్మాణాత్మక మూల్యాంకనంలో పూర్తి మార్కులు పొందినా, పబ్లిక్ పరీక్షలో 28 కంటే తక్కువ మార్కులు పొందితే అనుత్తీర్ణులుగానే భావిస్తారు. అందుకని విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో నిర్దేశించిన మార్కులు పొందాలి.
- ద్వితీయ భాషలో అనగా హిందీ, తెలుగు సబ్జక్టులలో గతంలో వలె 20 మార్కులు పొందితే ఉత్తీర్ణులుగా భావిస్తారు.

## 5. గ్రేడింగ్ విధానం

- ప్రస్తుతం 10వ తరగతి పరీక్షలలో అమలుపరుస్తున్న గ్రేడింగ్ విధానం బాగున్నప్పటికీ గ్రేడింగ్ కోసం నిర్ధారించిన మార్కుల శ్రేణిని కిందివిధంగా మార్చారు.

| గ్రేడు | మార్కులు (100) | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|
| A1 | 91 నుండి 100 | 10 |
| A2 | 81 నుండి 90 మార్కులు | 9 |
| B1 | 71 నుండి 80 మార్కులు | 8 |
| B2 | 61 నుండి 70 మార్కులు | 7 |
| C1 | 51 నుండి 60 మార్కులు | 6 |
| C2 | 41 నుండి 50 మార్కులు | 5 |
| D | 35 నుండి 40 మార్కులు | 4 |
| E | 0 నుండి 34 | 3 |

క్యుములేటివ్ గ్రేడ్ పాయింట్ల సగటును, సగటు గ్రేడు పాయింట్ల ఆధారంగా నిర్ధారిస్తారు.

## 6. అదనపు పాఠ్య కార్యక్రమాలు (Other curricular subjects) – మూల్యాంకనం

- రాష్ట్రంలో పాఠ్య ప్రణాళికా సంస్కరణలలో భాగంగా 1 నుండి 8వ తరగతి వరకు వ్యాయామ ఆరోగ్య విద్య, కళలు-సాంస్కృతిక విద్య, పని-కంప్యూటర్ విద్య, విలువలు-జీవన నైపుణ్యాలు అంశాలను కూడా పాఠ్య విషయాలుగానే భావించి వీటికి కూడా మూల్యాంకనం నిర్వహిస్తున్నారు. కాబట్టి 9, 10 తరగతులకు కూడా ఇదేవిధంగా మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఒక్కొక్క దానికి 50 మార్కులు ఉంటాయి. పిల్లల్లో సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి కోసం, సృజనాత్మక నైపుణ్యాలు, మంచి వైఖరులు, శీల నిర్మాణం, జీవ నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఈ విషయాలను పాఠశాల ప్రణాళికలో చేర్చారు.
- ఇందుకోసం ఉపాధ్యాయుల కరదీపికలు రూపొందించి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- 10వ తరగతి మార్కుల మెమోరాండంలో ఈ అంశాలకు సంబంధించిన గ్రేడు వివరాలను పొందుపరుస్తారు.
- ఈ నాలుగు అంశాలలో పబ్లిక్ పరీక్షలు ఉండవు. మొదటి, రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనాల సగటు మార్కుల ఆధారంగా ఉపాధ్యాయుడు పరిశీలించి గ్రేడులను కేటాయిస్తారు. ఈ వివరాలను ప్రధానోపాధ్యాయుడు ఆన్‌లైన్ ద్వారా పరీక్షల విభాగానికి పంపిస్తాడు.

- ఈ కార్యక్రమాలను పాఠశాలలో అమలు చేయుటకు ఉపాధ్యాయుల అభిరుచిని బట్టి ప్రధానోపాధ్యాయుడు వారికి బాధ్యతలను అప్పగించాలి. ఇది సాధ్యంకాని పక్షంలో కింది విధంగా బాధ్యతలను కేటాయించాలి. ఉదా:
  - విలువల విద్య-జీవన నైపుణ్యాలు: భాషోపాధ్యాయులకు/ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు.
  - కళలు-సాంస్కృతిక విద్య: భాషోపాధ్యాయులకు/ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు.
  - పని-కంప్యూటర్ విద్య: భౌతిక రసాయన/ జీవశాస్త్ర ఉపాధ్యాయులకు.
  - వ్యాయామ-ఆరోగ్య విద్య: వ్యాయామ ఉపాధ్యాయులకు (వ్యాయామ ఉపాధ్యాయులు లేని పక్షంలో జీవశాస్త్ర ఉపాధ్యాయునికి కేటాయించాలి).
- వీటికి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఉండదు. మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం, రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనం సందర్భంగా మార్కులను పాఠశాలలో ఉపాధ్యాయులే కేటాయిస్తారు. వీటి సగటును లెక్కించి గ్రేడు వివరాలు ఆన్‌లైన్ ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.

**7. పరీక్షల నిర్వహణ రోజులు - సమయం**

- గతంలోలాగానే రోజుకొక పరీక్ష చొప్పున నిర్వహిస్తారు (సాధారణ సెలవులు మినహాయించి).
- ద్వితీయ భాష మినహాయించి మిగతా సబ్జక్టులలోని ఒక్కొక్క పేపర్‌కు 2.30 గంటల సమయం ఉంటుంది. అట్లే ప్రతి పరీక్షలో ప్రశ్నాపత్రాన్ని చదవడానికి, అర్థం చేసుకోవడానికి అదనంగా 15 నిమిషాల సమయాన్ని కేటాయిస్తారు. ద్వితీయ భాషకు లేదా 80 మార్కులకు నిర్వహించే పరీక్షకు 3 గం॥లు సమాధానాలు రాయటానికి అదనంగా 15 ని॥లు ప్రశ్నపత్రాన్ని చదవటానికి కేటాయిస్తారు.

## బి) గుణాత్మక అంశాలు

**1. ప్రశ్నాపత్రాలు - స్వభావం మరియు ప్రశ్నల స్వభావం**

- పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలలోని ప్రశ్నలు జ్ఞాపకముంచుకొని రాయడానికి, బట్టీపట్టి రాయడానికి వీలుగా ఉండవు. ఈ ప్రశ్నలు పిల్లలు ఆలోచించి రాసేలా ఉంటాయి. ప్రశ్నలు విశ్లేషణాత్మకంగా, అన్వయించి రాసేలా ఉంటాయి. ప్రశ్నలకు సమాధానాలు ఒకే రకంగా రాయడానికి బదులు బహుళ సమాధానాలు వచ్చేలా ప్రశ్నల స్వభావం ఉంటుంది. (open ended questions/ analytical questions/ thought provoking and application oriented questions).
- ఒకసారి పబ్లిక్ పరీక్షలో వచ్చిన ప్రశ్నలు పునరావృతం కావు. అనగా పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలలో ఇచ్చిన ప్రశ్నలు ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షలలో రావు. ఇలాంటి స్వభావం ఉన్న ఇతర ప్రశ్నలను రూపొందించి ఇవ్వాలి. ప్రశ్నలు తప్పనిసరిగా నిర్ణయించిన విద్యాప్రమాణాలకనుగుణంగా ఉండాలి.

**2. విద్యాప్రమాణాలు/ సాధించాల్సిన సామర్థ్యాలు**

- పబ్లిక్ పరీక్షలలోని ప్రశ్నలు ఆయా సబ్జక్టులకు నిర్ధారించిన విద్యాప్రమాణాలు/ సాధించాల్సిన సామర్థ్యాలకు సంబంధించినవై ఉంటాయి.
- ఆయా సబ్జక్టులకు సంబంధించిన సామర్థ్యాలకు భారత్వాన్ని నిర్ధారించి వాటి ప్రకారం ప్రశ్నలను రూపొందిస్తారు. గతంలో మాదిరిగా పాఠాలవారీగా భారత్వం ఉండదు. ప్రశ్నలు ఏ పాఠం నుండైనా రావచ్చు.

## 3. ప్రశ్నల రకం

| భాషేతర పరీక్షలలో ప్రశ్నలు ఈ కింది రూపాల్లో ఉంటాయి | భారతీయ భాషా పరీక్షల్లో |
|---|---|
| – వ్యాసరూప ప్రశ్నలు<br>– లఘు సమాధాన ప్రశ్నలు<br>– అతి లఘు సమాధాన ప్రశ్నలు<br>– ఏకవాక్య సమాధాన ప్రశ్నలు మరియు బహుళైచ్ఛిక ప్రశ్నలు | – పఠనావగాహన (అతి లఘు / బహుళైచ్ఛిక / ప్రతిపదార్థ / పద్యభావ ప్రశ్నలు)<br>– స్వీయరచన ప్రశ్నలు (లఘు సమాధాన, వ్యాసరూప ప్రశ్నలు)<br>– సృజనాత్మకత (లఘు / వ్యాసరూప ప్రశ్నలు)<br>– పదజాలం, వ్యాకరణం (అతి లఘు / బహుళైచ్ఛిక) |

- వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (Essay type questions): వీటికి 10 నుండి 15 వాక్యాలు లేదా మూడు నుండి నాలుగు పేరాలలో సమాధానాలు రాయాల్సి ఉంటుంది.
- లఘు సమాధాన ప్రశ్నలు (Short Answer Questions): వీటికి 4 నుండి 5 వాక్యాలు లేదా ఒక పేరాలో సమాధానం రాయాల్సి ఉంటుంది.
- అతి లఘు సమాధాన ప్రశ్నలు (Very Short Answer Questions): వీటికి ఒకటి / రెండు వాక్యాలలో సమాధానాలు రాయాలి. లక్ష్యాత్మక ప్రశ్నలు (Objective types qurestions) / బహుళైచ్ఛిక ప్రశ్నలు (MCQs).

## 4. ప్రశ్నలు - అవకాశం (choice)

- ప్రతి ప్రశ్నాపత్రంలో వ్యాసరూప ప్రశ్నలకు అంతర్గతంగా ఎంపిక చేసుకొని (internal choice) రాసే అవకాశం ఉంటుంది. అనగా ఏదైనా ఒక వ్యాసరూప ప్రశ్నను ఇచ్చినపుడు అదనపు ప్రశ్నను అడగాలి. ఈ రెండింటిలో ఏదైనా ఒక ప్రశ్నను ఎంపిక చేసుకొని జవాబు రాయాల్సి ఉంటుంది.
- లఘు సమాధాన ప్రశ్నలకు ఎంపిక చేసుకొనిరాసే అవకాశం ఉండదు.

## 5. సమాధానాలు రాయడానికి ఒకే జవాబు పత్రం (single booklet)

| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |

**Class / తరగతి : ______**

**నిరంతర సమగ్ర మూల్యాంకనం**

| క్ర. సం. | విద్యార్థి పేరు Pupil's Name | M G | Formative Assessment / నిర్మాణాత్మక మూల్యాంకనం | | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | FA1 | | | | | FA2 | | | | | FA3 | | | | | FA4 | | | | |
| | | | 1 | 2 | 3 | 4 | T | 1 | 2 | 3 | 4 | T | 1 | 2 | 3 | 4 | T | 1 | 2 | 3 | 4 | T |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | |
| | | M | | | | | | | | | | | | | | | | | | | | |
| | | G | | | | | | | | | | | | | | | | | | | | |

## PUPIL'S GRADING REGISTER

Subject / విషయం : ________

## పిల్లల ప్రగతి నమోదు - రిజిష్టరు - ఉన్నత స్థాయి (9, 10 తరగతులు)

| Summative Assessment / సంగ్రహణాత్మక మూల్యాంకనం | | | | | | | | | వార్షిక ఫలితం | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| SA1 | | | SA2 | | | SA3 | | | | |
| Exam (80%) | FA1+FA2 (20%) | Total (100%) | Exam (80%) | FA3 (20%) | Total (100%) | Exam (80%) | FA (1+2+3+4) (20%) | Total (100%) | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |
| | | | | | | | | | | |

# విద్యార్థి వార్షిక ప్రగతి నమోదు రిజిష్టరు (Annual Report) - ప్రాథమిక పాఠశాల స్థాయి

తరగతి: ______ తరగతి ఉపాధ్యాయుని పేరు: ____________________

| విషయ వారీగా వార్షిక ఫలితం (4వ నిర్మాణాత్మక + 3వ సంగ్రహణాత్మక) [Subject-wise Annual Result (4th Fomative + 3rd Summative)] | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్ర. సం. (S. No) | విద్యార్థి పేరు (Student Name) | పాఠ్యాంశాలు | | | | | | | | | | | | సహపాఠ్యాంశాలు | | | | | | | | | | పాఠశాల పనిచేసిన రోజులు (Total working days) | హాజరైన రోజులు (Days Attended) | హాజరు శాతం (% of Attendance) |
| | | తెలుగు (Telugu) | | హిందీ (Hindi) | | ఆంగ్లం (English) | | గణితం (Mathematics) | | పరిసరాల విజ్ఞానం (EVS) | | మొత్తం (Total) | | ఆరోగ్య, వ్యాయామ విద్య (Health & Physical Edn) | | కళలు, సాంస్కృతిక విద్య (Art & Cultural Edn) | | పని, కంప్యూటర్ విద్య (Work & Computer Edn) | | విలువల విద్య, జీవన నైపుణ్యాలు (Value Edn & Life Skills) | | మొత్తం (Total) | | | | |
| | | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |

**సూచన:** సంవత్సరాంతమున పిల్లల వార్షిక ఫలితాన్ని పై పట్టికలో సూచించిన వివరాల వారీగా నమోదు చేసి సంబంధిత అధికారికి (మండల విద్యాధికారి/ జిల్లా ఉపవిద్యాధికారి) పంపాలి.

## విద్యార్థి వార్షిక ప్రగతి నమోదు రిజిష్టరు (Annual Report) - ప్రాథమికోన్నత/ ఉన్నత పాఠశాల స్థాయి

తరగతి: _______ తరగతి ఉపాధ్యాయుని పేరు: ____________________________

| విషయ వారీగా వార్షిక ఫలితం | | [నాలుగు నిర్మాణాత్మక (20%) +3వ సంగ్రహణాత్మక (80%)] | | | | | | | | | | | | | | 3వ సంగ్రహణాత్మక (100%) | | | | | | | | | | | | హాజరు | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పాఠ్యాంశాలు | | | | | | | | | | | | | | | | సహపాఠ్యాంశాలు | | | | | | | | | | | |
| క్ర. సం. (S. No) | విద్యార్థి పేరు (Student Name) | తెలుగు (Telugu) | | హిందీ (Hindi) | | ఆంగ్లం (English) | | గణితం (Mathematics) | | భౌతిక రసాయనశాస్త్రం (Physical Science) | | జీవశాస్త్రం (Biological Science) | | సాంఘికశాస్త్రం (Social Studies) | | మొత్తం (Total) | | ఆరోగ్య, వ్యాయామ విద్య (Health & Physical Edn) | | కళలు, సాంస్కృతిక విద్య (Art & Cultural Edn) | | పని, కంప్యూటర్ విద్య (Work & Computer Edn) | | విలువల విద్య, జీవన నైపుణ్యాలు (Value Education & Life Skills) | | మొత్తం (Total) | | పాఠశాల పనిచేసిన రోజులు (Tot. working days) | హాజరైన రోజులు (Days Attended) | హాజరు శాతం (% of Attendance) | రిమార్కులు (Remarks) |
| | | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | M | G | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |

**సూచన:** సంవత్సరాంతమున పిల్లల వార్షిక ఫలితాన్ని పై పట్టికలో సూచించిన వివరాల వారీగా నమోదు చేసి సంబంధిత అధికారికి (మండల విద్యాధికారి/ జిల్లా ఉపవిద్యాధికారి) పంపాలి.



# 12. పాఠశాల నిర్వహణ - విధులు, బాధ్యతలు - నియమాలు

### 1. పాఠశాల నిర్వహణ-సాధారణ నియమాలు

పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ బృందాన్ని సమన్వపరుస్తూ చక్కటి ప్రణాళికలతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ వారిని అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ పాఠశాల విద్యా వ్యవస్థకు దశ, దిశలను నిర్దేశిస్తున్న సమర్థవంతమైన నాయకులు తన పాఠశాల ప్రధానోపాధ్యాయులు. మేధావులు సైద్ధాంతికంగా వ్యక్తపరచే ఆలోచనలను, ప్రణాళికలను, వ్యూహాత్మక కార్యక్రమాలను పాఠశాల స్థాయిలో ప్రయోగాత్మకంగా ఆచరించి సాధ్యాసాధ్యాలను చెప్పగలిగిన వారు, చేయవలసిన వారు, చేయగలిగిన వారు కూడా ప్రధానోపాధ్యాయులే.

ప్రధానోపాధ్యాయులకు సంబంధించిన విధులు, బాధ్యతల గురించి మనం ఇక్కడ తెలుసుకుందాం.

### అ. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు సంబంధించిన అధికారాలు

- ఉపాధ్యాయులకు క్యాజువల్ లీవ్, స్పెషల్ క్యాజువల్ లీవ్, ఎర్న్డ్ లీవ్, హాఫ్ పే లీవ్, కమ్యూటెడ్ లీవ్, మెటర్నిటీ లీవ్, ప్యాటర్నిటీ లీవ్, కాంపెన్సెటరీ క్యాజువల్ లీవ్ మొదలైన సెలవుల మంజూరీ.
- ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు మరియు పే ఫిక్సేషన్లు చేయడం.
- ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ అడ్వాన్స్డ్ స్కీమ్, ఎల్.టి.సి. మంజూరీ.
- ఉపాధ్యాయులు పాఠశాలలో చేరుట/ విడుదలకు అనుమతి ఇవ్వడం.
- ఉపాధ్యాయులకు జి.పి.ఎఫ్. నిధుల మంజూరు.
- ఉపాధ్యాయులకు ఫ్యామిలీ బెనిఫిట్ ఫండ్, జి.ఐ.ఎస్., విద్యా రాయితీ మంజూరీ.
- ఉపాధ్యాయులకు పెన్షన్, ఇన్స్యూరెన్స్ ప్రతిపాదనలను అధికారులకు పంపడం.
- మెడికల్ అడ్వాన్స్, రీయంబర్స్మెంట్ మరియు ఇతర అడ్వాన్స్‌లు.
- 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల వయస్సు సడలింపు.
- విద్యార్థుల కోరిక మేరకు భాషా మాధ్యమాన్ని మార్చడం.
- విద్యార్థుల కనీస హాజరు శాతం సడలింపు.

- ఇతర (ఐ.సి.ఎస్.ఇ/ సి.బి.ఎస్.ఇ) సిలబస్‌ల నుండి వచ్చిన విద్యార్థులను రాష్ట్ర సిలబస్‌కు అనుమతించుట.

## ఆ. ప్రధానోపాధ్యాయుడి విధులు మరియు బాధ్యతలు

### *1. విద్యా విషయక అంశాలు-ప్రధానోపాధ్యాయుడి పాత్ర*

- పాఠశాలను ఒక జ్ఞాన కేంద్రంగా మార్చుట.
- అకడమిక్ మానిటరింగ్ లీడర్‌గా వ్యవహరించుట.
- సంస్థాగత ప్రణాళిక తయారీ మరియు అమలు.
- పాఠశాలకు మరియు సమాజానికి మధ్య వారధిగా వ్యవహరించడం.
- స్థానిక వనరులను (విద్యా మరియు ఆర్థిక అంశాలు) పాఠశాల అభివృద్ధికి వినియోగించుకొనుట.
- పాఠశాల సమయాన్ని, పనివేళలను, సబ్జెక్టు వారీగా కేటాయించిన పీరియళ్ళ ప్రకారం ఉపాధ్యాయులకు బాధ్యతలను పంపిణీ చేయడం.
- కాలనిర్ణయ పట్టికను రూపొందించి, దాని ప్రకారం పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాలను అమలుపరచడం.
- నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని, పరీక్షా సంస్కరణలను అమలుపరచడం.
- ప్రధానోపాధ్యాయుడు ఏదో ఒక తరగతికి ఒక విషయాన్ని బోధించుట. ఇది ఇతర ఉపాధ్యాయులకు మార్గదర్శకం కావాలి.
    1. బోధనాభ్యసన ప్రక్రియల బాధ్యతలు.
    2. సి.సి.ఇ, పరీక్షల సంస్కరణల అమలు బాధ్యతలు.
    3. పాఠశాల మానిటరింగు బాధ్యతలు.
    4. పాఠశాలల్లో అమలుపరిచే రాజీలేని సూత్రాలు.
- SMC సమావేశాలు ఏర్పాటు చేయుట మరియు పాఠశాల అభివృద్ధిలో వాటి పాత్రను మెరుగుపరుచుట.
- విద్యార్థుల్లో వివిధ విద్యా విషయాలతో పాటు సామాజిక, నైతిక విలువలను పెంపొందించడానికి తగు కార్యక్రమాలను అమలు చేయుట.
- పాఠశాలలో దండనలేని ఒక నిర్భయ వాతావరణాన్ని కల్పించుట.
- ఉపాధ్యాయులతో సత్సంబంధాలు కల్గి ఉండి వారిని పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేయుట.

**బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ - బాధ్యతలు:**

- ఉపాధ్యాయులందరూ నూతన పాఠ్య పుస్తకాలను చదవడం, అర్థం చేసుకోవడం, తగిన ప్రణాళికతో సంసిద్ధులై బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించేలా చూడడం.
- ఇందుకోసం ఉపాధ్యాయులందరూ వార్షిక, పాఠ్య/ యూనిట్ ప్రణాళికలను తయారు చేసుకొని సిద్ధమయ్యేలా చూడడం.
- వార్షిక ప్రణాళికల ఆధారంగా ఉపాధ్యాయులకు తగిన సలహాలు, సూచనలు అందజేయడం.
- పాఠ్య ప్రణాళికలను పరిశీలించి, వాటిని అమలు చేసేలా చూడడం.
- ప్రధానోపాధ్యాయుడు కూడా తాను బోధించే విషయానికి వార్షిక, పాఠ్య ప్రణాళికలు రాసి ఆదర్శంగా ఉండడం.

- ఉపాధ్యాయులు రాసిన వార్షిక ప్రణాళికలను పరిశీలించి వారితో సమావేశం నిర్వహించి ఒక మాసంలో నిర్వహించాల్సిన అదనపు కార్యక్రమాలను, సి.సి.ఇ/ పరీక్షా సంస్కరణలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్ధారించడం.
- పాఠ్య ప్రణాళికలలో ఉపాధ్యాయులు అదనపు గ్రంథాలు, పరామర్శ గ్రంథాలు, ఇంటర్నెట్ ఆధారంగా అదనపు సమాచారాన్ని సేకరించి సంసిద్ధులైనారా పరిశీలించాలి.
- సహపాఠ్య కార్యక్రమాలను ఉపాధ్యాయుల కరదీపిక ఆధారంగా తగిన వనరులతో బోధించేలా చూడడం.

***పరీక్షల సంస్కరణలు, బాధ్యతలు:***

- అన్ని తరగతుల విద్యార్థులకు నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని అమలు జరిగేలా చూడడం.
- ఇందులో భాగంగా నిర్మాణాత్మక మూల్యాంకనం సక్రమంగా అమలు జరిగేలా చూడడం. అవి:
  1. పుస్తక పఠనం, సమీక్ష/ ల్యాబ్ రికార్డు రాయడం/ గణిత సమస్యలు రాయడం, సమకాలీన అంశాలపై నివేదిక రాయడం లేదా సామాజిక అంశాలకు సంబంధించిన వ్యాసాలు, వార్తలు చదివి నివేదిక రాయడం.
  2. పిల్లలు రాసిన అంశాలు పాఠ్యపుస్తకాల్లోని అభ్యాసాలకు సొంతంగా జవాబులు రాయడం.
  3. ప్రాజెక్టు పనులు
  4. లఘు పరీక్ష
- వాటికి సంబంధించిన అంశాలను సరిగా పిల్లలందరూ సొంతంగా రాసేలా చూడడం.
- ఉపాధ్యాయులు ఆయా సబ్జక్టులలో సరిగా అమలుపరుస్తున్నారా లేదా? పిల్లల ద్వారా, పిల్లల నోట్‌బుక్‌లను పరిశీలించడం ద్వారా తెలుసుకోవడం, తగిన చర్యలు చేపట్టడం.
- ఈ విద్యా సంవత్సరం నుండి యూనిట్ పరీక్షలను నిర్వహించకూడదు.
- నిర్మాణాత్మక మూల్యాంకనంలోని లఘు పరీక్షను (స్లిప్‌టెస్ట్) మాత్రమే ఉపాధ్యాయులు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఆ పీరియడ్‌లోనే నిర్వహించేలా చూడడం.
- పాఠశాలల్లో స్టడీ మెటీరియల్స్ వంటివి రెఫరెన్స్ పుస్తకాలుగా మాత్రమే భావించాలి. వీటిపైననే ఆధారపడకూడదు. వీటికి పూర్తి బాధ్యత ప్రధానోపాధ్యాయుడు వహించాలి.
- పాఠ్య పుస్తకాల్లోని ప్రాజెక్టు పనులను పిల్లలు చేసేలా వాటిని ప్రదర్శించేలా చూడాలి.
- జులై, ఆగస్టు, నవంబర్, ఫిబ్రవరి మాసాల్లో నిర్మాణాత్మక మూల్యాంకన వివరాలను ఉపాధ్యాయులు సంబంధిత రికార్డులలో నమోదు చేసేలా చూడాలి.
- 8వ తరగతి వరకు ఈ విద్యా సంవత్సరం నుండి తప్పనిసరిగా పిల్లల ప్రగతిని తెలిపే క్యుములేటివ్ రికార్డును పిల్లలకు ఇవ్వాలి.
- 9, 10 తరగతులకు కూడా పరీక్షల సంస్కరణల ఆధారంగా చేపట్టిన వివరాలతో కూడిన ప్రగతి పత్రాలను పిల్లలకు సరఫరా చేయాలి.
- వీటిలో పాఠ్య, సహపాఠ్య వివరాలను కూడా నమోదు చేయాలి. గ్రేడింగ్ వివరాలను వీటిలో పొందుపరచాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని ప్రశ్న పత్రాల ఆధారంగా నిర్వహిస్తారు.
- 6 నుండి 10 తరగతులకు డి.సి.ఇ.బి. ద్వారా సరఫరా చేసిన ప్రశ్న పత్రాలతో నిర్వహించాలి.

- సంగ్రహణాత్మక మూల్యాంకనం జవాబు పత్రాలను సబ్జక్టు వారీగా సూచించిన సూచికల ఆధారంగా సరిగా దిద్దేలా చూడాలి. తప్పనిసరిగా కొన్ని జవాబు పత్రాలను తీసుకొని పరిశీలించాలి. పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ సూచికల ఆధారంగా దిద్దగలిగే సామర్థ్యం పొందేలా చర్యలు చేపట్టాలి.
- నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకన వివరాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా భద్రపరచాలి.
- పాఠశాలకు పర్యవేక్షణ కోసం లేదా మానిటరింగ్ కోసం వచ్చే పరిశీలకులకు ఈ వివరాలను అందజేయాలి. వారి నుండి సలహాలు, సూచనలు స్వీకరించి, అమలుపరచాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనం కోసం ఒక్కొక్క విద్యార్థి సబ్జక్టు వారీగా రెండు నోటుబుక్‌లను ఉంచుకోవాలి. ఒకదాంట్లో పాఠ్యపుస్తకాల్లోని అభ్యాసాలను సొంతంగా రాయాలి. రెండవ దాంట్లో ప్రాజెక్టు పని నివేదికలు, లఘు పరీక్ష సమాధానాలు, పుస్తక పఠన సమీక్షలు మొ॥వి రాయాలి.
- నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనం నిర్వహణ అనంతరం ఉపాధ్యాయులతో పిల్లల ప్రగతి గురించి సమీక్షించాలి. తగిన చర్యలు చేపట్టాలి.
- 10వ తరగతికి నాలుగు ఎఫ్.ఎ. ల నిర్వహణ అనంతరం వాటి సగటును లెక్కించి ఫిబ్రవరి మాసంలో పరీక్షల బోర్డుకు ఆన్‌లైన్‌లో వివరాలు సమర్పించాలి.
- విషయ నిపుణులచే ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై మాదిరి విద్యా బోధన నిర్వహించడం.
- ఉపాధ్యాయులను యాక్షన్ రీసెర్చ్ చేసేటట్లు ప్రోత్సహించడం.
- సమావేశాలు, కార్యశాలలు, సెమినార్లు నిర్వహించడం.

***2. పర్యవేక్షణాంశాలు***

- ఉపాధ్యాయులందరూ వార్షిక ప్రణాళికను, పాఠ్య ప్రణాళికలను రూపొందించుకొని బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించేలా చూడాలి. ఇందుకోసం వీటిపైన అవగాహన కలిగి ఉండడం అవసరం.
- తాను వారంలో 6 పీరియడ్లు బోధించాల్సి ఉంటుంది. కాబట్టి తాను బోధించే తరగతికి వార్షిక ప్రణాళికలను, పాఠ్యప్రణాళికలను స్వయంగా రూపొందించుకొని అమలుపర్చాలి.
- వార్షిక ప్రణాళికలోని అంశాలను సబ్జక్టు వారీగా ఉపాధ్యాయులు అమలుపర్చడం గురించి సమీక్షించి సలహాలు, సూచనలు అందజేయాలి.
- ఈ సమీక్షకు ముందే తాను ఆయా సబ్జక్టువారీగా ఉపాధ్యాయుల బోధనాభ్యసన ప్రక్రియలను పరిశీలించాల్సి ఉంటుంది.
- అట్లే ఉపాధ్యాయుల తయారీ/ సంసిద్ధతను తెలుసుకోవాలి.
- పిల్లల నోటుపుస్తకాలను, భాగస్వామ్యాన్ని, ప్రతిస్పందించే తీరును స్వయంగా పరిశీలించాలి.
- ఆయా సబ్జక్టులలోని ప్రాజెక్టు పనులను పిల్లలు చేసిన తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలి.
- పిల్లలకు నిర్వహించే లఘు పరీక్షకు సంబంధించిన వివరాలను చూడాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనంలోని జవాబు పత్రాలను పరిశీలించి పిల్లలు రాసిన తీరును, ఎదుర్కొనే ఇబ్బందులను ఉపాధ్యాయులతో చర్చించాలి.
- సిలబస్ పూర్తి కావడమంటే పాఠాలు పూర్తి చేయడం మాత్రమే కాదు. ఆయా పాఠాలకు సంబంధించిన విద్యా ప్రమాణాలను సాధించడం. కాబట్టి అంతకుముందు పూర్తయిన పాఠాలలో పిల్లలు ఏ మేరకు ఆయా సామర్థ్యాలను సాధించారో పరీక్షించాలి.

- పిల్లలు సాధించలేని సామర్థ్యాలలో ఉపాధ్యాయులు ఏ రకమైన ప్రత్యామ్నాయ బోధనను నిర్వహించారో చర్చించాలి.
- వీటిని సమర్థంగా నిర్వహించడానికి ప్రధానోపాధ్యాయులందరూ కింది అంశాలలో పట్టు సాధించాలి. అవి
  1) నూతన పాఠ్యపుస్తకాలపై అవగాహన
  2) సాధించాల్సిన సామర్థ్యాలపై అవగాహన
  3) వార్షిక, పాఠ్యప్రణాళికలపై అవగాహన
  4) సబ్జక్టు వారీగా బోధనా సోపానాలపై అవగాహన
  5) ఉపాధ్యాయులు సిద్ధం కావలసిన తీరుపై అవగాహన
  6) నిరంతర సమగ్ర మూల్యాంకనంపై అవగాహన
- ప్రధానోపాధ్యాయులు ఇందుకోసం కిందివిధంగా ప్రణాళిక చేసుకోవాలి.
  1) తన పాఠశాలకు పాఠశాల అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలి. (స్కూల్ డెవలప్‌మెంట్ ప్లాన్)
  2) సబ్జక్టు వారీగా పిల్లల స్థాయిని నిర్ధారించుకొని సంవత్సరాంతానికి సాధించాల్సిన స్థాయిని లక్ష్యంగా పెట్టుకోవాలి.
  3) వనరులను గుర్తించి పెంపొందించుకోవాల్సిన అదనపు వనరులను నిర్ధారించుకోవాలి.
- సిలబస్, పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలు, సమీక్షా సమావేశాలు, తల్లిదండ్రుల సమావేశాలు మొదలగు వాటి ఆధారంగా పాఠశాల క్యాలెండర్‌ను ఉపాధ్యాయులతో కలిసి రూపొందించుకోవాలి. మాసవారీగా ఈ వివరాలను పొందుపర్చుకొని వాటిని అమలుపర్చాలి.
- ప్రతి ఉపాధ్యాయుడికి లక్ష్యాలను నిర్ధారించి, మాసవారీగా సమీక్షించాలి. సలహాలు, సూచనలు అందజేయాలి.
- ప్రతి ప్రధానోపాధ్యాయుడు సరైన ప్రణాళికతో, నాయకత్వంతో సాధారణ పాఠశాలను ఫలితాలిచ్చే పాఠశాలగా మార్చాలి.
- సహపాఠ్య అంశాలైన కళలు-సాంస్కృతిక విద్య, విలువలు-జీవన నైపుణ్యాలు, పని-కంప్యూటర్ విద్య, వ్యాయామ ఆరోగ్య విద్యల అమలును పర్యవేక్షించాలి.
- స్కౌట్స్ & గైడ్స్, ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి. మొదలైన వాటిని ప్రతి పాఠశాలలో ప్రవేశపెట్టి, పర్యవేక్షించాలి.
- ఇన్‌స్పైర్, సైన్స్ ఫేర్, పాఠశాల క్రీడలు, సాంస్కృతిక అంశాలలో పాల్గొనుటకు కాలానుగుణంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను సంసిద్ధులను చేయాలి.
- కార్యాలయ సిబ్బంది పనితీరును పర్యవేక్షించుట.
- స్పెషల్ ఫీజులు వసూలు చేయడం, వినియోగించడం, వాటికి సంబంధించిన రికార్డులను నిర్వహించడం.
- పాత దినపత్రికలు, గత సంవత్సర సమాధాన పత్రాలు (10వ తరగతి నిర్మాణాత్మక/ సంగ్రహణాత్మక మూల్యాంకనాల రికార్డులను మినహాయించి) ఇతర స్క్రాప్ SMC/ SMDC ల తీర్మానంతో ఉప విద్యాధికారులకు సమాచారం ఇచ్చి వాటిని విక్రయించి, వచ్చిన డబ్బును పాఠశాల అభివృద్ధికి వినియోగించుట. వాటికి తగిన రికార్డులు నిర్వహించుట.
- వేతనాలు, ఇతర బిల్లులు సక్రమంగా పరిశీలించి సమర్పించుట.
- విద్యార్థుల, ఉపాధ్యాయుల మరియు ఇతర సిబ్బంది హాజరు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవడం.
- పాఠశాలలో ప్రతి రోజు నిర్ణయించబడిన అంశాలతో ప్రార్థన సమావేశం నిర్వహించబడేలా చూడడం. గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్ మరియు ఆట వస్తువులు విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడడం.

జాతీయ దినోత్సవాలు, ఆటల పోటీలు, సాంస్కృతిక ఇతర అంశాలలో విద్యార్థులు పాల్గొనే విధంగా ఉత్తేజపరచడం.

- విద్యాశాఖ/ డి.సి.ఇ.బి. వారు నిర్ణయించిన టైమ్‌టేబుల్ ప్రకారం నిర్మాణాత్మక/ సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షల నిర్వహణ.
- SMC, SMDC సమావేశాల నిర్వహణ.
- విద్యార్థులకు, పాఠశాలకు ఉపయుక్తంగా ఉంటాయనుకునే అంశాలలో చొరవ తీసుకోవడం, నిర్ణయాలు గైకొనడం.
- తరగతి గదిలో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్లు ఉపయోగించకుండా చూడడం.
- తరగతి గదులలో/ పరీక్షల నిర్వహణ సమయంలో ఉపాధ్యాయులు దినపత్రికలు చదవకుండా చర్య తీసుకోవడం (టి.ఎల్.ఎం. అయిన సందర్భంలో తప్ప)

***3. పాఠశాల పరిపాలన మరియు నిర్వహణ***

- విద్యాశాఖ వారు నిర్ణయించిన రికార్డుల సక్రమ నిర్వహణ.

**పాఠశాలల నిర్వహించవలసిన రిజిష్టర్లు:**

**i. అకడమిక్**

a) అడ్మిషన్ రిజిష్టర్
b) టీచర్స్ అటెండెన్స్ రిజిష్టర్
c) స్టూడెంట్ అటెండెన్స్ రిజిష్టర్లు
d) సెంట్రల్ మార్కుల రిజిష్టర్లు-తరగతి వారీ మార్కుల రిజిష్టర్లు
e) జనరల్ అటెండెన్స్ రిజిష్టర్
f) సబ్‌స్టిట్యూషన్ రిజిష్టర్
g) అకడమిక్ మానిటరింగ్ రిజిష్టర్
h) స్టాఫ్ మీటింగ్ మినిట్స్ రిజిష్టర్
i) సి.ఎల్. రిజిష్టర్
j) ప్రకటనల పొత్తము
k) టీచింగ్ డైరీలు/ పాఠ్య ప్రణాళికలు/ యూనిట్ ప్రణాళికలు
l) వార్షిక ప్రణాళికలు

**ii. నాన్ అకడమిక్**

a) పే బిల్ రిజిష్టర్
b) అక్విటెన్స్ రిజిష్టర్
c) క్యాష్ బుక్
d) ట్రెజరీ బిల్ రిజిష్టర్
e) ఫర్నీచర్ స్టాక్ రిజిష్టర్
f) గ్రంథాలయ స్టాక్ రిజిష్టర్
g) ప్రయోగశాల స్టాక్ రిజిష్టర్

h) గేమ్స్ స్టాక్ రిజిష్టర్

i) ఆడియో విజువల్ రిజిష్టర్

j) ఇన్‌వార్డ్-అవుట్‌వార్డ్ రిజిష్టర్

k) ఎస్టాబ్లిష్‌మెంట్ రిజిష్టర్

l) మూవ్‌మెంట్ రిజిష్టర్

m) బ్యాంకు పాసుపుస్తకాలు

n) ఎస్.ఎస్.సి. రిజిష్టర్

o) మెడికల్ రీయంబర్స్‌మెంట్ రిజిష్టర్

p) ప్రొసీడింగ్‌ల రిజిష్టర్

q) లోన్స్ రిజిష్టర్

r) పాఠ్యపుస్తకాల ఇష్యూ రిజిష్టర్

s) యూనిఫాం ఇష్యూ రిజిష్టర్

t) మధ్యాహ్న భోజన పథకం రిజిష్టర్లు-
స్టాక్/ ఇష్యూ, నిర్వహణ, నాణ్యత

u) సర్వీస్ రిజిష్టర్లు

v) రెవెన్యూ రిజిష్టర్లు

w) స్కౌట్స్ & గైడ్స్, ఎన్.జి.సి. రిజిష్టర్లు

**iii. సర్వ శిక్షా అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్, స్కూల్ కాంప్లెక్స్‌లకు సంబంధించిన రిజిష్టర్లు**

a) సమావేశాలు-తీర్మానాల రిజిష్టర్

b) క్యాష్ బుక్

c) పాస్ బుక్

d) U.C.ల కాపీలు

## ఇ. ప్రధానోపాధ్యాయుల సామర్థ్య సూచికలు

ఈ క్రింది అంశాల ఆధారంగా ప్రధానోపాధ్యాయుల పనితీరును విశ్లేషించడానికి సామర్థ్యాలను అంచనా వేయగలము.

- దార్శనికతను పెంపొందించడం.
- విషయం, బోధనా విధానం వంటి వృత్తిపర అంశాల పట్ల అవగాహన కలిగి ఉండడం.
- బోధనాభ్యసన ప్రక్రియ పట్ల అవగాహన, బోధనాభ్యసన ప్రక్రియల్లో పాలుపంచుకోవడం.
- విద్యార్థుల అచీవ్‌మెంట్ (ఫలితాలు)
- నైతికత, విలువలు, సమగ్రత
- సమాజ భాగస్వామ్యం-నెట్‌వర్కింగ్
- సంస్థాగత ప్రణాళిక-పర్యవేక్షణ
- పాఠశాల వాతావరణం-సంస్కృతి
- నమోదు చేయుట-నివేదికలు సమర్పించుట
- వనరుల నిర్వహణ-వినియోగం
- వృత్తిపరమైన అభివృద్ధి
- వినూత్నమైన ఆలోచనలు-పరిశోధనలు-పరిష్కారాలు

## పాఠశాలలో అమలు చేయాల్సిన సాధారణ నియమాలు

- నెలలో ప్రతి రెండవ శనివారం అన్ని పాఠశాలలకు సెలవు దినం. ఒక పూట బడుల సమయంలో రెండవ శనివారం కూడా పనిదినమే.
- ఉపాధ్యాయులందరూ మొదటి గంటకు (9.00 గం॥లకు) ముందుగానే పాఠశాలకు చేరుకోవాలి. ఏ కారణంచేతనైనా ప్రార్థనకు (9.05 గంటలకు) చేరుకోలేకపోయినచో ఉదయం పూట సగం రోజు సి.ఎల్./ స్పెషల్ సి.ఎల్.గాని అర్హత గల ఇతర సెలవుగానీ ఉపాధ్యాయుని కోరిక మేరకు మంజూరు చేయవలెను.
- ఉపాధ్యాయులందరూ పాఠశాలలో నిర్వహించబడే అన్ని కార్యక్రమాలకు సమిష్టిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రధానోపాధ్యాయుల సూచనల మేరకు వారికి అప్పగించిన పనులకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.
- అనుకోని సందర్భాలలో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగాని, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులుగాని ఉపస్థితిలో లేని సందర్భంలో, పాఠశాలలో హాజరైన ఉపాధ్యాయులలో సీనియర్ ఉపాధ్యాయులు ఆ రోజు లేక ప్రధానోపాధ్యాయులు/ ఇన్‌ఛార్జి తిరిగి వచ్చేంత వరకు పాఠశాలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.
- ప్రధానోపాధ్యాయులు క్యాజువల్ లీవ్/ ఆన్ డ్యూటీలోగాని వెళ్ళిన సందర్భంలో సహజంగా సీనియర్ ఉపాధ్యాయులకు ఇన్‌ఛార్జి ఇవ్వవచ్చును. సందర్భానుసారం ప్రధానోపాధ్యాయుడు తన విచక్షణ మేరకు ఇతర ఉపాధ్యాయులకు కూడా ఇన్‌ఛార్జి ఇవ్వవచ్చు.
- ఉపాధ్యాయుల హాజరు పట్టిక నందు ఉపాధ్యాయుల పేర్లను వారి కేడర్, సీనియారిటీ ప్రకారం రాయాలి. ఏ ఇతర అర్హతలతో సంబంధం లేకుండా కేవలం కేడర్, సీనియారిటీ ప్రకారమే పేర్లను నమోదు చేయాలి.
- జి.ఓ. నెం. 2, తేది. 05.01.2011 ప్రకారం అందరు నాల్గవ తరగతి మరియు నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరూ ట్యూషన్ ఫీజు రీయంబర్స్‌మెంట్ పొందడానికి స్కేలుతో నిమిత్తం లేకుండా అందరూ అర్హులు. ఈ పథకం ఎల్.కె.జి. నుండి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుతున్న ఉద్యోగి యొక్క ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి రూ.1000/-ల చొప్పున వర్తిస్తుంది.
- ప్రసూతి సెలవు ఉద్యోగి కోరిక మేరకు, డాక్టర్ సర్టిఫికెట్ మేరకు 180 రోజులు ఎప్పుడైననూ వినియోగించుకోవచ్చును. ఈ సెలవును జీవించియున్న ఇద్దరి పిల్లల వరకు లేదా రెండవ కాన్పు వరకు మాత్రమే వర్తిస్తుంది. శిశువు మరణించిన సందర్భంలో కూడా ప్రసూతి సెలవు వర్తిస్తుంది.
- ఈ ఇద్దరి పిల్లల వరకే అనే నిబంధన ఉద్యోగంలో చేరకముందే ఉన్న పిల్లలతో కూడా కలిపి వర్తిస్తుంది.
- ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (AAS) లో 6 సంవత్సరాల స్పెషల్ గ్రేడ్ స్కేల్ పొందుటకు ఎలాంటి అర్హతలు అవసరం లేదు. 12 సంవత్సరాల స్పెషల్ ప్రమోషన్ పోస్ట్ స్కేల్ (SPP IA) మంజూరు చేయుటకు ఆ పోస్టుకు సంబంధించిన అన్ని అర్హతలు కలిగి ఉండాలి. దీనికి సంబంధించి వయసు 45/ 50 సం॥లు మినహాయింపులు లేవు. 18 సంవత్సరాల స్పెషల్ ప్రమోషన్ పోస్ట్ స్కేల్ (SPP IB) మంజూరు చేయుటకు 12 సంవత్సరాల స్కేలు పొందిన అందరూ అర్హులే. 24 సంవత్సరాల స్పెషల్ ప్రమోషన్ పోస్ట్ స్కేల్ (SPP

II) పొందుటకు ఉద్యోగి పని చేయుచున్న పోస్టుకు రెండవ ప్రమోషన్ పోస్టుకు సంబంధించిన అన్ని అర్హతలు కలిగి ఉండాలి. ఉదా: ఎస్.జి.టి. లకు 24 సంవత్సరాల స్కేలు మంజూరు చేయుటకు (GHM) పోస్టుకు సంబంధించిన అన్ని అర్హతలు కలిగి ఉండాలి. వయస్సుతో కూడిన (45/ 50 సం॥లు) ఎటువంటి మినహాయింపులు లేవు.

- ఒక ప్రభుత్వోద్యోగి యొక్క స్టెప్ అప్ (ప్రీపోన్‌మెంట్) మంజూరు చేయుటకు ఒకే కేడర్‌లో నియమించబడిన సీనియర్ ఉద్యోగి వేతనమును జూనియర్ ఉద్యోగి వేతనంతో సమానం చేయవలెను. దీని కొరకు ఇరువురు ఉద్యోగుల సర్వీసు పుస్తకం మరియు సీనియారిటీ జాబితా ఆధారంగా మాత్రమే చేయాలి. ఒకే సబ్జక్టుకు చెందిన ఉపాధ్యాయులను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలి. జూనియర్ సర్వీసు పుస్తకం ప్రతిని సీనియర్ సర్వీసు పుస్తకంతో జతపరచి ఉంచాలి.
- ఉద్యోగి తనపై ఆధారపడిన అందరికి మెడికల్ రీయంబర్స్‌మెంట్ పొందవచ్చును. మహిళా ఉద్యోగి విషయంలో మెడికల్ రీయంబర్స్‌మెంట్ తనపై ఆధారపడిన తల్లిదండ్రులకు పొందవచ్చు.
- ప్రధానోపాధ్యాయుడి ఆదేశాలను సిబ్బంది పాటించని యెడల వారి నుండి లిఖితపూర్వక వివరణను కోరి తగు చర్యకై పై అధికారికి సమర్పించవలెయును. వివరణ ఇచ్చుటకు తిరస్కరించినచో ఇద్దరి సాక్షులతో నమోదు చేసి పై అధికారికి నివేదించవలెను.
- సంపాదిత మరియు అర్ధజీతపు సెలవు నమోదులో పొరపాట్లు జరిగినట్లు గమనిస్తే ఆ మొత్తం సెలవు ఖాతాను పున:గణన చేయవలెను. చెల్లింపులు అదనంగా జరిగినట్లు నిర్ధారణ అయితే అదనపు చెల్లింపులను వారి నుండి రాబట్టి ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలి.
- యుటిలైజేషన్ సర్టిఫికెట్లు, వాటికి సంబంధించిన రికార్డులు 10 సంవత్సరాల వరకు భద్రపరచాలి.
- ఆర్.టి.ఇ-2009 ప్రకారం 8వ తరగతి వరకు ఎలాంటి ఆధారం లేకున్నా ప్రవేశపత్రంలో విద్యార్థి తల్లిదండ్రుల ధృవీకరణ మేరకు పుట్టిన తేది నమోదు చేయాలి. 9, 10వ తరగతులలో చేర్చుకొనుటకు తత్సంబంధిత తరగతి బదిలీ పత్రం (టి.సి.) తప్పనిసరి. లేదా జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం (డి.సి.ఇ.బి.) వారి ధృవీకరణ పత్రం ఆధారంగా 9, 10 తరగతులలో చేర్చుకొనవచ్చును.
- కమీషనర్ మరియు డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ వారి ఉత్తర్వు సంఖ్య 60/IC/1/2011, తేది. 03.02.2012 ప్రకారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల పౌర సమాచార అధికారి (PIO) మండల విద్యాధికారి (ఎం.ఇ.ఓ/ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్). ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహాయ పౌర సమాచార అధికారులు మాత్రమే (ఎ.పి.ఐ.ఓ.). ప్రధానోపాధ్యాయులు నేరుగా విజ్ఞాపనలు స్వీకరించరాదు. అప్పిలేట్ అధికారి జిల్లా విద్యాధికారి (DEO), ఉప విద్యాశాఖాధికారి (Dy.EO) తన కార్యాలయానికి మాత్రమే పౌర సమాచార అధికారి.
- ఉపాధ్యాయులు ఏ ఇతర విధులుకు (ఆటలు, పరీక్షలు, శిక్షణలు మొ॥వి) హాజరు కావాలన్నా తప్పనిసరిగా ప్రధానోపాధ్యాయుల నుండి విడుదల ఉత్తర్వులు పొందిన తరవాతనే వెళ్ళవలెను.
- మెడికల్ గ్రౌండ్స్‌లో సెలవులో వెళ్ళిన సందర్భంలో గెజిటెడ్ ఉద్యోగి అయితే సివిల్ సర్జన్ నుంచి, నాన్ గెజిటెడ్ ఉద్యోగి అయితే రిజిస్టర్ అయి ఉన్న, ఎం.బి.బి.ఎస్. లేదా తత్సమాన డిగ్రీ కలిగిన డాక్టర్ నుంచి

మెడికల్ సర్టిఫికెట్ సమర్పించవలసి ఉంటుంది. సెలవు అభ్యర్ధన పత్రం సమర్పించిన 24 గంటల్లో మెడికల్ సర్టిఫికెట్ అందజేయాలి.

- ఉపాధ్యాయులు సెలవులో వెళ్ళి తిరిగి చేరుటకు- 4 నెలల వరకు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, 6 నెలల వరకు ఉప విద్యాశాఖాధికారి, 12 నెలల వరకు జిల్లా విద్యాశాఖాధికారి, 4 సంవత్సరాల వరకు కమీషనర్ మరియు డైరెక్టర్ పాఠశాల విద్య, 4 సంవత్సరాల పైన ప్రభుత్వం నుండి అనుమతి పొందాలి.
- ఎస్.జి.టి., లాంగ్వేజ్ పండిట్‌లు 9, 10 తరగతులకు బోధించిన యెడల వారు హయ్యర్ క్లాస్ స్పెషల్ పే కు అర్హులు.
- రూ. 13,660-38,570 మరియు అంతకు తక్కువ స్కేలులో పనిచేసే ఉపాధ్యాయులకు మాత్రమే పండుగ అడ్వాన్స్ మంజూరు చేయవచ్చు.

## సెలవులు (లీవ్ రూల్స్)

### 1. క్యాజువల్ లీవ్ (CL)

- ఈ సెలవు ఒక క్యాలెండర్ సంవత్సరంలో (జనవరి-డిసెంబర్) 15 రోజుల వరకు మంజూరు చేయవచ్చు. మహిళా ఉపాధ్యాయులకు, సిబ్బందికి అదనంగా మరో 5 రోజులు మంజూరు చేయవచ్చు. ప్రభుత్వ సెలవు దినములతో కలిపి ఈ సెలవును ఒకేసారి 10 రోజులకు మించకుండా వాడుకోవచ్చు. ఉద్యోగి 11వ రోజు డ్యూటీలో చేరవలసి ఉంటుంది.

పాఠశాల నిర్వహణకు ఇబ్బంది కాకుండా ఒక రోజుకు 10% మించకుండా సిబ్బందికి క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయాలి. కొంతమంది ఆన్‌డ్యూటీ (OD), OCLలో ఉన్న సందర్భంలో వారిని మినహాయించి మిగతావారిలో 10% మందికి CL మంజూరు చేయవచ్చు.

### 2. స్పెషల్ క్యాజువల్ లీవ్ (Spl. CL)

- వెకేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేయు ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ప్రత్యేక అవసరాల నిమిత్తం సంవత్సరంలో 7 రోజుల వరకు ఈ సెలవు అనుమతించవచ్చు. వీటితోపాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆటల పోటీలలో, జిల్లా, రాష్ట్రం లేదా దేశం తరపున ప్రాతినిధ్యం వహించేవారికి గరిష్ఠంగా 30 రోజుల వరకు, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘాలు లేదా ప్రభుత్వం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే వారికి గరిష్ఠంగా 30 రోజుల వరకు, సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం గల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు 21 రోజులు ఈ సెలవు మంజూరు చేయబడుతుంది. రక్తదానం చేసిన వారికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వబడుతుంది. ఈ అన్ని రకాల సెలవులు మంజూరు చేసిన తరవాత మాత్రమే వాడుకోవాలి. వాడుకున్న తరవాత సెలవుగా మంజూరు చేయకూడదు.

### 3. కాంపెన్సెటరీ క్యాజువల్ లీవ్ (CCL)

- పాఠశాల అవసరాల కొరకు ప్రధానోపాధ్యాయుని ఆదేశాల మేరకు లేదా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయుని అనుమతితో ప్రభుత్వ సెలవు దినములలో పని చేసినప్పుడు పరిహారంగా ఈ సెలవు ఇవ్వబడుతుంది. ఒక సంవత్సరంలో 10 రోజులకు మించి (జనవరి-డిసెంబర్) ఈ సెలవు

వాడరాదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సెలవు దినములలో పని చేసినపుడు కాంపెన్సేటరీ క్యాజువల్ లీవ్స్ మంజూరీ సంబంధిత అధికారి ఉత్వర్వుల ప్రకారం మాత్రమే చేయాలి. పని చేసిన చివరి తేదీ నుండి 6 నెలల లోపుగా మంజూరీ కావాలి లేదా మంజూరు చేసిన తేదీ నుండి 6 నెలల లోపు దీనిని వాడుకోవాలి.

**4.** షార్ట్ టర్మ్ సెలవుల యందు మొదటి మరియు చివరి పని దినములయందు తప్పనిసరిగా హాజరు కావలయును. లేనిచో మొత్తం సెలవులను లీవ్ కింద పరిగణించవలెను.

14 రోజులకు మించిన సెలవులను వెకేషన్‌గా పరిగణించి మొదటి లేదా చివరి పనిదినము పని చేసినచో ఆ సెలవులు పని దినములుగా పరిగణించి, మిగిలిన రోజులు మాత్రమే సెలవు కింద లెక్కించాలి.

**5.** అబార్షన్ లీవ్ గరిష్ఠంగా 6 వారాలు (42 రోజులు) వరకు డాక్టర్ సర్టిఫికెట్ ఆధారంగా ఇద్దరు పిల్లల లోపు వరకు ఎన్నిసార్లయినా మంజూరు చేయాలి.

**6.** పురుష ఉద్యోగి పితృత్వ సెలవులు 15 రోజుల వరకు భార్య ప్రసవానంతర 6 నెలల లోపు ఎప్పుడైనా వినియోగించుకోవాలి. ఇది ఇద్దరు పిల్లల వరకు వర్తిస్తుంది.

**7.** కమ్యూటెడ్ లీవ్ వైద్య కారణముల చేత సర్వీస్ మొత్తంలో ఒక ఉద్యోగికి 240 రోజుల (240×2=480) పూర్తి వేతనం మంజూరు చేయవచ్చు. క్యాన్సర్, కిడ్నీ మరియు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అర్ధ జీతపు సెలవును మినహాయిస్తూ గరిష్ఠంగా 180 రోజుల వరకు పూర్తి వేతనంతో సెలవును మంజూరు చేయాలి.

**8.** అర్ధ జీతపు సెలవు నిలువ ఒక సంవత్సర సేవా కాలము పూర్తయిన పిదప మాత్రమే 20 రోజులు జమ చేయాలి. EOL కాలానికి కూడా EOL మంజూరు అయిన తరవాత అర్ధ జీతపు సెలవును జమ చేయాలి. EOL కాలానికి సంపాదిత సెలవును నిలువ చేయరాదు.

**9.** ప్రొబేషన్ డిక్లేర్ కాని ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులకు ఉండే సెలవులలో సగం సెలవులు మాత్రమే (అర్ధ జీతపు మరియు సంపాదిత) జమ చేయాలి. ప్రొబేషన్ పూర్తయిన పిదప రెగ్యులర్ ఉద్యోగులతో సమానం అర్ధ జీతపు మరియు సంపాదిత సెలవులను పున:గణన చేయాలి.

**10.** అర్ధ జీతపు సెలవులలో 180 రోజుల వరకు ఇంటి అద్దె మరియు సి.సి.ఎ. రూ.18,030-43,630 స్కేలు లోపుగల ఉద్యోగులకు మాత్రమే పూర్తిగా చెల్లించవలెయును. 181వ రోజు నుండి ఇంటి అద్దె మరియు సి.సి.ఎ. పూర్తిగా నిలిపి వేయాలి. బేసిక్ పే మరియు కరువు భత్యం (డి.ఎ.) సగం మాత్రమే చెల్లించాలి. ఇతర అలవెన్సులు (పి.హెచ్.సి., హయ్యర్ క్లాస్ అలవెన్స్ మొ॥వి) చెల్లించరాదు. రూ.18030-43630 స్కేలుపై గల ఉద్యోగులకు 180 రోజుల వరకు కూడా అన్ని అలవెన్సులు నిష్పత్తి మేరకు చెల్లించాలి.

**11.** సెలవులో వెళ్ళే ఉద్యోగి తిరిగి విధి నిర్వహణలో చేరగలరని సెలవు మంజూరు చేయు అధికారి సంతృప్తి చెందిన యెడల ముందే జీతమును క్లెయిమ్ చేయవచ్చు. లేని యెడల ఉద్యోగి విధులలో చేరిన తరవాత మాత్రమే మంజూరు చేసి జీతము క్లెయిమ్ చేయవలెను.

**12.** సెలవులో వెళ్ళే ఉద్యోగి జీతము సెలవులో వెళ్ళుటకు ముందురోజుకు గల జీతమును మాత్రమే చెల్లించాలి. ఉదాహరణకు జూన్ 30 నుండి 3 నెలల సెలవులో వెళ్ళినచో జూలై 1 నుండి పెంచిన డి.ఎ. కూడా చెల్లించకూడదు. విధులలో చేరిన తేదీ నుండి మాత్రమే ఆర్థిక లాభం వర్తింపజేయాలి.

13. సెలవులో ఉన్నప్పుడు వార్షిక హెచ్చింపు ఉన్నచో ఇంక్రిమెంట్ మంజూరు తేదీ మారకుండా, ఆర్థిక లాభం మాత్రమే విధులలో చేరిన తేదీ నుండే వర్తింపజేయాలి. ఈ నియమం CL కు వర్తించదు.

## జి.పి.ఎఫ్. రూల్స్

### 01.09.2004 లోపు ఉద్యోగంలో చేరిన వారికి

1. మూల వేతనంలో కనీసం 6% తప్పనిసరిగా జి.పి.ఎఫ్. మినహాయించాలి. 20 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన లేదా పదవీ విరమణకు 10 సంవత్సరాల లోపు వారు పార్ట్ ఫైనల్ తీసుకొనుటకు అర్హులు.
2. పదవీ విరమణకు 4 నెలల ముందు జి.పి.ఎఫ్. మినహాయింపు ఆపివేయాలి.
3. వైద్య కారణాలతో జమలో 75% మేరకు తాత్కాలిక అడ్వాన్స్ (లోన్) మంజూరు చేయవచ్చును. పిల్లల వివాహం, విద్య ఖర్చులకు జమలో 50% మేరకు అడ్వాన్స్ మంజూరు చేయవచ్చును. 15 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారికి ఇంటి నిర్మాణ ఖర్చుకుగాని, ప్లాటు కొనుగోలుకుగాని జి.పి.ఎఫ్. జమలో 50% పార్ట్ ఫైనల్‌గా మంజూరు చేయవచ్చును.

### 01.09.2004 తరవాత ఉద్యోగంలో చేరిన వారికి

- వీరికి జి.పి.ఎఫ్. లేదు. వీరిని CPS (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్)లో కొనసాగించాలి. ఉద్యోగంలో చేరిన వెంటనే PRAN (పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నెంబర్) కొరకు దరఖాస్తు పంపించాలి. PRAN వచ్చిన తరవాత ప్రస్తుత నెల మరియు ఒక నెల అరియర్స్ కలిపి 10% పే+డి.ఎ. తప్పనిసరిగా మినహాయించాలి.

## APGLI

1. ప్రభుత్వ జీవిత భీమా జి.ఓ. ఎం.ఎస్. నెం.231 ఫైనాన్స్ (అడ్మిన్. II) డిపార్ట్‌మెంట్, తేది.28.06.2010 పే రేంజ్ ప్రకారం తప్పనిసరిగా మినహాయింపు వర్తింపజేయాలి.
2. బేసిక్ పే లో 20% మేరకు గరిష్ఠంగా మినహాయించవచ్చు.
3. ఉద్యోగికి 52 సంవత్సరాల వరకు జీవిత భీమా హెచ్చింపు వర్తింపజేయవచ్చు. హెచ్చింపు వర్తింపజేసిన వెంటనే దానికి సంబంధించిన భీమా పాలసీని పొందవలెను. హెచ్చింపునకు సంబంధించిన పాలసీ పొందని యెడల భీమా ప్రయోజనాలు వర్తించవు.
4. ఉద్యోగి చేరిన మొదటి నెల నుండే భీమా మినహాయింపు వర్తింపజేసి పాలసీ కొరకు ప్రతిపాదనలు పంపాలి.

## సర్వీసు బుక్‌ల నిర్వహణ

1. ప్రతి ఉద్యోగి ఉద్యోగంలో చేరిన 60 రోజులలో సర్వీసు పుస్తకం తెరవాలి.
2. ప్రతి ఉద్యోగి వార్షిక హెచ్చింపు నమోదు చేసి ఉద్యోగి సంతకం తీసుకోవాలి.
3. ప్రతి ఆర్థిక సంవత్సరం చివర సర్వీస్ వెరిఫికేషన్, గ్రూప్ ఇన్స్యూరెన్స్ రిడక్షన్‌కు సంబంధించి తప్పకుండా నమోదు చేయాలి.
4. అన్ని రకాల ఫిక్సేషన్లు/ PRC కి సంబంధించిన వివరాలు వివరంగా నమోదు చేయాలి.
5. ఉద్యోగి బదిలీ వివరాలు నమోదు చేయాలి.

6. ఉద్యోగి సెలవు జమ, ఖర్చు సెలవు ఖాతా నందు నమోదు చేయాలి.
7. ఉద్యోగి ఆధారిత వివరాలు (Dependents), నామినీ వివరాలు నమోదు చేయాలి.
8. డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పాసైన వెంటనే ఆన్‌లైన్ ఫలితాల ప్రకారం నమోదు చేయాలి. ఎప్పటికప్పుడు ఉన్నత విద్యార్హతలకు సంబంధించిన ఎంట్రీలను నమోదు చేయాలి.
9. ఉద్యోగి సస్పెన్షన్, (Reinstatement) మరియు పనిష్మెంట్‌కు సంబంధించిన వివరాలు నమోదు చేయాలి.

**పెన్షన్**

1. తేది. 01.09.2004 కి ముందు సర్వీసులో చేరిన ఉద్యోగులు సూపర్ యాన్యుయేషన్ తరవాత పదవీ విరమణ పొందితే సర్వీసు పెన్షన్‌కు అర్హులు.
2. తేది. 01.09.2004 తరవాత సర్వీసులో చేరిన ఉద్యోగులు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కు అర్హులు.

**ఆర్థిక నిర్వహణ (ఫైనాన్సియల్ మేనేజ్‌మెంట్)**

**1. పే బిల్స్:**

- ప్రతి నెల అందరూ సిబ్బందికి సంబంధించిన పే బిల్స్ తయారు చేయడం. పే బిల్ రిజిష్టర్, అక్విటెన్స్ రిజిష్టర్, క్యాష్ బుక్‌ను నిర్వహించాలి.
- ఈ క్రింది బిల్ ఫారాలను ఉపయోగించాలి.
    1. అన్ని పే మరియు అలవెన్సు బిల్లులకు APTC 47.
    2. జి.పి.ఎఫ్/ గ్రూప్ ఇన్సూరెన్స్/ FBF క్లెయిమ్‌ల కొరకు APTC 40.
    3. ఇతర కంటిన్జెన్సీలు/ నీరు/ విద్యుత్/ వైద్య/ పి.టి.ఎఫ్. కొరకు APTC 58.
    4. TA బిల్స్ కొరకు APTC 52.
    5. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ బిల్స్ కొరకు APTC 102.
    6. దహన సంస్కార ఖర్చులు APTC 102.

**2. గ్రాంటులు:**

1. సర్వ శిక్షా అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్‌ల నుండి వచ్చే నిధులను SMC/ SMDC నందు తీర్మానించి ప్రభుత్వ నిబంధనల మేరకు ఖర్చు చేయాలి.
2. రూ.5,000/-లకు మించి ఖర్చు చేయుటకు మూడు కొటేషన్లు తీసుకొని నాణ్యత ఆధారంగా ఉపాధ్యాయ కమిటీ ద్వారా తీర్మానం చేసి కొనుగోలు చేయాలి.
3. సర్వ శిక్షా అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ నిధులకు వేర్వేరుగా క్యాష్‌బుక్‌లను నిర్వహించాలి.
4. యుటిలైజేషన్ సర్టిఫికెట్లు మరియు ఓచర్లను భద్రపరచాలి.
5. నిధుల ఖర్చు పారదర్శకంగా నిర్వహించాలి.
6. దాతల ద్వారా నిధులు సేకరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి.

## Income Tax for the financial year 2014-15

**I. Individual resident aged below 60 years (i.e. born on or after 1st April 1955) or any NRI / HUF / AOP / BOI / AJP***

| S. No. | Income Slabs | Tax Rates |
|---|---|---|
| i | Where the total income does not exceed Rs. 2,50,000/-. | NIL |
| ii | Where the total income exceeds Rs. 2,50,000/- but does not exceed Rs. 5,00,000/-. | 10% of amount by which the total income exceeds Rs. 2,50,000/-. **Less** (in case of Resident Individuals only ) : Tax Credit u/s 87A - 10% of taxable income upto a maximum of Rs. 2000/-. |
| iii | Where the total income exceeds Rs. 5,00,000/- but does not exceed Rs. 10,00,000/-. | Rs. 25,000/- + 20% of the amount by which the total income exceeds Rs. 5,00,000/-. |
| iv | Where the total income exceeds Rs. 10,00,000/-. | Rs. 125,000/- + 30% of the amount by which the total income exceeds Rs. 10,00,000/-. |

**Education Cess :** 3% of the total of Income Tax and Surcharge.

**II. Individual resident who is of the age of 60 years or more but below the age of 80 years at any time during the previous year (i.e. born on or after 1st April 1934 but before 1st April 1954)**

| S. No. | Income Slabs | Tax Rates |
|---|---|---|
| i | Where the total income does not exceed Rs.3,00,000/- | NIL |
| ii | Where the total income exceeds Rs.3,00,000/- but does not exceed Rs.5,00,000/- | 10% of the amount by which the total income exceeds Rs.3,00,000/-.**Less :** Tax Credit u/s 87A - 10% of taxable income upto a maximum of Rs.2000/-. |
| iii | Where the total income exceeds Rs.5,00,000/- but does not exceed Rs.10,00,000/- | Rs. 20,000/- + 20% of the amount by which the total income exceeds Rs.5,00,000/-. |
| iv | Where the total income exceeds Rs.10,00,000/- | Rs.120,000/- + 30% of the amount by which the total income exceeds Rs.10,00,000/-. |

**Surcharge:** 10% of the Income Tax, where total taxable income is more than Rs. 1 crore. (Marginal Relief in Surcharge, if applicable)

**Education Cess:** 3% of the total of Income Tax and Surcharge.

## III. Individual resident who is of the age of 80 years or more at any time during the previous year (i.e. born before 1st April 1934)

**Income Tax**

| S. No. | Income Slabs | Tax Rates |
|---|---|---|
| i | Where the total income does not exceed Rs. 5,00,000/-. | NIL |
| ii | Where the total income exceeds Rs.5,00,000/- but does not exceed Rs.10,00,000/- | 20% of the amount by which the total income exceeds Rs.5,00,000/-. |
| iii | Where the total income exceeds Rs. 10,00,000/- | Rs.100,000/- + 30% of the amount by which the total income exceeds Rs. 10,00,000/-. |

**Surcharge:** 10% of the Income Tax, where total taxable income is more than Rs. 1 crore. (Marginal Relief in Surcharge, if applicable)

**Education Cess:** 3% of the total of Income Tax and Surcharge.

The Maximum savings under section 80 C is Rs.1,50,000/-

Education Loan interest is exempted section 80 E is

Medical Expenditure claiming under 80 DDB the DDO is not competent authority. The individual has to claim through the income tax department through refund.

Deduction of Tax at source is the prime responsibility of the DDO.

The DDO has to file quarterly returns with 30 days after ending the Quarter.

1st Quarter 30th July

2nd Quarter 30th October

3rd Quarter 30th January

4th Quarter 15th May.

Or else the DDO will be penalized Rs.200 per day.

The DDO has to issue Form 16 to all the employees whose tax deducted at source by 31st May every year.

## Fixation

1. Every employee is eligible for Annual increment from 1st of the month. If any employees joins on 29th February of leap year he is eligible for increment in February.
2. The employees are eligible for Automatic Advancement Scheme for 6 / 12 / 18 / 24 if he works in that particular cadre. For 6 years Special Grade scale no additional qualifications required. The next above the scale is Special Grade Scale. For 12 years Special Promotion Post Scale IA only if the employees possesses the first level promotion qualification which he is working. The promotion post scale has to be awarded. If he does not possesses the required qualification he is not eligible for 12 years SPP Scale –IA. The employee who was awarded 12 years scale he is eligible for 18 years without any further qualifications. The pay has to be fixed as per FR 22(a)(i). After fixation in the above scales the next increment can be sanctioned on his/her normal increment date as per FR 31(2).
3. The employees who completes 24 years service in particular cadre and possesses Second Level promotion qualifications then he/she is eligible for 24 years Special Promotion Post Scale-II. If the employees does not possesses the required second level promotion qualifications he/she is not eligible for SPP Scale-II. The pay has to be fixed as per FR 22(a)(i). After fixation in the above scales the next increment can be sanctioned on his/her normal increment date as per FR 31(2)
4. The employees who gets normal promotion to the next level the pay has to be fixed as per FR 22(a)(i) initially and as per the option the pay has to be refixed under FR 22(B).
5. The employees who is working in SPP Scale-II i.e. 24 years those are eligible for fixation only under FR 22(a(i). These employees are not eligible to draw 6 years Special Grade Scale in the promotion post.
6. Every promoted employee has to exercise his/her option for fixation of pay under FR 22(B) within 30 days of promotion.

## Admission Fee and Special Fee

1. No admission fee and Special fee, DCEB fee should not be collected from the students upto 8th class.
2. Only DCEB fee has to be collected from 9th & 10th Class students.
3. No need to maintain group ledgers as no fee is collected from the students.

**BOARD OF SECONDARY EDUCATION**
**TELANGANA STATE, INDIA**

**Code** **Photo**

SECONDARY SCHOOL CERTIFICATE
REGULAR

---

Certificate that ……………………………...........................

Father Name ……………………………...........................

Mother Name ……………………………...........................

Bearing Roll No. | | | | | | | | | | |

Belonging to ……………………………...........................

Has appeared and passed SSC Examination held in March 20…...

With GPA [ ] and as medium of instruction ........................

Date of Birth [ | ] [ | ] [ | | | ]
Day Month Year

Identification Marks

1.

2.

The candidate secured the following Grades and Grade points in Curricular Areas and Co-curricular Areas.

| Subjects | Maximum Marks | Grade | | | | Grade points |
|---|---|---|---|---|---|---|
| | | Internals 20 M | Public Examination 80 M | | Total | |
| | | | Paper-I (40 M) | Paper-II (40 M) | | |
| First language..... | 100 | | | | | |
| Second language..... | 100 | | | | | |
| Third language..... | 100 | | | | | |
| Mathematics | 100 | | | | | |
| Sciences | 100 | | | | | |
| Social Studies | 100 | | | | | |
| Total | 600 | | | | | |

| Subject | Maximum Marks | Grade | Grade Points |
|---|---|---|---|
| Art & Cultural Education | 50 | | |
| Value Education & Life Skills | 50 | | |
| Health & Physical Education | 50 | | |
| Work & Computer Education | 50 | | |
| **Total** | **200** | | |

## Explanatory Note

Achievement in a subject is indicated by a subject grade and grade points A1 is the weightage and D is the lowest. The interpretation of the grades for curricular areas which is divided into languages and non-languages and other curricular areas is as follows.

**Grade and Grade Points**

| Grade | Telugu, English, Maths, Science, Social Studies (100 M) | Second Language(100 M) | Co-curricular Areas(50 M) | Grade Points |
|---|---|---|---|---|
| A1 | 91 to 100 marks | 91 to 100 marks | 46 to 50 marks | 10 |
| A2 | 81 to 90 marks | 80 to 90 marks | 41 to 45 marks | 9 |
| B1 | 71 to 80 marks | 68-79 marks | 36 to 40 marks | 8 |
| B2 | 61 to 70 marks | 56 to 67 marks | 31 to 35 marks | 7 |
| C1 | 51 to 60 marks | 44 to 55 marks | 26 to 30 marks | 6 |
| C2 | 41 to 50 marks | 32 to 43 marks | 21 to 25 marks | 5 |
| D | 35 to 40 marks | 20 to 31 marks | 18 to 20 marks | 4 |
| E | 0 to 34 marks | 0 to 19 marks | 0 to 17 marks | 3 |

**The candidate secured Grades and Grades points in co-curricular areas based on the following academic standards.**

| Subject | Academic Standards |
|---|---|
| **Art & Cultural Education** | 1. Drawing pictures, colouring, decorating, making models and statues<br>2. Origami & Tangram, Sewing & lacing<br>3. Acting in Playlets & One act play, Choreography, Dramatization, Mono-action<br>4. Singing songs, using of musical instruments<br>5. Dancing, Performing local arts |
| **Value Education & Life Skills** | 1. Discriminating wisdom, Good behavior<br>2. Following Constitutional Values<br>3. Patience, Kindness, Empathy, Personal values<br>4. Life Skills, Communicative, Social, Emotional and Thinking Skills<br>5. Having Positive Attitude towards Teachers, Co-students, society, school & Govt. Assets |
| **Health & Physical Education** | 1. Participating in games, Sportive spirit<br>2. Yoga Meditation, Scouts & Guides, NCC<br>3. Personal & Surroundings Hygiene, Health Habits<br>4. Family relations, Safety, First Aid<br>5. Health, Nutritious Food, Good food habits |
| **Work & Computer Education** | 1. Using tools, Making things<br>2. Participating in programmes, Discharging duties, across curricular areas participation<br>3. Social service/ Shramadanam<br>4. Computer Based Learning<br>5. Computer applications |

## Medical Reimbursement Register Proforma

| S.No. | Name of the employee | Designation | Patient name & relationship with employee | Disease | Dates of treatment | Name of the hospital | IP Number | Bill amount | Sanction Proceedings No. & Date | Sanction-ed amount | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |

## Mid Day Meal Quality Proforma

| S.No. | Date | Day | Menu proposed (actual menu) | Menu served | Quality tested by student | | Quality tested by teacher | | | Signature of cooking agency member | Signature of HM | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | Name & class | Opinion | Name | Opinion | Signature | | | |
| | | | | | | | | | | | | |

విద్యార్థి వారీగా అందించాల్సిన పౌష్టికాహారం

| క్ర.సం. | ఒక్కో విద్యార్థికి | ప్రాథమిక పాఠశాల | ప్రాథమికోన్నత/ ఉన్నత పాఠశాల |
|---|---|---|---|
| 1 | బియ్యం | 100 గ్రా॥ | 150 గ్రా॥ |
| 2 | నూనె | 5 గ్రా॥ | 7.5 గ్రా॥ |
| 3 | పప్పు | 20 గ్రా॥ | 30 గ్రా॥ |
| 4 | కూరగాయలు | 50 గ్రా॥ | 75 గ్రా॥ |
| 5 | ఉప్పు, ఇతరములు | తగినంత | తగినంత |

మధ్యాహ్న భోజనంలో రోజు వారీగా అందించాల్సిన పౌష్టికాహారం

| క్ర.సం. | వారం | అందించాల్సిన పౌష్టికాహారం |
|---|---|---|
| 1 | సోమవారం | గ్రుడ్డు, సాంబారు (పప్పు, కూరగాయలతో) |
| 2 | మంగళవారం | కూరగాయలు |
| 3 | బుధవారం | పప్పు, ఆకుకూరలు |
| 4 | గురువారం | గ్రుడ్డు, సాంబారు (పప్పు, కూరగాయలతో) |
| 5 | శుక్రవారం | కూరగాయలు |
| 6 | శనివారం | పప్పు, ఆకుకూరలు |

## చేయాల్సిన పనులు - చెక్‌లిస్ట్

| క్ర. సం. | చేయాల్సిన పని | చేయాల్సిన తేది | జూన్ | జూలై | ఆగస్టు | సెప్టె | అక్టో | నవం | డిసెం | జనవరి | ఫిబ్ర | మార్చి | ఏప్రిల్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | **వార్షిక కార్యక్రమాలు**<br>అడ్మిషన్లు, విత్‌డ్రాల్స్ | | | | | | | | | | | | |
| 2 | కామన్ బోర్డు పరీక్ష రుసుము చెల్లింపు | | | | | | | | | | | | |
| 3 | గేమ్స్ రుసుము చెల్లింపు | | | | | | | | | | | | |
| 4 | ఉపాధ్యాయ, విద్యార్థుల కమిటీల ఏర్పాటు | | | | | | | | | | | | |
| 5 | ఉపకార వేతనాల ప్రతిపాదనల సమర్పణ | | | | | | | | | | | | |
| 6 | వన మహోత్సవ నిర్వహణ | | | | | | | | | | | | |
| 7 | వివిధ దినోత్సవాల నిర్వహణ | | | | | | | | | | | | |
| 8 | NMMS, NTSE లిస్ట్ తయారీ, సన్నద్ధత | | | | | | | | | | | | |
| 9 | SSC పరీక్షల నామినల్ రోల్ తయారీ | | | | | | | | | | | | |
| 10 | SSC పరీక్షల ఫీజు చెల్లింపు, నామినల్ రోల్స్ సమర్పణ | | | | | | | | | | | | |
| 11 | విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనుట | | | | | | | | | | | | |
| 12 | విహార యాత్ర, ఫీల్డ్ ట్రిప్ | | | | | | | | | | | | |
| 13 | 10వ తరగతికి ప్రత్యేక తరగతుల నిర్వహణ | | | | | | | | | | | | |
| 14 | నమూనా పార్లమెంటు | | | | | | | | | | | | |
| 15 | ప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణ | | | | | | | | | | | | |
| 16 | ఉపాధ్యాయుల సర్వీసు పుస్తకాల పరిశీలన, నమోదు | | | | | | | | | | | | |
| 17 | 6, 7, 8, 9 తరగతుల పరీక్షల ఫలితాల ప్రకటన | | | | | | | | | | | | |
| 18 | ఆరోగ్య పరీక్షలు | | | | | | | | | | | | |
| 19 | వివిధ వస్తువుల కొనుగోలు, స్టాక్ ఎంట్రీ | | | | | | | | | | | | |

# చేయాల్సిన పనులు - చెక్‌లిస్ట్

| క్ర. సం. | చేయాల్సిన పని | చేయాల్సిన తేది | జూన్ | జూలై | ఆగస్టు | సెప్టె | అక్టో | నవం | డిసెం | జనవరి | ఫిబ్ర | మార్చి | ఏప్రిల్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | **మాసవారీ కార్యక్రమాలు** | | | | | | | | | | | | |
| 20 | విద్యార్థుల హాజరు రిజిష్టరు సరిచూడడం | | | | | | | | | | | | |
| 21 | క్యాష్ బుక్ రాయడం | | | | | | | | | | | | |
| 22 | మధ్యాహ్న భోజన వివరాలను MEOకు సమర్పించడం | | | | | | | | | | | | |
| 23 | మాస పట్టికలను MEO, Dy.EOకు సమర్పించడం | | | | | | | | | | | | |
| 24 | మాసవారీ సిలబస్ పూర్తి పరిశీలన | | | | | | | | | | | | |
| 25 | పరీక్షల పేపర్ల వాల్యూయేషన్ పరిశీలన | | | | | | | | | | | | |
| 26 | కరెంట్ బిల్లుల చెల్లింపు | | | | | | | | | | | | |
| 27 | ప్రగతి పత్రాలు విద్యార్థులకు పంపిణీ | | | | | | | | | | | | |
| 28 | ఉపాధ్యాయులతో సమావేశం, విద్యార్థుల ప్రగతి సమీక్ష | | | | | | | | | | | | |
| 29 | అకడమిక్ కమిటీతో సమావేశం, పాఠశాల కార్యక్రమాల సమీక్ష | | | | | | | | | | | | |
| 30 | ఉపాధ్యాయ, విద్యార్థుల కమిటీలతో సమావేశం, సమీక్ష | | | | | | | | | | | | |
| 31 | బోధనా సిబ్బంది బిల్లుల సమర్పణ | | | | | | | | | | | | |
| 32 | విద్యార్థుల నోటుబుక్స్ పరిశీలన | | | | | | | | | | | | |
| 33 | విద్యార్థుల పరీక్ష పేపర్లు, మూల్యాంకన పరిశీలన | | | | | | | | | | | | |
| 34 | కంప్యూటర్లు పనిచేస్తున్నాయని నిర్ధారించుకోవడం | | | | | | | | | | | | |
| 35 | టి.వి, రేడియో పనిచేస్తున్నాయని నిర్ధారించుకోవడం | | | | | | | | | | | | |
| 36 | SMC/ SMDC సమావేశాల నిర్వహణ | | | | | | | | | | | | |

**Name of the School:** **Mandal:** **Dist:**

**Monthly Assessment Proforma ( To be submitted to DyEO)**

| | | Class 9 | | | | | | | | Class 10 | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Total Strength | No.of children who performed subject specific task (10m) | No.of children who submitted project work(10m) | No.of children who submitted written work(10m) | No.of children who appeared for sliptest(20m) | Whether lesson plan submitted in time | No.of students without basic competencies | Sign of the subject teacher | Total Strength | No.of children who performed subject specific task(10m) | No.of children who submitted project work(10m) | No.of children who submitted written work(10m) | No.of children who appeared for sliptest(20m) | Whether lesson plan submitted in time | No.of students without basic competencies | Sign of the subject teacher |
| 1 | Telugu | | | | | | | | | | | | | | | | |
| 2 | Hindi | | | | | | | | | | | | | | | | |
| 3 | English | | | | | | | | | | | | | | | | |
| 4 | Maths | | | | | | | | | | | | | | | | |
| 5 | Physical Science | | | | | | | | | | | | | | | | |
| 6 | Biology | | | | | | | | | | | | | | | | |
| 7 | Social Studies | | | | | | | | | | | | | | | | |
| **Co-curricular Activities (no.of students performing)** | | | 1 | 2 | 3 | 4 | 5 | Total | Sign. of the ST | 1 | 2 | 3 | 4 | 5 | Total | | Sign. of the ST |
| 1 | Value Education | | | | | | | | | | | | | | | | |
| 2 | Physical and Health Education | | | | | | | | | | | | | | | | |
| 3 | Arts and Culture | | | | | | | | | | | | | | | | |
| 4 | Work and Computer Edn | | | | | | | | | | | | | | | | |

***Signature of the HM***

## ప్రధానోపాధ్యాయుడు - సాంకేతిక పరిజ్ఞానం

ప్రధానోపాధ్యాయుని పాత్ర విస్తృతమైన మార్గదర్శనం, స్నేహశీలత, పరిపాలన, బోధనాంశాలతో కూడినది. పాఠశాల, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చేయవలసిన కృషి వర్గీకరణ.




**వృత్తి నిర్వహణలో ఉపయోగపడే కనీస సాంకేతిక పరిజ్ఞానం కోసం:**

1. సాధారణ కంప్యూటర్ వినియోగ విజ్ఞానం.
2. మొబైల్, టాబ్లెట్లపై అవగాహన.
3. ఎం.ఎస్. వర్డ్, ఎక్సెల్, ప్రజంటేషన్, పబ్లిషింగ్‌లలో నైపుణ్యం.
4. అంతర్జాల వినియోగంపై నిపుణత.
5. శాఖాపర సాఫ్ట్‌వేర్‌ల వినియోగంపై అవగాహన.
6. కార్పొరేట్ సోషల్ బాధ్యత నిర్వహిస్తున్న ఐ.టి. సంస్థల సహకారాన్ని పొందడం.

ఎం.ఎస్.వర్డ్ సమాచారం, ఉత్తర ప్రత్యుత్తరాలకు: ఎక్సెల్ సమాచార విశ్లేషణ, సమస్యా సాధన, రేఖాచిత్ర ప్రాతినిధ్యాల కోసం, ప్రజంటేషన్ బోధనాభ్యసన కార్యక్రమాలకు, పబ్లిషింగ్ పాఠశాలలోని అత్యుత్తమ అంశాలను సమాజానికి తెలియజేయడానికి ఉపయోగపడతాయి.

మొబైల్, టాబ్లెట్, కంప్యూటర్‌లతో భాషా నైపుణ్యాలను, సచేతన చిత్రాలతో సాంఘిక, సామాన్య శాస్త్రములు, గణిత భావనలు విద్యార్థుల మనస్సుకు హత్తుకునేట్లు, సమయానికి విద్యాశాఖకు కావలసిన సమాచారాన్ని అందించడానికి, పొందడానికి, సమాజంలోని వనరులను సద్వినియోగపరచుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానం సహాయం అవసరం.



# 13. సమ్మిళిత విద్య – ఆవశ్యకత – బలోపేతం

### ఉపోద్ఘాతం:

నేటి పిల్లలందరూ రేపటి తరానికి వారసులు. పిల్లల వికాసం మీద దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. పిల్లలందరికి అభివృద్ధి చెందే హక్కు ఉంది. ప్రాంత, కుల, మత, లింగ, వివక్షతలకు తావులేకుండా అభివృద్ధి చెందేహక్కు పిల్లలకు ఉంది. పిల్లలందరికీ సమాన అవకాశాలు కల్పించడం అవసరం మరియు మన బాధ్యత. ఇందుకోసం అందరిని సమ్మిళితం చేసుకుని ముందుకు సాగే అభివృద్ధి ప్రణాళిక అవసరం. విద్య సమ్మిళిత స్వభావాన్ని సంతరించుకున్నప్పుడే ఎలాంటి వివక్షతలకు తావులేకుండా పిల్లలందరూ అభివృద్ధి చెందే అవకాశం కల్గుతుంది.

### సమ్మిళిత విద్య అంటే...

సమ్మిళిత విద్య అనేది నేటి సమాజంలో ఉన్న పిల్లలందరినీ ఒకే గొడుగు కింద గల పాఠశాలలో చేర్చే కార్యక్రమం. పాఠశాలలో చేరిన విద్యార్థులందరికి సమాన అవకాశాలను కల్పించడమనే లక్ష్యంతో అనగా “వర్గ, లింగ వివక్ష లేకుండా, మానసిక, అంగవైకల్యం, మొదలైన ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ సామాజికంగా వెనుకబడిన, పట్టణాలకు సుదూరంగా ఉన్న వలస జాతుల వాళ్లతో సహా ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందించడమే సమ్మిళిత విద్య.”

### సమ్మిళిత విద్య ప్రాధాన్యత...

“అందరూ చదవాలి – అందరూ ఎదగాలి” బడిఈడు పిల్లలందరూ బడులలోనే చదవాలి. అందరికి విద్యనందించాలి అనే ధ్యేయంతో ఎన్నో రకాల పాఠశాలలు నెలకొల్పబడ్డాయి. పిల్లలు, అందులో ముఖ్యంగా బడిమానివేసిన పిల్లలు, వలసవెళ్లిన పిల్లలు, ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలు (CWSN) ఇలా రకరకాల నేపథ్యాలు కలిగిన పిల్లలు ఉన్నారు. వీరికి విద్యనందించడానికి ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటుచేశారు. ఇలా వారికోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటుచేయడం వలన సాధారణ పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న పిల్లలకు ఎటువంటి అవకాశాలు కల్పించబడుతున్నాయో, వాటికి సమానమైన అవకాశాలను వీరు పొందలేకపోతున్నారు. దీన్ని అధిగమించాలంటే అందరికీ ఒకే పాఠశాలలో విద్యను అందించాల్సిన అవసరం ఏర్పడింది. అందుకోసం అందరిని మిళితం చేసుకొని సమాన అవకాశాలను అందించే లక్ష్యంగా సమ్మిళితవిద్య కార్యరూపం దాల్చింది.

**ప్రస్తుత పాఠశాలలోని పరిస్థితులను విశ్లేషిస్తే...**

సమాజంలోని బాలబాలికలందరికీ ఒకే పాఠశాల విద్య నందించాల్సి ఉన్నప్పటికీ ఆ పరిస్థితులు మన పాఠశాలల్లో కార్యరూపంలో కనిపించవు. ప్రస్తుతం మన పాఠశాలలో అన్ని రకాల, వర్గాల పిల్లలు చేరుతున్నప్పటికీ CWSN, బాలకార్మికులు, బలహీనవర్గాల పిల్లలను ఇతర వర్గాల పిల్లలతో సమానంగా చూడకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సమాజం కూడా దీనిని ప్రత్యేకంగా చూడడం మనం గమనించవచ్చు.

- సాధారణ పాఠశాలలో చదివే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, బడికి దూరమై ఉన్న పిల్లలు, బాల కార్మికులుగా ఉన్న పిల్లలు, వివిధ బలహీనవర్గాలకు చెందిన పిల్లలు చదువుతున్నప్పటికీ వారిని ప్రత్యేకంగా చూడడమే జరుగుతుంది. కాని, ఇతర పిల్లలతో సమానంగా అవకాశాలు కల్పించబడడంలేదు.
- వీరికి ఎంత చెప్పినా చదువురాదు అనే భావనతో ఉపాధ్యాయులు వీరి పట్ల శ్రద్ధ కనబరచడంలేదు.
- సాధారణ పిల్లలతో, వీళ్లను కలపడంవల్ల సాధారణ పిల్లల యొక్క ప్రగతి కూడా కుంటుపడుతుందని అపోహ కల్గిఉన్నారు.
- బాలలకు ఉన్న హక్కులను విస్మరించడం వల్ల సరైన అవకాశాలను కల్పించకపోవడం.

**సమ్మిళిత విద్య ఎందుకు?**

- అన్ని రకాల, వర్గాలకు చెందిన పిల్లలందరూ పాఠశాలలో చేరడానికి, కొనసాగేటట్లు చేయడానికి.
- ప్రత్యేక అవసరాలుగల పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని కలిగించి "మేము నేర్చుకోగలం" అనే నమ్మకాన్ని కల్గించడానికి.
- బాలల హక్కులు పరిరక్షించడానికి.
- మధ్యలో బడిమానివేసిన, సొంతకారణాలు చేత బడికి దూరంగా ఉన్న పిల్లలందరికి చదువుకొనే అవకాశం కల్పించడానికి.
- చదువులో వెనుకబడిన వారికి చేయూత అందించడానికి.
- లింగవివక్షత లేకుండా "చదువు అందరికి సమానమే" అనే భావన కల్గించడానికి.
- కుల, మత, వర్గ అను భేదం లేకుండా అందరికి సమానమైన అవకాశాలు, నాణ్యమైన విద్యను అందించడానికి.
- HIV / AIDS వంటి ఆరోగ్యపరమైన సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు సమాన విద్యావకాశాలు కల్పించడానికి.
- వలసప్రాంత విద్యార్థులకు, పట్టణ ప్రాంతాలలోని బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు, సాధారణ పాఠశాలలకు చెందిన విద్యను పొందే అవకాశం కల్పించడానికి.
- బహుభాష నేపథ్యాలుగల పిల్లలందరికీ భాషావివక్షత లేకుండా విద్యను అభ్యసించడానికి.
- ఒకరు తక్కువ, ఒకరు ఎక్కువ అనే భావన లేకుండా అందరూ సమానమే అన్న భావనను పెంపొందించడానికి.
- పిల్లల్లో ఆత్మన్యూనత భావం తొలగించి వారిని సమర్థులుగా తయారుచేసి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి.
- పిల్లల్లో సహకారం, కలిసిపనిచేయడం, ఇతరులపట్ల సహానుభూతి కలిగిఉండడం వంటి విలువలను పెంపొందించడానికి.
- పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పాల్గొంటూ విద్యను అభ్యసించడానికి.
- పిల్లలందరూ పాఠశాలలోని సహపాఠ్యకార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర వహించడానికి.

**సమ్మిళిత విద్య – లక్షణాలు**

- ☞ బాలురు, బాలికలు అనే తేడాలేకుండా వివిధ భాషలు, కులాలు, మతాలు, వర్గాలు, అసమానతలు, అనారోగ్యం బారిన పడినవారు, ప్రత్యేక అవసరాలు కలిగిన వారు అందరూ. సమ్మిళిత విద్యలో భాగస్వాములుగా గుర్తించడం.
- ☞ దండన, దూషణ, వివక్షతల నుండి పిల్లలను రక్షించడం.
- ☞ వివిధ నేపథ్యాలు కలిగిన పిల్లలందరికీ సమానమైన అభ్యసన అవకాశాలు కల్పించడం.
- ☞ కుటుంబం, సమాజం, ఉపాధ్యాయులందరూ పిల్లల అభ్యసనాభివృద్ధికి తోడ్పడడంలో భాగస్వామ్యం కావడం.
- ☞ పిల్లల భాగస్వామ్యాన్ని, సహకారాన్ని, సమన్వయం చేసుకోవడాన్ని పెంపొందించడం.
- ☞ స్వేచ్ఛావాతావరణంలో అభ్యసనం జరిగి తద్వారా పిల్లలు అభివృద్ధి చెందడానికి అవకాశాలు కల్పించడం.
- ☞ పిల్లలను నేర్చుకోవడం పట్ల సంసిద్ధులను చేయడం. వివిధ అభ్యసన ప్రక్రియలో ఉత్సాహంగా భాగస్వాములను చేయడం.



## 2. సమ్మిళిత విద్య - దృష్టి పెట్టాల్సిన వర్గాలు

సాధారణంగా ఒక ఆవాసంలోని పిల్లలందరూ ఒకే విధమైన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక నేపథ్యాన్ని కలిగి ఉండరు. కొన్నిచోట్ల పిల్లలు కుల, మత, భాష, లింగ వివక్షతకు గురవుతున్నారు. ఈ వివక్షత పిల్లల అభ్యసనపై తీవ్ర ప్రభావం చూపడమేకాకుండా వారిని బడినుండి దూరంచేసే ప్రమాదం ఉంది. ఒకే సమూహంలోని పిల్లల్లోనే శారీరక, మానసిక, భావోద్వేగ వైవిధ్యాలను మనం చూస్తుంటాం. ఇటువంటి అన్ని రకాల పిల్లలను భాగస్వామ్యం చేస్తూ సమ్మిళిత విద్యను అందించాలి.

**ఒక విద్యార్థి గాథను పరిశీలిద్దాం:**

ఖానాపురంలో రహీం అనే బాలుడు 10 సంవత్సరాల వయసు వచ్చేవరకు పాఠశాలలో చేరలేదు. బడిబాట కార్యక్రమం సందర్భంగా ఉపాధ్యాయులు రహీంను 4వ తరగతిలో చేర్చారు. రహీం మిగతా పిల్లలకన్నా చదువులో వెనుకబడడంతో తరగతిలో న్యూనతాభావానికి గురయ్యేవాడు. ఉపాధ్యాయుడు ఉపయోగించే భాష బోధించే పాఠాలు, లెక్కలు రహీంకు అర్థం కావడంలేదు. ఈ విషయం ఉపాధ్యాయుడు గ్రహించలేదు. తనకు అర్థంకావడంలేదని ఉపాధ్యాయునికి ఎలా చెప్పాలో రహీంకు తెలియదు. ఈ సమస్యను తల్లిదండ్రులకు చెప్పాడు. మేమేమన్నా చదువుకున్నామా? ఏం చేయగలం. బళ్లో ఉపాధ్యాయులకే చెప్పాలని తల్లిదండ్రులు అన్నారు. రహీంకు ఎటూ పాలుపోలేదు. పాఠాలు పూర్తి అవుతున్న కొద్దీ రహీంకు ఆందోళన పెరగసాగింది. ఏం చేయాలో తెలియడంలేదు. తనకు ఏమీ రావడంలేదు. వారు చెప్పేది అర్థం కావడంలేదు. పైగా తరగతిలో తనకేమీరాదని అందరికీ తెలిసిపోయింది. తనను ఎవరూ పట్టించుకోవడంలేదని భావించాడు. అంతే కొద్ది రోజుల్లోనే రహీం మెకానిక్ షెడ్‌లో ప్రత్యక్షమయ్యాడు.

**ఆలోచించండి...**

- రహీంకు బళ్లో ఎదురైన అనుభవాలు ఏమిటి?
- రహీం బడి మానివేయడానికి కారణాలు ఏమిటి?
- రహీం లాంటి పిల్లలకు చట్ట పరంగా మద్దతు లభిస్తుందా?
- రహీం లాంటి పిల్లలు బడినుండి దూరం కావడానికి ఇంకా ఏఏ కారణాలు ఉన్నాయి?
- రహీం లాంటి పిల్లలు బడిలో కొనసాగాలంటే రావాల్సిన మార్పులు ఏమిటి?

ఏఏ వర్గాల పిల్లలకు సమ్మిళిత విద్యను అందించడంపై దృష్టి పెట్టాలో పరిశీలిద్దాం.

### 1. అభ్యసనంలో వెనుకబడిన పిల్లలు:

ఉపాధ్యాయుడు 4వ తరగతి పిల్లలకు గణితం బోధిస్తున్నాడు. రవి, సరళ, మహేష్, మమతలకు కూడికలు, తీసివేతలు, గుణకారం సరిగా రాకపోవడంతో భాగహారాలు చేయలేక పోతున్నారు. ఉపాధ్యాయుడు వీరిని పట్టించుకోకుండా భాగహారాలు పూర్తిచేసి 'భిన్నాలు' బోధించడానికి సిద్ధం అయ్యాడు.

**ఆలోచించండి...**

'భిన్నాలు' బోధనలో పిల్లలందరూ ఉత్సాహంగా పాల్గొనగలుగుతారా? వీరిలో భిన్నాలు నేర్చుకోవాలనే ఆసక్తి ఎవరికి కలుగుతుంది? అభ్యసనలో వీరి భాగస్వామ్యం ఎంత మేరకు ఉంటుంది? ఈ పరిస్థితి కొనసాగితే వీరు బడికి దూరమయ్యే ప్రమాదం లేదా?

ఇందుకోసం వీరికి సమ్మిళిత విద్యను అందించాల్సిన అవసరం ఉంది.

**2. ప్రజ్ఞావంతులైన పిల్లలు:**

ఉపాధ్యాయుడు బోధనలో సగటు పిల్లలను దృష్టిలో ఉంచుకొని కృత్యాలు ఇస్తాడు. ప్రతిభావంతులైన పిల్లలు వీటిని తొందరగా చేసి, మిగతా పిల్లలు పూర్తిచేయటం కోసం వేచిచూస్తారు. ఈఖాళీ సమయంలో వీరు చేసే పనులు 'అల్లరి'గా భావించబడుతున్నాయి. దీనితో వీరు నిరుత్సాహానికి గురై మిగతా పిల్లలకు దూరంగా ఉండే ప్రమాదం ఏర్పడుతోంది.

**3. తరచుగా బడికి గైర్హాజరయ్యే పిల్లలు:**

కొందరు పిల్లలు తరచుగా గైర్హాజరు కావడం వల్ల అభ్యసన కృత్యాలలో ఉత్సాహంగా పాల్గొనలేక పోతున్నారు. ముందురోజు ఏం జరిగిందో వీరికి తెలియదు. అందువల్ల తరగతి గదిలో మౌనంగా కూర్చొంటారు. దీంతో మరింత వెనుకబడి క్రమంగా బడికి దూరం అయ్యే ప్రమాదం ఉంది.

**4. బహుభాషా నేపథ్యం గల పిల్లలు:**

కొన్ని ఆవాసప్రాంతాలలో వేర్వేరు భాషలు మాట్లాడే కుటుంబాలు ఉంటాయి. మాతృభాష, బోధనాభాష వేరువేరుగా ఉండడంవల్ల భావనలు, పదజాలం అర్థం చేసుకోవడంలో వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒకే భాషను మాట్లాడేవారిలోనూ భిన్నత్వం ఉంటుంది. తరగతిలో వీరి భాషను ఉపాధ్యాయుడు గౌరవించి తగిన విధంగా వీరిని భాగస్వాములను చేయాలి. భాష తెలిసిన పిల్లల మధ్య సహకారం నెలకొల్పి పరస్పరం తెలుసుకోనేలా చేయాలి.

**5. వలస కుటుంబాల పిల్లలు:**

తరచుగా వలస వెళ్లే పిల్లల పట్ల కొన్నిచోట్ల చిన్నచూపు ప్రదర్శిస్తుంటారు. ఉపాధ్యాయులు సైతం "వీరు కొద్ది రోజులే ఉంటారు" అనే భావనతో నోటుపుస్తకాలు, పరీక్షలు మొ॥న వాటిపై శ్రద్ధచూపరు. దీంతో వీరు అభ్యసనపట్ల ఉత్సాహాన్ని ప్రదర్శించలేరు. తమ భాగస్వామ్యం నిరుత్సాహ పర్చబడడంతో వీరెప్పుడూ అసంతృప్తితో ఉండి పాఠశాలకు దూరమయ్యే ఆస్కారం ఉంటుంది. ఈ వర్గాల పిల్లల సమస్యను సానుభూతితో అర్థంచేసుకొని పరీక్షలతో సహా అన్ని కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించాలి.

**6. బాలికలు:**

చాలా పాఠశాలల్లో బాలికలను కొన్ని పనులకే పరిమితం చేస్తున్నారు. కొన్ని పనులను "వీరు చేయలేరు" అని భావిస్తుంటారు. ప్రయోగాల నిర్వహణ, ప్రాజెక్టులు, నివేదికల రూపకల్పనలో బాలురనే ఎక్కువ భాగస్వాములను చేస్తుండడంవల్ల బాలికల్లో న్యూనతాభావం కలుగుతుంది. పలు సాంప్రదాయఆంక్షలు, బాలబాలికలను వేర్వేరుగా జట్లుగా చేయడం వంటి వాటివల్ల వీరి భాగస్వామ్యం తగ్గిపోతోంది. ఈ రకంగా నిరుత్సాహానికి గురియైన పిల్లలు బడికి దూరమయ్యే అవకాశం ఉంది.

**7. వయసుకు తగిన తరగతిలో పిల్లలు ఉండక పోవడం:**

కొందరు పిల్లలు తమ వయస్సు కన్నా తక్కువ పిల్లలతో బాటు చదువవలసి వస్తున్నది. వయసు, పరిపక్వత దృష్ట్యా వీరు చిన్నపిల్లలతో అరమరికలు లేకుండా కలిసిపోలేరు. అభ్యసనలో వీరు ఏమాత్రం వెనుకబడినా తోటిపిల్లలు, ఉపాధ్యాయులు హేళన చేస్తారనే భావనతో ఉంటారు. దీనితో వీరు చురుగ్గా అభ్యసనలో పాల్గొనలేక పోతారు. వీరికి తగిన భాగస్వామ్యం కల్పించడం, ప్రోత్సహించడం ద్వారా వీరిలో న్యూనతా భావాన్ని పోగొట్టవలసి ఉంటుంది.

**8. భావోద్వేగ, ప్రవర్తనా సమస్యలున్న పిల్లలు:**

కొందరు పిల్లలలో భావోద్వేగాలు అదుపులో ఉండకపోవడంవల్ల చిన్నకారణాలకే విపరీతంగా కోప్పడడం, భయపడడం, ఏడవడం వంటివి చేస్తుంటారు. కొందరు పిల్లల ప్రవర్తన విచిత్రంగానూ, అసాధారణంగానూ ఉంటుంది. ఈ పిల్లలంటే మిగతా పిల్లలకు భయం. అందువల్ల తరగతి, పాఠశాల కార్యక్రమాలలో వీరిని జట్లలో చేర్చుకోవడానికి ఎవరూ ముందుకురారు. తగు కౌన్సిలింగ్ ద్వారా వీరిని అందరితో కలిసిపోయేలా ఉపాధ్యాయులు కృషిచేయవలసి ఉంది.

**9. ప్రత్యేక అవసరాలుగల పిల్లలు:**

- బుద్ధిమాంద్యం గల పిల్లలు
- వినికిడిలోపం గల పిల్లలు
- దృష్టిలోపం గల పిల్లలు
- సెరిబ్రల్‌పాల్సీ గల పిల్లలు
- శారీరక వైకల్యం గల పిల్లలు
- అభ్యసన సమస్యలు గల పిల్లలు

సరిగా వినిపించకపోవడం, కనిపించకపోవడంవల్ల ఉపాధ్యాయుడు చెప్పే, రాసే అంశాలను అర్థంచేసుకోవడంలో పిల్లలు ఇబ్బందులు పడతారు. వీరు జట్టు కృత్యాలలో చురుకుగా పాల్గొనలేరు. తోటి పిల్లలు, ఉపాధ్యాయుని సహకారం లేకపోతే, తగిన వ్యూహం అవలంబించక పోతే వీరు నేర్చుకోలేరు. తద్వారా వీరు బడికి దూరమయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి సమ్మిళిత విద్య వీరికి అత్యావశ్యకం.

**10. మొదటి తరం అభ్యాసకులు:**

మొదటితరం అభ్యాసకులు మిగతా పిల్లలతో పోల్చినప్పుడు తక్కువ మార్గదర్శకత్వం, సౌకర్యాల లేమితో ఇబ్బంది పడతారు. బోధనాభ్యసన ప్రక్రియల్లో తోటి పిల్లలు వీరిపై ఆధిపత్యం ప్రదర్శిస్తుంటారు. తల్లిదండ్రుల సహకారం తక్కువ ఉండడం హాజరుపై ప్రభావం ఉంటుంది. వీరికి తగు మార్గదర్శకత్వం ఇవ్వడం ద్వారా భాగస్వామ్య అభ్యసనం కల్పించాలి.

**11. HIV/ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలు:**

HIV లేదా తీవ్ర అనారోగ్య సమస్యలున్న పిల్లలతో, పిల్లలు కలిసి కూర్చోవడం, భోజనం చేయడంలో సమస్యలు ఉంటాయి. పాఠశాల కార్యక్రమాలు, అభ్యసన ప్రక్రియల్లో తోటి పిల్లలు, వీరి సహచర్యాన్ని కోరుకోక పోవడంతో వీరు పాఠశాలకు దూరం అయ్యే ప్రమాదం ఉంది. ఉపాధ్యాయుడు తగు వ్యూహాలతో వీరికి సమ్మిళిత విద్యను అందించాలి.

**12. బడిలో చేరిన బాలకార్మికులు:**

వయసు, భాష, అలవాట్లలో మిగతా పిల్లలకు వీరికి వైవిధ్యం ఉంటుంది. కొంతమంది పిల్లలను, వీరు గతంలో చేసిన పని, జీతం మొ॥న వాటి ఆధారంగా గేలిచేస్తుంటారు. ఇలాంటి వారికి స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పడం ద్వారా సమ్మిళిత విద్యను అందించాలి.

**13. గిరిజన/ సంచార తెగల పిల్లలు:**

ఆచారాలు, భాష, వేషధారణలో వీరు, మిగతా పిల్లల కంటే భిన్నంగా ఉంటారు. వీరి బలమైన సాంస్కృతిక నేపథ్యాన్ని మిగతా పిల్లలందరూ గౌరవించేలా, అన్ని అభ్యసన కృత్యాలు, పాఠశాల కార్యక్రమాల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు తగిన వ్యూహాలను అవలంభించాలి.




## 3. సమ్మిళిత విద్య - బలోపేతం చేసే విధానాలు

***(Inclusive Education - Strategies for Strengthening )***

పిల్లలందరికీ సమానమైన అవకాశాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అందరూ బాధ్యత వహించాల్సి ఉంటుంది. దీనిని సమర్థవంతంగా అమలుచేయడానికి కొన్ని విధానాలను రూపొందించుకోవలసిన అవసరం ఉంది. 'అందరికీ విద్య, మన అందరి బాధ్యత' గా భావించి విధివిధానాలను అమలుచేసినపుడే మనం సమ్మిళిత విద్యను బలోపేతం చేయగల్గుతాం. పిల్లలందరికీ నాణ్యమైన విద్యనందించడంలో సఫలీకృతం అవుతాం. సమ్మిళిత విద్యను బలోపేతం చేయడానికి అవలంభించవలసిన విధానాలను పరిశీలిద్దాం.

**1. పాఠశాల వాతావరణాన్ని అభివృద్ధి చేయడం:**

"బడి" అది ఒక పిల్లల ప్రపంచం. అంతేకాదు, వివిధ వర్గాలను ఏకీకృతం చేసే అద్భుతమైన వేదిక. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే సంస్థ.

"బడి" అంటే తరగతిగదులు, చెట్లు, పుస్తకాలు, చదువులు మాత్రమేకాదు. వీటితోపాటు మౌలిక వసతులు, భౌతిక వనరులు, అక్కడ నెరపబడే మానవ సంబంధాలు, బోధనాభ్యసన ప్రక్రియలు అన్నీ కలిపి "బడి వాతావరణంగా"

చెప్పవచ్చు. కాబట్టి పిల్లల నాణ్యమైన విద్యను పొందాలంటే మంచి పౌరులుగా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దబడాలంటే, పాఠశాల వాతావరణం ఈ కింది విధంగా ఉండాలి.

- గ్రామంలో 6-14 సం॥ పిల్లలను బడిలో చేర్పించడం.
- విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో పాఠశాలలను ఏర్పాటుచేయడం.
- 6-14 సం॥ల పిల్లలందరినీ గుర్తించి, వారిని పాఠశాలలో చేర్పించి నిలుపుదల సాధించేలా పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడం.
- పాఠశాలలో స్నేహపూరిత, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం.
- అంగవైకల్యముగల, CWSN కు IE రిసోర్సుటీచర్‌ను ఇంటివద్ద ఏర్పాటుచేసి విద్యను అందించడం/ వారికి కావలసిన సామగ్రిని సరఫరాచేసి వారిని సాధారణ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించడం.
- బాలల హక్కులను కాపాడే విధంగా బడి ఉండడం.
- పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించి, బాలబాలికలకు ప్రత్యేకంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటుచేయడం.
- పాఠశాలలో అవసరమైన వనరులను అందజేయడం, సహకరించే సంస్థలతో కలిసి పనిచేసి, సహకారం పొందడం.
- పిల్లల ఇష్టాయిష్టాలతో పాటు ఎప్పటికప్పుడు పాఠశాల కార్యక్రమాలలో మార్పులు చేపట్టి, పిల్లలను భాగస్వాములను చేయడం.
- పిల్లల సంపూర్ణ వికాసం అనగా శారీరక, మానసిక, భావోద్వేగ, నైతిక అభివృద్ధిని పెంపొందించే కార్యక్రమాలను బడిలో తప్పక నిర్వహించడం.
- విద్యార్థి ఏ విషయాన్నైతే నేర్చుకోవడానికి ఇష్టపడతాడో దానికి ఉపాధ్యాయుడు సంసిద్ధంగా ఉండడం.
- భాష అవరోధమున్న పాఠశాలలో వారి భాషలో కొన్ని విషయాలను విద్యార్థుల ద్వారా తెలుసుకొని బోధన కొనసాగించడం.

**2. తరగతి గది నిర్వహణ:**

నేటి తరగతి గదులు విషయ సామర్థ్యాలను అందించడంలో కొంత సఫలమైనా నాణ్యమైన విద్యను, జ్ఞాన నిర్మాణంతో కూడిన విద్యను అందించడంలో, వాటి ప్రయోజనాలను సిద్ధింపజేయడంలో వైఫల్యం చెందినాయి. అందుకే దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆశించి ప్రస్తుత తరగతి గదుల్లో మార్పు అనివార్యంగా భావించవచ్చు. మంచి తరగతి గది ఎలా ఉండాలో కింది అంశాల ద్వారా తెలుసుకుందాం.

- తరగతి గదులు విశాలంగా ఉండి, వెలుతురు ఎక్కువ వచ్చే విధంగా ఉండాలి.
- పిల్లలకు స్వేచ్ఛాయుత, స్నేహపూరిత వాతావరణాన్ని కల్పించాలి.
- విద్యార్థులకు అనుకూలంగా నల్లబల్ల ఏర్పాటుచేసుకోవాలి.
- పిల్లలతో సత్సంబంధాలు పెంచుకుని వారి అభివృద్ధికి తోడ్పడాలి.
- తరగతి గది గోడలు ఆకర్షణీయమైన TLMతో ఉండాలి.

- ఉపాధ్యాయుడు విద్యార్థులతో మమేకమై ఆటల, పాటల ద్వారా బోధనచేయాలి.
- అందరు పిల్లలు బోధనాభ్యసన ప్రక్రియలో పాల్గొనేలా చూడాలి.
- తరగతి గదిలో బోధనాంశాలకు చెందిన బోధనాసామగ్రిని Suject Corners ఏర్పాటుచేసి అక్కడ భద్రపరచాలి.
- తరగది గదిలో వీలున్నంత వరకు అర్థవృత్తాకారం, వృత్తాకారంలో పిల్లలను అందరినీ కూర్చోబెట్టి బోధన జరగాలి.
- ఉపాధ్యాయుడు పిల్లలను ఎట్టి పరిస్థితులలోను చిన్నబుచ్చడం, తక్కువ చేసి మాట్లాడటం చేయరాదు.
- 1, 2 తరగతుల పిల్లల కోసం Running Black Board ను ఏర్పాటుచేయాలి.
- అందరు పిల్లలను సమానంగా చూడాలి. అభ్యసన ప్రక్రియల్లో అవకాశాలు కల్పించాలి.

**3. బోధనాభ్యసనంలో మార్పు (CHANGE IN TLP):**

పిల్లలు బోధనాభ్యసన ప్రక్రియల్లో మానసికంగా పాల్గొన్నప్పుడే అభ్యసనం చోటుచేసుకుంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఇంకనూ మనం కొన్ని చోట్ల పిల్లలు యాంత్రికంగా పుస్తకాలు, గైడ్లు లేదా ఇతరముల నుండి కాపీచేసి ప్రశ్న జవాబులు బట్టీపట్టడం లాంటివి చూస్తున్నాం. ఉపాధ్యాయుడు పిల్లలకు ఇష్టమైన, ఆసక్తినిపెంచే పద్ధతుల్లో కాకుండా తనకు నచ్చిన / వచ్చిన పద్ధతుల్లోనే తరగతిగదిని నిర్వహించడం వల్ల పిల్లలు యాంత్రికంగా తరగతిలో పాల్గొంటున్నారు తప్ప, వారిలో ఎలాంటి జ్ఞాన నిర్మాణం కలగడంలేదు. దీనివల్ల పిల్లలు నాణ్యమైన విద్యను పొందలేరు. పిల్లలు నాణ్యమైన విద్యను పొందాలంటే బోధనాభ్యసన ప్రక్రియల్లో మార్పును చూద్దాం.

- ఉపాధ్యాయుడు కుర్చీలో కూర్చుని బోధించరాదు.
- ఉపాధ్యాయుడు మూసపద్ధతిలో పాఠ్యబోధన చేయకుండా చురుకుగా, పిల్లలతో కలిసిపోయి ఆడుతూ, పాడుతూ బోధన చేయాలి.
- తరగతిలో బోధనాభ్యాసన ప్రక్రియల్లో పిల్లల భాగస్వామ్యం తప్పక ఉండాలి. వారితో ప్రతి అంశాన్ని చర్చిస్తూ (Interactive) గ్రూపులుగా/వ్యక్తిగతంగా/పూర్తితరగతిలో వారితో మాట్లాడిస్తూ అర్థవంతంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- పిల్లలచే కృత్యాలు నిర్వహింపజేయడం, ప్రదర్శన, చర్చింపజేయడం ద్వారా అర్థవంతమైన బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించడం చేయాలి (Activity based teaching learning process).
- ఆకర్షణీయ బోధనాభ్యసన సామగ్రిని (Lowcost . Nocost) తరగతిగదిలో బోధనాభ్యసన ప్రక్రియలో ఉపయోగించాలి.
- సరైన బోధనా ప్రణాళికను, బోధనసామాగ్రిని ఉపాధ్యాయులు ముందుగానే తయారుచేసుకొని సిద్ధంగా ఉండాలి.
- పిల్లల పూర్వజ్ఞానం ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలు ప్రారంభించాలి. వారి అభిప్రాయాలకు స్థానం కల్పించాలి.
- వైవిధ్యభరితమైన కృత్యాలతో పిల్లల్లో అభ్యసనం పట్ల ఆసక్తిని పెంచాలి.

**4. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు / సాధారణ పిల్లలకు గల సౌకర్యాలు:**

6-14 సం॥ల బాలబాలికలందరూ నాణ్యమైన విద్యను పొందుటకు హక్కును కల్గిఉన్నారు. మరి పాఠశాలకు రావడానికి ఆటంకం కల్గి ఉన్న పిల్లలు (ప్రత్యేక అవసరాలు గల పిల్లలు CWSN) కూడా అందరు సాధారణ పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను పొందే హక్కును గౌరవిస్తూ, వారికి విద్యనందించడం మన బాధ్యతగా భావించాలి. వారికి విద్యను ఇంటివద్దనే అందజేయుటకు ఏర్పాట్లు చేయవలసిన అవసరముంది. మరి వారికి కింది వసతులు/ సౌకర్యాలు కల్పించి వారి హక్కులను రక్షించాల్సిన బాధ్యత మనందరిది.

- CWSN పిల్లల చదువుకు ఆటంకం కల్గకుండా మౌలిక వసతులు కల్పించాలి.
- CWSN పిల్లలకు కావలసిన సామగ్రిని తప్పక అందజేయాలి. వాటిపై ఉపాధ్యాయులకు కూడా అవగాహన కల్పించాలి.
- CWSN వారికి చదువుకోవడానికి అవసరమైన ప్రత్యేక వస్తువులు, పుస్తకాలు, నోట్సు, యూనిఫామ్స్, హాస్టల్‌వసతి మొ॥ కల్పించాలి.
- CWSN వారు చదువుకోవడానికి రిసోర్సుటీచరును ఏర్పాటుచేయాలి.
- అవసరాన్ని గుర్తించి విద్యార్థులకు Home Based Education ఇవ్వాలి.

**5. ఉపాధ్యాయులకు ప్రేరణ కల్గించే కార్యక్రమాలు:**

ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా, జ్ఞాన పిపాసిగా, జ్ఞాన ప్రసారకర్తగా, ఆదర్శప్రాయుడిగా సమాజంలో ఉన్నత స్థానంను కల్గియున్నాడు. అయితే ఉపాధ్యాయుడు కేవలం పాఠ్యాంశ బోధకుడిగా మాత్రమే కాకుండా. అర్థవంతమైన, అనువైన బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహిస్తూ వారిలో జ్ఞాననిర్మాణాన్ని కలుగజేసే సౌకర్యకర్తగానూ ఉండాలి. తరగతి గదిలో పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారితో మమేకమవుతూ బోధనలో నిత్యనూతనత్వాన్ని కలుగజేయాలంటే ఉపాధ్యాయులకు ప్రేరణ కల్గించే కార్యక్రమాలను రూపొందించి నిర్వహించాలి.

- ఉపాధ్యాయుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలి.
- కాలానికి అనుగుణంగా బోధనాభ్యసన కార్యక్రమాల్లో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు శిక్షణల ద్వారా తెలియజేయాలి.
- ఉపాధ్యాయునికి విద్యావిషయక సహకారాన్ని SCERT/DIET etc ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలి.

**6. సమాజ చైతన్య కార్యక్రమాలు:**

ప్రతి గ్రామంలో 100% అక్షరాస్యత సాధించాలన్నా, బడిఈడు పిల్లలందరూ బడిలో చేరి వారుపొందవలసిన నాణ్యమైన విద్యను పొందేటట్లు చూడాలన్న సమాజం చైతన్యవంతం కావలసిన అవసరం ఉంది.

- ప్రతి గ్రామంలో / ఆవాసప్రాంతంలో తల్లిదండ్రులకు విద్యపట్ల అవగాహనను పెంపొందించడానికి కార్యక్రమాలను రూపొందించి, నిర్వహించాలి.
- తమపిల్లలు బడి మానివేయకుండా, తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలి.
- SMC కార్యక్రమాల్లో తల్లిదండ్రులను భాగస్వాములను చేసి పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేటట్లు చూడాలి.

- పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి.
- పిల్లల తల్లిదండ్రులకు అవసరమైతే కౌన్సిలింగ్ కార్యక్రమం చేపట్టాలి.
- వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ప్రసారితమయ్యే కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి.
- విద్య యొక్క అవసరాన్ని వారికి తెలియజేయాలి.

**7. SMC సమావేశాల బలోపేతం:**

పాఠశాల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యం ప్రధానమైనది. వసతులు, నాణ్యమైన విద్యను అందించుటలో, పాఠశాల అభివృద్ధికి ప్రణాళికను రూపొందించి అమలు పరుచుటలో SMC లు ప్రధానపాత్రను పోషిస్తున్నాయి. దీనికై SMC లను బలోపేతం చేయవలసిన అవసరం ఉంది.

- SMC సమావేశాలలో సభ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేటట్లు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కృషిచేయాలి.
- SMC సమావేశాల నిర్వహణ వాటి ఆవశ్యకతపై సభ్యులకు తెలియజేయాలి.
- SMC సమావేశాలపై, తల్లిదండ్రులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి.
- SMC సమావేశాల ద్వారా పాఠశాల అవసరాలను ఎలా సమకూర్చగలమో వారికి తెలియజేయాలి.

**8. మానిటరింగ్:**

- బడిఈడు పిల్లలు నాణ్యమైన విద్యను పొందుటలో ఉపాధ్యాయులు బోధించే, పిల్లలు నేర్చుకునే విధానాన్ని పర్యవేక్షించాలి.
- ఉపాధ్యాయుల పనితీరును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షించి అవసరమైన సలహాలు, సూచనలు చేయాలి.
- పాఠశాల పనితీరును, ప్రధానోపాధ్యాయుల పనితీరును మండల విద్యాధికారి / DyEO / DEO లు పర్యవేక్షించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలి.

**9. వ్యవస్థాపరమైన అంశాలు:**

- RTE-2009 ప్రకారము విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులు / విద్యావాలంటీర్ల నియామకం జరగాలి.
- పాఠశాల నిధులు ఉపాధ్యాయులు / ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఖర్చుచేయాలి.
- పాఠశాలలో విద్యను సమ్మిళితం చేసే దిశగా సంస్కరణలు చేపట్టడం, ప్రణాళికలు రూపొందించడం చేయాలి.
- సమ్మిళిత విద్యకు తగిన నిధులను కేటాయించాలి. దానిని పర్యవేక్షించడానికి అధికారులను నియమించాలి.

**10. ఆరోగ్య కార్యక్రమాలు:**

ఆరోగ్యంగా ఉంటేనే మానవుడు చురుకుగా తనపనులను తాను చేసుకోగలడు. అలాగే ఆరోగ్యవంతులైన పిల్లలు తరగతిగదిలో బోధనాభ్యసన కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములవుతూ నాణ్యమైన విద్యను పొందగల్గుతారు.

- పిల్లలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించేలా తగు వసతులు కల్పించాలి, సూచనలు ఇవ్వాలి.
- పాఠశాలలో కనీసం నెలకొకసారి 'ఆరోగ్యరక్ష' క్యాంపులు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి.
- పాఠశాలలో వారానికి ఒకసారి Health & Santitation పీరియడ్‌ను కేటాయించి, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయాలి.
- పరిసరాల అపరిశుభ్రత వల్ల ఎలాంటి వ్యాధులు సంక్రమిస్తాయో, వారికి తప్పకుండా తెలియజేయాలి.




## సమ్మిళిత విద్య - బాధ్యతలు *(Inclusive Education - Responsibilities)*

సమ్మిళిత విద్యను సమర్థంగా అమలుచేయడానికి, పిల్లలందరికి సమాన అవకాశాలు కల్పిస్తూ బడిపట్ల ఆసక్తిని పెంపొందించేలా చేయడానికి, బడిలో వివిధ అభ్యసనప్రక్రియలలో పాల్గొంటూ పిల్లల ప్రగతిని పెంచుకోవడానికి బడిపట్ల నమ్మకాన్ని పెంపొందించడానికి అందరి సమిష్టి కృషి అవసరం. బడికి సంబంధించిన వ్యక్తులు అనగా ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు, అధికారులు, తల్లిదండ్రులు, సమాజం ఇలా అందరూ తమతమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు సమ్మిళిత విద్యకు వచ్చే ఆటంకాలను అధిగమించేలా ప్రత్యేక చర్యలను చేపట్టాలి. పిల్లలందరికీ నాణ్యమైన విద్యనందించడమే ధ్యేయంగా సమ్మిళిత విద్యను బలోపేతం చేయడానికి దాని యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలి. బడికి సంబంధించిన వ్యక్తులందరికీ తాము నిర్వహించాల్సిన బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలి. అందుకు ఎవరి పాత్ర ఏంటో తెలుసుకుందాం.

## సమ్మిళిత విద్య - ఉపాధ్యాయుడు/ ప్రధానోపాధ్యాయుడు/ సమాజం పాత్ర

**ఉపాధ్యాయుని పాత్ర:**

పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థి "సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం" సాధించడంలో కీలక పాత్ర ఉపాధ్యాయునిదే. తమ తరగతి / పాఠశాలలో చేరిన ప్రతి పిల్లవాడిని ఆప్యాయతతో పలకరించడం, పేర్లు పెట్టి పిలవడం - వారి నేపథ్యాన్ని గుర్తెరిగి వారితో చర్చించడం - వారిలో ఇమిడియున్న అంతర్గత శక్తులను తెలుపుతూ ప్రోత్సహించడం - వారికిష్టమైన కృత్యాలు - సహపాఠ్యాంశాలలో వారిని భాగస్థులుగా చేయడం - స్వేచ్ఛగా వారి అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే అవకాశం కల్పిస్తూ ఉత్సాహపరచడం లాంటివి పిల్లలను ఆకర్షితులను చేస్తూ బోధనాభ్యసన ప్రక్రియలో భాగస్తులవడానికి దోహదపడుతాయి. CWSN, బలహీన వర్గాల పిల్లలను ఇతర పిల్లలతో మమేకం చేస్తూ వారందరూ సమానమన్న భావన కల్గి ఉండేట్లు చూడాలి.

- స్నేహపూరిత వాతావరణాన్ని తరగతి గదిలో కల్పించడం.
- అందుబాటులో గల బోధనాభ్యసన సామగ్రిని ఉపయోగించి, తరగతి గదిలో ఆహ్లాదకరమైన వాతావరణములో తరగతి బోధన కొనసాగించడం.
- విద్యార్థులను మాట్లాడించడం, వాళ్ల అభిప్రాయాలను గౌరవించడం.
- విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి బడిబయట పిల్లలను బడిలో చేర్పించడం.
- పిల్లవాని శక్తి సామర్థ్యాలకు తగ్గ ఇంటిపనిని ఇవ్వడం.
- అందుబాటులో నున్న బోధనాభ్యసన సామగ్రిని ఉపయోగించి, తరగతి గదిలో కృత్యాధారబోధన గావించడం.
- తరగతి బయట ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పూర్తి సహాయ సహకారాలు అందించడం.
- ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందుబాటులో గల ఫిజియోథెరపీ డాక్టరుగారి ద్వారా వారికి తగిన ఏర్పాట్లు గావించడం.
- తరగతి గది లోపల బయట వారిపై ప్రత్యేకమైన శ్రద్ధను చూపి సూచనలు ఇవ్వడం.
- రెగ్యులర్ విద్యార్థులతో పాటు వారికి తరగతి గదిలో అన్ని విషయాలలో తగు ప్రాధాన్యతను ఇచ్చి ప్రోత్సహించడం.

**ప్రధానోపాధ్యాయుని పాత్ర:**

సమాజానికి, ప్రభుత్వానికి - పాఠశాలకు వారధి లాంటి సారధి ప్రధానోపాధ్యాయుడు, తోటి ఉపాధ్యాయులతో సమన్వయం సాధిస్తూ, SMC సహకారంతో పాఠశాలకు అందే గ్రాంట్లనుపయోగిస్తూ ఆకర్షణీయమైన పాఠశాలగా రూపొందించాల్సిన బాధ్యతను తాను గుర్తించాలి. అందరు విద్యార్థులకవసరమైన వసతులు, CWSN వారికి కావల్సిన Aids సమకూర్చాలి. "బాలలసంఘాలు" ఏర్పాటుచేసి పాఠశాల కార్యక్రమాలలో వారిని భాగస్థులుగా చేసి వారిలోని నాయకత్వ లక్షణాలను వెలికి తీయాలి. వినూత్న కార్యక్రమాలను పిల్లలచే నిర్వహింపజేస్తూ తల్లిదండ్రులతో సత్సంబంధాలు ఏర్పరచుకుంటూ "సమ్మిళిత విద్యకు" బాధ్యత వహించాలి.

- ఆవాసప్రాంతంలో బడిఈడు గల పిల్లలను గుర్తించేటప్పుడు, వారిలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి పాఠశాలలో నమోదు చేసుకోవడం.
- ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సరియైన వసతులు కల్పించడం.
- బడికి రాని పిల్లల గూర్చి వివరాలు సేకరించి, కారణాలు తెలుసుకోవడం.
- వెనుకబడిన విద్యార్థులకు తరగతి ఉపాధ్యాయులతో సంప్రదించి, వారికి ప్రత్యేక తరగతుల నిర్వహించడం.
- పాఠశాలలో ఆరోగ్యపరమైన వసతులు కల్పించడం.
- బడిఈడు గల పిల్లల్లో వారి లోపాలను గుర్తించి వారికి కావలసిన వసతులు (ట్రైసైకిలు, వినికిడియంత్రాలు, కంటి అద్దాలు మొదలగునవి) అందేలా చేయడం.
- పాఠశాలలో వీరికి అవసరమైన ర్యాంపులు, మరుగుదొడ్లు లాంటి సౌకర్యాలు కల్పించడం.
- ప్రధానోపాధ్యాయులు సక్రమంగా నిధులు వినియోగం జరుగునట్లు చూడడం. తగిన బోధనాభ్యసన సామగ్రిని ఉపాధ్యాయులకు అందునట్లు చూడడం.
- పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు నిర్ణీత సమయంలో అందునట్లు చూడడం.
- బాలకార్మికులను గుర్తించడంలో సమాజ సభ్యుల సహకారం తీసుకోవడం.
- హాజరు శాతము తక్కువగానున్న పిల్లలను గుర్తించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడడం.
- నెలకు ఒకసారి జరిగే SMC సమావేశాలలో పాల్గొని, వాటిలో ఎజెండా విషయాలపై చర్చించడం.
- పాఠశాల విద్యాస్థాయిని గుర్తించడం.
- గ్రామంలో కళాజాతర వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం.

**తల్లిదండ్రులు - సమాజం పాత్ర:**

- తమ హ్యాబిటేషన్‌లోని 6-14 సంవత్సరముల పిల్లలందరినీ బడిలో చేరునట్లు చూడాలి.
- బడిలో చేరిన పిల్లలందరూ పాఠశాలకు రెగ్యులర్‌గా హాజరు అగునట్లుచూడాలి. హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పాలి.
- పిల్లల ప్రగతిపై ఎప్పటికప్పుడు తరగతి ఉపాధ్యాయులతో చర్చించాలి. ప్రధానోపాధ్యాయులతో సంప్రదించాలి. తగు సహాయ సహకారాలు అందించాలి.
- పాఠశాలలో జరిగే SMC సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువగా హాజరవుతూ, విద్యార్థుల స్థాయిని అంచనావేయాలి.

## పర్యవేక్షణ అధికారుల పాత్ర

సమ్మిళిత విద్య అన్ని పాఠశాలలో సక్రమంగా అమలు అయ్యే విధముగా ఈ కింది అధికారులు పర్యవేక్షిస్తారు.

**కాంప్లెక్సుస్థాయి:**

కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తన పరిధిలోనున్న పాఠశాలల బాలబాలికల వివరాలు, బడిలో చేరిన, బడి బయట ఉన్న విద్యార్థుల వివరాలు ఎప్పటి కప్పుడు update చేయాలి. కాంప్లెక్స్ స్థాయిలో జరిగే సమావేశాలలో దీనిని సమీక్షచేయాలి.

**మండలస్థాయి:**

మండలస్థాయిలో గల పాఠశాలల విద్యార్థుల వివరాలు, బడిలో చేరిన, బడి బయట ఉన్న విద్యార్థులు అందులో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల వివరాలను, వారికి ఇవ్వవలసిన ప్రాధాన్యతను వీరు మండలస్థాయిలో పర్యవేక్షిస్తూ వారికి కావలసిన సౌకర్యాలను కల్పించాలి.

**జిల్లాస్థాయి:**

జిల్లాస్థాయిలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు, మండల స్థాయి నుండి పొందిన వివరాల ఆధారంగా వారికి పాఠశాలలో కావలసిన సౌకర్యాలను మరియు వారికి ఇవ్వవలసిన Incentives అందునట్లు చూడాలి. వారి ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గుణాత్మక విద్యను పొందేలా చూడాలి. స్నేహపూరిత వాతావరణాన్ని తరగతి గదిలో కల్పించడం.

**సమ్మిళిత విద్యనందిచే ఉపాధ్యాయుడు**

- సమ్మిళిత సంస్కృతిని ప్రవేశపెట్టాలి.
- అందరినీ కలుపుకునే విధానాలను అభివృద్ధిచేయాలి. సౌకర్యకర్తగా వ్యవహరించాలి.
- సమ్మిళిత విద్యను ప్రోత్సహించే విధంగా అభిరుచులను, నమ్మకాన్ని కలిగి ఉండాలి.
- బోధనాభ్యసన ప్రక్రియలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి. ముందుగా ప్రణాళిక చేసుకొని సిద్ధంకావాలి.
- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను, సాధారణ పిల్లలను సమన్వయంతో కలుపుకొని పోవాలి.
- తోటి ఉపాధ్యాయులతో కల్సి పనిచేయాలి. మంచి సంబంధాలను కలిగి ఉండాలి.
- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు తరగతిగదిలో ఎటువంటి సహకారాన్ని అందించాలో అర్థంచేసుకుని తగిన ప్రణాళిక వేసుకొని బోధనను నిర్వహించాలి.
- పిల్లల తల్లిదండ్రుల ఇళ్ళకు వెళ్ళి మాట్లాడాలి. పిల్లల గురించి చర్చించాలి.
- పాఠశాలలోను, సమాజంలోను అర్థవంతమైన సంస్కరణలు చేపట్టడంలో పాల్గొని తనవంతు కృషి చేయాలి.
- విద్యార్థులకు పలురకాల అభ్యసన అనుభవాలను కల్పించాలి.
- పాఠశాలలోని వనరులను పూర్తిగా సద్వినియోగపరచుకోవాలి. వినియోగించాలి.
- పిల్లలందరు ఉత్సాహంగా పాల్గొనేలా అభ్యసనా అనుభవాలను అందించడమేకాక వారి భాగస్వామ్యాన్ని పెంపొందించాలి.
- పిల్లలు ఒకరి నుండి ఒకరు నేర్చుకొనేలా అవకాశం కల్పించాలి. భావాలను పంచుకుంటూ, నేర్చుకొనేలా ప్రోత్సహించాలి.
- నెలకొకసారి నిర్వహించే తల్లిదండ్రుల సమావేశాలు, ఉపాధ్యాయసమావేశాలలో పాల్గొనాలి. నిర్ణయాలు, తీర్మానాలను అమలుపరచాలి.



# 14. పాఠశాల నిర్వహణ - పాఠశాల అభివృద్ధి

ప్రతి సంస్థ కొన్ని ఉదాత్తమైన లక్ష్యాల కోసం పనిచేస్తుంది. ఆ సంస్థ పనితీరు సమాజంపై ప్రభావం చూపుతుంది. ఒక పోలీస్ స్టేషన్, ఆసుపత్రి తమ లక్ష్యాలను నెరవేర్చుకుంటే సమాజం ఎలా ఉంటుందో ఊహించండి.

మొత్తం సమాజనిర్మాణాన్ని ప్రభావితం చేయగలశక్తి పాఠశాలకు మాత్రమే ఉంది. పాఠశాల ఏఏ మహోన్నత లక్ష్యాల కోసం పనిచేస్తుందో ఆ లక్ష్యాలు నెరవేరడం కోసం ప్రణాళిక రూపొందించుకొని అమలుచేస్తూ సమీక్షించుకొనే కార్యక్రమాల సమాహారాన్ని పాఠశాల యాజమాన్య నిర్వహణగా చెప్పవచ్చు.

ఆవాసప్రాంతంలోని పిల్లలందరూ పాఠశాలలో చేరాలి. వారికి పాఠశాలలో నాణ్యమైన విద్య అందాలి. అంటే పాఠశాలలోని విద్యార్థులంతా బోధనాభ్యసన ప్రక్రియల్లో చురుకుగా పాల్గొంటూ జ్ఞాన నిర్మాణం చేసుకోవాలి. పాఠశాల కారణంగాకానీ, మరే ఇతర కారణాలవల్లగానీ ఏ విద్యార్థీ మధ్యలో బడి మానివేయరాదు. పిల్లలందరూ చురుకుగా భాగస్వామ్య అభ్యసనం చేసేందుకు మంచి వాతావరణాన్ని నెలకొల్పేలా పాఠశాల యాజమాన్య నిర్వహణ ఉండాలి.

## పాఠశాల అభివృద్ధి - యాజమాన్య నిర్వహణ

పాఠశాల అభివృద్ధికై యాజమాన్య నిర్వహణ ప్రధానంగా క్రింది అంశాల సమాహారంగా ఉంటుంది.

### 1. మానవ వనరుల నిర్వహణ:

పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర వహించేది మానవ వనరుల నిర్వహణ. ఉపాధ్యాయులు, సిబ్బంది అంకిత భావంతో ప్రక్రియలు, కార్యకలాపాలను అమలుచేయాలి. బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ పిల్లల భాగస్వామ్యాన్ని పెంచేలా శిక్షణ, మానిటరింగ్ చేయాలి. సమున్నతమైన మానవ సంబంధాలు పాఠశాలలో నెలకొనాలి. సంస్థలో ఆత్మీయ సంబంధాలు, పరస్పర సహకారం, సమన్వయం నెలకొనాలి.

## 2. వనరుల నిర్వహణ:

పాఠశాలలో ప్రధాన వనరులైన గ్రాంటులు, గ్రంథాలయం, ప్రయోగశాల మొ॥వి అన్ని వనరులను సద్వినియోగ పర్చుడంపైనే పాఠశాల అభివృద్ధి ఆధారపడి ఉంది. పాఠశాల అభివృద్ధి ప్రణాళిక వనరుల నిర్వహణ, వినియోగంపై స్పష్టమైన కార్యాచరణను సూచించాలి. బోధనాభ్యసన సామాగ్రి, కంప్యూటర్‌లు మొ॥ వాటిని సమకూర్చుకోవడం, వినియోగించడం, సమీక్షించేందుకు వీలుగా పాఠశాల ప్రణాళిక ఉండాలి.

## 3. రిపోర్టులు నివేదికలు:

పాఠశాల అభివృద్ధి కోసం జరుగుతున్న అన్ని కార్యక్రమాలను సరియైన సమయంలో Record చేయాలి. నివేదికలను తదుపరి ప్రణాళికలకు ఆధారంగా వినియోగించాలి. వివిధ సందర్భాలలో SMC, సమాజ సభ్యులకు ప్రదర్శించి సలహాలు, సూచనలు పొందాలి.

## 4. తరగతి యాజమాన్యం:

పాఠశాల ప్రణాళికలో తరగతి యాజమాన్యంపై ప్రధానంగా దృష్టిసారించాలి. పిల్లల ప్రారంభ స్థాయిని అంచనా వేయడం, స్థాయికి అనుగుణమైన బోధన, పిల్లల సమయాన్ని సద్వినియోగం చేయడం, భాగస్వామ్య అభ్యసనా విధానాలు, నిరంతర సమగ్ర మూల్యాంకనం మొ॥ అంశాలు ప్రణాళికలో చోటుచేసుకోవాలి.

పాఠశాల యాజమాన్య నిర్వహణపై పాఠశాల అభివృద్ధి ఆధారపడి ఉంది. సరియైన ప్రణాళిక రూపొందించడం, అమలుచేసి సమీక్షించుకోవడం పైననే మొత్తం అభివృద్ధి ఆధారపడి ఉంది.

## పాఠశాల అభివృద్ధి ప్రణాళిక ఎలా ఉండాలి?

- వాస్తవ అవసరాలను తీర్చేదిగా ఉండాలి. (Need based)
- పిల్లల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, బోధనాభ్యసన ప్రక్రియలు, పరీక్షించే విధానం, వనరుల వినియోగం, సహపాఠ్యాంశాలకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు, స్పష్టమైన కార్యాచరణను సూచించే విధంగా ఉండాలి.
- ప్రతి కార్యక్రమానికి లక్ష్యాలు, కాలవ్యవధి నిర్ణయించాలి.
- ఏ కార్యక్రమం ఎవరు నిర్వహించాలి? ఎవరు బాధ్యత వహించాలో స్పష్టత ఉండాలి.
- నెలవారీ సమీక్ష జరిగేలా, లక్ష్యాలను నిర్ధారించుకొనేలా ఉండాలి.
- డాక్యుమెంటేషన్ చేయాలి, సమాజానికి అందుబాటులో ఉంచాలి.
- పాఠశాల అభివృద్ధి ప్రణాళికను అమలు చేయడంలో చురుకుగా వ్యవహరించిన వారిని అభినందించేలా, ప్రోత్సాహకాలు అందించేలా ఉండాలి.

## పాఠశాల నిర్వహణ - నాయకత్వం *(School Management - Leadership)*

పరిమిత వనరులున్నప్పటికీ అపరిమిత అభివృద్ధి సాధించడానికి 'నాయకత్వం' దోహదం చేస్తుంది. కేవలం నాయకత్వం వల్లనే అభివృద్ధి చెందిన 'క్యూబా' ఆదర్శప్రాయం. పాఠశాల నిర్వహణలో నాయకత్వం వివిధ స్థాయిలలో ఉంటుంది. తరగతికి ఉపాధ్యాయుడు, పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు, కాంప్లెక్స్‌కు సెక్రటరీ, మండలంలో యం.ఇ.వో. జిల్లాలో

డి.ఇ.ఓ., పి.ఓ., ఎ.యం.ఓ... వీరంతా వారిస్థాయిలో వాళ్ళు నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్నప్పుడే ఆ స్థాయిలలో నిర్ధారిత లక్ష్యాలను విజయవంతంగా అందుకోగలరు.

నాయకుడు తాను పాల్గొంటూ, సహచరులను ఉత్తేజపరుస్తూ అభివృద్ధికై పాటు పడాలి.

ప్రస్తుత విద్యా వ్యవస్థలో పరిపాలన ఉంది. నాయకత్వం లేదనే భావన ఉన్నది. వ్యవస్థను ప్రభావితం చేయగలిగిన వ్యక్తిత్వం, నాయకత్వ పటిమ ఉన్న అధికారులు, ప్రధానోపాధ్యాయుల వల్ల మొత్తం వ్యవస్థ ప్రభావితం అవుతుంది.

పాఠశాల యాజమాన్య నిర్వహణలో సమర్థ నాయకత్వం ద్వారా ఈ కింది అంశాలలో మార్పు రావాలని ఆశిద్దాం.

**1. ఆలోచనలో మార్పు:**

పిల్లలు, పాఠశాల, ఉద్యోగం విషయంలో ఉపాధ్యాయుల ఆలోచనలు రోజురోజుకీ ప్రతికూలంగా మారుతున్నాయా? పిల్లల నేపథ్యం, ఉజ్వల భవిష్యత్తు, పాఠశాల లక్ష్యాలపై కొందరు ఉపాధ్యాయుల ఆలోచనలు ఉదాసీనంగా ఉంటున్నాయి. "నేనెందుకు కష్టపడాలి? ఏదోలా నడిపిద్దాం! నన్నెవరు పట్టించుకొంటున్నారు? ఎవరు మాత్రం సరిగా పనిచేస్తున్నారు?" వంటి ఆలోచనలు కొందరిలో ఉన్నాయి. ఇటువంటి 'మైండ్‌సెట్' వల్లనే ప్రస్తుత దుస్థితి దాపురించిందని పలువురు విద్యావంతులు అభిప్రాయపడుతున్నారు. ఉపాధ్యాయుల 'మైండ్‌సెట్' మారనంతవరకు ఎన్ని పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టినా చెత్తబుట్టలో చేరడం ఖాయం. పర్యవేక్షకుని సమర్థ నాయకత్వం ద్వారా ఇటువంటి మైండ్‌సెట్ నుండి ఉపాధ్యాయులను సమూలంగా మార్చాల్సిన అవసరం ఉంది.

**2. పనితీరులో మార్పు:**

విద్యా వ్యవస్థలో ప్రతిస్థాయిలోనూ పనితీరు నిరాశాజనకంగానే ఉంది. జవాబుదారీతనం లోపించడం అన్ని అనర్థాలకు మూలం. రోజురోజుకూ ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న నమోదు (Enrollment) పనితీరుకు దర్పణం. నిజంగా ఉపాధ్యాయుల పనితీరు ఎందుకు మందకొడిగా ఉందో ప్రతిస్థాయిలోనూ విశ్లేషించాలి. ప్రోత్సాహకరమైన వాతావరణం లేకపోవడం, బహుళ తరగతి బోధన, కొంతమేరకు ఉపాధ్యాయులను ప్రభావితం చేస్తున్నాయి.

విద్యావ్యవస్థలో సమర్థవంతమైన నాయకత్వం ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహం నింపేదిగా ఉండాలి. పని సంస్కృతి గౌరవించబడేలా వాతావరణం నెలకొల్పాలి.

**3. బోధనలో మార్పు:**

అభ్యసన కేంద్రంగా పిల్లల భాగస్వామ్యంతో నిర్వహించవలసిన బోధనాభ్యసన ప్రక్రియలు నేడు యాంత్రికంగా నిర్వహించబడుతున్నాయనే విమర్శ ఉంది. ఉపాధ్యాయులు చెప్పేవారుగా, పిల్లలు విని నేర్చుకొనేవారుగా భావించబడుతున్నారు. ఉపాధ్యాయుని బోధన ఉపన్యాసానికే పరిమితం కావడం, అన్వేషణలు, కృత్యాలు, ప్రయోగాలు వంటివి పాఠశాలల్లో కనిపించడం లేదు. దీనితో పిల్లల్లో ఆశించిన సృజనాత్మకత, వికాసం చోటుచేసుకోవడం లేదనే విమర్శ ఉంది.

ఈ పరిస్థితిని తరగతిలో ఉపాధ్యాయునికి సహకరించి, వినూత్న మార్గాలను చర్చించగలిగి, మార్గదర్శకత్వం ఇవ్వగలిగిన నాయకత్వం మాత్రమే మార్చగలదు.

**4. మానవ సంబంధాలలో మార్పు:**

విద్యార్థి – ఉపాధ్యాయ సంబంధాలలో యాంత్రికత చోటుచేసుకొంటే పిల్లల సమగ్ర అభివృద్ధి ఎలా సాధ్యం? కారణం ఏదైనా ఉపాధ్యాయులు పిల్లల పట్ల అభిమానం, ఆప్యాయత, ప్రేమ, కరుణ చూపడం లేదనే విమర్శ ఉంది. ఉపాధ్యాయుల మధ్యనూ సహకారం, సమన్వయం అవసరం.

మంచి నాయకత్వం, మార్గదర్శకత్వం ద్వారా పాఠశాలలో ఆత్మీయ మానవ సంబంధాలు నెలకొనాల్సిన అవసరం ఉంది.

**5. బడికి – సమాజానికి సంబంధాలు నెలకొల్పడం:**

బడి సమాజంతో మమేకమై, సహకారాన్ని పొందవలసిన అవసరం ఉంది. సమాజం అనగా కేవలం పిల్లల తల్లిదండ్రులేకాదు. మిగతా అందరూ వస్తారు. సమాజంలోని సేవాదృక్పథం గలిగిన వ్యక్తుల సహకారం తీసుకోవాలి. అదే విధంగా బడిలో జరిగే కార్యక్రమాలు, పిల్లల గుణాత్మకత గురించి సమాజానికి తెలియజేయాలి. గ్రామంలో జరిగే ఉత్సవాలు, జాతరలు, పండుగ లాంటి వాటిలో ఊరంతా ఎలా పాల్గొంటారో బడిలో జరిగే కార్యక్రమాలలో కూడ అందరూ పాల్గొని, బడికి సహకారం అందించాలి.

**పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, పిల్లల భాగస్వామ్యం పెంచడానికి అవకాశాలు, వ్యూహాలు**

- ☞ చురుకుగా వినడం, ప్రతిస్పందించడం.
- ☞ విమర్శనాత్మకంగా, సృజనాత్మకంగా ఆలోచించడం.
- ☞ మౌఖిక, లేఖన రూపాల్లో భావప్రసారం చేయడం.
- ☞ వివాదాలకు తెరదించడం, మధ్య వర్తిత్వం చేయడం.
- ☞ సమస్యాపరిష్కారం, నిర్ణయాలు గైకొనడం.
- ☞ లక్ష్యాలను నిర్ణయించుకోవడం, కార్యాచరణ ప్రణాళిక తయారుచేయడం.

## ప్రధానోపాధ్యాయుడు - మేనేజరా లేదా నాయకుడా? *(Headmaster - Manager or Leader)*

నాయకుడు కొంతమంది వ్యక్తులను ఒకదగ్గరకి చేర్చి, వారికి తగిన పనిని నిర్దేశించి, ఆ లక్ష్యాన్ని సాధించేందుకు కృషిచేసేవాడు. నాయకుడు అనేవాడు ఇతరులను ప్రభావితం చేయగలిగే స్థితిలో ఉంటాడు. నాయకుడు అనేవాడు ఎంత నైపుణ్యం గలిగిన పనినైనా, సభ్యుల సహకారంతో సునాయాసంగా పూర్తిచెయ్యగలుగుతాడు. నాయకుడు పనిని బట్టి తన నాయకత్వ లక్షణాలను మార్చుకుంటాడు. ఇతడు ప్రతి పనిని ముందుండి నడిపిస్తాడు. నాయకునికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుంది. మేనేజర్ కింద కొంతమంది వ్యక్తులు పనిచేస్తారు. పనిలో కొత్తదనం ఉండదు. నిర్దేశించిన పనిని తక్కువ వ్యవధిలో పూర్తిచేయాలన్న తపన ఉంటుంది. మేనేజర్ ప్రతి పనికి మెదడు ఉపయోగిస్తాడు. ఇతడు తొందరగా ప్రతిస్పందిస్తాడు. ఇప్పుడు కింది చెక్‌లిస్ట్‌ను పూరించండి. మీరు నాయకుడా లేక మేనేజరా అన్న విషయాన్ని మీరే నిర్ణయించుకోండి.

**చెక్‌లిస్ట్:**

| | | 1 | | 2 |
|---|---|---|---|---|
| 1. | నేను ప్రతి పనిలో దీన్ని కోరుకుంటాను | మార్పు | / | స్థిరత్వం |
| 2. | పాఠశాల కార్యక్రమాలు ఇలా చేస్తాను | ముందుండి నిర్వహిస్తాను | / | ఆదేశిస్తాను |
| 3. | పాఠశాలలో మీ తోటివారిపై మీ అభిప్రాయం | సహభాగస్వాములు | / | అనుసరించేవారు |
| 4. | ప్రతి పనిని ఈ వ్యవధిలో పూర్తిచేస్తాను | తక్కువ కాలంలో | / | నిర్దిష్ట కాలంలో |
| 5. | నేను ఇలా పనిచేస్తాను | స్వయం నిర్ణయాలతో | / | నియమాలకు లోబడి |
| 6. | ఏదైనా ఒక పనిని నీవు ఎలా చేస్తావు? | ఇతరుల సహాయం తీసుకుంటాను | / | సొంతంగా |
| 7. | ప్రధానోపాధ్యాయుడిగా ఒక పనిని దేనికోసం చేస్తావు? | లక్ష్య సాధనకోసం | / | పై అధికారుల ఆదేశాల కొరకు |
| 8. | నిర్దేశించిన పనిని నీవైతే ఎలా చేస్తావు? | అనవసరమైన వారిని భాగస్వాములను చేయడంతో | / | నియమాలకులోబడి |
| 9. | ఒక పనిలో విజయం సాధిస్తే ఆ గొప్పతనాన్ని ఎవరిదిగా భావిస్తావు? | అందరిదిగా భావిస్తాను | / | నాదిగా తీసుకుంటాను |
| 10. | పనిలో అపజయం కలిగితే నీ స్పందన. | బాధ్యతను నేనే తీసుకుంటాను | / | దీనితో సంబంధం ఉన్నవారిని కూడా భాగస్వాములను చేస్తాను |
| 11. | ఒక పెద్ద పనిలో రిస్క్ వస్తే నీవు ఏంచేస్తావు? | స్వీకరిస్తాను | / | సాధ్యాసాధ్యాలపై ఆలోచిస్తాను |
| 12. | ఎప్పటికప్పుడు నీవు దేనికి సిద్ధపడతావు | కొత్తదనం | / | ఉన్నదాన్ని సరిదిద్దడం |
| 13. | పాఠశాలలో సమస్య వచ్చినప్పుడు నీవైతే ఎలా వ్యవహరిస్తావు? | నివారణకు కృషిచేస్తాను | / | నియమాలకు లోబడి వ్యవహరిస్తాను |
| 14. | నీవు చేసే పనిలో ఏమి కోరుకుంటావు? | లక్ష్యాల సాధన | / | తక్షణ ఫలితాలు |
| 15. | సాధించిన అనుభవాల ఫలితాల గురించి. | విశ్లేషించుకుంటూ ముందుకు వెళ్తాను | / | సంతృప్తి చెందుతాను |

- పై పట్టికలో మీరిచ్చిన సమాధానాలను పరిశీలించండి.

- 1వ కాలంలో ఉన్న సమాధానాలు ఎన్ని టిక్కుపెట్టారో లెక్కించండి.
- 2వ కాలంలో ఉన్న సమాధానాలలో ఎన్ని టిక్కుపెట్టారో లెక్కించండి.
- ఏవి ఎక్కువగా ఉన్నాయో చూడండి.
- 1వ కాలంలో 10 కంటే ఎక్కువగా ఉంటే మీరు Leader.
- 2వ కాలంలో 10 కంటే ఎక్కువగా ఉంటే మీరు Manager.
- మరి మీరెవరో చెప్పండి.

నాయకునికి, మేనేజర్‌కు లక్షణాలలో కొంత వ్యత్యాసం ఉంటుంది. అదేంటో చూడండి.

| నాయకుడు | మేనేజరు |
|---|---|
| ❖ సృజనాత్మక లక్షణాన్ని కల్గి ఉంటాడు. | ❖ నిర్వహణ లక్షణాన్ని కలిగి ఉంటాడు. |
| ❖ అభివృద్ధి పథంలో ఆలోచిస్తాడు. | ❖ ఉన్నదాన్ని సక్రమంగా నిర్వహించడంపై దృష్టి పెడతాడు. |
| ❖ పనిచేసే వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తాడు. | ❖ వ్యవస్థకు, నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తాడు. |
| ❖ నమ్మకాన్ని పెంచుతాడు. | ❖ తాత్కాలిక లక్ష్యాలపై దృష్టిపెడతాడు. |
| ❖ దీర్ఘకాలిక లక్ష్యాలపై దృష్టి పెడతాడు. | ❖ ఏమిటి? ఎందుకు? అనే ప్రశ్నలనడుగుతాడు. |
| ❖ ఎప్పుడు, ఎలా అనే ప్రశ్నలతో విషయాన్ని రాబడతాడు. | ❖ నియమాలకు లోబడి పనిచేస్తాడు. |
| ❖ మనుషులతో సంబంధాలను పెంచుకుంటూ పనిచేస్తాడు. | ❖ ఆదాయ వనరుల పట్ల ఆసక్తి కల్గి ఉంటాడు. |
| ❖ సామర్థ్యాలను గౌరవిస్తాడు. | ❖ ఎత్తుగడలను నేర్పాలనుకుంటాడు. |
| ❖ విలువలను పెంపొందిస్తాడు. | ❖ వ్యవస్థ కోసం పనిచేస్తాడు. |
| ❖ భవిష్యత్తు లక్ష్యాలను సాధించే దిశగా పనిచేస్తాడు. | ❖ ఊహించడానికి అవకాశమిస్తాడు. |
| ❖ దిశ నిర్దేశాన్ని అభివృద్ధి పరుస్తాడు. | ❖ మార్పును బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తాడు. |
| ❖ మార్పును ఆహ్వానిస్తాడు. | ❖ అనవసరమైన రిస్క్ తీసుకోడు. |
| ❖ అందరిలో నూతనత్వాన్ని మార్పును తీసుకువచ్చే దిశగా పనిచేస్తాడు. | |
| ❖ దేనికీ వెనకడుగు వేయడు. | |

తరగతిలో ఉపాధ్యాయుడు, పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు, మండలానికి మండల విద్యాధికారి నాయకత్వం వహించాలి. పిల్లలు గుణాత్మక విద్యను పొందేలా చేయడానికి నాయకులుగా వ్యవహరించాలి. ఐతే పాలనాపరమైన అంశాల్లో, కొన్ని సందర్భాలలో నియమనిబంధనలను అమలు పరచడంలో మేనేజర్‌గా కూడా వ్యవహరించాలి. ఇందుకోసం దార్శనికత కల్గిఉండడం, ప్రణాళిక తయారీ, అమలు, మానిటరింగ్ విశ్లేషణ, ఫలితాలసమీక్ష, మూల్యాంకనం వంటి కార్యకలాపాలను నాయకుడిగా, మేనేజరుగా అమలుపరచి మంచి ఫలితాలు సాధించాలి.




**నాయకత్వ రకాలు *(Types of Leadership)***

**నాయకుడంటే...**

ఒక సంస్థ / వ్యవస్థలో తాను నిర్ణయించుకున్న లక్ష్యాలు చేరడానికి ప్రణాళికతో, అందులో భాగస్వాములైన వ్యక్తులను కలుపుకుంటూ వారి సామర్థ్యాలను లేదా వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, ప్రోత్సహిస్తూ లక్ష్యసాధన దిశగా నడిపించేవాడే నాయకుడు.

ఈ కింది సన్నివేశాలను పరిశీలిద్దాం!

**సన్నివేశం-1 :**

పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులందరితో సమావేశం ఏర్పాటుచేశాడు. రాబోయే వార్షికోత్సవం సందర్భంగా ఎలాంటి కార్యక్రమాలు చేయాలో చర్చించాడు. ఉపాధ్యాయులు కూడా తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. వాటి నన్నింటిని స్వీకరించి ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో నిర్వహించే వార్షికోత్సవం విజయవంతం కావాలని అందరికీ బాధ్యతలు అప్పగించాడు.

**సన్నివేశం-2 :**

ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటుచేశాడు. పాఠశాలకు మంజూరైన నిధులను ఏవిధంగా ఖర్చు చేయాలో చర్చించారు. అందులోంచి ఓ ఉపాధ్యాయుడు Sports Material కి డబ్బులను వినియోగిద్దాం అని అనగానే నిబంధనల ప్రకారం ఆటవస్తువులు కొనటానికి లేదు, కాబట్టి ఈ నిధులను నిబంధనలకు లోబడే ఖర్చు చేయాలని ప్రధానోపాధ్యాయుడు స్పష్టంగా తెలియజేశాడు.

**సన్నివేశం-3 :**

ఒక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. వచ్చే నెలలో DEO గారు Inspection కి వస్తున్నారు కావున విద్యార్థులకు అన్ని విషయాలు వచ్చేలా చూడాలని, ఏ విద్యార్థిని లేపి ఏది అడిగిన అన్ని చెప్పగలిగేలా చెయ్యాలని సూచించాడు. అందులోంచి ఓ ఉపాధ్యాయుడు లేచి నా తరగతిలో పిల్లలకు సరిగా చదవడం రాయడం రాదు, ఇంత తొందరగా విద్యార్థులను తయారుచేయమంటే ఎలాగ సార్? అనగానే ప్రధానోపాధ్యాయుడు నాకదంతా తెలియదు నెల రోజుల లోపు విద్యార్థులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించాడు.

**ఆలోచించండి:**

పై సన్నివేశాలను పరిశీలించిన తర్వాత ఏయే సన్నివేశాలలో ఎలాంటి నాయకత్వాన్ని వహించారో తెలియజేయండి.

## నాయకత్వ రకాలు

నాయకత్వం ప్రధానంగా మూడు రకాలుగా ఉంటుంది.

1. **నిరంకుశ నాయకత్వం (Autocratic Leadership)**
   - నిర్ణయాలు తీసుకొని అమలు చేయిస్తాడు.
   - పై స్థాయిలో ఉండి నిర్ణయాలు తీసుకుంటాడు కాబట్టి మిగతా ఉద్యోగుల సూచనలు పట్టించుకోడు.
   - ఇలాంటి నాయకత్వంలో తోటివారి అభిప్రాయాలకు (group opinion) తావుండదు. సమూహంలో వ్యక్తుల అనుభవాలు, సృజనాత్మకత ప్రదర్శించుటకు అవకాశం ఉండదు.
2. **ఉద్యోగస్వామ్య నాయకత్వం (Bureaucratic Leadership)**
   - నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు ఉంటాయి.
   - సిబ్బంది ఖచ్చితంగా నిబంధనలకు లోబడే పనిచేయాల్సి ఉంటుంది.
   - ఎక్కువ మంది సిబ్బంది పనిచేస్తున్న చోట నియంత్రించడానికి.
3. **ప్రజాస్వామ్య నాయకత్వం (Democratic Leadership)**
   - నిర్ణయం తీసుకునే ముందు మిగతా సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.
   - చేస్తున్న పనికి బాధ్యత వహించడం వల్ల వారిలో నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి.
   - వేరే నాయకత్వంతో పోలిస్తే ఈ నాయకత్వంలో పని కొంత నెమ్మదిగా జరుగుతుంది.
   - ఒక నాణ్యతతో కూడిన పనిని చేయగల్గుతారు.




## పాఠశాల నాయకత్వం - ప్రభావం *(Implications of School Leadership)*

పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు లేదా తరగతిలో ఉపాధ్యాయుడు చాలా ముఖ్యమైన వ్యక్తులు. వారు ఆదర్శంగా ఉంటూ సమస్యా సాధనలో ముందుండాలి. మిగతా వారిని ప్రభావితం చేస్తూ పనిచేయించుకోవాలి. వారిచేత పనిచేయించుకోవాలంటే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండటం అవసరం. వివిధ సందర్భాలలో విభిన్నమైన నాయకత్వ లక్షణాలను ప్రదర్శించి పాఠశాల నిర్వహణను చక్కదిద్దాల్సిన అవసరం ఉంది.

✦ ప్రధానోపాధ్యాయుడు / ఉపాధ్యాయుడు Autocratic Leadership (నిరంకుశ నాయకత్వం) ఏ సందర్భంలో ప్రదర్శించాలంటే...

- ఉపాధ్యాయులు / పిల్లలు గైర్హాజరు సమస్య ఎక్కువగా ఉన్నట్లయితే ఖచ్చితంగా సమయపాలన పాటించేలా ఆదేశాలివ్వడం.
- పాఠశాలలో క్రమశిక్షణ కోసం ఏర్పరచుకున్న నిబంధనలు అమలు పరచడం.
- పై అధికారుల నుంచి వచ్చిన ఆదేశాలు అమలు పరచడం.
- పాఠశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు బాధ్యతలు అప్పగించడం.

✦ పాఠశాలలో ఉద్యోగస్వామ్య నాయకత్వం ప్రదర్శించాల్సిన సందర్భాలు:

ముందే రూపొందించుకున్న నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. మిగతా ఉద్యోగుల సలహా సూచనలకు ఆస్కారం ఉండదు. కావున ఈ సందర్భంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని ప్రదర్శించాల్సి ఉంటుంది.

- నిధులు వినియోగిస్తున్నప్పుడు పాఠశాలలో మిగతా ఉపాధ్యాయులతో చర్చించడం జరుగుతుంది. కానీ, నిబంధనల మేరకే ఖర్చు చేయడం జరుగుతుంది.
- మధ్యాహ్నభోజనం అమలు పరచడం కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా చేయడం.
- సిలబస్‌ను పూర్తిచేయడం.

✦ ప్రజాస్వామ్య నాయకత్వం ప్రదర్శించే సందర్భాలు:

ఒక నిర్ణయం తీసుకునే ముందు తన సహఉద్యోగులతో చర్చించి నిర్ణయం తీసుకోవడం, తీసుకున్న నిర్ణయాలు అమలు పర్చుటకు అందరికీ బాధ్యతలు అప్పగించడం. క్రమం తప్పకుండా వాటిని సమీక్షిస్తూ, అవసరమైతే మార్పుచేస్తూ వాటి సాధనకు కృషి చేయడం జరుగుతుంది.



# 15. సమయ సద్వినియోగం

- డా॥ వి. బ్రహ్మారెడ్డి

"ఎంత పనుందండీ బాబూ, రోజుకు 36 గంటలున్నా చాలేట్లు లేదండి!" అనే వాళ్లను ఎంతమందిని చూడలేదు మీరు! అంటే ఆ 36 గంటల ఆసామి కోసం భూమి తన చుట్టూ తాను నెమ్మదిగా తిరగాలన్న మాట!

అయ్యా! అందరికీ ఉండేది ఆ 24 గంటలే. దాన్ని సద్వినియోగం చేసుకోవటానికే ఈ క్లాసు చెప్తున్నాను. డబ్బూ, ఆస్తులూ, వస్తువులూ దాచుకొని నెమ్మదిగా కొంతకాలం తర్వాత ఉపయోగించుకోవచ్చు. "కాలాన్ని" అలా దాచుకొని ఎప్పుడో నెమ్మదిగా ఉపయోగించుకోవడం వీలుకాదు.

**దాచుకొన్నప్పుడే వాడుకోవాలి 'కాలాన్ని' ...**

ఉపయోగం తక్కువున్న పనికి బదులు, ఉపయోగం ఎక్కువున్న పనికి ఆ సమయాన్ని వాడాలి. చేయాల్సిన అరడజను పనుల్లో ఏదిముందో తేల్చుకోవాలన్నమాట. (first things first)

**1. ఎలా? ఎలా?? ఎలా??? (Time Table Analysis)**

**ఆట:**

మీరందరూ తెల్లకాగితాలు తీసుకోండి. ఉదయం నిద్రలేచింది మొదలు 24 గంటల పాటు – మరుసటి రోజు నిద్రలేచే దాకా ఏమేం పనులు చేస్తారో, ఎంత సమయం ఖర్చు చేస్తారో దినచర్య రాయండి.

**ఉదా :** నిద్ర మేలుకోవటం ఉదయం 6.00 గంటలకు

| | |
|---|---|
| 1. కాలకృత్యాలు | 6.00 గం.ల నుండి 7.00 గం.ల వరకు (1 గంట) |
| 2. పేపరు చదవటం | 7.00 గం.ల నుండి 8.00 గం.ల వరకు (1 గంట) |
| 3. టీ, టిఫిన్ | 8.00 గం.ల నుండి 9.00 గం.ల వరకు (1 గంట) |
| 4. పని | 9.00 గం.ల నుండి 2.00 గం.ల వరకు (5 గం.లు) |
| 5. భోజనం | 2.00 గం.ల నుండి 3.00 గం.ల వరకు (1 గంట) |
| 6. పని | 3.00 గం.ల నుండి 5.00 గం.ల వరకు (2 గం.లు) |
| 7. అలా ఫ్రెండ్స్‌ని కలిసి | 5.00 గం.ల నుండి 7.00 గం.ల వరకు (2 గం.లు) |

| | |
|---|---|
| 8. టీవీ | 7.00 గం.ల నుండి 9.00 గం.ల వరకు (2 గం.లు) |
| 9. భోజనం | 9.00 గం.ల నుండి 10.00 గం.ల వరకు (1 గంట) |
| 10. టీవీ | 10.00 గం.ల నుండి 12.00 గంల వరకు (2 గం.లు) |
| 11. నిద్ర | 12.00 గం.ల నుండి 6.00 గం.ల వరకు (6 గంటలు) |

**నిద్ర :**

పసి పిల్లలయితే 20 గం.లు అయినా నిద్రపోతారు. వయస్సు పెరిగే కొద్దీ నిద్ర అవసరము తగ్గుతుంది.

| | |
|---|---|
| 18 సం.రాల వయస్సు దాకా | 8 గంటల నిద్ర చాలు |
| 18 సం.రాల నుండి 25 సం.లు | 6 గంటల నిద్ర చాలు |
| 45 సం.ల పైన | రోజుకు 4 గంటలు నిద్ర చాలు |

దీనిని బట్టి మీకు ఎంత నిద్ర కావాలో తెల్చుకోండి.

మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకొంటే అది కూడా "నిద్ర" క్రిందనే జమ అవుతుంది. పని మధ్యలో 15 నిముషాలు విశ్రాంతి తీసుకుంటే ఆ పైన 8 గంటలు పని చేయవచ్చు. రోజులో 1 గంటను నిద్రనుంచి పనిలోకి మళ్ళించగల్గితే మీ పని సామర్థ్యము (output) విపరీతంగా పెరుగుతుంది.

**2. టైం మాట్రిక్స్:**

4 గడుల సమయపాలన చట్రం

| | **అత్యవసరం అయిన** | **అత్యవసరం కాని** |
|---|---|---|
| ముఖ్యమైన | అత్యవసరమైన ముఖ్యమైన ($Q_1$) | అత్యవసరం కాని ముఖ్యమైన ($Q_2$) |
| ముఖ్యం కాని | అత్యవసరమైన ముఖ్యం కాని ($Q_3$) | అత్యవసరం కాని ముఖ్యం కాని ($Q_4$) |

$Q_1$: **ముఖ్యమైనవి - అత్యవసరం అయినవి**

**ఉదా :** పరీక్ష రేపుంది. చదవాలి.

పరీక్ష = ముఖ్యమైనది

రేపు = అత్యవసరం అయినది

ఇలాగే నీ వృత్తికి సంబంధించినవి.

నీ శక్తి సామర్థ్యాలు పెంచుకోవటానికి ఉపయోగించేవి.

సెమినార్లు, వర్క్ షాపులు

ట్రైనింగు కార్యక్రమాలు ఈ గడిలో రాసుకోవాలి.

సంపాదనకు సంబంధించినవి.

$Q_2$: **ముఖ్యమైనవి - అత్యవసరం కానివి**

ఉదా : ఉద్యోగం ఇంటర్వ్యూకి 1 నెల తర్వాత పోవాలి

| | | |
|---|---|---|
| ఉద్యోగం | = | ముఖ్యమైనది |
| 1 నెల తర్వాత | = | అత్యవసరం కాదు |

ఇందులో ఏముండాలి?

- వ్యాయామాలు (ఆరోగ్యాన్ని పెంచేవి).
- ఉత్తేజం కల్గించి, ఆదర్శయుత జీవనం వైపు మళ్ళించే పుస్తకాలు చదవటం.
- జ్ఞాపక శక్తిని పెంచే ఎక్సర్‌సైజులు.
- భాషను అభివృద్ధి చేసుకునే కార్యక్రమాలు.
- మానవ సంబంధాలను పెంచుకోవటం.

$Q_3$: **అత్యవసరం అయినవి, కాని ముఖ్యం కానివి.**

**ఉదా:** మీ పట్టణములో ఈ రోజు సినిమా షూటింగ్ జరుగుతుంది. పోయిచూడాలి.

ఈ రోజు = అర్జెంట్

సినిమా షూటింగ్ = మీ లక్ష్యానికి ఏం సంబంధం?(ముఖ్యం కానిది)

ఉదా:

- రేపు మారబోయే సినిమా.
- టి.వి.లో సీరియల్.
- పిలవని గెస్టులను ఆదరించటం.
- కాలక్షేపానికి షాపింగ్.
- మొక్కుబడిగా పెళ్ళికి హాజరు కావాలి.

$Q_4$: **అత్యవసరమూ కాదు - ముఖ్యమూ కాదు**

ఉదా:

- అలా స్నేహితులతో తిరిగిరావటం.
- బేరాలాడటం.
- అభిమాన సంఘాల కార్యక్రమాలు.
- గారడీ చూడటం.
- ప్రమాదం జరిగితే ఆగి, తొంగిచూడటం (సాయం చేయటం కాదు).
- మామూలు సినిమాల, నవలల మీద చర్చ.
- నగలు, చీరల మీద చర్చ.
- హుసేన్ సాగర్ నీటి మీద నుంచి వచ్చే సువాసన భరితమైన (?) గాలి పీల్చుకుంటూ స్వీట్ నథింగులు చెప్పుకోవటం.
- రాత్రంతా క్రికెట్ చూడటం.

- పేకాడటం.
- ఫోన్‌లో గంటల కొద్దీ మాట్లాడటం (ఫోన్ ఇతరులదయితే రోజుల కొద్దీ)
- గంటల కొద్దీ పేపరు చదవటం.
- అనవసరపు వాదనలు.
- మేకప్ (ఎన్ని గంటలు!)
- తిట్టుకుంటూనే స్నేహితులతో షికారుకు పోవటం.

**$Q_1$** = నిర్ణయం వేగంగా తీసుకోవాలి. ఈ గడి ఎప్పుడు ఖాళీగా చూసుకోవాలి.

**$Q_2$** = వాయిదా వేయరాదు. ఈ గడిలోని పనుల్ని వాయిదా వేస్తే $Q_1$ (ఒకటవ) గడిలోకి వచ్చిపడ్తాయి. నిన్ను తరుముతాయి. మొత్తం సమయంలో ఎక్కువ భాగం ఈ గడికే కేటాయించాలి.

**కొన్ని పరిస్థితులు :**

ఎ) $Q_2$ ను తగ్గించుకుంటూ పోయిన వ్యక్తి జీవితంలో లక్ష్యాలు నిర్దేశించుకోలేదు. నిర్దేశించుకున్నా సమర్థవంతంగా చేరలేదు.

$Q_1$ కి ఎక్కువ సమయం కేటాయించి, నిండా నింపిన వ్యక్తికి మరో అర్జంటు పని వస్తే గిలగిల్లాడతాడు.
ఉదా: చాలా మంది కలెక్టర్లు ఈ సమస్యను ఎదుర్కొంటూ ఉంటారు. కాబట్టి $Q_1$ కి పరిమితమైన సమయం యిచ్చి, దాన్ని కూడా ఖాళీగా ఉంచుకోవాలి.

బి) $Q_3$ ను పెంచుకున్నవారు. ఎప్పుడూ పరుగెత్తుతూనే ఉంటారు. ఉపయోగమైన పని ఉండదు.




సి) $Q_4$ను విపరీతంగా పెంచుకున్న వారి జీవితం నిర్థకం.




డి) ఆదర్శమైన పద్ధతి : $Q_3$, $Q_4$ లను బాగా కుదించాలి. వీలయితే రద్దు చేసుకోవాలి. $Q_2$ ను బాగా పెంచుకోవాలి. $Q_1$ ను తగ్గించాలి. ఖాళీగా ఉంచుకోవాలి.




**3. ప్లానర్ ఉపయోగించటం :**

నెల ప్లానర్ అయితే నెలలో చేయాల్సిన పనులన్నీ ఒకేసారి కన్పడుతాయి. అలా ఏ రోజుకారోజు ప్లానర్ నీ ఎదురుగ్గా ఉండాలి. అయిపోయిన పనిని అయిపోయినట్లు కొట్టేయాలి.ఎంతోకొంత సాధించా మనే "భావం" వస్తుంది. వారం వారం ప్లానర్ కంటే నెలప్లానర్ చాలా ఉపయోగకరం. నీ పనిని నీ సెక్రటరీ రాసుకుంటూంటే రోజు ప్లానర్ కూడా వాడవచ్చు.

**4. కొన్నిసూచనలు :**

- కొత్త ప్రదేశంలో తిరిగి అడ్రస్సు కనుక్కో లేకపోవటం కంటే ముందే క్లియర్‌గా ప్లాను దగ్గరుంచుకోవాలి.
- మెలకువ రాగానే మంచం మీద నుంచి దిగాలి.
- ఫోన్ చేయబోయే ముందు ఏం మాట్లాడాలో పాయింట్లు రాసుకోవాలి.
- పనులన్నీ తలలో ఉన్నాయని భావించటం కాదు. వాటికొక కాగితం మీద రాయటంమంచిది.

*ప్రశ్నలు :*

1) అనుకోని అతిథులు వస్తే ఏం చేయాలి?

2) ఎక్కడయినా ఎదురు చూడాల్సి వస్తే ఏం చేయాలి?

3) నీ బాస్ తన ఛేంబర్‌కు పిల్చి కుళ్ళు జోకులు వేస్తూ, అక్కడే ఉంచితే ఏం చేయాలి?

4) కరెంటు బిల్లు 19 తేదీకి కట్టాలి. ఏ తేదీన కట్టితే మంచిది?

5) మానవ సంబంధాలను బాగా పెంచుకోవటమే సమయ పాలనలో కీలకమైనదంటారు. నిజమేనా?

**Role Model**

Our children are watching us all the time. They learn much more by what they see than what they hear. Moral science is never learnt from books, but by watching those who live around us. You have to show your children what to do instead of only telling them what to do. The world will follow your examples and not your advice. Freedom without responsibility is licentiousness. As much as you desire the freedom of your life, you have an equal or higher responsibility towards the next generation.

As a teacher, a boss, the pioneer in the industry, a parent, as the head of the family, one holding the government office… you, me and all of us have to live in ways that sets standards for others to follow. Think, talk, act, and live the way you want others to think, talk, act and live.



# 16. వ్యక్తిత్వ నిర్మాణం

– డా॥ వి. బ్రహ్మారెడ్డి

**1. పరిచయం:**

'సమాజం'లో మనుషులున్నారు. సమాజంలో సమస్యలూ ఉన్నాయి. అంటే మనుషులకు యిష్టం లేనివి ఇక్కడ ఉన్నాయన్నమాట. ఈ ప్రకృతిలో మనుషులే లేకపోతే సమస్యల గురించి మాట్లాడటం అనే పరిస్థితే రాదు.

వ్యక్తికి ఎదురయ్యే సమస్యలకు వ్యకులు తమ స్థాయిలో పరిష్కారం వెదకాలని చూస్తారు. అలవిగానప్పుడు యితరుల సాయం కోరుతారు. కాని సమాజంలో **"ఎక్కువ మందికి గల"** సమస్యల్లో దేన్నీ కూడా వ్యక్తి స్థాయిలో పరిష్కరించలేరు.అందుకే సమస్యను గుర్తించి, పరిష్కరించాలను కున్న భావసారూప్యం గల వ్యక్తులు ముందుకొచ్చి సంస్థలుగా మారుతారు.

ఈ సంస్థ సమస్య(ల)ను పరిష్కరించాలంటే దానికి నిర్ధిష్ట ఆశయం (లక్ష్యం). ఆదర్శము (దీర్ఘకాల లక్ష్యము/ అంతిమ లక్ష్యం)ఉండాలి. దాన్ని సాధించటానికి నియమాలూ, నిబంధనలూ ఉండాలి. ఎలా సాధించాలనే కార్యక్రమము (ప్రణాళిక) ఉండాలి. దీన్నంతా వివరించటానికికే 'సంస్థ నిర్మాణం' ఉద్దేశించబడింది.

దీంతో పాటు సంస్థలో పని చేసే/ చేయాలనుకునే వ్యక్తుల నిర్మాణమూ, అందులో భాగంగా వారి వ్యక్తిత్వ నిర్మాణమూ కూడా చాలా ముఖ్యమైన పనే.ప్రకృతిలో జీవపరిణామ పర్యవసానంగా వచ్చిన మనిషి వందల,వేల సంవత్సరాల పాటు తన ఆలోచనల్లో, తన పనిలో దొర్లిన తప్పొప్పులల్లోంచి తప్పులను తొలగించుకోవటం, ఒప్పులను స్వీకరించటం చేస్తూ వచ్చాడు.

జీవితాచరణలో సరైనవనీ,శక్తివంతమైనవనీ తేలినవాటినే 'శాస్త్రీయమై'నవి అంటాము. ఇవి సరైనవని తిరిగి తిరిగి ప్రయోగించి చూడగలము. ముందుగా ఊహించిన ఫలితాలు తిరిగి తిరిగిపొందగలము. ఉన్నదున్నట్లు చూసే ఆ దృష్టినే **"సరయిన"** లేదా **"శాస్త్రీయ"** దృష్టి అంటాము.

సంస్థ నిర్మాణంలో గానీ, వ్యక్తి నిర్మాణంలో గానీ సరయిన దృష్టి ఉండాలి. ఎలా ఉంటే మేలు జరుగుతుందో, ఎలా అయితే నష్టం జరుగు తుందో ఈ 'సరయిన దృష్టి' ఆధారంగానే చూడాలి.

**2. కరణాల శుద్ధి:**

**'కరణము'** అంటే పని **'త్రికరణ శుద్ధి'** అంటే మూడు పనులు శుద్ధంగా ఉండాలి. అని అర్థం.

'ఆలోచన' అనే పని

'మాట' అనే పని

'చేత' (కర్మ) అనే పని సరిగ్గా ఉండాలి. ఈ మూడు ఒకే రకంగా ఉన్నవారికి ఆందోళనా మనస్తత్వం ఉండదు.

**ఉదా :** తానెరిగిన విషయాన్నే సాక్ష్యం చెప్పాల్సి వచ్చిన వాడు 'ఏం చెప్పాలి?' అని పదేపదే గుర్తు చేసుకోవాల్సిన పని లేదు. 'ఏం జరిగిందో' అదే చెప్తాడు. ఎన్ని సార్లడిగినా అదే చెప్తాడు. దొంగ సాక్ష్యం చెప్పాలనుకున్న వాడు పదేపదే జ్ఞాపకం చేసుకోవాలి. ఆలోచనకూ, మాటకూ సంబంధం లేదిక్కడ.

మూడు కరణాలు ఒకే రకంగా లేనప్పుడు కనీసం 'మాట-చేత' అయినా ఒకే రకంగా ఉండేట్లు చూసుకోమంటారు పెద్దలు. దీన్ని **'ద్వికరణ శుద్ధి'** అంటారు. ఇది సమాజంలో గౌరవనీయ స్థితిలో ఉండటానికి ఇది తోడ్పడుతుంది. దీన్నే 'నిబద్ధత' అని కూడా (కమిట్‌మెంట్లు) అంటాము.

కాబట్టి వ్యక్తి నిర్మాణనికి తోడ్పడే మొదటి అంశము 'శాస్త్రీయ దృష్టి'.

రెండవది 'నిబద్ధత'. వీటి పునాదిలో వ్యక్తి నిర్మాణంలో ఉపయోగపడే అంశాలను చూద్దాం. వ్యక్తిలో

వ్యక్తిగత స్థాయిలో,
కుటుంబ స్థాయిలో,
సమాజ స్థాయిలో,
సంస్థ స్థాయిలో

ఇలా వివిధ స్థాయిలలో పరిశీలించవచ్చు. మనం మాట్లాడకోబోయే అంశాలు కొన్ని వివిధ స్థాయిలలో ఉపయోగపడ్తాయి.

నిబద్ధతలు ఎందులో ఉండాలి? ఆలోచనలో ఉండాలి. అది బయటి వారికి తెలియదు.

కాబట్టి బయటి వ్యక్తులు నీవిచ్చిన మాటనూ, నీ చేతనూ గమనించి నీకు నిబద్ధత ఉందో లేదో చూస్తారు. నిబద్ధత కల్గిన వ్యక్తిని **నమ్మదగిన వా**నిగా గుర్తిస్తారు.

'చేస్తానన్న **'పని'**ని చేయాలి.

**'సమయం'** చెప్తే పాటించాలి.

**'డబ్బు'** యిస్తానంటే ఇవ్వాలి.'

సాధారణంగా పై మూడింటి దగ్గర నిబద్ధతను చూస్తాము. సమాజంలో నిబద్ధత కలవాళ్ళు తమ విలువను పెంచుకుంటారు.

**3. జీవితానికి లక్ష్యం ఉండాలి? :**

ప్రతి పనినీ ఫలితాన్ని దృష్టిలో పెట్టుకునే చేస్తాము. హైద్రాబాద్ బస్ స్టాండ్‌లో నీ స్నేహితుణ్ణి చూశావు. 'ఇక్కడున్నావేంటిరా?' అన్నావు. విజయవాడ పోవాలని, వచ్చానంటాడు. కర్నూలు పోయే బస్సు ఖాళీగా ఉన్నా ఎక్కడు. విజయవాడ బస్సు రద్దీగా ఉన్నా దాన్నే ఎక్కుతాడు. చిన్న పని ప్రయాణం అనేది ఇలాంటి దానికే ఒక లక్ష్యం ఉంటే "జీవితాని"కి లక్ష్యం ఉండటం సరైందే కదా?

**4. లక్ష్యసాధనలో టెన్షన్ ఉండాలా? తృప్తి ఉండాలా? :**

లక్ష్యం సాధించబడ్డాక అందుకు ఉద్దేశించబడిన పని ఆగిపోతుంది. లక్ష్యం సాధించాక మనిషి తృప్తి చెందుతాడు. పరీక్షలు రాయటం లక్ష్యంగా గల విద్యార్థి 'బాగా రాశాననుకున్నాక' లక్ష్యం చేరాడు కాబట్టి తృప్తి చెందుతాడు. సంవత్సరమంతా టెన్షన్ పడి, పరీక్ష కాగానే తృప్తి పొందుతాడు.

'లక్ష్యం చేరాకనే తృప్తి' అని గాక, లక్ష్య సాధనా క్రమంలో పని చేస్తున్నంత సేపూ ఆస్వాదించగల్గటాన్ని అలవాటు చేసుకుంటే మరింత ఉపయోగం కదా!

ప్రతి పెద్ద పనిలో అనేక చిన్న పనులుంటాయి. వీటిని ఉపలక్ష్యా లంటారు. ప్రతి ఉపలక్ష్యమూ తృప్తి నివ్వాలి. ఇలా అలవాటు చేసుకున్న వ్యక్తి లక్ష్యం చేరాకే గాక, పని చేస్తున్నప్పుడు కూడా తృప్తి పొందుతాడు.

**5. పోల్చుకోవటం ఎంత అవసరం? :**

'పక్కింటి రాము చూడు' ఎంత బుద్ధిగా ఉంటాడో! నీవూ ఉన్నావు. ఎందుకూ? ఎప్పుడూ ఆటలు ఆటలూ అంటూ వీధుల్లో పడ్తావు". అనే తల్లి తండ్రులున్నారు.

ఈ రకం పోలిక అనర్థదాయకం. "నీలాంటి వ్యక్తి (అచ్చునీలాగే ఉండే వ్యక్తి) ప్రపంచంలో ఎక్కడా లేదు. గతంలో పుట్టను లేదు. భవిష్యత్తులో పుట్టే అవకాశమూ లేదు. "నీవు యునీక్" నీవు నీవుగా నిర్మాణం జరగటమే సరయింది. పోలికలతో ఒక మనిషిని ఎక్కువా చేయక్కర్లేదు. తక్కువా చేయక్కర్లేదు. పోలిక చేసుకోదల్చితే, పోటీ పడదల్చుకుంటే మనతో మనమే పోటీ పడాలి. "నిన్న ఎలా ఉన్నాను? నేడెలా ఉన్నాను? రేపెలా ఉండాలి?" అని వర్టికల్ కంపారిజన్ (నిలువు పోలిక) చేసుకుంటే లక్ష్యాల స్థాయిని పెంచుకుంటూపోవచ్చు.

అడ్డపోలిక (horizontal comparison) వలన న్యూనత (inferiority complex) వచ్చే అవకాశముంటుంది.

**6. అనుకూల మనస్తత్వం అవసరమా? :**

ప్రతి అంశాన్నీ అనుకూలంగా మల్చుకోవాలంటే ముందుగా మనకు అనుకూల మనస్తత్వం ఉండాలి. ఒక పని సానుకూలం కావాలంటే మన ప్రయత్నమేగాక యితర అంశాలు కూడా కలిసిరావాలి.

బోర్లాపడటానికి ప్రయత్నించే పసిబిడ్డ ఎన్ని సార్లయినా విఫలమై కూడా చివరకు బోర్లా పడ్తుంది. ముందుకెళ్ళటమే జీవలక్షణం. ఎన్ని అపజయాలు ఎదురయినా ప్రయత్నం మానరాదు. జరిగిందాన్ని గానీ, జరుగుతున్న దాన్ని గానీ, జరగబోయే దాన్ని గానీ మనం చూసే దృష్టే అనుకూలంగా ఉండాలి.

జరిగిందాన్ని గురించి పదేపదే బాధ పడటం వలన **"అపరాధ భావన"** వస్తుంది. జరగబోయేది ఎలా ఉంటుందో ననే ఆలోచన బలమైతే **"ఆందోళన"** వస్తుంది. అపరాధ భావన (నిన్న గురించి) ఆందోళన (రేపటి గురించి) – ఈ రెండు పనులూ ఈ రోజు చేస్తూ పోతే, ఈ రోజును కూడా పోగొట్టుకుంటాము. 'నిన్న' అనేది జరిగిపోయింది. దాని మీద మన అదుపు లేదు. రేపు ఇంకారాలేదు. దాని మీద కూడా మన అదుపు చాలా పరిమితం.

కాబట్టి మన అదుపులో ఉండేది 'నేడు' మాత్రమే. దీన్ని వృథా చేసుకోరాదు.

అలాగే ఒక పని మనం చేస్తే అది సవ్యంగా జరిగినా (అనుకున్నట్లు గానే జరిగినా), అపసవ్యంగా జరిగినా (అనుకున్నట్లు జరగక పోయినా) దాని ఫలితానికి మనమే బాధ్యత వహించాలి. మంచి జరిగితే మన ఖాతాలు వేసుకుని, చెడు జరిగితే ఎదుటి వారి ఖాతాలో వేయటం చేయరాదు.

**7. అపజయాల నెలా చూడాలి? :**

'జయం' (విజయం) అంటే లక్ష్యాన్ని చేరటం. అపజయం అంటే లక్ష్యాన్ని చేరకపోవటం. విజయాలకు పొంగిపోవచ్చు కావాలనుకుంటే. కాని అపజయాలకు క్రుంగిపోవటం సరయింది కాదు. అపజయాలనేవి విజయం చేరటానికి ప్రయాణించే దారిలో ఎదురయ్యేవే. ఇవన్నీ దాటాకే విజయం అందేది.

విజయాల బాటలో అపజయాలు మెట్లు (failures are stepping stones in success) అన్నది అందుకే. అపజయాలు విడిగా ఉండవు. ఆ మాట కొస్తే విజయాలలో అపజయాలు అంతర్భాగాలు.

ఎన్నిసార్లు క్రింద పడినా, సాలీడు గూడు అల్లటం ఆపదు. కాబట్టి విజయం మనం ఏర్పర్చుకున్న ఒక ప్రయత్నం చేయటం జీవ లక్షణం.

దీని ఆధారంగానే 'అర్జునా బాణం వెయ్యి'. నీ పని యుద్ధం చేయటమే. నీ పని నీవు చెయ్యి. ఫలితం నేను చూసుకుంటాను, అని కృష్ణుడు అర్జుననికి గీతోపదేశం చెప్పింది అందుకే 'తప్పులు చేయటం' అనే దాన్ని కూడా అపజయాల నేపథ్యంలో చూడవచ్చు. తప్పులు అస్సలు చేయనివాళ్ళు కనపడరు.

'జరిగిపోయాయి'. వాటికి బాధ పడటం అనవసరం. జరగాల్సింది చూడాలి అంతే. ఆ తప్పులు నీకేమి నేర్పించాయి అనేది అన్నింటి కంటే ముఖ్యం. చేసిన తప్పులు మరలా మరలా చేయకుండా ఉండాలంటే ఏం జరుగుతూ ఉన్నదనే సృహను అలవర్చుకోవాలి.

**8. వ్యక్తిత్వాన్ని నిర్ణయించే అంశాలు ఏవి? :**

వ్యక్తిత్వం/మూర్తిమత్వం ప్రతి వ్యక్తికీ ఉంటుంది. దాన్ని **యిష్టా యిష్టాలు** కొంత మేరకు నిర్ణయిస్తాయి. చుట్టూ ఉన్న **పరిస్థితులు** మరి కొంత నిర్ణయిస్తాయి. **వివేకం** కూడా నిర్ణయిస్తుంది. ఇది ముఖ్యమైనది.

వివేకం ఆధారంగా యిష్టాయిష్టాలను అదుపు చేసుకోవచ్చు. వివేకం ఆధారంగా పరిస్థితులను మార్చవచ్చు. కాబట్టి వివేకం మార్గదర్శిగా మన వ్యక్తిత్వాన్ని మనమే నిర్మించుకోవాలి. సరిదిద్దుకోవాలి. వివేకంలో ఏముంటాయి?

"ఏది సత్యం? ఏది అసత్యం?" అని జ్ఞానానికి సంబంధించిన విషయాలుంటాయి.

"ఏది సరయింది. ఏది సరయింది కాదు". అని ఆచరణకు సంబంధించిన విషయాలుంటాయి.

**9. కుతూహలమా? జిజ్ఞాసా? :**

కుతూహలము (ఉత్సుకత) మనుషులందరికీ గల సహజ లక్షణం. పిల్లల చేతికి ఏది దొరికినా నోట్లో పెట్టుకుంటారు. ప్రతిదాన్ని చేత్తో లాక్కోవాలని చూస్తారు. అదేందో చూడటమే అక్కడ పని

***మరి జిజ్ఞాస అంటే :*** – ఇది కూడా మానవ సహజాతాలలో భాగంగా వచ్చిందే అయినా, "అవగాహన ఆధారంగా 'ఫలానిది' తెలుసుకోవాలి అని తెలుస్తూ, 'అదెందుకు' తెలుసుకోవాలను కొంటున్నామో, **'తెలిసి'** ఉంటుంది. ఇప్పటి వరకు అదెంత తెలుసో, ఇంకెంత తెలుసుకోవాలో, తెలిసుంటుంది. ఇతర విషయాలను పట్టించుకోకుండా ఆ విషయం మీదే దృష్టి ఉంటుంది. తెలుసుకోవటం **స్పష్టత, తీవ్రత ఉంటే దాన్ని జిజ్ఞాస అంటాము.**

**10. స్వంత సంపాదన ఉండాలా? :**

పుట్టినప్పుడు స్వంతంగా గాలి తీసుకోవటం తప్ప మిగాతా అన్ని పనుల్లో ఆధార పడిన వాళ్లమే.

స్వంతంగా తినలేము.

కాలకృత్యాలు తీర్చుకోలేము.

బట్టలు వేసుకోలేము.

సంపాదించుకోలేము.

తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, చుట్టు ప్రక్కల వారి సాయంతో ఒక్కొక్కటీ నేర్చుకుంటాము. నేర్చుకోవటం సహజ లక్షణం. ఒక్కో అంశంలో స్వతంత్రులమయ్యే కొద్దీ యితరుల సాయం నిరాకరిస్తాము. స్వంతంగా తినగల్గాక, అమ్మా నాన్నలతో ముద్దలు కలిపి పెట్టించుకోము. (ఎప్పుడన్నా సరదాకా పెట్టించుకోవచ్చు గాని)

- స్వంతంగా స్నానం చేయటం నేర్చుకున్న 3 సంవత్సరాల పిల్లవాడు కూడా, తన తల్లిని బాత్‌రూంలోకి రానివ్వడు.
- చిట్టచివరగాస్వతంత్రులం అయ్యేది "సంపాదన" విషయంలో.
- స్వంత సంపాదన వలన.... స్వంతంగా బ్రతకటానిగ్గానీ, ఎవరినయినా బ్రతికించటానిగ్గానీ ఆధారమవుతుంది.
- స్వంతంగా సంపాదించిన దాని మీదప్రేమా,గౌరవం ఉంటాయి.
- స్వంత సంపాదన ఆధారంగా జీవితాకాంక్షలు నేరవేర్చు కోగలము.
- వరకట్నం వద్దనుకునే వారికి స్వంత సంపాదన ఆధారమవు తుంది.
- స్వతంత్ర మనస్తత్వమూ, గుర్తింపూ వస్తాయి. స్వంత సంపాదన లేకపోతే తల్లితండ్రుల మీదో, పెళ్ళయినాక మామగారి మీదో ఆధారపడాలి. ఆధారపడిన వారు దీర్ఘకాలంలో బానిస మనస్తత్వం పొందే అవకాశం ఉంది.

మానవ సంబంధాలలో డబ్బు సంబంధాలు తగ్గి, ప్రేమాభిమానాలకు పెద్ద పీట వేయాలంటే ముందు స్వంత సంపాదన ఉండాలి.

స్వంత సంపాదన లేకుండా పెళ్ళిచేసుకుని మరొకర్ని జీవితంలోకి ఆహ్వానించటం సరయింది కాదేమో గమనించండి.

**11. చదవటమా? అధ్యయనమా? :**

**"చదవటం"** పూర్తయ్యాక, ఆ చదివిన దాంట్లో సారాంశం మాత్రమే గుర్తుంటుంది. కొంత కాలానికి అది కూడా మర్చిపోతాము.

**"అధ్యయనం"** మనం యిష్టపడి చేస్తాము. ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటాము. జీవితంలో ఉపయోగించుకోటానికీ, యితరులకు ఉపయోగపడ్డటానికీ అధ్యయనం చేస్తాము. మొత్తం అర్థాన్నిరాబడ్తాము. రచయిత వ్యక్తం చేసిన విషయాన్ని మనకు రిలేట్ చేసుకుంటాము. మనం అంగీకరించేవి. అంగీకరించనవి. పట్టించుకోనక్కర్లేనివి. గమనించి గుర్తుంచుకుంటాము.

సిద్ధాంత గ్రంథాలూ, మన వృత్తికి సంబంధించినవీ అధ్యయనం చేయాలి. కథలో, నవలలో వార్తలో అయితే కేవలం చదివినా చాలు (చాల సందర్భాంలో).

**12. ప్రేమ సంగతేంటి? :**

యుక్తవయస్సు వచ్చిన వాళ్ళకు ఎదుటి సెక్స్ మీద ఆసక్తి కల్గటం, ఆకర్షణ కల్గటం సహజం.ఈ ఆకర్షణే లేకపోతే మానవ జాతి అంతరించి పోతుంది. దీన్ని 'ఉండకూడదు' అనరాదు. జంతువులు అయితే ఆకర్షణ దగ్గర ఆగిపోయినా ఫర్వాలేదు. మనుషులు ఆకర్షణ కంటే యింకొంత ఎదిగి ఆకర్షణ ఆధారంగా ప్రేమను సాధించటం అవసరం.

ఆకర్షణలో "నాకేమి వస్తుంది?" అనేది ప్రధానం. 'ప్రేమ'లో నాకేమి వస్తుందితోపాటు నీకేమి యివ్వగలను? అనే అంశం కూడా ఉంటుంది.

సంబంధాలు డబ్బు / వ్యాపార సంబంధాలుగా మారాక ప్రేమ బలం తగ్గిపోవటం చూస్తున్నాము.

ప్రేమ అంటే విస్తృత రూపంలో చూస్తే అది ప్రేయసి / ప్రియుడు (భార్య / భర్త) దగ్గర ఆగదు.

- పిల్లల మీద
- తల్లి తండ్రుల యెడలా

- బలహీనుల మీదా
- దేశం మీదా
- సమస్త మానవాళి మీదా
- జంతువుల యెడలా
- ప్రకృతి ఎడలా... యిలా వివిధ రూపాల్లో ఉంటుంది. ఆకర్షణ ప్రేమ పర్యవసానాలు చివరకు తృప్తి కల్గటమే లక్ష్యాలుగా ఉంటాయి.

**13. పగ సాధించటం :**

సినిమా కథల్లో యిదొక ముఖ్యమైన దినుసు.

తనకు నష్టం చేసిన వారి మీద పగ సాధించాలనే భావం చాలా మందిలో ఉంటుంది. ఆహార సంపాదన, మైధునం, రక్షణ అంశాల్లో అప్పటికప్పుడు తిరగబడటాన్ని సహజాతం క్రింద చూడాలి. దాన్ని గుర్తు పెట్టుకొని ఆ తర్వాత కొంత కాలానికి ప్రదర్శించే వ్యతిరేక ప్రవర్తననే పగ అంటున్నాము.

చాలా సార్లు పగసాధించలేము. ఇంకొన్ని సార్లు పగ సాధించటం అనవసరం. దాని బదులు ఆ 'శక్తి'ని నిర్మాణాత్మకంగా వాడుకుంటే మనకుపయోగకరం.

**ఉదా :** 200 సంవత్సరాలు మన దేశాన్ని దోచుకున్న బ్రిటీష్ వారి మీద మీకు పగ ఉంది. దేశాన్ని దోచుకున్న వాళ్ళు చచ్చిపోయారు. ఇప్పుడున్న బ్రిటీష్ వారు ప్రత్యక్షంగా దోపిడీలో భాగం కాలేదు. బ్రిటీషు వారి మీద పగ తీర్చుకోవటం అందువలన సాధ్యం కాదు. అనవసరం కూడా.

ఆ'శక్తి'ని **"మన కాళ్ళ మీద మనం ఆధారపడాల"**'నే వైపు మార్చు కుంటే మనకు లాభం. దేశానికీ లాభం.

**14. ప్రశ్నించే ధోరణి :**

**"ప్రతి దాన్నీ ప్రశ్నించు"** అనేది పిల్లల నుంచి నేర్చుకోవాల్సిన ప్రథమ అంశం.పిల్లలు ప్రశ్నించితే బాగానే ఉంటుంది. వాళ్ళ ప్రశ్నలకు జవాబులు తట్టటం **"ప్రశ్న ప్రగతికి మూలం"** మనకు ఎప్పుడు ఆగిపోతుందో, అప్పుడు మనకు చికాకు మొదలవుతుంది.

మనకు జవాబు రావటం లేదంటే అర్థం ఏంటంటే,**"జవాబు నేర్చుకో"** అని ఆ ప్రశ్న మనల్ని వెంట పడ్తుందన్నమాట.

ఎప్పుడూ ప్రశ్నలేనా? (ఎప్పుడు అడిగాడు ఆ పిల్లవాడు?) అని కసురు కుని చివరకు మనలాగా ప్రశ్నలు వేసుకోవటాన్ని పిల్లలుకూడా మానేసి, త్వరగా పెద్దలుగా మారటానికి సాయం చేస్తాము. అప్పుడు మనకు తృప్తిగా ఉంటుంది.

**"ప్రశ్న ప్రగతికి మూలం"** మొత్తంగా శాస్త్రజ్ఞులపనంతా ప్రశ్నతోనే మొదలవుతుంది. ప్రశ్న లేకపోతే 'జవాబు' కోసం ప్రయత్నమే మొదలు కాదు.

తెలుసుకోవటానికి మూలం ప్రశ్న.ప్రశ్నించే వాళ్ళే ప్రపంచాన్ని నడిపించ గలరు. ఊరుకుండే వాళ్లు ఎప్పుడూ ఊరికే ఉంటారు.

**15. సర్వజ్ఞులంటే ఎవరు? :**

సర్వ = అంతా

జ్ఞ = తెలిసి ఉండటం

"నాకంతా తెలుసు"

"నాకు తెలియందంటూ ఏదీ లేదు"

"నాకు ఆ మాత్రం తెలియదా"?

"నాకే తెలియదంటానా?" – ఇలా ఉంటాయి సవాళ్ళు.

అన్నీ తెలిసిన వాళ్ళు ఏ కాలంలోనూ లేరు. ఉండటానికి వీలు లేదసలు. తెలియని వాడు భయపడ్తాడు. కొంత తెలియగానే అంతా తెలుసని విర్రవీగుతారు. తెలిసే కొద్దీ ఎదిగే వాడయితే, తనకెంత తక్కువ తెలుసో అర్థమవుతుంది. ఆ మనస్తత్వమే మనిషికి **"నమ్రత"**ను అందిస్తుంది.

"ఎదిగే కొద్దీ ఒదగమని మొక్క నీకు చెప్తుంది అంటే అర్థం అదే."

**16. కృతజ్ఞత చూపటం :**

మనషులలో స్వార్థం ఒక బలీయమైన సహజాతం. సహజ లక్షణం. సహజ లక్షణాలలో దేన్నీ సున్నా చేయలేము. శిక్షణ ద్వారా ఉన్నదాన్ని పెంచగలము లేదా తగ్గించగలము. రద్దు మాత్రం చేయలేము.

"కృతజ్ఞత చూపటం మనిషి సహజ లక్షణం కాదు. దాన్ని మనం నేర్పాలి.

ఇతరులకు సాయం చేస్తే కృతజ్ఞత ఆశించవద్దు.మరెందుకు సాయం చేశావు? సాయం చేసేటప్పుడు నీకు తృప్తి కల్గింది కదా! నీవు చేసిన పనికి ఫలితం వచ్చిందిగా మరి. ఇంకా కృతజ్ఞత ఆశించటమెందుకు?

అదే సమయంలో నీకెవరన్నా సాయం చేసే కృతజ్ఞత చూపించు. కృతజ్ఞత చూపించని వారి మీద కోపం రావటం. పగ కల్గటం నీ సమయం వృధా కావటానికి దారి తీస్తాయి.

**17. అంతర్గత బలాలు ఏంటి? :**

మనిషి లోపల కొన్ని బలాలుంటాయి.

మనిషి వెలుపల కొన్ని బలాలుంటాయి.

**డబ్బు, బంగారము, ఆస్తులు, వస్తువులు** మనకు వెలుపల ఉంటాయి. వీటిని దొంగలు ఎత్తుకుపోగలరు.మనం చనిపోయే దాకా మన వెంటరావు. వీటిని పంచితే తరిగిపోతాయి. ఇవి పెరగాలంటే విపరీతంగా పనన్నా చేయాలి. లేదా ప్రక్క వారిని దోచాలి. వీటి ఆధారంగా లోపలి బలాలను సంపాదించుకోగలమనే భరోసా లేదు.

**విద్య, విజ్ఞానము, నైపుణ్యాలు, మంచి విలువలు** మనకు లోపల ఉంటాయి. ఇవి జీవితాంతం మన వెంటే ఉంటాయి. ఎవరూ దొంగిలించ లేరు. పంచితే పెరుగుతాయి. పెరగాలంటే పంచాలి. వీటి ఆధారంగా వెలుపలి బలాలను సంపాదించుకోగలం.

వెలుపలి బలాల అవసరం లేదనికాదు చెప్పేది.వాటికంటే లోప లుండేవి ఎక్కువ బలమైనవి.ప్రయోజనకరమైనవి అని చెప్పటానికే ఇదంతా.

**18. చెంఘీజ్ ఖాన్ సూత్రం అంటే ఏమిటి? :**

- **సమస్య ఎదురయితే దాన్ని నివారించటానికి శాయశక్తులా కృషి చేస్తాను. ఇక తప్పదనుకుంటే, చావోరేవో తేల్చుకుంటాను" అన్నాడు చెంఘీజ్ ఖాన్.**
- పిల్లిని ఒక గదిలో వేసి తరిమితే పారిపోవాలి అని చూస్తుంది. అదే పనిగా తరిమితే, ఇక పారిపోటానికి దారిలేదని తెలిస్తే, తిరగబడ్తుంది. పిల్లిఎంత? దాని బ్రతుకెంత అదికూడా తిరగబడ్తుంది.
- ఊరకుక్క తరముతూంది. పారిపోతే వెంటపడ్తూంది. ఎదురు నిలబడితే అది కూడా ఆగిపోయి మొరుగుతుంది.

**"పారిపోవటం"** జీవులన్నింటికీ మొదటి ఎంపిక. **"పోరాడటం"** రెండవ ఎంపిక. పోరాడాలన్నా, పారిపోవాలన్నా మన శరీరంలో తయారయ్యేది **'అడ్రినలిన్'**నే. పోరాడాలా? పారిపోవాలా? అనే ఎంపికను మన యిష్టాయిష్టాలు. మన వివేకము మన పరిస్థితులు ప్రభావితం చేస్తాయి.

**19. అమీబా సూత్రం ఏంటి? :**

అమీబాకు ఏదయినా అవరోధాన్ని కల్పించితే, ఆ అవరోధాన్ని ఎదుర్కోవటం సాధ్యం కాదని దానికి తెలిస్తే, ఇక అవరోధం మీద పోరాడదు. మనిషయినా అంతే.

అవరోధాన్ని తప్పుకునిపోవాలని అమీబా చూస్తుంది. అవరోధాన్ని ఏమీ చేయలేనని అర్థం చేసుకుందన్న మాట.

మనిషికి భౌతిక పరిస్థితుల విషయాలలోనేగాక, భావజాల రంగంలో కూడా దీన్ని ఎదుర్కోలేమనే భావాన్ని కల్గించితే దాన్ని ఎదుర్కోడు.

'కర్మఫలం', 'కులవ్యవస్థ' వీటిని ఎదుర్కోలేమన్న భావం బలంగా కల్పించుకున్న జనం ఈ అంశాల మీద తిరగబడరు. సర్దుకుని పోతారు.

**20. మంచి మానవ సంబంధాలా? మంచి విధానాలా? :**

ఉద్యమ నిర్మాణానికి మంచి మానవ సంబంధాలుంటే చాలా? మంచి విధానాలుంటే చాలా?

మంచి మానవ సంబంధాల మూలాలలో

నమ్మకం,

ఆశ,

గౌరవం,

సహానుభూతి,

ఎదుటి వారి దృష్టితో చూడటం ఉన్నాయి.

మంచి మానవ సంబంధాల సూత్రాలలో

చిరునవ్వు,

పేరుతో పలకరించటం,

ఎక్కువగా వినటం–తక్కువగా మాట్లాడటం, శ్రద్ధగా వినటం,

అభినందన మొదలైనవి ఉన్నాయి.

ఇవి ఉంటే చాలు మనుషులు మనతో కలిసి పని చేయటానికి వస్తారు. నిజమే మంచి విధానాలు లేకపోతే 'కలిసి' ఏం చేస్తారు? ఎలా చేస్తారు? మనుషులు కలుస్తారు. ఎవరి ఇష్ట మొచ్చింది వాళ్లు మాట్లాడుకుని లేచిపోతారు.

మంచి విధానాలున్నాయి.విధానాల పేరుతో మంచి మానవ సంబంధాలు లేకుండా ఉన్న వాళ్ళందరినీ పారిపోయేట్లు చేస్తే,ఆ విధానాలు ఎందుకోసం? ఎవరి కోసం? అందుకే వీటి మధ్య సమతూకం ఉండాలి.

**21. విమర్శ ఎదురయితే ఏం చేయాలి? :**

విమర్శ ఎదురయితే వెంటనే జవాబు చెప్పక్కర్లేదు. ఆ విమర్శ చేయదగిన, చేయతగినంత తప్పు చేశామా లేదా గమనించండి. తప్పు చేశానన్పించితే తప్పు ఒప్పుకో. తప్పు ఒప్పుకున్నాక, దాన్ని దిద్దుకునే బరువు మన మీద పడ్తుంది. తప్పు దిద్దుకుంటే మనం బాగుపడ్తాము కూడా.

తప్పు చేశానని అన్పించకపోతే 'నేనీ తప్పు చేయలేదు' అనండి. ఎన్ని సార్లు అడిగినా తప్పు చేయలేదనే చెప్పాలి.

"నన్నే విమర్శిస్తావా?"

"నువ్వెంత? నీ బ్రతుకెంత? నన్ను అనే వాడివా"?

"నీ బ్రతుకేంది? నన్నుంటున్నావు?

ఇవన్నీ అనవసర ప్రయాసలు. పబ్లిక్‌లో ఉన్నాక, ఎవరయినా ఎవర్ని అయినా విమర్శించవచ్చు. అంతేగాని కేవలం **'విమర్శ'**ను తప్పుపట్టక్కర్లేదు.

**22. నీవు విమర్శించాల్సి వస్తే? :**

విమర్శ ఉద్దేశ్యం మనిషిని మార్చటం అయితే.. "మనిషిని మార్చటానికి ఏమి పనికొస్తాయి? ఏమి పనికి రావు అనేది?" చూడాలి.

తిట్లు

శాపనార్థాలు

చాడీలు

బెత్తాలు

శిక్షలు

ఖండనలు

విమర్శలు ఇవేవీ మనుషుల్ని మార్చలేవు. కొన్ని భయపెట్టగలవు. కాని మార్చలేవు.

ఉరిశిక్షలు ఉండగానే, "ఉరిశిక్ష వేయదగ్గ నేరాలు తగ్గాయా"? లేదు. అని మనందరికీ తెలుసు.

విమర్శ చేయాలనుకుంటే సూచన యిచ్చినట్లు చెప్తే ఎదుటి వ్యక్తి మారే అవకాశముంది. మరి మనుషులను ఏమి మార్చుతాయి? కండిషన్లు (షరతులు) లేని ప్రేమాభిమానాలు మార్చుతాయి. కనీసం యిలాంటి **"ప్రేమాభిమానాలు ఉన్నాయనుకుంటే"** పై చెప్పిన అంశాలు కొంచెమయినా పని చేస్తాయి.

**23. వ్యక్తినీ - అతని ప్రవర్తననూ విడదీసి చూడాలా? :**

ఒక వ్యక్తి చేసిన పని నీకు నచ్చలేదు. ఆ ప్రవర్తనను మాత్రమే వేలెత్తి చూపాలి. ఆ వ్యక్తిని "తప్పుడు వ్యక్త'ని తీర్మానం చేయరాదు.

ఒక వ్యక్తి అంటేనే అతనిలో అనేక అంశాలుంటాయి. కోణాలుంటాయి. ఈ అంశంలో నీకు తప్పు కన్పడింది. దాన్ని అంత వరకే చూడాలి.

"వ్యక్తినీ, అతని ప్రవర్తననూ విడదీసి చూడాలి" అంటే అర్థం అది.

ఒక్కసారి సారాయి తాగుతూ నీకు కన్పడిన వ్యక్తిని 'తాగుబోతు' అనరాదు.

మన సంభాషణల్లో చాలాసార్లు ఈ విడదీసి చూడటం జరగదు. దీనివలన మనుషుల్ని పోగొట్టుకుంటాము. దూరం చేసుకుంటాము.

**24. మాటలు మనిషిని హింసించగలవా? :**

కత్తితో పొడిస్తే ఎవరికయినా నొప్పి కల్గుతుంది. గాయమవుతుంది. నొప్పి కల్గకూడదనుకున్నా నొప్పి కల్గుతుంది. నొప్పి కల్గాలను కున్నా కల్గుతుంది. అక్కడ నీకు ఛాయిస్ లేదు.

ఒక మనిషి నిన్ను బాధించాలని కొన్ని మాటలు వాడితే, నీవు అనుమతించితే ఆ మాటలు బాధిస్తాయి. నీవు అనుమతించకపోతే ఆ మాటలు నిన్నేమీ చేయలేవు.

"ఒంటికి గాయమయితే మానిపోతుంది కాని మనసుకు గాయమయితే మానదు" అంటారు కొందరు. మనసుకు ఎవరూ గాయం చేయలేరు. మనకు మనమే గాయం చేసుకుంటాము. ఆ గాయం మన అనుమతితోనే జరుగుతుంది.

ఎదుటి వ్యక్తికి కోపం తెప్పించాలన్పించింది నీకు. నీకు బాధ కల్గించాలన్పించింది. అలాంటి మాటలు వాడాడు. నీకు కోపం వచ్చింది బాధ కల్గింది. అంటే ఎదుటి వ్యక్తికోరుకున్నట్లే నీవు మారావు. అంటే నీవు నీ కంట్రోల్ లేవు. ఎదుటి వ్యక్తి అదుపులోకి పోయావన్న మాట. కాబట్టి నీ ప్రవర్తన ఎల్లప్పుడు నీ ఛాయిస్ మీదనే ఆధారపడి ఉండాలని అర్థం.

**25. "ఫలానా ఆయన చెప్పినట్లు" అంటే అర్థం ఏంటి? :**

"Appealing to authority is a fallacy" నీవు ఒక వాదం చేసేటప్పుడు నీవాదానికి బలంగా "ఫలానా ఆయన చెప్పినట్లు" అన్నావంటేనే అర్థం యిది ... నీ వాదం బలహీనంగా ఉన్నందున, బలం చేకూరటానికి బలమైన వ్యక్తిని ఉదహరిస్తున్నావన్న మాట. విషయ బలం మీద నెగ్గాలి. వాదించే వాని బలం మీద కాదు.

శ్రమలోంచి వస్తువుకు విలువ వస్తుంది.అనేది సత్యం. ఎవరికయినా, ఎక్కడయినా, ఎప్పుడయినా సరే **"శ్రమలోంచే"** విలువ వస్తుంది. దీనికి సమర్థనగా, ఆడంస్మిత్‌ను గానీ, రికార్డోను గానీ, మార్క్సును గానీ, ఏంగిల్స్‌ను గానీ సాక్ష్యానికి పిలవనక్కర్లేదు.

పెద్దలను రెఫరెన్సు యిచ్చినప్పుడు మనము బాధ్యత నుంచి తప్పుకుంటున్నామనే అర్థం కూడా వస్తుంది. విషయం నీది, వాదం నీది అయితే బాధ్యత కూడా నీదే.

**26. కఠినంగా ఉండాలా? నిక్కచ్చిగా ఉండాలా? (Don't be harsh, Be firm):**

ఇది సూత్రం.

ఒక తప్పు జరిగింది నీ ఎదుటి వారి వలన.కోపం వస్తుంది. కసురు కుంటాము.తిడ్తాము. ఎద్దేవా చేస్తాము. ఇవేవీ అవతలి వ్యక్తి మీద దీర్ఘకాలం ప్రభావం చూపవు.

- నిక్కచ్చిగా ఉండటమంటే ఏమిటి? నిక్కచ్చిగా ఉండటమంటే చర్యకు సిద్ధంగా ఉండటం.
- అతను 'తెలియక' తప్పు చేశాడు. అతనికి తెలియ చెప్పాలి. దీనికి బాధ్యత నీదే. ఇంత కాలం ఎందుకు తెలియ చెప్పలేదు? నష్టానిక్కూడా నీవే బాధ్యుడివి?
- నిర్లక్ష్యముతో తప్పు చేశాడు నిర్లక్ష్యము ప్రమాదకరం అని తెలియ చెప్పాలి.
- నిర్లక్ష్యాన్ని మానుకొనకపోతే అతనుకావాలని తప్పు చేసినట్లు లెక్క కావాలని తప్పు చేసిన వాణ్ణి నీవు మార్చటం కష్టం. అతన్ని వదులుకోవాలి. "నిక్కచ్చిగా, సరళంగా (స్మూత్‌గా) నీ సేవలు నాకు అక్కర్లేదు" అని చెప్పండి. దీని బదులు కటువుగా ఉండటం ఏ విధమైన అదనపు ప్రయోజనాన్నీ ఇవ్వదు.

**27. 'నీకు మేలు, నాకు మేలు' అంటే ఏమిటి? :**

ఒక పని జరుగుతున్నప్పుడు ఆ పనిలో ఉన్న ఇద్దరి మధ్య ఉండాల్సిన సంబంధం ఏంటి? ఆ సూత్రం "నీకు మేలు – నాకు మేలు". సమాజంలో జరుగుతున్న పనులన్నీ ఈ సూత్రం పరిధిలోనే జరుగుతున్నాయి ఎక్కువ సందర్భాలలో, కొన్ని చోట్లు వాస్తవంగా మేలు జరగకపోయినా, మేలు జరుగుతుందని భావించినా, పూర్తి వివరాలు తెలుపకుండా మేలు జరుగుతుందని నమ్మించినా సంబంధంలోకి వస్తారు. ఆచరణలో రూపం ఎలా ఉన్నా సూత్రం మాత్రం "నీకు మేలు, నాకు మేలు" అనేదే, ఈ సూత్రంలోకి రాకపోతే "ఎవరి దారిన వాళ్ల పోదామనే" సూత్రం ఉంది అక్కడ పని జరగదు. కాని ఘర్షణ నివారించబడుతుంది.

"నాకు మేలు – నీకు నష్టం"

"నాకు నష్టం – నీకు మేలు"

"నాకొక్కనికే మేలు"

ఈ సూత్రాలు ఎక్కువ కాలం ఉండవు. పని చేయవు.

**28. "తిమ్మరుసు గీతల సూత్రం" ఏంటి? :**

"ఈ గీతను చెరపకుండా దీన్ని చిన్నది చేయి" అని తిమ్మరుసును అడిగితే, ఆ గీత ప్రక్కన పెద్ద గీత గీచాడు.

ఎదుటి వ్యక్తితో సమస్య వస్తే అతని అవకాశాలను రద్దు చేయాలను కోవటం గానీ, అతన్ని రద్దు చేయాలనుకోవటం గానీ గీతల సూత్రంలో గీతను తగ్గించటానికి గీతను చెరిపి వేయటం లాంటిది.

పోటీగా తీసుకుని, మన పనిని తీవ్రతరం చేయటం అంటే పెద్ద గీతను గీయటం అన్న మాట. ఈ విషయం చాలా పెద్ద సంస్థలూ, **వ్యక్తులూ కూడా పాటించకపోవటం** మనకు తెలుసు.

**ముగింపు :**

ఈ సూత్రాలు వ్యక్తి జీవితంలో గానీ, కుటుంబ జీవితంలో గానీ, సామాజిక సంస్థ జీవితంలోగానీ ఉపయోగపడేవే. ఈ లిస్టు ఇంకా చాలా పెద్దది.

ఇవన్నీ అందరూ పాటించగలరని హామీయివ్వ లేము. ఇదొక ఆదర్శము.  అంటే ఎప్పటికయినా చేయదగినవి అన్నమాట. కేవలం వింటేనో, తెలిస్తేనో, చెప్తేనో యివన్నీ చేస్తున్నట్లు అర్థం చేసుకోరాదు.

చేయటం అనేది అభ్యాసం మీరు ఆధారపడి ఉంటుంది.నైపుణ్యాలు యివన్నీ.నైపుణ్యం 'చూస్తే రాదు'. 'వింటే రాదు'.చేస్తేనే వస్తుంది.

ఈత గొట్టటమనే నైపుణ్యం "ఈత ఇలా కొట్టాలి" అని ఎవరయినా చెప్పగా వింటే రాదు.  ఈత గొట్టే వాణ్ణి చూస్తే రాదు.  ఈత గొట్టటమనే అభ్యాసం చేస్తేనే వస్తుంది.

**వ్యక్తిత్వ నిర్మాణ మనే విషయం దగ్గర ఏం అంశాన్నైనా అభ్యాసం చేయాల్సిందే.**

శాస్త్రీయ దృక్పథం అనేది కూడా ఒక నైపుణ్యం. నిత్యజీవితంలో అభ్యసించట మొక్కటే మార్గం. అభ్యాసం చేయకపోతే "శాస్త్రీయ దృక్పథం" అనే పాఠం చెప్పేవాని క్కూడా శాస్త్రీయ దృక్పథం అలవడదు.

**విద్యా - సారము, పాత్ర**

మన జాతీయ దృక్పథాన్ని బట్టి విద్య అందరికి ఆవశ్యకం. మన సమగ్రాభివృద్ధికి, భౌతిక, ఆధ్యాత్మిక విద్య అతి ప్రధానమైంది.

సంస్కృతీకరణలో విద్య ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. మానవుడి ఆలోచనలను, భావనలను విద్య సంస్కరిస్తుంది. ఇది జాతీయ సమైక్యతను, శాస్త్రీయ దృక్పథాన్ని, భావ స్వాతంత్ర్యాన్ని పెంపొందించడానికి దోహదం చేస్తుంది. తద్వారా, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమసమాజ భావన, మతాతీతభావన, ప్రజాస్వామ్య భావనలు పెంపొందుతాయి.

ఆర్థిక రంగంలో వివిధ స్థాయిలకు అనుగుణంగా మానవ వనరులను విద్య అభివృద్ధి చేస్తుంది. పరిశోధన, అభివృద్ధి విద్యపై ఆధారపడి పెంపొందుతాయి. ఇవి జాతీయ స్వయం సమృద్ధికి పునాదులు.

సంక్షిప్తంగా వర్తమానానికి, భవిష్యత్‌కు విద్య ఒక విశిష్టమైన పెట్టుబడి. జాతీయ విద్యా విధానానికి ఈ మూలసూత్రమే ప్రాతిపదిక.



# 17. మానవ సంబంధాలు - నైపుణ్యాలు

- డా॥ వి. బ్రహ్మారెడ్డి

**1. నిర్వచనము :**

మానవులు విడివిడిగా జీవించలేరు. కలిసి బ్రతకాల్సిందే. అలా కలిసి బ్రతకేటప్పుడు వీరి మధ్య ఏర్పడే సంబంధాలనే మానవ సంబంధాలు అంటాము. మానవ సంబంధాలు సమాజ అభివృద్ధికి ఆటంకం కాకూడదు. అలా ఆటంకం అయ్యే సంబంధాలను వదిలించుకుని అభివృద్ధికి తోడ్పడే మానవ సంబంధాలను నెలకొల్పుకోవాలి. నిరంతరం అభివృద్ధికి తోడ్పడే మానవ సంబంధాలనే యిక్కడ "మానవ సంబంధాలు" అంటున్నాము.

**2. స్నేహం ఎలా మొదలు పెట్టాలి? :**

ఈ భూమ్మీద కోట్లాది జనం ఉన్నారు. అందరమూ కలిసి జీవిస్తున్నా వాళ్ళంతా మనకు పరిచయం లేదు.

పరిచయం లేనివారు (unknown) కోట్ల మంది ఉంటారు

పరిచయస్తులు (acquaints)వేల మంది ఉంటారు

స్నేహితులు (friends) పదుల సంఖ్యలో ఉంటారు

మిత్రులు (companions) 3-5 గురుంటారు

**3. పరిచయం చేసుకోవటమెలా? :**

- షేక్‌హాండ్ యివ్వటమా? నమస్కారం చేయటమా?
- నవ్వు ముఖంతో ఉండాలి (చిరునవ్వు)
- పేరు పెట్టి పలకరించాలి. (మనకు అత్యంత యిష్టమయిన "మొదటి మాట" మన పేరే)
- తక్కువ మాట్లాడుతూ ఎక్కువ వినాలి.
- నిజాయితీగా అభినందించండి.
- మన యెడల అవతలి వ్యక్తికి ఆసక్తి పెరగాలి. పెరగక పోతే స్నేహం చేయడు.
- అలా ఆసక్తి మన యెడల పెరగాలంటే, మనం మనస్ఫూర్తిగా అతని యెడల ఆసక్తి చూపాలి.
- అవతలి వ్యక్తి ఆసక్తులతో నీ సంభాషణ మొదలవ్వాలి.
- విమర్శించటం, ఖండించడం, ఫిర్యాదు చేయటం మొదటి పరిచయంతోనే మొదలు పెట్టవద్దు.

మనము ఎక్కువ మాట్లాడితే మన గురించి అవతలి వ్యక్తికి తెలుస్తుంది. మన గురించి అంతగా చెప్పుకోవాల్సిన అవసరం మనకెప్పు దుంటుంది? మనం (identity crises) లో కూరుకుని పోయుంటే, ఆ అవసరం వస్తుంది. లేనప్పుడు ఎదుటి వారినే ఎక్కువగా మాట్లాడనీయండి. వాళ్ళ గురించి మనకు తెలుస్తుంది.

**4. బ్రెయిన్ వాష్:**

అలాంటిదేం లేదిక్కడ. "బ్రెయిన్ వాష్ చేశాడా వాడికి" "పెళ్ళయ్యాక వాడి భార్య బ్రెయిన్ వాష్ చేసింది" అంటుంటారు. ఎదుటి వారు మీ మాట వినేలా ఎలా చేసుకోవాలి అనేది యిక్కడ ఆలోచించాల్సిన విషయం.

- **"అవును", "అవును"** అనే జవాబులు ఎదుటి వారి నుంచి రాబట్టాలి. (ఒక ఉదాహరణ యివ్వండి).
- ఎదుటి వాడు తప్పు చేస్తున్నా **"నీవు తప్పు చేశావు"** అనవద్దు. అలా అన్నందువలననే తమ తప్పు గుర్తించి దిద్దుకున్న వాళ్ళు అరుదు. అది తనకు కూడా తప్పు అన్పించినందుకే దిద్దు కుని ఉంటారు. అలా గుర్తించేట్లు చేయగల్గాలి. కేవలం **"తప్పు"** అంటేనే మారరు.
- అక్షరాస్యతా కార్యక్రమం గూర్చి చర్చించేటపుడు, నీవొక ఐడియా యిచ్చావు. రేపు ఉదయం జిల్లా సాక్షరతా సమితి మీటింగులో ఆ ఐడియా తనదే అన్నట్లుగా (జిల్లా అధికారి)చెప్పుకు పోతున్నాడు. అప్పుడు మీరేం చేయాలి?
- ఎదుటి వారి భావాలతో అంగీకరించకపోయినప్పటికీ ఎదుటి వారు చెప్పేది వినండి. ఆ చెప్పినతని వాదన గమనించండి. అతన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించండి. ఆ తర్వాత నీవు చేయదల్చుకున్నది చేయవచ్చు.
- గొప్ప ఆదర్శవంతమయిన భావాల వైపు అభ్యర్థన చేయండి.

  **ప్ర.** యుద్ధానికి విరాళాలు ఎలా సేకరిస్తారు?

  **ప్ర.** కరువూ, వరదలూ వచ్చినపుడు విరాళాల కోసం జనాన్ని ఎలా అభ్యర్థించాలి?

  **ప్ర.** ఒక అనాథకు రక్తదానం చేయటానికి ఎలా అభ్యర్థన చేస్తారు?
- ఆరోగ్యకరమైన పోటీ అవసరమే.

అతడు ఈ గంటలో పది పేజీలు చదివాడు అని చెప్పు. ఇంకేం అనవద్దు. ఇతడు పది పేజీలను లక్ష్యం క్రింద తీసుకొని ఆ "సంఖ్య"ను దాటటానికి ప్రయత్నం చేస్తాడు.

**5. విమర్శ ఎదురయితే:**

- నిన్ను **ఎవరయినా విమర్శ చేస్తే.** వెంటనే జవాబు యివ్వవద్దు. ఒక క్షణం ఆలోచించండి
- **తప్పు చేసుంటే "ఒప్పుకోండి"**
- **ఒప్పుకొనకుండా బుకాయించాలనుకుంటే** మరిన్ని అబద్దాలు ఆడాల్సి ఉంటుంది.
- **బుకాయించ గల్గితే**

ఆ తప్పును ఒప్పుకోలేదు కాబట్టి దాన్ని దిద్దుకోవాల్సిన బాధ్యత నీ మీద ఉండదు. ఆ తప్పును మరలా మరలా చేస్తారు (చేయవచ్చు).

- **తప్పు చేయకపోతే** "నన్ను ఇలా అనేశాడు కదా" అనుకుంటూ గంటలూ, రోజులూ బాధపడకు.

  "నేను తప్పు చేయలేదు" అని చెప్పు. అయినా ఊరుకోకపోతే

  "నేను ఈ తప్పు చేయలేదు" మరోమారు చెప్పు అప్పటికీ ఊరుకోకపోతే...ఇక అది నీ సమస్య కాదు. విమర్శను నీ తల మీద నుంచి దూసుకుపోనివ్వు. దులుపుకొని నీవు నీ పని చేసుకో.

- **నీవు విమర్శించాల్సి వస్తే** విమర్శించకుండా నీ పని సాను కూలంగా చేసుకోగల్గే అన్ని దారులూ వెతకాలి. ఏ దారీ దొరక్క పోతే నెమ్మదిగా ఎదుటి వ్యక్తికి అర్థం అయ్యేట్లు చెప్పాలి. విమర్శ ఎంతో సుతిమెత్తగా ఉండాలి. సూచనలాగా, సలహాలాగా ఉండాలి.

**6. కోపం :**

కోపాన్ని ఎప్పుడు ఎలా ఉపయోగించాలో ముందుగా తెలియటం అవసరం.

"నా భార్యే కదా! కోప్పడితే తప్పేంటి?"

"నా పిల్లల మీద కూడా కోప్పడే హక్కు లేదా?" అంటూంటారు కొంతమంది. నీ భార్యా, పిల్లలూ రోజు నీ కెదురుగా కన్పడుతూ ఉంటారు. వాళ్ళ మీదనే అస్సలు కోప్పడరాదు. ఎందుకని? కోపం కోపాన్ని తిరిగి యిస్తుంది. రోజూ ఒకరినొకరు ఎదురు పడాల్సిన వాళ్ళు ఒకరి మీదొకరు ప్రేమ చూపుకుంటే ప్రేమ పెరుగుతుంది. కోపం చూపుకుంటే కోపం పెరుగుతుంది. ఇంట్లో శత్రువుల్లా కోపాలు చూపుకుంటూ ఎలా బ్రతకాలి? ముక్కూ మొగం తెలియని వారి మీద కోపం చూపినా, ఆ వ్యక్తి మరలా కన్పడదు. కాబట్టి అంతగా బాధ లేదు. రోజూ కన్పడే వారిమీద కోపం చూపటం ఆ విధంగా నష్టం చేస్తుంది.

"అందోళన, బాధ, ఈర్ష్య, అసూయ, పగ, కోపం" ఇవన్నీ ఒకదాని కొకటి ప్రచండ మిత్రులన్నమాట? కోపం కంటే ముందు దశల్లోనే ఆయా భావోద్రేకాలను అదుపు చేయకపోతే చివరకవి "కోపం"గా మారుతాయి.

'కోపం' దాని ఓనర్కే ఎక్కువ నష్టం చేస్తుంది.

- కోపం అసలు రావటం అవసరమా?
- కోపం అసలు రాకుండా చేసుకోగలమా?
- కోపం చూపించాల్సిన సందర్భాలలో కూడా కోపం ప్రదర్శించకుండా ఎలా ఉండాలి? అలా సహనం చూపటం మంచిది కాదు గదా!
- ఇతరుల కోపాన్ని ఎలా అదుపు చేయాలి?
- మన కోపాన్ని ఎలా అదుపు చేసుకోవాలి?
- నిజంగా కోపం ఎక్కడా అవసరం లేదా? ఉందా?

**7. ఆందోళన :**

- నిన్నటి గుర్చి అపరాధ భావంతో (guilty feeling)
- రేపటి గురించి ఆందోళనతో (worrying)
- "ఈ రోజును అంతా ఖర్చు చేయకు"

  "Guilt about the past, worry about the future:
  You are feeling them in the present
  So, you loose the present also"

***ఆందోళన పడటమా? ఆలోచించటమా?***

***ఆందోళనను అదుపు చేసుకునే మార్గమేంటి?***

- ఇదిలా జరిగిపోతే అత్యంత పెద్ద నష్టం ఏం జరుగుతోందను కుంటావో, దానికి మానసికంగా సిద్ధం కావాలి. అవును. అక్కడ ఆగిపోరాదు. అక్కణ్ణుంచి పరిస్థితిని మెరుగుపర్చటం మొదలు పెట్టాలి.

- పనిలో మునిగిపోవటం, ఆందోళన చెందటానిక్కూడా సమయం ఉండకూడదు.
- చిన్న చిన్న విషయాలు పట్టించుకోవచ్చు.
- కాలానికి వదిలివేయటం.
- ఈ సబ్జక్టు (సమస్య) కోసం ఎంత ఆందోళన చెందాలి? చెందాలా? చెందాలనుకుంటే దానికి న్యాయంగా ఎంత ఆందోళన పడాలో అంతే పడండి.
- చర్విత చర్వణంలో ప్రయోజనం లేదనే ఆలోచనను ఆశ్రయించండి.
- పెద్దపని ఆందోళన కల్గిస్తే, ఆ పనిని "ఏ రోజుకారోజు పనిగా" విడగొట్టు. ఈ రోజు కోసం కేటాయించిన దాన్నే ఈ రోజు పట్టించుకోవాలి. అలా చేస్తే రేపటి పనీ,ఎల్లుండి చేయాల్సిన పనీ, నిన్ను ఆందోళనకు గురిచేయవు.
- ఆందోళనను ఎదుర్కోటానికి ఒక మంచి పద్ధతి ఏంటంటే ఆ పరిస్థితిని ఎదుర్కోవటమే.
- అంతా "ఫర్‌ఫెక్ట్"గా ఉండాలనుకునే మనస్తత్వం వదిలించు కుంటే, ఆందోళన తగ్గుతుంది. అంటే ఫర్‌ఫెక్ట్‌గా ఏదీ ఉండదు. అన్ని 'ఫర్‌ఫెక్ట్' అంశాలూ సాపేక్షమే.

**8. ప్రశాంతంగా, ఆనందంగా:**

*ఉండాలంటే కొన్ని గుర్తుంచుకోవాలి.*

- నీ మనసులో శాంతినీ, ధైర్యాన్నీ, ఆశనీ నింపుకోవాలి. అశాంతినీ, పిరికితనాన్నీ, నిరాశనీ పిలవబోకు.
- 'పగ సాధించలేము' అని గుర్తుంచుకోండి. పగ సాధించటానికి కృషి చేయవద్దు. 'పగ' అనే భావోద్రేకం అసూయకూ, కోపానికీ తోబుట్టువు. "పగ" మీ చర్యలను నియంత్రణ చేయనీయవద్దు. చేయాలనుకున్న పనిని కాలిక్యులేటెడ్‌గా కావాలనే చేయండి.
- కృతజ్ఞత ఇతరుల నుంచి ఆశించవద్దు. ఇతరులు సాయం చేస్తే కృతజ్ఞత చూపండి.
- ఎంతో మంది కంటే మెరుగ్గా ఉన్నామనే సంగతి గుర్తు తెచ్చుకోండి.
- ఇతరులను గుడ్డిగా అనుకరించవద్దు. ఇతరుల నుంచి నేర్చుకోండి. అనుకరణ, నేర్చుకోవటమూ ఒకటి కావు.
- నీ వైఫల్యాలు నీ విజయానికి మెట్లు. అపజయాలూ, వైఫల్యాలూ ఎదుర్కోని వాళ్ళు ఈ భూమ్మీద లేరు. అపజయం కృంగదీయ రాదు. ప్రతి అపజయమూ విజయానికి మెట్టుగా మారాల్సిందే. మార్చుకోవాల్సిందే.
- నీకు ఆనందం, ప్రశాంతత కల్గాలంటే ఇతరులకు ఆ రెండింటినీ అందించటానికి ప్రయత్నం చేయండి.

**మౌఖిక, హస్తకళల సంప్రదాయాలు**

మన మహిళలు, అట్టడుగు వర్గాలు, చిన్న చిన్న ప్రజా సమూహాలు, గిరిజనులు కాపాడుతున్న ఎన్నో విధాలైన అత్యద్భుతమైన మౌఖిక, హస్తకళల సంప్రదాయాలను అసమానమైన మేధోసంపదగా మనం గుర్తించాలి. వీటిని మన పాఠ్యప్రణాళికలో చేర్చడం ద్వారా పిల్లలకు నూతన ఆలోచనలు, నైపుణ్యాలు, సామర్థ్యాలు, అన్వేషణాశక్తి లభిస్తాయి. ఇవి వారి జీవితాన్ని, సమాజాన్ని కూడా సుసంపన్నం చేస్తాయి. పాఠశాలల్లో ఈ మౌఖిక సాహిత్యాన్ని మనం నిర్లక్ష్యం చేస్తున్నాం. అన్ని రూపాల్లోని ఈ సాహిత్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం.



# 18. 'ఆడపిల్లంటే ఇంకా అలుసేనా?

**- డా॥ వి. బ్రహ్మారెడ్డి**

"ఢిల్లీలో ఒక ఆడ పిల్ల మీద అత్యాచారం, హింస" జరిగింది. ఆ అమ్మాయి చావు బతుకుల్లో ఉంది. "ఇంత అన్యాయమా?" అన్న వాళ్ళున్నారు."నరమృగాలకు ఉరిశిక్షే సరయింది"అన్నారు కొందరు. "ఉరి శిక్ష వేయరాదు.కుమిలి కుమిలి చచ్చేలా చేయాలన్నారు". ఇంకొందరు. "ఈ సమస్యలోంచి తప్పించుకునే దెలా దేవుడా?" అని ఏలినవారు (ఏలుతున్నవారు) తలలు పట్టుకున్నారు. ఈ లోపల, రక్షించాల్సిన రక్షక భటులు నిరసన కారులను చావచితక్కొట్టారు. ఒక "మామూలు పోలీసు" దెబ్బలతో మరణించాడు. అతను మరణించకుండా చూడాల్సిన పోలీసు నాయకులు, మరణించాక లాంఛనాలతో ఖననం చేశారు. "ఈ వారం సెన్సేషన్" అనుకున్న కొంత మంది ఆ తర్వాత వారం ఏందని వెతుకు తున్నారు.షరా మామూలే. కొన్నాళ్ళకు యిలాంటి యింకోదుర్ఘటన జరిగే దాకా ఈ సమస్యను పట్టించుకునే వాళ్ళే ఉండరు.ఇలాంటి సమస్యలన్నింటికీ యిదేనా ముగింపు? కొంచెం లోతుగా ఆలోచించాల్సిన అవసరం లేదా?

"అర్థరాత్రి స్వతంత్రం వచ్చిందని ఆడపిల్లలు అర్థరాత్రులు తిరిగితే ఎట్లా?" ఒక మంత్రి గారి ఉవాచ."అర్థరాత్రి అయినా సరే,ఆడపిల్ల క్షేమంగా యిల్లు చేరినప్పుడే మనకు స్వతంత్రం వచ్చిందనాలి". అని గాంధీ అన్న మాటకు, మేమే వారసులమని అనుకునే వాళ్ళు (ఆ మంత్రి గారు కూడా వారసుడే) అలా మాట్లాడారేంటి? ఇప్పటికి ఈ సమస్య పోతే చాలనుకుంటు న్నారేంటి? ఇలాంటి సమస్యలు ఎప్పటికీ పునరావృతం కాకూడదని ఆలోచించరేంటి?

- ఆడపిల్లల వేషధారణే అత్యాచారాలకు కారణం. రెచ్చగొట్టేటట్లు డ్రస్సులు వేసుకుంటున్నారు". అనే పెద్దలు (?) ఉన్నారు.
- "ఆడపిల్లలు పెళ్ళికాకుండా, మగ స్నేహితులతో తిరగు తున్నందుకే అత్యాచారాలు జరుగుతున్నాయనే"వాళ్ళూ ఉన్నారు. ఆడ స్నేహితులతో జరిగితే అత్యాచారాలు జరగవా? పెళ్ళయిన ఆడవారి మీద అత్యాచారాలు జరగటం లేదా?
- "బయట తిరుగుతున్నందుకే అత్యాచారాలు జరుగుతున్నాయి" అనే వాళ్ళూ ఉన్నారు. ఇళ్ళలో ఉంటే అత్యాచారాలు జరగవా? మగవాళ్ళలాగా సంపాదించుకోవాల్సిన అవసరమొచ్చాక, ఆడపిల్లలు బయట తిరగకుండా ఎలా?

ఇలాంటి అనేకానేక ప్రశ్నలూ-సమాధానాల మధ్య అసలు కారణాలు ఊపిరాడక, ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి.

**స్త్రీ యెడల వివక్ష:**

- గర్భంలో ఉండగానే ఆడపిల్ల అని తెలిస్తే, అబార్షన్ చేసి ఆ పిల్లను చంపేస్తారు. స్కానింగు యంత్రాన్ని ఉపయోగించుకుని దేవుళ్ళనబడే డాక్టర్లే కొందరు ఈ హత్యలకు కారకులయి నందుకు ఆ స్కానింగు యంత్రం మౌనంగా ఏడవనిరోజే లేదు.
- ఆడపిల్ల పుట్టగానే తల్లి ముఖంలో కూడా సంతోషం ఆవిరై పోతుంది.
- అవకాశముంటే ఆడపిల్లను చెత్తకుప్పల్లో వేస్తారు కొందరు.
- "లక్ష్మి, లక్ష్మి" అంటూనే ఆ పిల్లను అన్నింటా తక్కువ చేస్తారు.
- "ఆడపిల్లకు చదువెందుకు?" అంటారు.
- ఆడపిల్లకు తిండీ తక్కువే, చదువూ తక్కువే.
- ఆస్తి హక్కు ఉండాలంటారే గానీ, యివ్వరు.
- నీవు "వంటింటికి రాణివి" అని పొగుడుతున్నారంటే, "మిగతా యిల్లంతా నాదే" అనే అర్థం వస్తుంది.
- ఆస్పత్రులకు భార్యల పేర్లు పెడ్తారు. ఆస్పత్రి అంతా భర్తదే.
- "ఇల్లు ఊడవాలి. బూజు దులపాలి. బట్టలుతకాలి. వంట వండాలి. అంట్లు తోమాలి. పిల్లల్ని సాకాలి". ఈ పనులకు మరొకరికైనా జీతాలు యిస్తారు. కాని భార్యకు దమ్మిడీయివ్వరు. చదువుకొని, ఉద్యోగాలు చేస్తున్న చాలామంది ఆడవారికి కూడా ఈ చాకిరీ తప్పటం లేదు.
- ఆడవారు ఒంటరిగా జీవిస్తే చులకన. మంగళ సూత్రం లేకుంటే చులకన. పొట్టకూటికి పరాయి ప్రాంతం వెళ్తే చులకన. భర్తను వదిలేస్తే చులకన. నవ్వుతూ మాట్లాడితే చులకన.
- సినిమాలలో కూడా వ్యక్తిత్వమున్న ఆడవాళ్ళను చూపేది చాలా తక్కువ. గ్లామర్‌గా ఉండి, చెట్ల చుట్టూ, పుట్ల చుట్టూ తిరుగుతూ, అర్థం గాని పాటలు పాడుకుంటూ హీరోయిన్లు తిరిగితే చాలు.
- యుద్ధాలు జరిగితే మొదటి దాడి ఆడవాళ్ళమీదే. ఆడవాళ్ళను లొంగ దీయాలంటే వారి మీద అత్యాచారాలు చేయాలి.
- మగవాళ్ళను లొంగ దీయాలంటే వారి ఆడవాళ్ళ మీద అత్యాచారాలు చేయాలి.
- "నస్త్రీ స్వాతంత్ర మర్హతి" అని మనస్మృతి చెప్పిన నాటి కంటే మనమెంత ముందుకొచ్చాము?

స్త్రీ, పరుషునితో సమానం కాదనే **"పురుషాధిక్య సమాజపు"** లక్షణాలే కదాయివి!

ఇంతింత "వివక్ష"ను కడుపులో పెట్టుకున్న ఈ సమాజపు నడతను ప్రశ్నించకుండా, ప్రత్యామ్నాయాలు వెతక్కుండా "ఢిల్లీఘటన" పునరావృతం కాకుండా ఎలా ఆపగలం?

**చదువు లేనందుకే యిలా చేశారా? :**

ఢిల్లీలో జరిగిన అమానుష "అత్యాకాండ" (అత్యాచారం + హత్యా కాండ)కు పాల్గొన్న వారికి చదువు లేకపోవటమే కారణమా? అదే కారణ మనుకుంటే చాలా ప్రమాదకరమైన నిర్ణయాలు వస్తాయి. చదువుకున్న వాళ్ళంతా విలువలు కల్గిన వాళ్ళనీ, చదువులేని వాళ్ళంతా సంస్కారహీనులనీ అనుకోవాల్సివస్తుంది.

అడ్డంగా నరుక్కునే ఫ్యాక్షన్ జనం కూడా పిల్లల జోలికీ, స్త్రీల జోలకీ పోయే వాళ్ళు కాదు. నరుక్కోవటం అనాగరిక చర్యే. కాని అందులోనూ కొంత భాగం సంస్కారం మరి! వీళ్ళలో చాలా మంది చదువు లేని వాళ్ళే.

"ఎవడెలా పోతే నాకేంటి? నేను బాగుపడితే చాలు" అనుకున్న నాడే చదువుకూ, సంస్కారానికీ గల సంబంధం బలహీనమైపోయింది. దీని మీద యిప్పుడు విచారించటం కాస్తంత ఆలస్యమే మరి!

**వ్యాపార, వినిమయ సంస్కృతి :**

- "ఏ విలువలూ అక్కర్లేదు. లాభాలు వస్తే చాలు" అనుకున్నవాళ్ళు, లాభాలు వస్తాయనుకుంటే శవ పేటికలయినా తయారు చేస్తారు. లాభాలు వస్తాయనుకుంటే అశ్లీలమైన సాహిత్యాన్నీ, బొమ్మల్నీ, వీడియోలను గంపల కొద్దీ జనం మీద గుమ్మరిస్తారు. వీటి ప్రభావం ఊరికే పోతుందా?
- "ఎలా సంపాదించావు కాదు. ఎంత సంపాదించావనే" సంపాదనా సంస్కృతికి ఈ సమస్యలలో భాగం ఉంది.
- ఎదిగే పిల్లల శరీర నిర్మాణంలో, ధర్మాల్లో వస్తున్న మార్పులనూ, భావోద్రేకాల్లో, ఆలోచనల్లో వస్తున్న మార్పులనూ అర్థమయ్యేట్లు తల్లితండ్రులు చెప్పాల్సిన పని లేదా? ఆ తల్లి తండ్రులకయినా ఆ విషయాలు ఎంత మేరకు తెలుసు? వ్యాపార వినిమయ సంస్కృతి నసాళానికెక్కాక, పిల్లలు బాగా చదివితే చాలు, ర్యాంకులు వస్తే చాలు, అలవి కాకుండా సంపాదిస్తే చాలు, వాళ్ళ విలువలు గోదాట్లో కలిసినా అభ్యంతరం లేదు.
- అయినా విలువలతో కూడిన, సంస్కారవంతమైన చదువునూ, జీవితాన్నీ చూపించాల్సిన పని ఎవరిది? తల్లి తండ్రులదీ, ఉపాధ్యాయులదే కదా?
- అదంతా చేయకుండా నిందితులకు కేవలం ఉరిశిక్షవేస్తే"సమస్య" పోతుందా? "ఉరిశిక్ష", "శిక్షా స్మృతి"లో ఉండగానే ఉరి శిక్షవేయాల్సినంతటి నేరాలు కూడా జరుగుతూనే ఉన్నాయిగా.

కేవలం శిక్షలు వేస్తే సమస్య పరిష్కారం కాదు. నిరంతరం అటు తల్లితండ్రులూ, ఇటు ఉపాధ్యాయులూ, పెద్దలూ, మీడియా, సాహిత్యమూ చిన్నతనం నుంచీ మంచి విలువలనూ, మంచి సంస్కారాన్నీ, మంచి ప్రవర్తననూ నేర్పించాలి. ఇదంతా సమస్య "నివారణ"లో భాగం.

**అయినా ఇంతటి నేరాలను చూస్తూ ఊరుకోవాల్సిందేనా?** జనం చూస్తూ ఊరుకోవటం లేదు. రాజకీయ పార్టీలు కదల్లేదు గానీ, ఇంటర్నెట్, ఫేస్‌బుక్, యూ ట్యూబ్, ట్విట్టర్ మొదలైన ఖర్చులేని నూతన ప్రచార రూపాలను ఉపయోగించుకుని జనం తిరగబడ్డారు. నూతన నిరసన రూపాలొచ్చాయని "వాల్ స్ట్రీట్" ముట్టడిలోనే చూశాము. ఇప్పుడు మరలా చూస్తున్నాము.

సెల్‌ఫోన్ మెసేజీలూ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలు సంధాన కర్తలయ్యాయి.

**ప్రభుత్వం ఏం చేయవచ్చు :**

- స్త్రీల మీద, బలహీన వర్గాల మీద జరుగుతున్న నేరాల నిర్ధారణ వేగంగా జరిగేట్లూ, శిక్షలు కఠినంగా ఉండేట్లూ అవసరమైన సవరణలు చేయాలి.
- శిక్షలు అందరికీ ఒకే రకంగా అమలయ్యేట్లు చూడాలి. అమలు చేసే యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలి.
- స్కూళ్ళలో విలువలూ, సంస్కారమూ గురించి పీరియడ్‌లో 5-10 నిముషాలు కేటాయించి, చెప్పేట్లుగా సిలబస్‌లో మార్పులు తీసుకురావాలి. కేవలం "ర్యాంకు"ల విద్య చాలదు.
- శిక్షలంటే భయపెట్టేవే. సత్ప్రవర్తన అలవాటుగా మారే దాకా శిక్షలు వేసి భయపెట్టాల్సిందే.
- (నేను చూసిన ఒక దేశంలో అర్థ రాత్రి 2 గంటల కూడా అందరూ (ఆడా, మగా) బజార్లలో స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ప్రధానమైన వీధి కూడళ్ళలో పోలీసు పెట్రోల్ వ్యాన్, ఒకరిద్దరు పోలీసులు రాత్రంతా ఉన్నారు. సిసి కెమెరాలతో 24 గంటల నిఘా ఉన్నది. శిక్షలు చాలా కఠినంగా ఉన్నాయి. పలుకుబడి ఉన్నవాళ్ళకయినా శిక్షలు తప్పవు.)



# 19. ప్రపంచవ్యాప్తంగా "చేతులు కడుక్కునే దినం" అక్టోబర్ 15న

**- డా॥ వి. బ్రహ్మారెడ్డి**

"ఈ ప్రపంచ ఆరోగ్య సంస్థకు పనీ పాటా లేదయ్యా సంవత్సర మంతా ప్రతిరోజూ ఏదో ఒక దినం పెట్టడమే" అనుకుంటారు కొంత మంది.

ఈ 'చేతులు కడుక్కునే దినం' అలాంటిలాంటి దినం కాదు.

ప్రపంచంలో నీరు కలుషితమయినందువలన వచ్చే అంటువ్యాధులు మొత్తం అంటువ్యాధుల్లో నూటికి 60 ఉంటాయి దాదాపుగా. వెనుకబడిన దేశాల్లో (ఇలా అంటే కోప్పడ్తారు. 'అభివృద్ధి చెందుతున్న దేశాలు' అనాలి. నిజమే కదా!) ఇంకా అంటువ్యాధులు, రోగాల లిస్టులో మొదటే ఉన్నాయి. అందులోనూ నీరు కలుషితం అయినందువలన వచ్చే రోగాలే ముందు న్నాయి. వీటి నివారణలో 'చేతులు కడుక్కోవటం' ముఖ్యమైనందు వలన, ఈ రోగాలను ఎదుర్కోవాలనే సదుద్దేశానికి ప్రతీకగా (సింబాలిక్‌గా) **'చేతులు కడుక్కునే దినం'**ను గుర్తు చేసుకోమని చెప్తున్నారన్న మాట! దీన్ని అక్టోబర్ 15వ తేదీన నిర్వహిస్తారు.

## నీటి అవసరం?

నీరు లేకపోతే మనిషేకాదు. ఏ జీవ జాలమూ బ్రతకదు. మానవ నాగరికతంతా నదుల ప్రక్కనే బ్రతికింది. రోజువారీ కూడా నీటితో అవసరాలు అన్నీయిన్నీ కావు. దప్పిక తీరాలన్నా, పంటలు పండాలన్నా, వంట వండాలన్నా, పశు వులు బ్రతకాలన్నా, పరిశుభ్రత కావాలన్నా, పరిశ్రమలు నడవలన్నా నీరు అవసరం.

## నీరు కలుషితమయ్యేదెలా?

- ఆరుబయట మలవిసర్జన చేసినతనికి విరేచనాల్లాంటి రోగమొకటి ఉందనుకోండి. శుభ్రం చేసుకునేప్పుడు ఆ మలంలో కొంత చేతివేళ్ళ గోళ్ళలో యిరుక్కుంటుంది. ఆ చేతులు నీళ్ళలో పెట్టినా, అన్నంలో పెట్టినా, వాటిని తిన్న అందరికీ విరేచనాల రోగం వస్తుంది.
- ఆరుబయలు మలవిసర్జన తర్వాత వచ్చిన వర్షాల వలన ఆ పదార్థాలన్నీ కొట్టుకొని వచ్చి నదుల్లో, వాగుల్లో, వంకల్లో, చెరువుల్లో చేరతాయి. ఈ నీళ్ళను త్రాగితే విరేచనాలు వస్తాయి.
- 'మలం' మీద ఈగలు వాలుతాయి. ఆ ఈగలు నీళ్ళ మీదా, అన్నం మీదా, చేతుల మీదా, మూతుల మీద వాల్తాయి. వీటిని తిన్నా, త్రాగినా అందరికీ రోగాలొస్తాయి.

- బజార్లలో ఈగలు వాలిన  మిఠాయిలను పిల్లలు తింటే వారికి రోగాలు వస్తాయి.
- నదుల్లో, చెరువుల్లో  పశువులను కడగటం, బట్టలు ఉతకడం కూడా కాలుష్యానికి దారితీస్తాయి.
- చెప్పుల్లేకుండా తిరగడం వలన మలం లోని **"హుక్‌వార్మ్"** అనబడు ఒక క్రిమి యొక్క లార్వాలు చర్మం ద్వారా శరీరంలోకి పోతాయి.  ఆంత్రమూలంలో చేరి రక్తం త్రాగుతూ ఉంటాయి.  రక్తహీనత వస్తుంది.

## ఏమేం రోగాలు వస్తాయి?

'మలం నుంచి నోటి దాకా' రోగక్రిములు ప్రయాణం చేసే ఈ దారిని 'ఫీకో ఓరల్ రూట్' ('మలం నుంచి మూతి దాకా') అంటారు. నీళ్ళూ, ఆహారమూ కలుషితం అయినందువలన వచ్చే రోగాల్లో ముఖ్యమైనవి.

ఇవిగో.....

- నీళ్ళ విరేచనాలు (నీళ్ళ బేదులు)
- కలరా
- టైఫాయిడ్
- పోలియో
- నారికురుపు
- పొట్టలో క్షయ
- బంక విరేచనాలు
- అమీబియాసిస్
- పొట్టలో పురుగులు
- హెపటైటిస్
- జియార్డియాసిస్

## నీళ్ళ వలన వచ్చే రోగాల నివారణ

**రో**గం వస్తే మందులు రాసివ్వటానికి డాక్టర్లకూ, మ్రింగటానికి రోగులకూ ఉన్న శ్రద్ధ, రోగం రాకుండా చూసుకోవడం మీద ఉండదు. **"రోగానికి వైద్యం కన్నా రోగ నిరోధం మిన్న"** ఈ సూత్రాన్ని ప్రతి యింట్లోనూ, స్కూళ్ళోనూ విధిగా నేర్పించాలి.  పాటించాలి.

ఎ) కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ రోగాలు రావు. వాటిలో అతి ముఖ్యమైనది. **"చేతులు కడుక్కోవడం". ఈ** జాగ్రత్తలను విరివిగా ప్రచారం చేయాలనే ఉద్దేశంలోనే "చేతులు కడుక్కునే దినం" పెట్టారు. మన చేతులు మన దగ్గరే ఉన్నాయి. నీళ్ళూ ఉన్నాయి. సబ్బూ ఉంది. కాబట్టి **నీళ్ళు త్రాగబోయే ముందూ, అన్నంతిన బోయే ముందూ, మల విసర్జన తర్వాతా చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలి.** చేతులు కడుక్కున్నాక టవల్‌తో తుడుచుకోరాదు.  టవల్‌కు అంటుకున్న క్రిములు తిరిగి చేతులకు అతుక్కుంటాయి.

బి) అందంగా ఉండాలని గోళ్ళు పెంచుతారు. కొంత మంది అందులో చేరిన మట్టిని ఎంత సున్నితంగా తీసినా పూర్తిగా తీయలేరు. గోళ్ళలోని మురికిని కొద్దిగా మైక్రోస్కోపు క్రింద పెట్టి చూస్తే లక్షలాది రోగ క్రిములు కన్పడ్తాయి.  కాబట్టి చేతులు కడుక్కోవడం తో పాటే **గోళ్ళు పొట్టిగా కత్తిరించుకోవాలి.**

సి) ఈగలు వాలకుండా నీళ్ళమీదా,అన్నంమీదా మూతలుపెట్టాలి.

డి) ఈగలు ముసురుతున్న **"బజార్లలో అమ్మే"** తినుబండారాలు తినరాదు.

ఇ) నేరుగా తినే పండ్లు శుభ్రంగా కడుక్కునే తినాలి. (ఉదా : జామ, ద్రాక్ష, మొ॥)

ఎఫ్) కూరగాయలు, ఆకుకూరాలు కడుక్కునే తరగాలి. ఉడికించుకోవాలి.

జి) చెప్పుల్లేకుండా ఆరుబయలు తిరగరాదు.

హెచ్) **"ఆరుబయట మలవిజర్జన"** ఖచ్చితంగా వదులుకోవాల్సిన అలవాటు. వ్యక్తిగతమైన 'కుటుంబ లెట్రిన్'లు రావాలి.

**'కుటుంబ లెట్రిన్' లు కావాలనే కోర్కెను జనానికి కల్గించాలి.**

ఐ) ప్రభుత్వం వారు రక్షిత మంచి నీటిని సరఫరా చేస్తారు. ఈ గొట్టాలు **డ్రైనేజీలలో** మునుగుతుంటాయి అప్పుడప్పుడు. మూకుమ్మడిగా నీళ్ళ వలన వచ్చే రోగాలు వస్తాయి. అందుకని చిట్ట చివర కొళాయిదాకా నీళ్ళు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కేవలం రక్షిత నీళ్ళిస్తామంటే చాలదు.

జె) నీళ్ళను కాచిచల్లార్చి త్రాగితే అన్ని క్రిములూ చనిపోతాయి.

కె) బోరు నీళ్ళు ఉన్నంతలో పరిశుభ్రమైనవి (ఫ్లోరిన్ సమస్యా యితర లవణాల సమస్యా లేకపోతే)

యల్) బోరు నీళ్ళయినా, రక్షిత మంచి నీళ్ళయినా, కాచి చల్లార్చిన నీళ్ళయినాసరే,మూతలు పెట్టకపోయినా, గోళ్ళు పెంచి, చేతులు కడక్కుండా నీటిలో చేతులు పెట్టినా, ఆ నీళ్ళు కలుషితం అవుతాయి. రోగాలు వస్తాయి.

**అందుకే మరోక్క సారి "చేతులు కడుక్కో"మంటున్నారు.**

## మీరేం చేయవచ్చు?

1. **మీ స్కూలులో క్లాసు క్లాసులోనూ 10 నిముషాలు ఈ వ్యాసం చదివి విన్పించి, వివరించవచ్చు.**
2. **– గోళ్ళు కత్తిరించుకోవడం.**
   **– చేతులు కడుక్కోవడం. (మలవిసర్జన తర్వాతా, తినబోయే ముందూ)**
   **– గిన్నెల మీద ఈగలు వాలకుండా మూతలు పెట్టుకోవడం.**
   **కనీసం ఈ మూడు అంశాలనూ నొక్కి చెప్పవచ్చు.**
3. **క్లాసురూములో నీళ్ళ వలన వచ్చే వ్యాధుల మీద చర్చ పెట్టవచ్చు.**

### మీ పిల్లలు

*మీ పిల్లలు మీ స్వంతం అనుకొనేరు, వాళ్ళొక నిరంతర జీవన ప్రవంతికి బిడ్డలు, మీ ద్వారా వాళ్ళకి జన్మ లభించినంత మాత్రాన వాళ్ళు మీనుంచే పుట్టినట్టు కాదు, వాళ్ళు మీతో ఉన్నంతమాత్రాన వాళ్ళు మీవాళ్ళైనట్టు కాదు, మీరు వాళ్ళకి ప్రేమని పంచివ్వండి. అంతేకానీ మీ ఆలోచనల్ని రుద్దకండి. వాళ్ళకి వాళ్ళ స్వంత ఆలోచనలుంటాయని మరవకండి. వాళ్ళ శరీరాలనే మీరు పోషించేది, ఆత్మలను కాదని మరవకండి. వాళ్ళ ఆత్మలు రేపటి ప్రపంచం కోసం తపిస్తుంటాయి. ఆ ప్రపంచాన్ని మీరు చూడలేరు. కలనైనా కనలేరు. వాళ్ళలా మీరుండే ప్రయత్నం చెయ్యండి. వాళ్ళని మీలా మార్చేందుకు మాత్రం పూనుకోకండి. జీవితం వెనక్కి నడవదని గుర్తించండి. మీరు విల్లు అయితే మీ పిల్లలు అందులోంచి దూసుకెళ్ళే బాణాలు సుమండీ!*

*- ఖలీల్ జిబ్రాన్ (ప్రాఫెట్)*



# ౨౦. విలువైనవీ! వెలలేనివీ!!
## (కొన్ని మానవ విలువలు)

– డా॥ వి. బ్రహ్మారెడ్డి

**1. దయ (Compassion)**

ఉదయం పది గంటలు. అబిడ్స్ రోడ్డు దాటుదామని నిలబడ్డాను. కార్లు, బస్సులు పిచ్చి పట్టినట్లు పరిగెత్తుతూ ఉన్నాయి. కొంచెం సందు వస్తే దాటి పోదామని నాలాగా కాచుకున్న వాళ్ళు చాలా మందే ఉన్నారు. నా ప్రక్కనే ఒక ముసలమ్మ కూడా రోడ్డు దాటాలని చూస్తూ ఉంది. పండు ముసలి. చేతిలో కర్రతో, గబగబ నడిస్తే క్రింద పడేటట్లు ఉంది. ట్రాఫిక్ కొంచెం ఆగినట్లు ఉంది. నలుగురు ఐదుగురు దాటిపోయారు. ముసలమ్మ ముందుకు పోయింది. అంతే! యివతల నుండి ఒక కారుదూసుకు వచ్చింది. చచ్చుండేదే ఆ ముసలమ్మ నేనామెను వెనక్కులాగాను. అంత మాత్రానికే చేతులు రెండూ జోడించి దీవిస్తూ ఉన్నది. ముసలమ్మకు చేసిన ఆ చిన్న సాయానికే నాకెంతో ఆనందం కల్గింది. ఈమె రోడ్డు ఎలా దాటు తుందో చూద్దామనే కుతూహలం నాకు పెరిగింది. ఆ రోజు అరడజను సార్లయినా ప్రయత్నం చేసింది. విఫలమయ్యింది. నాకూ పెద్దగా పనేమీ లేదు. ఆమె రోడ్డెలా దాటుతుంది. నాకు పెద్ద సమస్యగా కన్పడుతుంది.

ఈ లోపల మా ప్రక్కనే 15 సం.ల కుర్రాడు వచ్చి నిలబడ్డాడు. అసలు ఈ కాలం కుర్రాళ్ళంటేనే అంతమంచి అభిప్రాయం లేదు నాకు. టిప్‌టాప్‌గా డ్రస్ చేసుకొని రోడ్డుప్రక్కన ఫోజులు కొడ్తూ ఉంటారనీ, బస్టాండ్‌ల దగ్గర నిలబడి ఆడపిల్లల్ని అల్లరి చేస్తుంటారనీ, చదువూ– సంధ్యలు లేకుండా అడ్డగాడిదల్లా తిరుగుతారనీ నాకు అన్పిస్తూ ఉంటుంది. ఎవరూ ఈ విషయం బయటకు చెప్పలేదనుకోండి. చెప్తే ఈ కుర్రాళ్ళంతా కలిసి ఏం చేసేవారో? ఇలా ఆలోచిస్తూనే ఉన్నాన్నేను. నా ప్రక్కన ముసలమ్మ లేదు. ఆ కుర్రాడూ లేడు. ఆమె జబ్బ పట్టుకుని అడుగు, అడుగూ వేయిస్తూ రోడ్డు దాటిస్తున్నాడతను. ట్రాఫిక్‌ను ఆగమంటూ ఒక చేయి అడ్డం పెట్టాడు. తమాషాగా ట్రాఫిక్ అంతా ఆగిపోయింది. నేను చూస్తుండగానే రోడ్డు దాటారు. ముసలామె ఆ కుర్రాడికి దండాలు పెడ్తూంది. క్రిందకు వంగి అతని కాళ్ళు పట్టుకోబోతూ ఉంది. అతనలా చేయనీకుండా ఆమెను రెండు రెక్కలూ పట్టుకుని ఆపుతున్నాడు. అంతే స్టేషన్ రోడ్డులోకి మళ్ళాడు. నా కెందుకో అతన్ని వెంబడించాలన్పించింది. అతను చేసిన పని నేనెందుకు చేయలేకపోయాననే భావం చాలాకాలం నన్ను వదల్లేదు.

గబగబా రోడ్డు దాటాను. ఫర్లాంగు పోయేసరికి అతన్ని చేరాను. “హలో బ్రదర్” అని పలకరించాను. అతను ఆగి ప్రశ్నార్థకం మొహం పెట్టి ఏంటన్నట్లు చూశాడు. “ఆ ముసలమ్మను దాటించాలని ఎందు కన్పించింది?” అన్నాను. “ఏ

ముసలమ్మ?" అన్నాడు. గుర్తు చేశాను. "ఓహో అదా" అని చిరునవ్వు నవ్వాడు. భుజాలెగరేసి, 'ఎందుకంటే...' మరోసారి భుజాలెగరేశడు. ఊరకనే భుజాలెగరేస్తారు కుర్రాళ్ళు. నాకు వాళ్ళు నచ్చకపోటానికి ఇదీ ఒక కారణమే. అయితే యిందాకున్నంత వ్యతిరేకత కుర్రాళ్ళు మీద నాకు ఇప్పుడు లేదు. అతన్నుంచి నాకు సమాధానం రాలేదింకా. చెప్పేదాకా వదలను అన్నట్లు నేనూ చూస్తూ ఉన్నాను.

"ఏ ముంది సార్ ! నేనెలాగూ రోడ్డు దాటాలి, ఆమె రోడ్డు దాటలేకపోతూవుంది. ఆమెకు చేసిన సాయం చాలా చిన్నది. దానికే ఆమె ముఖంలో వేయి వోల్టుల బల్బు వెగలగటం నాకు ఆనందం కల్గిస్తుంది". అన్నాడు.

"ఈ కాలం యువతరం మీద నాకున్న ఒక బలమైన భావాన్ని మార్చుకోటానికి నీ ప్రవర్తన తోడ్పడింది" అందామనకున్నాను. అనలేదు. అంత చిన్న పిల్లవాని ముందు అలా ఒప్పుకోటానికి నా వయసు అడ్డం వచ్చిందా? నా అహం అడ్డం వచ్చిందా?నా పెద్దరికం(?)ఆపిందా? ఏమో!

జేబులోంచి నా విజిటింగ్ కార్డు తీసి అతని చేతికిచ్చాను. కార్డు అటూ యిటూ చూశాడు. నా కార్డు మీద "విజయన్, ఐ.ఏ.యస్." అని ఉంది.

**ఆ తర్వాత సంవత్సరానికే .... :**

యువతరం మీద నాకున్న భావాలు పూర్తిగా మారటానికి తోడ్పడిన మహోద్యమాన్ని చూశాను. 1990-92 ప్రాంతం.నేనొక జిల్లాకు కలెక్టరుగా వచ్చాను. దేశమంతా సంపూర్ణ అక్షరాస్యతా ఉద్యమ ప్రభంజనం. నా జిల్లాలో కూడా అక్షరాస్యతా ఉద్యమం మొదలు పెట్టటానికి సన్నాహాలు మొదలు పెట్టాను.

| | | |
|---|---|---|
| ఎవరు చదువు చెప్పాలి? | ... | యువతీ యువకులు |
| ఎంతకాలం? | ... | 6 నెలలు |
| ఎంత సేపు? | ... | రోజూ ఒక గంట |
| ఎక్కడ? | ... | గ్రామాల్లో తాము ఉండే దగ్గరే |
| ఏమిస్తారు? | ... | ఏమీయివ్వరు. ఊరికే చదువు చెప్పాలి. |

చదువులు పూర్తి చేసి, మధ్యలో ముగించే యువతీ యువకులు గ్రామాల్లో చాలా ముందున్నారు. చాలామంది ఇంటర్, టెన్త్ క్లాసు కూడా పూర్తి చేయలేరు. వాళ్ళంతా రచ్చబండ దగ్గర గాలి కబుర్లు చెప్పుకునే వారే. బస్టాండుల్లో ఆడపిల్లల్ని అల్లరి పట్టించే జులాయిగాళ్ళే. వీళ్ళంతా చదువు చెప్తారా అని నాకు అనుమానం పూర్తిగా పోలేదు. అయినా చదువు చెప్పటానికి యువతీయువకులు కావాలని మీటింగులు పెట్టి చెప్పా. ఆ జిల్లాలో 56 వేల మంది యువతీ యువకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఆ జులాయిగాళ్ళే! **"రోజూ ఒక గంట"**, **"ఆరు నెలలు"**, **"ఏమీ ప్రతిఫలం ఆశించకుండా"** అవే రోజూ చూసే ముఖాలకు (మనుషులకు) చదువు చెప్తామన్నారు.

